Vol. III

Book No. (4)

24th March, 1983
Thursday,
3 Chaitra, 1905 S.E

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS.

		PAGES.
1.	Business of the House ...	389
2.	Oral Answers to Questions ...	389—399
3.	Short Notice Questions and Answers ...	400—409
4.	Condolence Motion: re: Demise of Sri K. Rajamallu, Former Minister	409—410
5.	Business of the House ...	410
6.	Statutory Resolution: re: Abolition of State Legislative Council ...	410—446
7.	Business of the House ...	446—447
8.	Point of Information: re: Alleged death of an youth in Guntur Police Station ...	447—448
9.	Oral Answers to Questions ...	448—453
10.	Short Notice Questions and Answers ...	453—457
11.	Matters Under Rule 329: re: Stoppage of Jurala Project Work at Mahaboobnagar ...	457—460
	re: Stoppage of Construction Work of Vamsadhara Project ...	461—469

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT REGIONAL PRESS, KURNOOL.
1987

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
PRINCIPAL OFFICERS.

Speaker:

Sri T. Satyanarayana.

Deputy Speaker:

Sri A. Bheema Reddy.

Panel of Chairmen:

1. Sri N. Venkataratnam.
2. Sri M. Padmanabham.
3. Sri Ch. V. Ramajogaiah.
4. Smt. Grandhi Madhavi.
5. Sri M. Narayana Rao.
6. Smt. M. Swarajyam.

Secretary:

Sri E. Sadasiva Reddy.

Deputy Secretary:

Sri M. Viswanadham.

Assistant Secretaries:

1. Sri A. V. G. Krishna Murthy
2. Sri N. Pattabhirama Rao.
3. Sri C. Venkatesam.
4. Sri M. V. Subrahmanya Sastry.
5. Sri P. Satyanarayana Sastry.
6. Sri P.V.K.L.N.V. Raghava Sarma.
7. Sri K. V. N. Appa Rao.
8. Sri V. V. Subrahmanyam.

Chief Reporter:

Smt. M. V. S. Jayalakshmi.

CONTENTS—(Contd.)

	PAGES.
2. Oral Answers to Questions ...	463—464
3. Matters Under Rule 329:	
re. Trouble being caused by the Auto Drivers to the Passengers in Twin Cities ...	464—465
re: Disappearance of two inmates from the Government Social Welfare Girls Hostel, Proddatur, Cuddapah District ...	465—467
re: Scarcity of Drinking Water in Nalgonda District ..	467—468
re: Murder of Sri Balaiah, Sarpanch of Lingareddipet Village, Yellareddy Taluk, Nizamabad District by Circle Inspector of Police, Yellareddy ...	469—470
4. Business of the House ...	470—472
5. Announcement:	
re. Correction with regard to Voting on the Statutory Resolution—Abolition of Legislative Council ...	472
5. Messages from the Council ...	472
7. Matters Under Rule 329:	
re. Attack on Harijans in Mijerla Village of Wanaparthy Taluk, Mahaboobnagar District	472—473
re: Police Firing in Rayadurg, Anantapur District	473—476
re: Murder of Sri Gopal Reddy and Srikrishna by the Radicals in Hanumakonda ...	476—484
re: Reduction of age from 40 to 36 by Andhra Pradesh Public Service Commission for S.C., S.T. and B.C. for recruitment purpose ...	
re. Sanction of Rs. 80 Crores for expansion of C.C.I. Unit at Yerraguntla	

CONTENTS—(Contd.)

		PAGES.
	re: Death of nine persons due to collapse of water tank in Ramarayalu Temple at Badampet, Zaheerabad Taluk, Medak District ...	487—489
	re: Dacoities in City and recent attack on the house of Sri P.L.N. Sarma, near old Boinpally, Secunderabad ...	489—493
	re: Closure of S.V. University ...	493—497
18.	Calling Attention Matters:	
	re: Death of six persons due to explosion of L.P.G. Gas Cylinders in Hyderabad City ...	497—500
	re: Murder of Smt. Megha Rani, wife of Sri K. Girdhar Das, Clerk, Allahabad Bank by the mother-in-law and father-in-law at Santhoshnagar Colony, Hyderabad ...	500—503
19.	Papers Laid on the Table ...	503—506
20.	Short Discussion on Reduction of Age for Retirement of Government Employees ...	506—518
21.	Announcements:	
	re: Constitution of Committee on Estimates ...	518—519
	re: Constitution of Committee on Public Accounts	519
	re: Constitution of Committee on Public Undertakings ...	519—520
	re: Members elected for different Railway Users' Consultative Committees ...	520—521
	re: Answers to Starred and Unstarred Questions Placed on the Table ...	521
22.	Statistics for the meeting of the Assembly from 9th March 1983 to 24th March 1983 ..	521—522
23.	Appendix ...	522—

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Eleventh Day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 24th March, 1983.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

BUSINESS OF THE HOUSE.

శ్రీ మిన్నర్ స్పీకర్ :— ఈ రోజువ సభా కార్యక్రమం 10 గంటల వరకు ఎజెండాలో ఉన్నట్లు జరుగుతుంది. 10 నుంచి 12 గంటల వరకు ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానం పై చర్చ జరుగుతుంది. తరువాత యదాతధంగా మిగిలిన కార్యక్రమం జరుగుతుంది. శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు కౌన్సిలులో వని ఉందని నా పర్మిషను తీసుకొని వెళ్ళారు. వారు వచ్చిన తరువాత వారి కార్యక్రమం తీసుకుందాము.

ORAL ANSWERS TO QUESTIONS.

Sales Tax Rebate on Sugar Cane.

91—

*52-Q.—Sri Vasanta Nageswara Rao (Nandigama):—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the State Government have announced sales-tax rebate of Rs. 6 (Rupees six) per tonne on sugar cane for the current season;

(b) if so, whether the said amount has been paid to the ryots either by the Government or by the Vuyyur Sugar Factory; and

(c) if not, the steps taken in the matter?

*An asterisk before the name indicates confirmation by the Member.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—

ఎ. లేదండీ.

బి. అండ్ సి. ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ వి. నాగేశ్వర రావు :— రాష్ట్రంలో చెరకు పండించే రైతాంగానికి తీవ్రమైన నష్టం వస్తున్నదనే అభిప్రాయంతో గత సీజనులో పర్చేజి టాక్సు నుంచి టన్నుకు రు. 6 లు, ఈ సంవత్సరం, సీజనులో టన్నుకు రు. 10 లు, ముదరా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మాట నిజమా? అయితే గత సంవత్సరం, ఈ సంవత్సరం ఈ ఫ్యాక్టరీలన్ని రైతాంగానికి ఈ ముదరా ఇచ్చినవా? ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇది ఒక అపరిష్కృతమైన సమస్య. ఈ ధరల నిర్ణయంలో పరిపూర్ణమైన న్యాయం జరగడం లేదు, అవి సరైన పద్ధతిలో అమలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర రు. 130 ల, చిల్లర. రైతుల సమస్యలను గుర్తించి స్టేట్ అడ్వయిజెరీ కమిటీ రు. 155 లుగా నిర్ణయించడం జరిగింది. అయితే ఇంకా పర్చేజి టాక్సుగా వసూలు చేసే మొత్తంనుంచి పంచదార మిల్లులద్వారా ఆ ధర ముట్టచెప్పే దానితోబాటు రు. 6 లు ఇవ్వాలని చేసిన మాట వాస్తవం. ఆ ధర ఎవరైతే ఇస్తారో అప్పుడు వారికి ఈ రు. 6 లు పర్చేజి టాక్సు నుంచి ముదరా ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఎవరైతే రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర ముట్టచెప్పలేకపోతారో వారికి ఈ రు. 6 లు ఇవ్వవలసిన అవసరం లేదని కూడా చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం రు. 10 లు ప్రభుత్వం పెంచినదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కొంతమంది మాకు అది ముట్టలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఆ రు. 185 ల ధర రైతులకు ముట్టచెప్పకపోవడం వల్ల ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం కలుగజేసుకోలేదని మనవిచేస్తున్నాను. ఇది ప్రయివేటు ఫ్యాక్టరీలవారి వల్ల జరిగిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) :— దీనిని ఇదివరకు కూడా చర్చించాము. ప్రభుత్వ పరిశ్రమలు, సహకార రంగంలో ఉన్న చక్కెర ఫ్యాక్టరీలు ప్రభుత్వం నిర్ణయించిన ధర ఇస్తున్నాయి. గతసంవత్సరం రు. 6 ల రిబేటు, ఈ సంవత్సరం రు. 10 ల రిబేటు మీరు ఇన్‌సెంటివ్‌గా ఇస్తున్నారు. కాని ప్రయివేటు ఫ్యాక్టరీల వారు ప్రభుత్వం నిర్ణయించిన రేటును ఇవ్వడం లేదు కనుక ఆ రైతులకు ప్రభుత్వం ఇచ్చే ఇన్‌సెంటివ్స్ అందడం లేదు. అందుచేత ప్రభుత్వం ఖచ్చితంగా నిర్ణయం తీసుకొని ఈ రేటును అమలు జరిపించి వారికి ఈ ఇన్‌సెంటివ్ అందజేస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :—అది దురదృష్టకరమైన విధానం. మనకు రైతుల పట్ల ఎంత సానుభూతి ఉన్నప్పటికి ప్రభుత్వ పరంగా వారికి తగినంత సహాయం అంద జేయలేక పోతున్నాము. లీగల్ ఎన్‌ఫోర్స్‌మెంటుకు మనకు అధికారాలు లేనందు వ్ల ఇది తప్పకుండా జరిగి తీరాలని పట్టుపట్టడానికి వీలులేకుండా ఉంది. అసలు

ఈ ధరలు నిర్ణయించే విధానమే మారాలని నేను గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇప్పుడు దీనిని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి పనిరులు, అధికారాలు లేవని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఈ పర్చేజి టాక్సు క్రింద రు. 6 లు కాని రు. 10 లు కాని రాష్ట్ర ప్రభుత్వానికి రావలసింది మనం తగ్గించుకున్నాము. అది మిల్లర్ల దగ్గరనుంచి వసూలు చేయడం లేదు రైతుకు ఇస్తారనే దృష్టితో. అది ఆ మిల్లర్లు రైతాంగానికి ఇవ్వడం లేదు. ఆ విధంగా రైతులకు అన్యాయం జరుగుతున్నది. దానిమీద ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవసభ్యుడు అంతా సత్యం చెప్పారు. రైతుకు జరుగుతున్నది అన్యాయమేనని మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం సుమారు ఇచ్చినటువంటి ధర ఇవ్వడం లేదని పర్చేజి టాక్సు నుంచి వాళ్ళకి ఇమ్మని ఆదేశించినా ముందరా కూడా ఇవ్వడం లేదు. అన్ని విధాలా రైతులు నష్టపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక విధానాన్ని అమలు పరచగలిగినప్పుడు కాని మనం అనుకున్నది సాధించ లేమని మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు సూచించిన సూచనలను పరిశీలించి ఏదో ఒక విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రావాలని ప్రయత్నిస్తున్నదని మనవిచేస్తున్నాను.

Supply of Coarse Yarn to Handloom Weavers on Subsidised Rates.

92—

*53Q.—**Sri Vasanta Nageswara Rao:—Will the Chief Minister be pleased to state:**

(a) whether there is any proposal before the Government to supply coarse yarn to the hand-loom weavers on subsidised rates;

(b) if so, whether the Government would follow the scheme adopted by Government of Tamil Nadu; and

(c) if so, the steps taken in the matter?

శ్రీ ఎన్. టి. రామారావు :—

(ఎ) అవునండీ. ప్రస్తుత ధరలకన్న 1982 నవంబరులో ఉన్న ధరలు తక్కువ. అందుచేత ఆ ధరల ప్రకారం రాష్ట్ర సహకార నూలు మిల్లులు ఉత్పత్తి చేసే ముతక కండెదారాన్ని సరఫరా చేసే ప్రతిపాదన ఉంది.

(బి & సి) తమిళనాడులోని అన్ని సహకార నూలు మిల్లులు, ఆ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కోతకు ముందు ఉన్న ధరలకు తమ మొత్తం ఉత్పత్తిని లభింపజేస్తున్నాయి. ఆ రేట్లు, దాదాపు ఆంధ్ర ప్రదేశ్‌లో 1982 నవంబరులో ఉన్న రేట్లతో సమానంగాఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా, సహకార నూలు మిల్లులు ముతక కండె దారం ఉత్పత్తిలో దాదాపు 25 శాతాన్ని 1982, నవంబరులో

ఉన్న ధరలకే నేత సహకార సంఘాలకు సరఫరా చేసే ఏర్పాట్లు గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రతి సహకార మిల్లు మిల్లు ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల సంఘం ఆధ్వర్యాన నడుస్తున్నది. కనుక తమ ఉత్పత్తిలో మూడింటికి మాత్రం శాతం 1982 నవంబరులో ఉన్న ధరలకు విక్రయించడానికి అది ఇష్టపడడం లేదు. అయినప్పటికి, సహకార మిల్లులు తమ ఉత్పత్తిలో 25 శాతం 1982 నవంబరులో ఉన్న ధరలకే సరఫరా చేయడానికి ఒప్పుకున్నాయి. సేకరించిన నిల్వలను సహకార సంఘాలలోని వాస్తవ నేత పనివారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత పనివారల సహకార సంఘం ద్వారా పంపిణీ చేస్తారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ నవంబరు మాసముకన్న ఇప్పుడు యార్న్ రేటు ఎక్కువ అని ఒప్పుకున్నారు. 5 రూపాయల నుంచి 16 రూపాయలదాకా ఒక బండిలు యార్న్ ఉన్నటువంటి మాట ప్రభుత్వం దృష్టిలో ఉందా? అయితే తమిళనాడులో మొత్తం సహకార రంగంలోనే యార్న్ చేనేత కార్మికులు చేస్తూ ఉన్నారు. నరే దీనిమీద ఈ రాష్ట్రంలో మూలు ధర తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రిగారు అన్నారు. నేను ఒక స్పష్టమైన ప్రశ్నని ముఖ్యమంత్రిగారిని అడుగుతూ ఉన్నాను. ఇట్లా రాష్ట్రంలో నియమ ఉన్నటువంటి పేరుకు పోయిన వస్త్రాలపైన రిబేటు ఇచ్చే బదులు మొట్ట మొదటిలోనే, ప్రొడక్షన్‌లోనే ఈ యార్న్‌మీదనే రిబేటుఇచ్చి లక్షలాది చేనేత కార్మికులను అదుకునే పరిస్థితిలో మొట్టమొదటిలోనే ప్రొడక్షన్‌లోనే అతనికి రిబేటు ఇచ్చినట్లయితే అతను తక్కువ రేటుతో నేసుకునే పరిస్థితి ఉంటుంది. ఈవేళ విపరీతమైనటువంటి ఖర్చిక ప్రయాసకు ఓర్చి వస్త్రాన్ని తయారు చేసి అమ్ముకోలేని పరిస్థితిలో ప్రభుత్వము వారు సబ్సిడీ ఇచ్చే దానికన్న బేసికల్‌గానే యార్న్ లోనే సబ్సిడీ ఇచ్చేదానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇది మంచి సూచన అని గౌరవనీయులైన సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే నిధంగా అమలు చేయగలిగినప్పుడు అసలు సమస్యలే ఉత్పన్నం కావు. ఇప్పుడు ఈనాడు బట్టకు ముందరా ఇవ్వడం అనేది, లేకపోతే రిబేటు ఇవ్వడం అనేది కేంద్రప్రభుత్వం వారి యొక్క పాలసీగాని ఇది మన రాష్ట్ర ప్రభుత్వం వారిది కాదు. రాష్ట్ర ప్రభుత్వం వరకు చేనేత పనివారల సంక్షేమం కోసం వారికి తక్కువ ధరకు నూలు ఇవ్వగలిగితేనే గాని ఆ పరిశ్రమ నిలబడదు అని కూడా నేను ఎన్నో సార్లు తెలియ జేస్తున్నాను. ఈ నాడు ఏమైనా పెద్ద పెద్ద మిల్లు బట్టతో పోటీ పడడం మిల్లు బట్టతో పోటీ పడి కొనుగోలుదారుకు అది తక్కువ ధరకు ఇవ్వగలిగిన నాడు గాని చేనేత పరిశ్రమను మనం పరిపూర్ణంగా ఉద్ధరించుకోలేము. దానికి మనం మూలు మిల్లులు ఎక్కువ అభివృద్ధి చేసుకుని నూలు ఉత్పత్తిని కనుక పెంపు చేసుకో గలిగితే నూలును సబ్సిడీ ధరకు వారికి తప్పకుండా ఇచ్చి వారిని ప్రోత్సహింప దలిస్తే గాని ఆ పరిశ్రమ ఎప్పటికైనా పరి అయిన పద్ధతిలో నిర్వహించబడదు అని కూడా నేను

లో ప్రయారిటీ ఏరియా ప్రకింద మన ఆంధ్రప్రదేశ్‌ని కేంద్రప్రభుత్వం జాబు కట్టడం జరిగింది. దాని వల్ల ఎంత మనం ప్రత్తిని పండించినప్పటికి ఆ ప్రత్తిని పరిపూర్ణంగా మనం ఉపయోగించుకోడానికికో మాలు తీసుకోడానికో మనకు తగినన్ని మాలు మిల్లులు లేవు. కాబట్టి మనం ఏమో ప్రత్తిని చౌక ధరకు ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నాము అక్కడ తయారు చేసిన మాలును మనం ఎక్కువ ధరకు తెప్పించుకుంటున్నాము. ఇది దురదృష్టకరమైన విధానం. అందుకే నేను కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. ఈవాడు మేము ఎక్కువ ప్రత్తిని పండించమనుకుంటున్నాము. మాది హై ప్రయారిటీ ఏరియాగాని లో ప్రయారిటీ ఏరియా కాదు కాబట్టి ఎక్కువ మాలు మిల్లులు ఇక్కడ పెట్టాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని లైసెన్సు విషయంలో మాలు మంజూరు చేయాలి, ఇది చాలా తీవ్రమైనటువంటి సమస్య ఇది ఎన్నో లక్షల చేనేత కార్మికులకు సంబంధించింది కాబట్టి దీని విషయం మీరు ఆలోచించాలి అని కూడా వీళ్ళు వాడికి చెప్పడం జరిగింది. ఆ విధంగా జరిగిన వాడు మనకు అపసరమైనటువంటి ఉత్పత్తిని మన రాష్ట్రంలో సమం చేసుకోగలిగిన వాడు ఈ సమస్యలు అన్నీ కూడా పరిష్కారం అవుతాయని నేడు గౌరవనీయ సభ్యులకు మనవి చేస్తున్నాను. అందుకే పత్తమాలు, వంద్యాం, సత్యవేడు సరసన్నపేటలలో నత్వరం మాలు మిల్లులు పెట్టించే యోగ్యత ఆది పరిశీలన జరుగుచున్నది అని కూడా గౌరవనీయ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి (వ్రకిల్) :- ఆ పెట్టే మాలు మిల్లులు సహకార రంగములోనా ప్రభుత్వ రంగంలోనా లేక ప్రయివేటు రంగంలోనా? రెండవది ఇప్పుడు ఆరు లక్షల మగ్గాలకు కావలసినటువంటి మాలు ఎంత? ఇప్పుడు వచ్చే కోఆపరేటివ్ స్పిన్నింగు మిల్లుల ద్వారా 1/4 వ వంతు తీసుకుంటామని చెబుతున్నారు. అ ఎంత మాలును నష్టాయి చేయడానికి? ఈ నాలుగవ వంతు ఎంతవరకు సరిపోతుంది? ఆ మిగతా దానిని ఆవలు మిల్లులనుంచి అయినా కొని, సబ్సిడీ రేటు మీద అయినా అంతవరకు, కేంద్రప్రభుత్వం మంజూరు చేసి లైసెన్సులు ఇచ్చి ఫ్యాక్టరీలు పెట్టే దాకా నష్టాయి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటుందా? కేవలం మాత్రే కాకుండా రంగులు రసాయనాలు కూడా సమస్యగా ఉంది. ఆ రంగులు లైసెన్సులు కూడా వారికి నష్టాయి చేయడానికి పూనుకుంటారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, మనకు 6 లక్షల బేళ్ళు కావలసి ఉంది. ఇప్పుడు మనకు 2.80 లక్షల బేళ్ళు కోపరేటివ్ సెక్టరులో నుంచి 45 వేల బేళ్ళు మాత్రమే సమకూర్చుకో గలుగుతున్నాము. మిగతా 3.20 లక్షల బేళ్ళు కూడా తమిళనాడు నుంచి ముఖ్యంగా ఎక్కువగా వస్తున్నది. ఈ కరువు నివారణకి 11 లక్షల స్పిండిల్స్ పెట్టవలసిన అవసరం ఉన్నది. సత్వత్సరానికి ఉన్న మిల్లులనుంచి మూడు లక్షల 20 వేలు బేళ్ళ దూది వారు వాడుతున్నారు. ఉత్పత్తి మాత్రం మీరు లక్షల బేళ్ళకు సరిపడే [illegible] తెప్పించుకుంటున్నాము. కాని మనం వారు కుంటున్నది 3 లక్షల 20 వేల బేళ్ళ మాత్రమే. మిగిలినది అంతా కూడా [illegible] వాళ్ళకు వెళ్ళిపోతున్నది. [illegible] పరిపూర్ణంగా [illegible]

కోవాలి. ప్రభుత్వం తప్పకుండా చేనేత పరిశ్రమ వారికి ఈ సమస్యను ఆదుకుంటూ వచ్చింది. ఇక్కడ ఉన్నటువంటి సహకార సంఘాలు మిల్లులనుంచి 55 వ శాతం ముతక నూలు కండెలను పరిశ్రమలవారికి ముట్ట చెప్పాలి దాని కోసం నూటికి 25 తక్కువకు ఆ నూలును చేనేత వారికి అందజేయాలి. ఆ 25 శాతము కూడా ప్రభుత్వ సబ్సిడి ఆ నూలు మిల్లులకు ఇస్తామని కూడా గౌరవనీయులైన సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రభుత్వం పెట్టబోయే పరిశ్రమలు ప్రయివేటు రంగంలోనా సహకార రంగంలోనా అని అడిగాను. దానికి వారు ఏమీ సమాధానం చెప్పలేదు. రంగులు రసాయనాలు కూడా సప్లయి చేయడానికి పూనుకుంటారా అని అడిగాను. దానికి సమాధానం లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇది కోపరేటివ్ సెక్టారు ద్వారా పెట్టడానికి నిర్ణయం ఉన్నది. ఐనప్పటికి కూడా ఎవరైనా ప్రయివేటు రంగంలో కూడా ముందుకు వచ్చి దానికి లక్షణం వెంబనే ఒక నిర్దిష్టమైన గడువులో ప్రారంభం చేస్తాము అని అంటే వారికి కూడా లైసెన్సులు ఇచ్చే పద్ధతి యోచిస్తున్నది అని కూడా గౌరవ నీయులైన సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్ (పిడ్డిపేట) :— రెండు సార్లు కూడా రంగులు రసాయనాల విషయంలో అడుగడుగు జరిగింది. సరే దానికి సమాధానం రాలేదు. ఫరవా లేదు. మేము ఏమీ దానికి అనడానికి వీలు లేదు. కాని సమాధానాలు అడిగితే ఉపన్యాసాలు చేయడం ప్రశ్నోత్తరాల సమయంలో బాగుండదు అని నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

Transfer of the Work of Completing Srisailam Multipurpose Project to Andhra Pradesh Electricity Board.

96—

*212-Q.—Sri Koneru Nageswara Rao (Kothagudem):—Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that the Government propose to transfer the work of completing the Srisailam Multi-purpose Project to the Andhra Pradesh State Electricity Board, taking it away from the Irrigation Department;

(b) if so, whether there is any possibility of retrenchment of employees due to the said transfer; and

(c) the steps proposed to be taken by the Government to absorb them?

One-Man Committee on the Losses to A.P.S.R.T.C.

97 –

*268-Q.—Sarvasri M. Omkar, N. Raghava Reddy, M. Ramkishan Rao (Khammam), M. Yerraiah Reddy (Bhadrachalam), Vasanta Nageswara Rao and Smt. M. Swarajyam (Tungaturthy):—Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that Prof. J. Satyanarayana constituted as 'One-Man Committee' submitted the report in regard to the losses and causes thereof and remedial measures thereto in the A.P.S.R.T.C.;

(b) whether the copy of the said report be placed in the Floor of the House; and

(c) the action taken on the recommendation of the said Report?

రవాణాశాఖ మంత్రి (శ్రీ ఎన్. సత్యనారాయణ) :—

(ఎ) అవునండీ. ప్రొఫెసర్ జె. సత్యనారాయణగారు తమ నివేదికను సమర్పించినారు.

(బి) ఆ నివేదిక చాల పెద్దదిగా ఉన్నందున సభా సమక్షములో ఉంచడానికి అవసరమైన ప్రతుంను తీసి యివ్వలేకపోయెను. అయినప్పటికి గౌరవసభ్యుల ఉపయోగార్థం శాసనమండలి గ్రంథాలయంలో ఉంచడానికి 5 ప్రతులను అందచేయడం జరిగింది.

(సి) నివేదికలోని సిఫార్సులు పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ ప్రశ్నను వాయిదా వేయండి. ఎందుచేతనంటే ఈ సిఫార్సులు పరిశీలనలో ఉన్నాయి అన్నారు. మేము అడగడానికి దీనిని యెక్కడ ముట్టుకోవాలో, యెక్కడ ముట్టుకోకూడదో అర్థం కాకుండా ఉంది.

మిస్టర్ స్పీకర్:— వారు సమాధానం చెప్పినారు. మీరు యేమైనా అనుమానం ఉంటే వేరే క్రొత్త ప్రశ్న పంపించండి.

శ్రీ వి. నాగేశ్వరరావు :— ప్రొఫెసర్ జె. సత్యనారాయణగారు ఆర్. టి. సి. నష్టాల పైన ఆయన చేసిన సిఫార్సులు పెద్ద గ్రంథం యిచ్చినారు. అయితే యీ ఆఫీసర్ల అవినీతి కాని అసమర్థత కాని యీ నష్టాలకు కారణం అని సూచించినారా ?

శ్రీ ఎన్. సత్యనారాయణ :— అందులో అవినీతి గురించి లేదు కాని, There are leakages to the extent of Rs. 4.50 Lakhs.

శ్రీ వి. నాగేశ్వరరావు :— లీకేజస్ కాదు. ఆపలు మంత్రిగారు యీ నివేదికను పరిశీలించినారా ?

శ్రీ ఎన్. సత్యనారాయణ :— పరిశీలనలో ఉందని చెప్పినాను. పరిశీలించినారా అంటే అర్థం యేమిటి ? పరిశీలించిన తర్వాత చెప్పగలను.

శ్రీ పి. నాగేశ్వరరావు :— 7,000 బస్సులు, 70,000 మంది కార్మికులు ఉన్నటువంటి యిది రాష్ట్ర ప్రజలను నిరంతరం ఆందోళన చేసేటటువంటి ప్రశ్న వేస్తే వేరే ప్రశ్న వేయమంటే యెట్లా ?

శ్రీ ఎన్. సత్యనారాయణ :— Lower efficiency in respect of stores and fuel అన్నారు. కాని యినెఫిషియన్సి అనలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) : మామూలుగా మంత్రులు అర్థం చేసుకొని పరిశీలిస్తారా ? పరిశీలన చేసి అర్థం చేసుకుంటారా ? అర్థం చేసుకొని పరిశీలన చేసి తర్వాత అర్థం చేసుకుంటారా ?

శ్రీ ఎన్. సత్యనారాయణ :— అర్థం చేసుకోవడానికి పరిశీలిస్తాము.

శ్రీ ఎస్. వెంకటసుబ్బయ్య (గుంటూరు–పశ్చిమ) : — ఈ నివేదిక సమర్పించినవారు. ఏ కారణాలు పెట్టినారున్నారు. మినిష్టరు గారు దానిని సూక్ష్మ రూపంలో సమస్యలు అర్థం చేసుకున్నారు. ఈ సూక్ష్మ రూపంలో వారు అర్థం చేసుకున్న సిఫార్సులు కనీసం పబ్లిక్‌కు తెలియాలి కదా ? పెద్ద పుస్తకాలు పెట్టి వీరే చూసుకోండి అంటే యెట్లా సాధ్యం అవుతుంది ? ఈ సూక్ష్మ రూపంలో వారు పెట్టిన సిఫార్సులు యేమిటి . చర్యలు విషయం ఆ తర్వాత వస్తుంది.

శ్రీ వి. వాగేశ్వరరావు :— ఆయన సూచన సారాంశం చెప్పమనండి.

డా. వై ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :— ఈ టూరిస్ట్ పర్మిట్లుగా హైదరాబాదు నుండి ఎవరెవరికి వేటి మీద ఇచ్చినట్టి ? ప్రతి రోజు హైదరాబాదు నగరం నుండి యిలా ఎంతమందికి ఎటు వెళ్ళడానికి ఎన్ని ఎంతల . బస్సులు అవసరమో ఆ. టి. సి. . . . ఎస్తుందో ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? వస్తే దీనికి సంబంధించి ఏమి ?

శ్రీ ఎన్. సత్యనారాయణ :— ఇది చాలా ప్రశ్నలు అయినా కాని అది ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఎట్లా అయితే వాటిలో ప్రవర్తిస్తున్నాయి . ఆ కోణంలో ఏ పాయింట్ పోయినాయి. There is capital erosion to the extent of 72 per cent. Impact of inflation since 1978-82 is 181.12 crores. Impact of inefficiency is one crore. There are losses during 1978-82 to the tune of Rs. 49.60 crores. The other causes identified by him for the losses incurred by the Corporation are in respect of leakages of revenue—approximately Rs. 4.5 crores per annum. He also suggested some measures among others to reduce losses like improvement in performance and automatic fare revision, etc.

వాయిదా వేయమన్నాను. లేదు యేమన్నార్థంలో దీనికి వేరే ప్రశ్న పంపించండి అడ్మిట్ చేస్తామన్నాను. అంతటితో యిది అయిపోయింది. దీనికి కాంయూషన్ చేసే బదులు వేరే యిన్యూ తీసుకోవడం మంచిది. తర్వాత శాసనసభలో గౌరవసభ్యులు కోరి నట్లుగా కేవలం వేరే ప్రశ్న అడ్మిట్ చేయడమే కాకుండా దీనికి ప్రత్యేకంగా డిస్కషన్‌కు పైనల్ కూడా ఎలాట్ చేస్తే మంచిది.

మిస్టర్ స్పీకర్ :— ఓ. కే.

Supply of Free Meal to Old People Above 60 Years.

98—

*179-Q.—Sri D. Sambasiva Rao Chowdary (Bodhan):—Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government propose to supply Free Meal to the destitute old people of above 60 years throughout the State where there are no old-age homes on the analogy of Mid-day Meal Scheme to the School Children; and

(b) if so, the time by which it will come into force?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. సాంబశివరావు చౌదరి :— మంత్రి గారు మొట్టమొదటిదానికి లేదని 9-00 a.m. అన్నారు. అనాథ పసివాళ్ళకు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి పథకాలేమయినా ప్రభుత్వము ముందు వున్నాయా ? ఇప్పుడు ఇస్తున్న పెన్షన్ ఎక్కువ చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? గృహాలు లేకపోతే కనీసం భిక్షాటన విరుద్ధ మనకు రాష్ట్ర ప్రభుత్వము చర్య తీసుకొంటున్నదా ?

*శ్రీమతి కె. ప్రతిభా భారతి :— వృద్ధులకు వారుగు హోములు స్టేట్ మొత్తం మీద నడుస్తున్నాయి. వీటిలో రెండు, కరీంనగర్‌లో ఒకటి, మరొకటి విశాఖ పట్టణంలో వున్నాయి. భోజన సదుపాయాలు అన్నీ వున్నాయి. లక్ష 45 వేల మందికి వృద్ధాప్య పెన్షన్ యివ్వడం జరుగుచున్నది. రేట్లను పెంచడం గురించి ప్రభుత్వము పరిశీలన చేస్తున్నది.

Setting up of Old Age Homes in the State.

99—

*180-Q.—Sri D. Sambasiva Rao Chowdary:—Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government propose to set up Old-Age Homes to the Destitute Old People of above 60 years throughout the State; and

(b) if so, when it is likely to come into force?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. సాంబశివరావు చౌదరి :— కనీసం, గృహ నిర్మాణము లేకపోయినా వృద్ధుల ఆశ్రయాలను నిర్మించి అయినా వారిని వుంచే అవకాశాలున్నాయా ?

* శ్రీమతి కె. ప్రతిభా భారతి :— హోమ్స్ అనేవి రాయలసీమ, తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో ప్రాంతానికి ఒక్కొక్కటి చొప్పున వృద్ధులకు గృహాలను ఏర్పాటు చేసే ఆలోచన కన్సిడరేషన్‌లో వుంది.

శ్రీమతి గాంధి మాదవి (విశాఖపట్టణం—1) :— నాలుగు గృహాలను ఏర్పాటు చేశామని మంత్రి గారు అన్నారు. మిగతా ప్రాంతాలలో రాష్ట్రమంతటా వృద్ధుల గృహాలను ఏర్పాటు చేయడం ఆలోచనలో వుందా ? పెన్షన్ ఎంత మందికి ఇచ్చారు ? ఎంత మందికి యివ్వవలసి వుంది ? పెన్షన్ పెంచే విషయం ప్రభుత్వ దృష్టిలోవుందా?

* శ్రీమతి కె. ప్రతిభా భారతి :— నేను మొదటి ప్రశ్నలోనే సమాధానం చెప్పడం జరిగింది. స్టేట్ మొత్తం మీద నాలుగు హోమ్స్ వున్నాయి. రెండు హైదరాబాదులో, ఒకటి కరీంనగరంలో, నాలుగవది బందరులో వుంది. సారీ మొదటి ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పడంలో నాలుగో హోమ్ విశాఖపట్టణంలో వుందని అనడం పొరపాటైంది. వృద్ధుల పెన్షన్ క్రింద లక్ష, 45 వేల మందికి ప్రస్తుతం ఖర్చు చేయడం జరిగింది. రేట్లు పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— మంత్రి గారు ప్రశ్నలో లేనిది సమాధానము చెబుతున్నారు. పెన్షన్ గురించి చెబుతున్నారు. వృద్ధుల ఆశ్రయాలు రాష్ట్రమంతటా సెంటర్స్ అవుతారా అని ప్రశ్న వుంది. సమాధానంగా మూడు ప్రాంతాలకు మూడు నెల కొల్పడమని అన్నారు. ఇపుడున్న నాలుగు గృహాలలో ఎక్కడెక్కడ ఎంతెంత సంఖ్యలో వున్నారు ? మిగతావి ఏర్పాటుచేసే వాటిల్లో ఎంత సంఖ్యకు ఏర్పాటుకు చేయబోతున్నారు ? దీనివల్ల వచ్చిన అనుభవం దృష్యా దీనికగ్గ్యే ఖర్చు చెప్పగలరా ? ఒకే సభ్యుడు అడిగిన ప్రశ్న, ఒకేతీరు ప్రశ్న ఇక్కడ రెండు సారులు వచ్చింది. ఇది ఎలా వచ్చింది ? ఇక్కడ సెక్రిటేరియట్ చూడవలసి వుంది.

మిస్టర్ స్పీకర్ :— మీరు అడిగిన దానికి జవాబు చెప్పారు కదా ?

* శ్రీమతి కె. ప్రతిభా భారతి :— వున్నటువంటి నాలుగు హోమ్‌లలో, హైదరాబాదులో పురుషుల హోంలో 60 మంది, తారనాకలో వున్న స్త్రీల హోంలో 50 మంది వున్నారు. కరీంనగరులో 50 మంది పురుషులలో వుంది. మచిలీపట్టణంలో 54 మంది పురుషులు, 24 మంది స్త్రీలకు వుంది. 1982–83లో అయిన ఖర్చు రూ. 7,72,630 లు. ఈ సంవత్సరములో ఖర్చు విషయాలు నా దగ్గిర లేవు. తరువాత తెలియజేస్తాను.

కుమారి టి. వెంకటరత్నం (చీపురుపల్లి) :— వృద్ధాప్య పెన్షన్ విషయం పరించి బాగుగా తెలిసిన తహశిల్‌దారుని అడుగగా వారేమన్నారంటే, ఒక జిల్లాలో ఎలుగురికి పెన్షన్ యిస్తే, అందులో ఎవరయినా చస్తేతప్ప కొత్తవారికి పెన్షన్ యివ్వడం లేదని వారు అన్నారు. పాతవాళ్ళు చచ్చిపోతేనే కొత్తవాళ్లకు యివ్వాలనేది రూల్సులో వుందా ? తహశిల్‌దారు చెప్పినది వాస్తవమేనా ? కొత్తవారికి యిస్తున్నారా ? లేక పోతే చచ్చిపోతేనే కొత్తవారికి యిస్తారా ?

శ్రీమతి ప్రతిభా భారతి :— ప్రత్యేక ప్రశ్న వేస్తే గౌరవ సభ్యులకు సమాధానం చెప్పడం జరుగుతుంది.

Setting up of a Separate Vigilance Squads to Check Corruption in Social Welfare Hostels.

100—

*194-Q.—Sri Koneru Nageswara Rao (Kothagudem):—Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether there is any proposal to set up Separate Vigilance Squads to check corruption in Social Welfare Hostels in the State; and

(b) if so when the proposal is likely to materialise?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇంద్రసేనా రెడ్డి (మలక్ పేట) :— హాస్టలు విద్యార్థులు, అధికారులు ఇద్దరు కలిసి కుమ్మక్కయి, దొంగ సర్టిఫికెట్స్ పెట్టి ఫండ్సును కాజేస్తున్నారు. దానిని అరికట్టడానికి ప్రభుత్వము ఏ చర్య తీసుకొంటున్నది ?

* శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గౌరవసభ్యులు చెప్పిన విషయంపై తప్పకుండా చర్య తీసుకుంటాము. ప్రభుత్వము, జి.ఒ. ఎం. ఎస్. నెం 101. తేదీ 17-7-82 ప్రకారము ఒక కమిటిని వేసింది. శాసన సభా సభ్యులు ,విధాన పరిషత్తు సభ్యులు, రాజ్యసభ సభ్యులు అందులో సభ్యులుగా వుంటారు. స్థానిక సమితి అధ్యక్షులు సభ్యులుగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి సభ్యుడుగాను, బి.డి.ఒ. సభ్యుడుగాను, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కన్వినర్‌గా వుంటారు. ఇది ప్రతి పంచాయితి సమితిలో వసతి గృహ సలహా సంఘాలుగా ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీమతి గాంధి మాధవి :— పంచాయితీలలో కమిటీలను వేస్తామని అన్నారు. మరి కార్పొరేషన్ స్థాయిలో వున్న వసతి గృహాలన్నిటికి విడిగా సంఘాలను వేరుగా, ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఈ కమిటీలను 1[illegible]-82 న వేయడం జరిగింది. గౌరవ సభ్యులు చేసిన సూచనను పరిశీలన చేస్తాము.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS.

Revival of G.O. Enhancing Age Limit for Recruitment.

100-A

S.N.Q. No. 414-V—Sarvasri K. Mruthyunjayam (Karimnagar), C. Jangareddy (Shyampet), A. Narendra (Himayatnagar) and Indrasena Reddy:—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the G.O. issued by the previous Government enhancing the age limit for recruitment from 28 years to 34 years, has expired by 1981;

(b) whether the Government will revive that G.O.;

(c) if not, what would be the fate of unemployed persons who crossed the age limit; and

(d) whether it is not proper to enhance the age limit for recruitment as was done in the past under the said G.O. in view of the vacancies to be filled up by the Government consequent to the reduction of retirement age from 58 years to 55 years?

శ్రీ వి.వి.కె. రామారావు:—

(ఎ) అవునండి. [illegible] సర్వీసులలో నియామకం కొరకు గరిష్ఠ వయఃపరిమితి [illegible] సంవత్సరాలు పెంచుతూ తాత్కాలికంగా ఇచ్చిన [illegible] 7-1981 తేదీ నుండి ఒక సంవత్సరం పొడిగిస్తూ 13-8-1981 తేదీ ప్రధాన పరిపాలన (సర్వీసులు) [illegible] 430లో ఉత్తర్వులు చేశారు, ఆ కాల పరిమితి 17-1982తో ముగిసింది.

శ్రీ సి. జి గారెడ్డి :-- 'బి' కి ఎమాధానంగా చేదని అన్నారు. పోయిన ప్రభుత్వము ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలలో ఎంప్లాయిమెంట్ పొచెన్సయల్ తక్కువగా వుంది కాబట్టి, రిక్రూట్‌మెంట్ వయ:పరిమితిని 28 సంవత్సరాలనుండి 34 సంవత్సరాలకు పొగించారు. ఇపుడు ఖాలీలు ఎక్కువగా వస్తున్నాయి కాబట్టి ఆ ఖాలీలను భర్తీ చేయుటకు గాను పాత జి. ఒ. ప్రకారం, ప్రభుత్వము ఎందుకు 34 సంవత్సరము లకు వయస్సును పొడిగించుటకు అభ్యంతరము చెయ్యవచ్చునా ? ఈ వయ:పరిమితి పెంచనపోతే వారికి పర్మనెంటుగా ఇక వారి జీవితంలో ఉద్యోగమురాకుండవచ్చు. అందు వల్ల రిక్రూట్‌మెంట్ వయ:పరిమితిని 28 సంవత్సరాల నుండి 34 సంవత్సరాలకు ప్రభుత్వము పొడిగిస్తుందా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— 1967–75 సంవత్సరాలమధ్య సర్వీసు కమిషన్ వారి రిక్రూట్‌మెంటు లనేక కారణాలవల్ల లగిపి యింది. ఆ లెవల్ రిక్రూట్‌మెంట్ లేని కాలంలో ఆ వయో అర్హత పొగొట్టుకున్న వారికి ఓ టైమ్ రిమిట్ మొదటిసారిగా ఖాళీచ్చినపుడు గడువు పెంచాలని రాయలీ యివ్వడం జరిగింది. 15–6–1976 లో మొత్తం ఉద్యోగాలు అర్హతకు వయస్సు పరిమితిని 3 సంవత్సరాలకు పొడిగించారు. అది సర్వీసు కమిషన్ పరిధిలో ఉన్నవారికి మాత్రమె వర్తిస్తుంది. ఆ తరువాత 27-4-1978 లో పరిధిలో ఉన్నవారికి అందరికి కూడా 6 సంవత్సరాలు మరల పొడిగించారు. ఆ తరువాత 1–7–1982 తరువాత ఏ సంవత్సరం ఆ సంవత్సరం ఆ గడువు పొడిగిస్తూ వచ్చారు. ఆఖరి సారి యీ గడువు మరల పొడిగించ మని చెప్పిన తరువాత పబ్లిక్ సర్వీసు కమిషన్‌వారు దానిని పొడిగించడానికి నిరాకరించారు. ఇదే ఆఖరిసారయితే 1–7–1982 వరకు మాత్రమె పొడిగిస్తూ అప్పటిలో దానిని అంతం చేసారు. దీని విషయంలో భవిష్యత్తులో ఏమీ చేయాలి అనేదానికి సెక్రటరీస్‌ను మాట్లాడుకు పిలిచినపుడు యీ గడువును పొడిగించవలసిన అవసరం లేదని తీర్మానం చేసి, మాటల యిట్లాగు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. మృత్యుంజయం :— ఇపుడు ఇంటికి ఒక ఉద్యోగం యివ్వడానికి ఒక పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు విన్నాము. ఇపుడు 10 సంవత్సరాలు సర్వీసు కమీషను నిర్వహించని కారణంగా అర్హత కోల్పోయినవారి వయో పరిమితిని పొడిగించే సౌకర్యం కల్పించాలి. ఇపుడు 55 సంవత్సరాల రిటైర్‌మెంటు కారణంగా 18, 20 వేల ఉద్యోగాలు ఖాలీలు వస్తున్నాయి. ఇన్ని ఉద్యోగాలు ఒకసారి వస్తున్న కారణంగా యీ వయోపరిమితి జి. ఒను మరల పొడిగిస్తే చాలామందికి ఉద్యోగాలు దొరికే అవకాశం ఉంటుంది. కాబట్టి యీ విషయాన్ని పరిశీలన చేస్తారా ? లేకపోతే 27–33 సంవత్సరాల మధ్య వారికి ఉద్యోగాలు దొరికే అవకాశం ఉండదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఖాలి అయితున్న ఉద్యోగాలకు పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా రెగ్యులర్ రిక్రూట్‌మెంటు జరుగుతోంది. ఇపుడు మరల వయో పరిమితిని పొడిగిస్తే ఇపుడు ఉన్న వారికి వయోపరిమితి దాటిపోతుంది. అయితే [illegible] సభ్యులు యిచ్చిన సలహాను మరల పరిశీలన చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఎన్నికే సర్వీసు కమిషను వారు పరీక్షలు నిర్వహించడం వంటివల్ల వయోపరిమితి దాటిపోయిందికాని కాండిడేట్సు లక్ష్ ఏమీ లేదు. చదువు పూర్తిచేసుకున్న వెంటనే ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో రిజిష్టరు చేసుకున్నారు. కాని వారికి ప్రభుత్వం ఉద్యోగాలు యిప్పించలేకపోయింది. అందువల్ల ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో రిజిష్టరు చేసుకున్న తేదిని లెక్కకు తీసుకొని ఉద్యోగాలు యివ్వాలని యాక్టును అమెండు చేస్తే యీ సమస్య లేకుండా పోతుంది. అందువల్ల దీని విషయంలో క్షుణ్ణంగా పరిశీలన చెయ్యారి లేకపోతే తరువాత వచ్చినవారికి కూడా ఏజి లిమిట్ దాటిపోతుంది.

శ్రీ ఎన్. టి. రామారావు :— పబ్లిక్ సర్వీసు కమిషను వారు దీనికి ఒక అభ్యంతరం వ్యక్తంచేసారు. ఈ మాట్లు విషయంలో మనము అందరము కలిసి పరిశీలన చేయాలి. ఎలా ఎక్కడ చేస్తే బాగుంటుందో ఆలోచించి చేస్తామని చెప్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :— సర్వీసు కమిషన్ వారు ఎటువంటి లేని పేరుతో ఎక్కడినుంచో పట్టుకొని వచ్చి ఒక్కసారిగా ఈ పోస్టులన్నీ భర్తీ చేస్తామని జేస్తూ వచ్చారు. ఉదాహరణము యిస్తున్నాను సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటులో రిక్రూట్‌మెంటు 1981 లో ఇంటర్వ్యూలు పిలిచారు. అటువంటి సందర్భంలో 1981 సంవత్సరంలో సెలెక్టు అయినవారికి అప్పాయింటుమెంటు ఆర్డర్సు యిచ్చి ఎందుకో ఒకరు మాత్రం 34 సంవత్సరాలు ఉన్న వారికి ఆర్డర్సు యివ్వలేదు. అందువల్ల వారు సెలెక్టు చేసిన వాటికి ఉన్న వయస్సు దృష్టిలో పెట్టుకొని వారికి ఉద్యోగాలు యిచ్చే విషయం పరిశీలన చేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— హోమ్ గార్డ్సు సెలెక్షను కాపి గవర్నమెంటు అయినా వారు చెప్పిన విషయాన్ని పరిశీలన చేస్తాను

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఇది హోమ్ గార్డ్సులకు సంబంధించి కాదు The Chief Minister had misunderstood my question. I had not said they were recruited as Home Guards. They were recruited as Constables and appointment orders were not given to them.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :— ఈ వయోపరిమితి పొడిగించడం సమస్యకు పూర్తి పరిష్కారం కాదు. దీనివి వీలో 5 నిమిషాలు కూర్చొని చర్చించి నిర్ణయించేది కాదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు యీ వయోపరిమితిని మరల పొడిగిస్తే మరల 28—33 లోపల వారికి కూడా ఉద్యోగాలు రాకుండా ఉన్నవారు యువకులైనా వారి విషయానికి సంబంధించింది కాబట్టి యిపుడు తప్పు వారిది కాదు కాబట్టి సమాజం [illegible] వారిని శిక్షించడానికి వీలు లేదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు [illegible] పెంచడంవల్ల [illegible] వారు ఎవరో వారికి ఆది నుంచి యిచ్చారు. ఉన్నవారికి ఉద్యోగం లేదు, కాని సిఫార్సులు వారికి ఎక్కువ ఉన్నందువల్లనో పబ్లిసిటీ లేదు. ఈ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా [illegible] రాయలసీమ [illegible] వారు [illegible] నిర్ణయం చేస్తే

10 సంవత్సరాల గాప్‌లో ఉన్నవారిని నిర్లక్ష్యం చేసినట్లు అవుతుంది. పోయిన సంవత్సరం యిచ్చిన జీ. ఓ. కొనసాగడానికి మరల పరిశీలన చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా, ఎంతో నాడు ఉన్న పరిస్థితిని గౌరవసభ్యులు చెప్పారు. ఏ సంవత్సరం ఆ సంవత్సరం పాడిగించుకుంటూ పోతే యీ సమస్య అట్లాగే ఉంటుంది, అయినా గౌరవసభ్యులు యిచ్చిన సలహాలను దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించడానికి ఏ విధంగా చేయాలో ఆ విధంగా ఆలోచన చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అందరికి ఉపాధికల్పన చేస్తామని చెబుతూ యిప్పుడు ముఖ్యమంత్రిగారు 28—33 సంవత్సరాల మధ్య ఉన్నవారి విషయంలో ప్రభుత్వ ఉద్యోగాలు యివ్వడానికి శాశ్వత పరిష్కారం చేసే విషయంలో ఆలోచన ఏమి చేస్తున్నారో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు.

శ్రీ యన్. టి. రామారావు :— ఇది గతంలో చేసిన నిర్ణయం. దానిని పరిశీలన చేస్తానని మనవిచేస్తున్నాను.

Loop Holes in the Andhra Pradesh Cinematography Act.

100-B—

S N.Q. No. 416-Q—Sarvasri Vasanta Nageswara Rao, G. Butchaiah Chowdary (Rajahmundry):—Will the Chief Minister be pleased to state

(a) whether it has been brought to the notice of the Government that the local bodies and Government are losing revenue on account of certain loop-holes in the Andhra Pradesh Cinematography Act, and

(b) whether there is any proposal with the Government to fix slab rates of tax for cinema theatres?

శ్రీ యన్. టి. రామారావు :—

(ఎ) లేదండీ.

(బి) 25 వేలపరకు జనాభా ఉన్న పట్టణాలలో కాంపౌండింగ్/స్లాబు రేట్ల ప్రకారం పన్ను విధించే పద్ధతి ఇదివరకే అమలులో ఉండి ఈ పద్ధతిని ఇంకా పెద్ద పట్టణాలకు కూడా విస్తరింప చేయాలన్న విజ్ఞాపనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— వస్తున్న సినిమాలో గ్రిఫ్ట్ వల్ల వాస్తవంగా ఈ సినిమా హాల్స్ గ జమానుకు వచ్చే ఆదాయం ఎక్కువగా ఉంది. చట్టంలోని వాళ్లకు రక్షణ ఉంది, స్థానిక సంస్థలవిర్వహణ చాలా కష్టంగా ఉంది [illegible] తిలాపాపం చేసి, స్లాబు రేటు కాని ఏదైనా అక్ట్ కాని తెచ్చి [illegible] ఉపయోగ పడేటట్లు [illegible] ప్రభుత్వం ఏమైనా [illegible]

శ్రీ ఎన్. టి. రామారావు :— వాస్తవంగా రావలసిన దానికంటే ప్రభుత్వానికి తక్కువ ఆదాయం వస్తున్న మాట వాస్తవమే. దానికి అనేక కారణాలున్నాయి. ఈ నాటి ప్రవేశ రుసుము పాత వద్దలిలోనే ఉంది. కనుక అడ్మిషన్ చార్జీ పెంచితే ఆదాయం పెరుగుతుంది. దానివల్ల వటిష్టమైన వినోదం పన్ను ఏ విధంగానూ ఎగ వేయకుండా దానిని రాబట్టడంలో అన్ని ప్రయత్నాలు చేస్తే ఇప్పటున్న దానికంటే 70 నుండి 80 శాతం వరకూ ఈ పన్నుపై పెంచవచ్చును. అందుకు తగిన సవరణలు జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అనేక పట్టణాలలో థియేటర్లు చెల్లిస్తున్న పన్ను పరిశీలిస్తే, హౌస్‌ఫుల్‌తో ఆగుతున్న ఎ. సి. థియేటర్లు 2, 3 లక్షలు చెల్లించాలి, నాన్ ఎ. సి. థియేటర్లు 6, 7 లక్షలు చెల్లిస్తున్నాయి. ఆ వరిస్థితులలో ఒక పట్టణంలో ఎక్కువ మోహాన్ని ఉన్న చోట రెండు, మూడు లక్షల రూపాయలు నష్టం వస్తోంది. సమర్థవంగా వేల్స్ టాక్స్ డిపార్ట్‌మెంటు వారు ఏదైన చర్యలు తీసుకోకుండా, థియేటర్ల యజమానులతో కుమ్మక్కైనందువల్ల ఈ నష్టం వస్తోంది. కాకినాడ, రాజమండ్రిలో విజయాలు సేకరిస్తే, ఇది బైటపడింది. థియేటర్లలో ఇచ్చే టికెట్స్‌పై వేసే సర్ చార్జీ ఎక్కడా కనబడకుండా ఉంటోంది. దీని వల్ల ప్రభుత్వానికి పాలిటికి ఏచ్చే ఆదాయం తగ్గుతుంది. ఏమ్యూజ్‌మెంట్ టాక్స్ ఎక్కువగా పెంచలేక పోతున్నారు కనుక ప్రత్యేకంగా ఈ పన్నులు వసూలు చేయగలిగితే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. తద్వారా లోకల్ బాడీస్‌కు కూడా కొంత ప్రయోజనం కలుగుతుంది.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవసభ్యుల సూచనలలో ఏ మాత్రం పాల్లులేదు. ఈ థియేటర్ల వలన రావలసినంత ఆదాయం ప్రభుత్వానికి రావడం లేదు. ఎగ్గొట్టి వస్తోంది. లోకల్ బాడీస్ పట్టణాలలో ఎక్కువగా ఉన్నాయి. వాటి నిర్వహణకు నానా డబ్బు కావాలి. అభివృద్ధి కార్యక్రమాలు సాధించాలి. రావలసిన పన్ను రాబట్టడానికి ఈ ప్రభుత్వం నిర్ణయించింది. స్లాబు రేటును నిర్ణయించి, ఎంతవరకు ఇప్పటున్న అక్రమ విధానాలను అరికట్టగలమనే విషయాన్ని పరిశీలించగలను.

శ్రీ ఎన్. సిద్ధారెడ్డి (మధిర) :— అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేవన్ని సినిమా హాల్స్ మన రాష్ట్రంలో ఉన్నాయి. వి రాష్ట్రంలో చూడనంత మంది మన రాష్ట్రంలో సినిమాలు చూస్తున్నారు. కాని పొరిగిన రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో ఆదాయం తక్కువ. మద్రాస్‌లో వినోదం పన్ను రూ. 31 కోట్లు వస్తే, మన రాష్ట్రంలో రూ. 20 కోట్లు మాత్రమే వస్తోంది మరుంటే ఆక్కడ్డ సినిమా హాల్స్ తక్కువ చార్జీ తక్కువ. రూ. 11 కోట్లు ఎందుకు తక్కువ వస్తోంది. కనీసం ఆ మొత్తానైనా వసూలు చేయడానికి ఏర్పాట్లు చేస్తారా ? ఇంకా అదనంగా రావడానికి ఏమైనా ఏర్పాట్లు చేయగలరా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, ఈ దేశంలో తమిళనాడు తరువాత మన రాష్ట్రంలో ఎక్కువ హాల్స్ ఉన్నాయి చాలా డబ్బు మన దృష్టికి రావడం లేదు గౌరవ సభ్యులు చెప్పినట్లు రూ. 11 కోట్లు కాదు. రూ 40, 45 కోట వరకు మన ఆదాయం పెంచుకోవచ్చును. ఆందుకోసం పరిపూర్ణమైన ప్రయత్నంలో చేస్తామని మనవి చేస్తున్నాను.

Misbehaviour of Deputy Director, Social Welfare, Srikakulam with Girl Boarders.

100-C—

S.N.Q. No. 418-Q—Sri Vasanta Nageswara Rao:—Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the Boarders of Government College Girls Hostel, Srikakulam have submitted a representation to Government and to Director of Social Welfare, about misbehaviour of the Deputy Director of Social Welfare, Srikakulam with Girl Boarders in drunken mood after 10-00 p.m. on 17th December 1982;

(b) if so, the action taken by the Government and Director of Social Welfare against the officers in the matter;

(c) whether it is a fact that representation about the grievances of the inmates of Government College Girls Hostel, Srikakulam regarding the misbehaviour of the certain District Officials was submitted to Hon'ble Minister on 5th March 1983 during her recent visit to Srikakulam; and

(d) if so, the action taken?

శ్రీమతి ప్రతిభా భారతి :—

(ఎ) కాదండీ. శ్రీకాకుళంలోని డెప్యూటీ డైరెక్టరు పై కొన్ని ఆరోపణలుచేస్తూ శ్రీకాకుళంలోని బీలా గీత, హరిజన, గిరిజన, పేద ప్రజల సంఘం నుండి 24-2-1982వ ఒక విజ్ఞాపన అందింది.

(బి) ప్రభుత్వ పరిశీలనలోవుంది.

(సి) అవునండీ.

(డి) విచారణలోవుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, సోషల్ వెల్ఫేర్ డెప్యూటీ డైరెక్టరు తాగి హాస్టల్ వద్దకు వచ్చారని మొత్తం 150 మంది అక్కడ ఉన్న ఆడపిల్లలు సాంఘిక సంక్షేమ డైరక్టరుకు ఒక మహజరు విచ్చిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ? లేకపోతే సాంఘిక సంక్షేమ మంత్రిణి గారు శ్రీకాకుళం వందర్శించిన సమయంలో హాస్టల్‌లోని బాలికలు ఒక మెమొ ఇచ్చిన సంగతి వాస్తవమైతే అధికారిపై ఏ విషయాలేమిటి ? దానిపై తీసుకునే చర్యలు ఏమిటి ?

*శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ప్రత్యేకంగా డైరెక్టర్‌కు పంపిన మహజరు రాలేదు. శ్రీకాకుళం వెళ్లినప్పుడు, బాలికలు నాకొక మెమొ ఇచ్చారు. దానిని డైరెక్టరుకి పంపి చర్య తీసుకోవలసిందిగా కోరి రిపోర్టు ఇవ్వమనడం జరిగింది. ఇంకా రిపోర్టు రాలేదు.

శ్రీ ముసుంది నాగేశ్వరరావు :— అక్కడ జరుగుతున్న అన్యాయమైన పనులు బాలికలు ఇచ్చిన మెమొలో విషయాలు సభ ముందు ఉంచుతారా ?

*శ్రీమతి కె. ప్రతిభా భారతి :— 17–12–82 న వారు ఇచ్చిన మెమొ ప్రకారం, డెప్యూటీ డైరెక్టరు ఆ రోజు రాత్రి పది గంటల తరువాత ప్రొగి ఇంటికి పోయే త్రోవలో ఉన్న ప్రభుత్వ కళాశాల హాస్టల్ గృహంలో గల బాలికలతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ రకంగా రాత్రి వేళ 11.30 తరువాత కూడా ప్రొగి, అసభ్యంగా ప్రవర్తించడం డెప్యూటీ డైరెక్టరుకు పరిపాటి అయింది. దానిపైన వెంటనే ఎంక్వయిరి చేయించి అధికారిపై చర్యతీసుకోగలము.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— ఇది చాలా తీవ్రమైన విషయం. 17–12–82 న ఈ సంఘటన జరిగితే ఇంత వరకు ఆ డెప్యూటీ డైరెక్టరును సస్పెండ్ చేయకుండా, ఏదో చర్య తీసుకుంటామని, రిపోర్టు రావాలని చెప్పటం బాధ్యతారహితమైన మాట. విషయం మంత్రి గారి దృష్టికి రాగానే ఆ అధికారిని వెంటనే సస్పెండ్ చేయకుండా, కలెక్టరునుండి రిపోర్టు రావాలని, ఆ తరువాత చర్య తీసుకుంటామని చెప్పడం మంచిది కాదు. మంత్రి గారు కూడా ప్రెస్. రిపోర్టులో వ్రాయలేని విషయాలేవో ఉన్నాయి. వాటి పరిశీలించి వెంటనే చర్య తీసుకోవాలి. Who is that Deputy Director ? What is his name ? For how long he is there ? What is the immediate action the Government wants to take ? Immediately he should be kept under suspension.

*శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గౌరవ సభ్యుల సూచన ప్రకారంగా తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :— ఎంత కాలం లోపల ఈ దర్యాప్తు పూర్తి చేసి చర్య తీసుకుంటారు ? మేటర్ నెం–1 ఉన్న శ్రీమతి సత్యవతి అక్కే ఆమెను కలెక్టరుగారు నిబంధనలకు భిన్నంగా మేటర్ నెం–2 గా పోస్టు చేసిన మాట నిజమేనా? అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? నిబంధనలకు భిన్నంగా చేయడానికి కారణం ఏమిటి ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అట్లా జరిగింది. ఎందుకు ఆ విధంగా జరిగిందో కనుక్కోవడం జరుగుతోంది.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి :— వారి దృష్టి కి వచ్చినప్పుడు సమాధానము ద్వారా ఇంక్వైరీ పోస్టింగ్ జరిగిందని మంత్రి గారు ఒప్పుకున్నారు. ఎప్పుడు మీ దృష్టికి వచ్చింది? చర్యలు ఎప్పుడు వుంటాయి ? మేటర్ – 1 ఇరెగ్యులర్ పోస్టింగ్‌కు సోషల్ వెల్ఫేర్ డెప్యూటీ డైరక్టరు కాండక్ట్‌కు కలెక్టరు గారు వ్యవహరించడానికి ఏమైనా సబబుగా ఉందా? ఆ సంబంధ బాంధవ్యాల సంగతి వెబుతారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఏంబంధి బాంధవ్యాల సంగతి వాళ్ళు చూసుకుంటారు. ఎందుకు జరిగిందో డైరక్టరు గారికి ఇన్‌ఫారం చేసి ఇంక్వైరీ చేయించి చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— ఆ డిప్యూటీ డైరెక్టరు గారి పేరు చెప్పలేదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— సోమయాజులు

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:— డిప్యూటీ డైరక్టరు తాగి వచ్చి బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తే మూడు నెలలైనా ఇంకా విచారణ లేదు. ఆ విధంగా అసభ్యంగా ప్రవర్తించిన ఆఫీసరుపై చర్య తీసుకోలేదు. ఎప్పుడు చర్య తీసుకుంటారు ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఈ రోజునే చర్య తీసుకోడం జరుగుతుంది.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి :— శ్రీమతి సత్యవతి ఇరెగ్యులర్ పోస్టింగ్‌కు డిప్యూటీ డైరక్టరు కాండక్టుకు మధ్య ఉండే లింక్ గురించి ఆర్డర్ చేసుకోవాలి. సమగ్రమైన విచారణ చేయించాలి.

* శ్రీమతి కె. ప్రతిభా భారతి :— సమగ్ర విచారనే జరుగుతుంది.

శ్రీ వి. నాగేశ్వరరావు :— సత్యవతి గారికి సంబంధించి కలెక్టరు గారు ఒక విచిత్రమైన ఆర్డరు వేసారు. ఆదివారం నాడు మ్యాటన్–1 సత్యవతి గారు జగదాంబ అనే అమ్మాయిని సస్పెండ్ చేస్తే ఆ ఉత్తరువును రివోక్ చేసి తిరిగి జాయిన్ చేసుకుని, ఆదివారం పూట కలెక్టరేట్ ఎట్లా పని చేస్తుందో తెలియదు కాని ఆదివారం నాడే మ్యాటన్–1 ను మ్యాటన్–2 ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఆర్డరు ఇవ్వడం జరిగింది. దీనిపై సమగ్రమైన విచారణ జరపాలి. డిప్యూటీ డైరక్టరు సోమయాజులు చేసిన దానికి కలెక్టరు గారు మ్యాటన్‌కు వ్యతిరేకంగా ఉన్న దానిపైన, జగదాంబ అనే అమ్మాయి తప్పు చేస్తే ఆమెను సస్పెండ్ చేస్తే, అదే రోజున ఆమెను తిరిగి జాయిన్ చేసుకుని మ్యాటన్‌ను ఆదివారం పూట ట్రాన్స్‌ఫర్ చేయవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది ?

* శ్రీమతి కె. ప్రతిభా భారతి :— దీనిని గురించి దర్యాప్తు చేయించి వివరాలు సభకు తెలియచేస్తాం.

శ్రీ ఎం. ఓంకార్ :— నా సూచన ఏమిటంటే—కలెక్టరు గారి విషయంలో ఇందులో వ్యక్తపరచడానికి వీలులేని అభియోగం గర్భితమై ఉన్నది గనుక మరొక సీనియర్ ఆఫీసరును పెట్టి విచారణ చేయిస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— తప్పకుండా చేయిస్తాం.

Misappropriation of Scholarship Amounts by Directorate of Social Welfare.

100-D—

S.N.Q. No. 418-R—Sarvasri M. Venkatarama Naidu (Chandragiri), G. Shyama Rao (Palakonda), S. Prabhakara Rao (Narasannapet) and K. Yerrnnaidu (Harischandrapuram):—Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that several representations and petitions have been submitted to Government by the students of Osmania University and Engineering College during 1982 alleging huge amounts of misappropriation of scholarship amount by Directorate of Social Welfare, Hyderabad and District Social Welfare Officer, Urban I, Hyderabad:

(b) whether the matter has been referred to A.C.B. for detailed enquiry;

(c) if so, the action taken by A.C.B.;

(d) if not, the reasons for not referring to A.C.B.;

(e) whether all those officers involved in this misappropriation are still working and holding the same posts; and

(f) if so, whether it is not necessary to shift them to some other places to get an unbiased enquiry to be conducted?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—

(ఎ) అవునండీ. ఉస్మానియా విద్యార్థుల యూనియన్ నుండి 7-6-82 తేదిన ఒక విజ్ఞాపన పత్రం, హైదరాబాదులోని ఉస్మానియా ఇంజనీరింగు కళాశాలలోని కొంత మంది మెడూస్‌లు కులాల విద్యార్థుల నుండి 25-8-1982 తేదిన ఒక విజ్ఞాపన పత్రం ప్రభుత్వానికి అందాయి.

(బి) అవునండీ.

(సి) ప్రాథమిక దర్యాప్తు సంబంధించిన శాఖచేత జరిపించి ప్రథమదృష్ట్యా అవినీతి జరిగినట్లు నిరూపితమైతే కేసును అవినీతి నిరోధక శాఖకు పంపవలసినదని ఆ శాఖ డైరెక్టరు కోరారు.

(డి) ఇది ఉత్పన్నంకాదు.

(ఇ) హైదరాబాదు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ యు. కృష్ణమూర్తి ప్రస్తుతం డెప్యూటీ డైరెక్టరుగా పనిచేస్తున్నారు. జాయింటు డైరెక్టరు శ్రీ ఇ. రామమోహన్ అదేపదవిలో కొనసాగుతున్నారు. ఖైదీలు, అకౌంట్ల శాఖకు చెందిన అకౌంట్ల అధికారి శ్రీ ఆర్. హెచ్ రామారావు ను మరో శాఖకు బదిలీ చేశారు.

(ఎఫ్) ప్రాథమిక విచారణ నివేదిక అందినమీదట ప్రభుత్వం ఈ సూచనను పరిశీలించగలదు.

[illegible] ఎస్సీ విద్యార్థులు పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు పెట్టుకుంటే [illegible] వారు వాటిని మంజూరు చేయడంలేదు. ఈమధ్యనే ఈ [illegible] వారి సంబంధాలలో డబ్బు [illegible] చేసుకుని కుంభకోణం జరిగిందని 7-6-82

వాడు పిటిషను పెట్టినప్పటికి ఇంతవరకు ఏమి చర్య తీసుకోకపోవడం, ఎసిబి చేత సమగ్రమైన దర్యాప్తు ఇంతవరకు పూర్తి కాకపోవడం విచారకరం. ఎప్పటిలోగా రిపోర్టు సభ ముందు సమర్పిస్తారు ? ఇంతవరకు ఆ ఉద్యోగులను ట్రాన్స్‌ఫర్ చేయకుండా అదే స్థానంలో ఉంచడం అవ్యాయం కనుక మంత్రివర్యులు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

* శ్రీమతి కె. ప్రతిభా భారతి :— వారిపై ఆరోపణలతో విజ్ఞప్తి అందిన తరువాత అవినీతి నిరోధక శాఖ డైరక్టరు గారికి పంపి ఆ ఆరోపణలపై ఇంక్వైరీ చేయించాలని చేయించి ప్రాథమిక రిపోర్టు పంపించాలని అడిగాము. అవినీతి నిరోధక శాఖ డైరక్టరు ప్రభుత్వ శాఖయే ప్రాథమిక దర్యాప్తు చేయుట అవసరమని ఆయా ఉద్యోగులకు సంబంధించిన శాఖ ఉద్యోగులచేత ప్రాథమిక దర్యాప్తు చేయించాలని సలహా ఇచ్చారు.

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఆనాడు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న దాసు గారు ఎసిబి కి రిఫర్ చేయాలని సూచన చేసిన మాట వాస్తవమేనా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అవినీతి నిరోధక శాఖ డైరక్టరుకు పంపడం జరిగింది. వారు ప్రభుత్వ ఉద్యోగుల చేత ప్రాథమిక దర్యాప్తు చేయించాలని చెప్పడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :— ఉన్న వారిలో నిజాయతీ ఉన్న రామమోహనరావు, కృష్ణమూర్తి వంటి వారలను కావాలని కొంతమంది స్వార్థపర శక్తులు, మాజీ మంత్రి గారితో సహా, తమ ప్రయోజనాల కోసం కక్ష సాధించడానికి చేసే దుష్ట ప్రయత్నం సంగతి ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? డిపార్టుమెంటల్ ఉన్నతోద్యోగులు ప్రైమా ఫెసి కేసు లేదని చెప్పిన తరువాత కావాలని మంత్రి రేగగొట్టిన విషయం వాస్తవమేనా ? ఇప్పటికైనా ఇలాంటి నిజాయితీపరులపైన విరాధారమైన ఆరోపణలు చేసి ఏర్పించే కార్యక్రమానికి స్వస్తి చెబుతారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అటువంటివి నావద్దకు రాలేదు, వచ్చినప్పుడు చూస్తాము.

మిస్టర్ స్పీకర్ :— మిగతా రెండు ప్రశ్నలకు సంబంధించిన మంత్రులు లేరు కనుక తీసుకోడం లేదు.

CONDOLENCE MOTION.

re: Demise of Sri K. Rajamallu, former Minister.

Mr. Speaker:—I move:

"That the House expresses its deep sense of sorrow on the sad demise of Sri K. Rajamallu, former Minister."

మిస్టర్ స్పీకర్ :— శ్రీ కోడాడ రాజమల్లు గారి మరణానికి నా తరపున, పక్షాన వారి తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను. మాజీ మంత్రి శాసన సభ్యులు, శాశ్వత సభ సభ్యులు, ప్రాంతీయ సంస్థ అధ్యక్షులు అయిన శ్రీ కోడాడ రాజమల్లు గారు

మణించారని సభ వారికి తెలియచేయడానికి చాలా విచారిస్తున్నాను. వారు మంచిరికి చెలసివ వారు. ఇక్కడ శాసన సభ్యులుగా ఉండేవారు. కొంత కాలం మంత్రిగా ఉన్నారు, రీజినల్ కమిటీ అధ్యక్షులుగా కూడా ఉన్నారు.

వారి మరణము ఆంధ్రదేశానికి తీరని లోటు అని భావిస్తున్నాను. ప్రజాసేవలో నిమగ్నులైన వారు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమైన విషయం. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థిస్తూ సభవారు రెండు 2 నిమిషాలు మౌనమును పాటించాలని కోరుచున్నాను.

Mr. Speaker:—The question is:

"That the House expresses its deep sense of sorrow on the sad demise of Sri K. Rajamallu, former Minister."

The Motion was adopted *nem com* all Members standing in silence.

BUSINESS OF THE HOUSE.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—మంత్రులు శ్రీనివాసులురెడ్డిగారు, సుబ్బారెడ్డిగారు యిక్కడ లేరు. రిజల్యూషన్ ప్రభుత్వ బిజినెస్ కాబట్టి దానిని పూర్తి చేసుకున్న తరువాత మిగులా వర్క్ అంతా పూర్తి చేస్తారా? తరువాత పైసు అయిపోయింది. అంటారేమో అందువల్ల మిగుతా ప్రశ్నలకు, రూ. 329, 74 క్రింద యిచ్చిన నోటీసులకు సమగ్రముగా సమాధానము చెప్పించాలి. బిజినెస్ పూర్తి చేసేవరకూ అవన్నీ వాయిదా వేయవలసిస్తుంది.

మిస్టర్ స్పీకర్:—అట్లాగే. తరువాత శ్రీనివాసులురెడ్డిగారు, సుబ్బారెడ్డిగారు కౌన్సిల్‌కి వెళ్లారు.

STATUTORY RESOLUTION.

re: Abolition of State Legislative Council.

Sri N. T. Rama Rao:—Sir, I beg to move:

"That the Legislative Assembly of the State of Andhra Pradesh resolves that the Legislative Council of the State be abolished."

Mr. Speaker:—Resolution moved.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, ఈనాడు శాసన పరిషత్తు రద్దు విషయం ఒక మంచి ఉద్దేశ్యముతోనే నిర్ణయించబడింది. ఎవరికిమాదనో ద్వేషభావముతో ఈ విధంగా చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించినదని, గౌరవ సభ్యులెవ్వరూ అనుకోకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ఒక్కో మనుష్యుల, ఒక్క ప్రదేశాలలోనే జరగబోయేది కాదు. ఇదివరకు పశ్చిమ బెంగాలు, కేరళ, పంజాబ్‌లలో కూడా కౌన్సిల్‌ని రద్దు చేసిన సంగతి అందరికీ తెలుసు. ముఖ్యముగా కౌన్సిల్‌కి వున్న అధికారాలేమిటో మీ అందరకు తెలుసు శాసనసభ ఏదైనా ఒక విధానమును నిర్ణయిస్తే ఆ విధానమును వారి ఆమోదము కొరకు అక్కడకు పంపినపుడు వారు దానిని ఆమోదించకపోతే తిరిగి అసెంబ్లీకి వచ్చి అది ఒక చట్ట రూపమును దాలుస్తున్నపుడు దానిని ఎక్కువగా

అధికారాత్మకమైన అధికారాలు లేకపోవడం ఒకటి. వివిధ రంగాలలో విజ్ఞులైనవారిని మేధావి వర్గాలను ప్రభుత్వానికి సహాయపడడానికి ఎన్నుకొంటూ రాష్ట్రాభివృద్ధిని చేసికొన గలుగుతున్నాము. అటువంటపుడు కౌన్సిల్ అవసరం వుండదేమో అనే భావము ఒకటి. ఈనాడు కౌన్సిల్‌కి నామినేషన్స్ వచ్చినపుడు ఎవరు అధికారము లో వుంటే వారి ఇష్టాలను నామినేట్ చేసుకొనడం జరుగుతుంది. దాని విజ్ఞతకు ప్రాధాన్యమైన పరమార్థము కల్పించబడడము లేదనేది అందరకు తెలుసు. పదుద్దేశ్యముతో ఉపయోగించుకోనలేకపోతున్నాము. ధాని అవసరము అంతగా కనపడుటలేదు. పాదువు విషయంలో చూసినప్పుడు అనవసరపు ఖర్చులు పెట్టుకొంటున్న వనిచేయటానికి తగిన ఆస్కారం లేని ఈ కౌన్సిల్ ప్రత్యేకమైన పరమార్థం ఏదీ లేదనే భావముతో ఈ రద్దయూస్తూ మా ప్రభుత్వం చేసుకోవడం జరిగింది. ఈనాడు కౌన్సిల్ లేని రాష్ట్రాలు సమర్థవంతముగా నిర్వహించుకొనగలుగుతున్నపుడు అదే విధానము మనం అవలంబించడములో తప్పు లేదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఏ మాత్రమూ ద్వేషభావములో కాకుండా ఒక పవిత్రమైన దృష్టితో చేయబడుతున్నది. ఏ వర్గాన్ని కించపరచడానికి చేయబడింది కాదుఅనే ఉద్దేశ్యముతో ఈ ప్రతిపాదన చేయడం జరిగింది. అందరూ కూడా మా ప్రభుత్వం తెచ్చిన ఈ ప్రతిపాదనను బలపరచాలి ప్రతి ఒక గౌరవ సభ్యుణ్ని కోరుతూ చుప్పు తీసు కంటున్నాను.

Sri A. Madan Mohan:—Sir, This is really unfortunate in the history of Andhra Pradesh that such a resolution has been brought. In fact, the Legislative Councils all over and Rajya Sabha in Parliament have been helping and advising on various issues involving constitutional deadlock or other legal aspects. The framers of the Constitution in their collective wisdom had thought it necessary that we should have bi-cameral Legislature and we should have both the Houses. After the members get elected from the people straightaway and with their varied experience would certainly bring their wisdom to legislate but the same legislation in order to have full clothing and immunity sanctions validity. We require some specialists in order to guide us and also the pin point the misuse if we commit. Not only that, as you are aware this House was always filled by eminent people. We have drawn people from favious faculties. We have drawn people belonging to Art. We have academicians, teachers, graduates people from local bodies and we have people drawn from various other experts field. After all with all our field exposure we are likely not to draw enough experience to really legislate on all such highly technical matters, where our proficiency is not that expert. Keeping this in view the framers of the Constitution had thought it necessary for a growing democracy. Unless democracy itself gets mature to the extent as to legislate its own affairs they thought we do require such Houses. After all India is in its infantile stage where democracy is still growing. We are in the process of growing. We cannot claim all that maturity and the variety of experience. It becomes all the more necessary and relevant for a country

like ours to have the other House where the experts would be able to advise us. The same position prevails in Great Britain which is said to be the Mother of Parliaments and they feel even today the necessity and relevance of the House of Lords. Democracy is at the gross roots and it has not achieved its maturity, yet, they feel the necessity of having the House of Lords. It is so in all the democratic countries. I don't know with what wisdom the Chief Minister has thought it fit to bring this type of resolution here. If we have to look to men of wisdom in our State let us go back to the days of Sri Sanjeeva Reddy, who was the first Chief Minister of the State of Andhra Pradesh. He thought it fit and necessary to create Upper House. Without questioning the experience of public life of N. T. Rama Rao, the present Chief Minister, without questioning his wisdom, in all humility I might be permitted to say that Sri Sanjeeva Reddy, who has greater public life, had great political and public exposture, thought it necessary to have the Upper House. He did not believe in his own existence and continuance as Chief Minister. He did not visualise the situation where he thought he would be the dictator and continue for a long time as Chief Minister. The other Legislators at that time visualised the future of the State. They had really worked with zeal and objectivity, with rare vision. They thought it necessary and the then Chief Minister thought it necessary irrespective of his continuance as Chief Minister irrespective of thinking which party rules the State. It is necessary that we should have to allow this democracy to grow stronger from the gross roots level and grow as a healthy baby. With this rare objectivity they thought that Upper House is necessary and by a resolution it was passed. To-day an institution thus created with great vision and with rare objectivity is being pulled through and they are trying to see that it collapses. It is a most unfortunate situation and it is the black day in the history of Andhra Pradesh Legislature. There is no egoism or personal prestige involved here. I still implore the Chief Minister not to take this as a prestige issue, not to think of only satisfying his own whims and fancies or his own ego. Afterall we are humanbeings. We have to rise up to the occasion and we should put our ego and false prestige aside and look to the problem with impersonal approach and then only we will grow in the eyes of the people. Congress has history irrespective of its commissions and omissions and there were occasions in which it had shown maturity and wisdom. That is why it has grown in the eyes of the people irrespective of its jolts, temporary ups and downs here and there. Irrespective of what his intentions are it smacks a partisan attitude. It gives the impression to the outside world and even to the people of our own State that the Chief Minister cannot stomach, cannot contain so many Legislators belonging to the Congress Party in the Legislative Council and that is how he tries to pull it down. It does not give a good impression for a baby like Telugu Desam which is trying to crawl on its feet. So, if this baby has to grow as a healthy baby, because this baby is the product of democracy, it has

to understand the rules. I am sure the collective wisdom of this House, all Members belonging to Telugu Desam has got to give a second look and second thought before embarking upon this dangerous step which is going to be fraught with dangerous consequences. This is not going to create healthy traditions and conventions as far as our State is concerned. I don't know whether you would be able to share with my thinking if I say this. I charge the Chief Minister that it smacks dictatorial temparament. To-day the people have given Telugu Desam Party some power and they are in a position to legislate but to what extent it ultimately stands to the test of law is a different thing. I don't touch it now. That is the way they are doing with the Opposition Parties and it is being understood by the people outside. I am trying to be cautious and try to restrain myself because it would be entering into prohibitive grounds. It is understood that while he fuctions as Chief Minister he would not allow even his Cabinet colleagues, Legislators full freedom to express their views. It is an unfortunate thing. He has chosen few advisers. He thinks that the entire knowledge, wisdom is only embedded in the brains of 4 or 6 advisers and they think they can be able to reflect the wishes, the desires, the aspirations of the people and the State and the needs of the State, I think certainly he is mistaken. Overall all people who are drawn in to the Legislative Council are not those belong to Congress Party alone. There are persons drawn from varios walks of life. There are some intelligent and intellectual voices. I am saying that with my experience as Minister where I had to face a similar House. Although we had some difficult time yet Congress (I) Government put up with the Opposition, because they thought it is necessary for the greater good of the democracy, people of the country and the State. We have to face sometimes very noisy situations. Overall that is part and parcel of democracy. Nobody can avoid and even though we were in terrible majority we did not avoid. Today he also cannot avoid eventhough he has a brute majority. This is the basic tenent of democracy but [illegible] by the Chief Minister and the Members [illegible] some of them are not really happy with [illegible] authoritorial approaches. We have [illegible] from 1952 onwards. It would be [illegible] to put everybody under the thumb [illegible] the Chief Minister has not [illegible] of his own [illegible] I know he will not, [illegible] people who [illegible]

10-00 a.m

శ్రీ వి. నాగేశ్వరరావు:—అధ్యక్షా, ఈ రోజున ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గారు డాక్టరు ఎన్.టి రామారావుగారు విప్లవాత్మకమైనటువంటి, చారిత్రాత్మకమైనటువంటి బిల్లును ఈ శాసనసభలో ప్రవేశ పెట్టారు. సంకుచిత స్వార్థ ఆలోచనా రహిత మైన బుద్ధితో దీనిని వ్యతిరేకించవద్దని మనవిచేస్తున్నాను. ఈనాడు ఆంధ్ర ప్రదేశ్ విధానసభ రాష్ట్రంలో ఉన్న 6 1/2 కోట్ల మంది తరపున విజ్ఞానవంతులు, మేధావులు, డాక్టర్లు ఉపాధ్యాయులు—అదేవిధంగా అన్ని రకాల లోకల్ బాడిస్ రిప్రజంటేటివ్స్‌ను రిప్రజంటుచేస్తూనే ఉంది. లండన్, అమెరికాలలో మొదటి చాంబర్ సభ పెట్టిన రోజులు వేరు. ఈనాడు అమెరికాలో దేశం మొత్తానికి సంబంధించి రెండు సభలు ఉన్నాయి కాని రాష్ట్రానికి సంబంధించి ఒకే సభ ఉందనే విషయం గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. మన ముఖ్యమంత్రి గారు, ఈ రాష్ట్ర ప్రియతమ నాయకుడు ఢిల్లీలో శ్రీమతి ఇందిరా గాంధీగారితో మాట్లాడినప్పుడు ఈ శాసన మండలిని రద్దు చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 30 సంవత్సరాల చరిత్రలో ఇవెవరకు వెస్ట్ బెంగాల్‌లో కాని పంజాబులో కాని ఈ కార్యక్రమం చేసారు. మన రాష్ట్రంలో ఈవేళ ఉన్నటువంటి పరిస్థితిని మనం ఆలోచించుకుంటే ఈ శాసన మండలి రద్దు చాలా సముచితమైన విషయమని మనవిచేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితుం దృష్ట్యా లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టకుండా చేయవలసిన అవసరం ఉంది. కేవలం మేధావులకు ప్రాతినిధ్యం ఏర్పాటు చేసే కొన్నిలు ఈనాడు ఆ విధంగా ఉన్నదా అని అడుగుతున్నాను. ఈనాడు అక్కడ జరుగుతున్నటువంటి రభసలు, గోడవలు గురించి ఆలోచిస్తే మనకందరికి తెలుస్తుంది. అక్కడ మేధావులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అంటున్నారు. ఈ సభలో ఉన్న 294 మంది శాసనసభ్యులలో మేధావులు లేరా? 1952 లో మొదటి సార్వత్రిక ఎన్నికలలో అప్పుడున్నటువంటి విరక్షరాస్యత దృష్ట్యా మేధావులైన శాసన సభ్యులు లేరేమో కాని ఈనాడు మేధావులు ఈ విధాన సభను రిప్రజంటు చేస్తున్నారు. అయితే ప్రజాస్వామ్య చరిత్రలో ప్రజావాణే వాణిగా ఉండాలి. ప్రజలు ఇచ్చిన మాండేట్ తుది తీర్పుగా ఉండాలి. ఈవేళ ఈ రాష్ట్రం అనేక మైన కష్టాలకు గురి కావడానికి వీలులేదని మనవిచేస్తున్నాను. ఈనాటి రాకెట్టు యుగంలో సమస్యలను పరిష్కరించుకోవలసిన అవసరం ఉంది. ఇక్కడ పాస్ చేసిన బిల్లు విధాన మండలికి పంపించి నెలల తరబడి ఉంచవలసిన అవసరం లేదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి వీలు లేకుండా ఉంది. ఈ శాసనసభలో విప్లవాత్మకమైన బిల్లులను, చట్టాలను పాస్ చేసి వెంటనే ప్రజలకు అందించాలనే పరిస్థితులలో శాసన మండలిద్వారా అలస్యం జరగడానికి వీలులేదని అంటున్నాము. ఈ రోజున అధికారం తెలుగు దేశం పార్టీ చేతికి వచ్చిన తరువాత అది అవసరము కాదని ముఖ్యమంత్రిగారు అనుకొంటున్నారు. దానివల్ల ధన వ్యయం, కాల వ్యయం. ఇక్కడ చాలామంది విజ్ఞానవంతులు ఉన్నారు. అందు వల్ల శాసనమండలి అవసరం లేదని మనవిచేస్తున్నాను. అధికారం కోల్పోయినటువంటి వాళ్ళు దొడ్డిదారిన రావడానికి ఇది ఉపయోగపడుతున్నది. శ్రీ భవనం వెంకట్రాంగారు

వివిధంగా వచ్చారు. శ్రీ ఎన్. జనార్థనరెడ్డిగారు, ఎమ్. ఎమ్. హాషిం మొదలైన వారు ఏవిధంగా వచ్చి మంత్రులైనారు? అటువంటివారు అంతా దొడ్డదారి పట్టి మంత్రులు అయినారు. ఈనాడు ఆంధ్ర ప్రదేశ్‌లో దొడ్డిదారిన వచ్చిన నాయకుణ్ణి గౌరవించే పరిస్థితి లేదు. ఈనాడు ప్రజలు వారి అవసరాలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకొంటున్నారు. మన రాజ్యాంగంలో చేపట్టినట్లు ఒక ఓటరుకు ఒకే ఓటు. అటువంటప్పుడు గ్రాడ్యుయేటుకు రెండు ఓటు, ఉపాధ్యాయునికి రెండు ఓటు అవసరం ఏమిటి? ఈనాడు శాసనసభలో క్షుణ్ణంగా చదువు కోగలిగిన పరిపూర్ణమైన విద్యావంతులు, చైతన్యవంతులు ఉన్నారు. అటువంటప్పుడు బిల్లులను కౌన్సిలుకు ఎందుకు తీసుకొని వెళ్లాలి? దానికి కోటి రూపాయల ఖర్చు, కాల యాపన, ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలంటే కౌన్సిలులో రోజుల తరబడి, నెలలతరబడి ఆపుచేసి తిరగగొట్టే పరిస్థితి ఉంది. అందుచేత ఈనాడు శాసన మండలి అవసరం లేదు. రాజ్యసభ అంటారా అది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించేది. అది ఉంచవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో శాసన మండలి ఉంచవలసిన అవసరం లేదు ఈ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా శాసన మండలి ఉండవలసిన అవసరం లేదు. దొడ్డి దారిన వచ్చే రాజకీయవాదులు ఆ సభలో ఉండవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. ఈనాడు భారతదేశంలో ఉన్న 60,70 కోట్ల మంది ప్రజలు శ్రీ ఎన్. టి. రామారావుగారు తీసుకొని వస్తున్న విప్లవాత్మకమైన బిల్లుల పట్ల హర్షం వెలిబుచ్చుతున్నారు. విన్న స్త్రీలకు సమాన హక్కులకు సంబంధించిన బిల్లును యాంటి డిఫెక్షను బిల్లును తీసుకొని వచ్చారు. ఈ నాడు కౌన్సిలు రద్దు బిల్లును తీసుకొని వచ్చారు. ఈ నాడు భారతదేశంలోని ప్రజలు హర్షించే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మనవిచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే విషయాన్ని అక్కడ ప్రధాన మంత్రితోను రాష్ట్రపతితోను చర్చించిన విషయాలు కూడా మనకు అందరకు తెలిసినవే. ఇందాక మదన్ మోహన్ గారు చెప్పారు. నియంతగా ఉన్నారన్నారు. ఈ మాట మదన్ మోహన్ గారు ఒకసారి ఇందిరాగాంధిగారికి చెబితే మేము హర్షిస్తాము, ఎన్. టి. రామారావుగారికి కాదు చెప్పవలసింది. గత 20 సంవత్సరాలుగా అంటే 1966 నుంచి ఈ దేశాన్ని నియంతగా ఎవరు పరిపాలించారో, ఏ నియంత పరిపాలనలో ఉక్కు పాదాల క్రింద నలిగామో ఇప్పటికైనా దేశ ప్రజలకు చెప్పవలసిన పరిస్థితి మదన్‌మోహన్ గారికి ఉంది.

(ఇంటరప్షన్స్)

రామారావు గారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బిల్లును హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ ఇటువంటి విప్లవాత్మకమైనటువంటి ఈ బిల్లుని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రామారావుగారిని అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, వాకు గౌరవ నీయులైన ప్రతిపక్ష నాయకులు శ్రీ మదన్‌మోహన్ పట్ల ఎంతో గౌరవం ఉంది. ఆ గౌరవానికి ఏ రకమైన భంగము రాకుండానే వారు ఇచ్చిన స్టేటుమెంటును మొత్తంగా ఖండించక తప్పడంలేదు.

లట్లాగే ఆవతలి [illegible] సభ్యులు కాస్త విన్నవాటిని గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఇకపోతే కాన్స్టిట్యూయంటు ఎసంబ్లీలో జరిగిన మొత్తం [illegible] మరల జాగ్రత్తగా పరిశీలించినప్పుడు కొన్నిలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎందుకు ఉన్నది. ఏర్పాటు చేయవలసిన అవసరం ఎందుకు లేదు అని రెండు వాదనలు చూసినప్పుడు మన గౌరవ ప్రతిపక్ష సారకులు ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవడం, జ్ఞాపకం చేసుకోవడం కూడా చాల అవసరం. తెలియదు అని నేను అనను. వారు చెప్పిన ఉపన్యాసంలో నాకు బ్రిటిష్ వారు మన భారత దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వే ముందు చెప్పిన మాటలే కనిపిస్తున్నవి. మీ భారతీయులు ఇంకా పరిపక్వము కాలేదు. అందుకోసము మీకు స్వాతంత్ర్యము ఇస్తే నడిపించుకునే శక్తి మీకు లేదు కాబట్టి ఇంకా వారి (బ్రిటిష్‌వారి) పరిపాలన ఉండవలసిన అవసరం ఉంది. అలాంటి ఆవసరం వచ్చిన నాడు మేము ఇచ్చి పోతాము అవ్వారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపక్వము కాలేదు, దిగువ సభతో మేము పరిపాలనా వ్యవహారాలు నిర్వహించుకోలేము అందుకోసం మనకు ఎగువ సభ అవసరం అని వారు చెపిన ఈ వాదన క్రొత్తది కాదు. వ్యక్తిగా వారు ఈ వేళ చేయవచ్చు. కాన్స్టిట్యూయంటు ఎసంబ్లీలోపే ఈ వాదన జరిగినది. అత్యధిక మెజారిటీ కలిగి ఉండడంవల్ల నెగ్గడం కూడా జరిగింది. దీనికి వ్యతిరేకించినవాళ్లు ఆ రోజునే వారు ప్రధానంగా ఇది అభివృద్ధి నిరోధకమైన చర్య అని చెప్పారు. ఇది కేవలం కద్దు అయిపోతున్నట్టుంటే మాజీ రాజులకు కద్దు అయిపోతున్న భూస్వాములకు జమిందార్లకు లేదా అధికారంలో ఉన్నటువంటి కొంత మంది వ్యక్తులు [illegible] కానీయండి వారి [illegible] ఈ ఎగువ [illegible] ఎన్నో చట్టాలు మనం [illegible] వీటిని ఈ ఎగువ [illegible] పాపే వీళ్ళు రాజీ వారు ఆలోచించి [illegible] ఒక [illegible] అయిపోయింది అని [illegible] ఆలోచించి [illegible] అవ్వారు. లేదు అతలు [illegible] ఆది వారి పరిభాషలో [illegible] ఆది సమాజంలో [illegible]

సభకు అయినా అవసరం కనుక లేదు అనుకుంటే వారు తీర్మానం చేయవచ్చు, దాని ప్రకారంగా పార్లమెంటు బిల్లు చేయవచ్చు అని ప్రొవిజన్ కూడా పెట్టారు. దాని ఆధారముగానే ఈ రోజున మనం చేసుకుంటున్నాము. ఆవాడు జరిగిన చర్చలే కాకుండా ఆ తరువాత జరిగిన ఆచరణ కూడా చూద్దాము. 1952 లో మద్రాసులో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలో పడిపోయింది. కమ్యూనిస్టులు ఇతర అభ్యుదయభావాలు గల వారు లేక ప్రజాతంత్రవాదులు మెజారిటీలోకి వచ్చారు. ఒకే ఒక్క ఓటు లేదా. అప్పుడు నెహ్రూగారు కాంగ్రెసేతర పార్టీలకు అధికారాన్ని ఇవ్వకుండా అంతకుముందు గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియాగా పని చేసిన రాజాజీ గారిని తెచ్చి వారిని కొన్నిటికి నామినేట్ చేయించి ఆయన్ని ముఖ్యమంత్రిగా చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. మొట్ట మొదటిసారి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి రాజాజీ గారిని ఆ విధంగా ఉపయోగించారు. కొన్నిటిని మెంబరుషిప్‌ని అడ్డము పెట్టుకున్నారు. అంతేకాదు, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్‌లో పంచుటనలు కనుక తీసుకుంటే 1980 నుంచి 82 వరకు వరుసగా వచ్చిన అంజయ్య గారు గాని, ముఖ్యమంత్రిగా ఆ తరువాత వచ్చిన వెంకట్రామ రెడ్డిగారు గాని, ఆ తరువాత వచ్చిన విజయభాస్కరరెడ్డిగారు గాని ఎవరు శాసన సభ్యులు కాదు. అంజయ్యగారు, విజయభాస్కరరెడ్డిగారు రాజ్యసభ సభ్యులు. వారిని రాజ్య సభ నుంచి వెంకట్రామ రెడ్డిగారు శాసనాలు చేసి విమానంలో జరిగింది. ఏమిటంటే రాష్ట్ర శాసన సభలో ఎన్నికలలో పోటీ చేయకుండా చేసి పారేశారు. ఇది ఒకటే కాదు, ఇతర రాష్ట్రాలలో కూడా చూసినట్లయితే అనేక రకాల ఆదరోధాలు కల్పిస్తూ రావడం జరుగుతూ వచ్చింది. ఇక్కడ విజ్‌డమ్ విజ్‌డమ్ అన్నారు. ఏమిటి విజ్‌డమ్? ఎవరికి విజ్‌డమ్? దేనికి విజ్‌డమ్? ఎక్కడ విజ్‌డమ్? [illegible] వర్గాల ప్రయోజనాల కోసం [illegible] మాట్లాడుతూ [illegible] చూసినట్లయితే [illegible]

వండూరు ప్రసాదరావుగారు, కౌన్సిలుకి మా పార్టీ తరపున అభ్యర్థిగా మేము పెట్టాము ఆయనగారు విద్యార్థి దశనుంచి—ఇప్పటికి ముసలివాడు—తమ యావజ్జీవితాన్ని ప్రజా ఉద్యమంలోనే ఖర్చు పెట్టాడు. ఆయనను మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ మేము, నిలబెట్టాము. సి. పి. ఐ. వారు పూర్తిగా బలపరిచారు. లోక్‌దళ్ వారు బలపరిచారు. జనతా పార్టీ బలపరిచారు ఇన్ని రాజకీయపార్టీలు అందరు ఉంటే ఆయనగారు ఓడిపోయారు. రాజకీయాలు అంటే ఏమిటో తెలియదు. ఒక వ్యక్తి వచ్చి ఇండిపెండెంటుగా నిలబడి ఒక కోటి రూపాయలు ఖర్చుపెట్టుకోగానే ఎం. ఎల్. సి. గా గెలిచాడు. ఇది మనకు ఆర్డం అవుతూ ఉంది. సరే అది ఇట్లా ఉంచండి. ఈవాడు మనం ఏ అవసరం రీత్యా చూసినా శాసన మండలి మనకు అవసరం లేదు. డబ్బు రీత్యా చూస్తే దీనికి నేను పెకండరీ ఇంపార్టెన్సు ఇస్తాను—ఎందుకంటే దీనికి సంవత్సరానికి సుమారు 50 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నది. ఇది తగ్గుతుంది—మనకు ఆదా అవుతుంది అది కూడా పరిగణనలోనికి తీసుకోవలసిన అంశమేగాని అది కాదు ముఖ్యం. కాని ఇంత కన్న ప్రధానమైనది ఏమిటంటే, రాజకీయంగాను, పరిపాలన రీత్యా చూసినప్పుడు ఏమిటంటే ఈ ప్రజలు నేరుగా ఎన్నుకున్నటువంటి ఈ శాసన సభను అనేక విధాల అదిమి పెట్టడానికి, అదుపులో ఉంచడానికి ఉపయోగించబడే గుండురాయి. దీనిని మీరే మంటారో కాని యిది పెద్ద బండ. దీనిమీద పెట్టబడిన అణచివేత బండ. అందు వల్లనే దీనిని వ్యతికిరేస్తున్నాము. పశ్చిమ బెంగాలులో అదేవిధంగా యీ సమస్య చర్చకు వచ్చినపుడు వారు దీనిని రద్దు చేయడానికి యేకగ్రీవంగా అంగీకరించినారు. అంగీకరించిన తర్వాత పార్లమెంటులో యీ బిల్లును తీసుకువస్తే అక్కడ కూడా దీనిని అంగీకరించాలని కొందరు, అంగీకరించ వద్దు అని కొందరు రెండు రకాలుగా వాదనలు వచ్చినాయి. అయితే యే వాదన వచ్చినప్పటికి తేలిన సారాంశం యేమిటి? ప్రజా స్వామిక వ్యవస్థ వర్ధిల్లడానికి కౌన్సిల్ అవసరం అనే వారు కొందరు ప్రజాస్వామిక వ్యవస్థ వర్ధిల్లడానికి కౌన్సిల్ పోవాలనే వారు కొందరు ఉన్నారు. దీనికి మూడవ వాదం అంటూ లేదు. దీనిని యెవరు యే దృష్టితో చూస్తున్నారనేది ముఖ్యం. మాకు సంబంధించినంతవరకు, రైతు కూలి దృక్కోణం నుంచి పరిశీలించినపుడు రైతు కూలి ప్రజలు నేరుగా యెన్నుకున్నటువంటి యీ శాసన సభకు సర్వాధికారాలు ఉండాలి తప్ప దీనిమీద యెగువ సభ పెద్దది మరొక సభ అనే పేరుతో కౌన్సిల్ ఉండడం అభివృద్ధినిరోధకం, హానికరం, ప్రమాదకరం. కనుక దానిని వెనువెంటనే రద్దు చేయాలి. ఈ సందర్భంలో రాజ్యసభ గురించికూడా ప్రస్తావనకు వచ్చింది. దాని విషయంలో మా పార్టీ వైఖరి, యిప్పుడున్న పద్ధతులలో రాజ్యసభ ఉండడం సమ్మతం లేదు. రాజ్యసభ జాతుల సభగా ఉండాలి. పార్లమెంటు సభ్యులను ప్రజలే నేరుగా యెన్నుకుంటారు. మన భారతదేశం బహు జాతులను కలిగిన దేశం కావటం మూలంగా అన్ని జాతులకు సమానమైన ప్రాతినిధ్యం కలిగిన స్థానంలోనే యెగువ సభ ఉండవలసి వచ్చింది. ఇప్పుడున్నటువంటి రాజ్యసభ స్థానంలో, ఆ జాతి ప్రజలు కోటి మంది ఉన్నారు, ఈ జాతిలో ఒక కోటి మంది యెంతమంది ఉన్నారనేదానితో నిమిత్తం లేకుండా అన్ని

జాతులకు సమానమైన ప్రాతినిధ్యం కలిగి ఉండవలసిందే. జాతుల సభ ఉన్నప్పుడే సమానమైన న్యాయం జరుగుతుంది. అప్పుడు మెజారిటీ, మైనారిటీ కాకుండా, యేక గ్రీవంగా నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. ఇటువంటి వ్యవస్థను రూపొందించు కోవలసింది భవిష్యత్తులో భారత ప్రజలు పార్లమెంటులో ఉన్నటువంటి సభ్యులు మరియు మన దేశంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు. మనకు సంబంధించినంత వరకు యీ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాము. దీనిని వ్యతిరేకించే మిత్రులకు నా ప్రార్థన యేమిటంటే మనము చాల వేగంగా వరుగెత్తుతున్నామని అంటే తెలుగుదేశం పార్టీ వారు త్వరత్వరగా చర్యలు తీసుకుంటున్నారనే ఉద్దేశ్యంతో కాదు. ప్రపంచంలో యీ నాడు ప్రజలు కృశించి పోతున్న పేద ప్రజలు, ధనికులు, పేద అనే లేడా లేకుండా అందరూ సమానంగా సుఖంగా బ్రతకగలిగేటటువంటి వ్యవస్థను స్థాపించు కోవడానికి పయనించేటటువంటి మార్గంలో వెళ్లడానికి మనము బ్రిటిష్ వారి కాలపు నాటి యీ పాత తప్పులను అవశేషాన్ని మన నెత్తిమీద ఉంచుకోకూడదు. అందువల్ల వారు కూడా యీ తీర్మానాన్నిబలపరచాలని, మా పార్టీ తరపున హృదయ పూర్వకంగా బల పరుస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు II) :— అధ్యక్షా, యీ సెకెండ్ హవుస్ ఇంగ్లండులో హవుస్ ఆఫ్ లార్డ్స్ అని, కెనడాలో సెనెట్ అని, మనకు రాజ్యసభ, కౌన్సిల్ అని ఉంది. ఈ ఉత్పత్తి యెక్కడ జరిగింది అన్నది చూస్తే: దాదాపు 750 సంవత్సరములుగా ఇంగ్లండులో యీ ఆలోచన బయలుదేరింది. ఆ రోజులలో యీ రాజులు, రాణులు దేశంలో యెస్టేట్లు ప్రారంభించినప్పుడు యీ రాజ్యాధికారాన్ని వారి యింట్రెస్ట్ కాపాడుకోవడానికి యీ హవుస్ ఆఫ్ లార్డ్స్‌ను క్రియేట్ చేసుకున్నారు. అంటే అక్కడ వారిచే నామినేట్ చేయబడిన బాడీ ప్రారంభం అయింది. కాలం మారిన కొలది దీనిని మార్చితీరాలి. హవుస్ ఆఫ్ లార్డ్స్ వల్ల ప్రజలకు ఉపయోగం కలగడం లేదనే ఆలోచన అప్పుడు ఇంగ్లండు లో కూడా ప్రారంభం అయింది. దీనిని బట్టి చూస్తే నంబరు—2 ఒటటి ప్రవేశపెట్టి యీ విధానాన్ని మార్చాలని పార్లమెంటులో ఒక బిల్లును పెట్టడానికి తెలుచుకున్నాము. అట్లాగే లేబర్ పార్టీ వచ్చినప్పుడు 1977 లో ఒక తీర్మానాన్ని పాస్ చేసినారు. ఈ హవుస్ ఆఫ్ లార్డ్స్ వలన దేశానికి నష్టం వస్తున్నదని అవసరమైన ఖర్చు జరుగుతున్నదని. కనుక 1975లో హవుస్‌ఆఫ్ లార్డ్స్‌ను రద్దు చేయాలనే తీర్మానాన్ని పాస్ చేసుకున్నారు ఈ తీర్మానాన్ని వారు 1980లో తిరిగి బలపరుస్తూ యీ హవుస్ ఆఫ్ లార్డ్స్‌ను తీసివేయాలని తీర్మానాన్ని పాస్ చేసినారు. పోనీ మిగిలిన ప్రభుత్వాలు ఊరుకున్నాయా అంటే కన్సర్వేటివ్ పార్టీ వారు కూడా ఒక రిఫారమ్ పాస్ చేసుకుంటూ వచ్చినారు. లిబరల్ పార్టీ వారు 1977లో దీనిని మార్చ వలసిన అవసరం ఉందని, యేదైతే 750 సంవత్సరముల క్రితం ప్రవేశపెట్టినారో దాని యొక్క ఉద్దేశ్యం పోయిందని దీనిని తీసివేయాలనే ఆలోచన ప్రారంభం చేసినారు. మనది ఫెడరల్ రాజ్యాంగం. కంపేరటివ్‌గా చూస్తే కెనడా మన ఫెడరల్ రాజ్యాంగానికి కాస్త దగ్గరగా ఉంటుంది. కెనడాలో కూడా యిట్టువంటి [illegible]

1980లో చివరి కాలంలో లేమంగిటన్ ఒక కమిటీని వేశారు. ఆ కమిటి వారు యిచ్చిన అబ్జర్వేషన్స్ చదువుతాను. "Most Canadians did not want an elected second chamber which would be almost a replica of the House of Commons".

(Mr. Deputy Speaker in the Chair.)

అట్లాగే అక్కడ ప్రఖ్యాత పురుషులు పార్టీ అనేవారు ఉన్నారు. అయినకూడా అబ్జర్వ్ చేస్తూ, ఆయన ఉద్దేశ్యాన్ని కూడా ఒక వాక్యం చదివి వినిపిస్తాను.

"If you had a referendum you could probably get a majority saying that the Senate is of no use and it ought to be abolished."

అన్నటువంటివి వారు చేసివారు. ఈ విధంగా యితర దేశాలలో రిఫారమ్ చేయాలని రద్దు చేయాలని ఆలోచనచేస్తే యింత వరకు మన దేశంలో రాకపోవడం చాలా విశేషకరం మన దేశం యొక్క చరిత్రను బట్టి చూస్తే యిది మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పెట్టింది కాదు. 1919లో గవర్నమెంటు ఆఫ్ ఇండియా యాక్టు పాస్ చేసినప్పుడు యీ సెకండ్ హౌస్ కౌన్సిల్ పెట్టాలని ఆలోచన వచ్చింది. అప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం యిది యెందుకు పెట్టినారంటే బ్రిటిష్ వారు వారి యింట్రస్టును కాపాడుకోవడానికి కౌన్సిల్‌ను పెట్టి వీరి మనుష్యులను తీసుకోవడానికి 1919లో పెట్టినారు. అయితే మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనము వారసత్వాన్ని ఆధినూనించి ఆ విధంగా వచ్చిన వ్యక్తులను వదులుకోలేక యీ కౌన్సిల్‌ను ప్రారంభం చేసినాము. దీని ముఖ్య ఉద్దేశ్యం యేమిటంటే యెన్నికల ద్వారా గెలిచేటువంటి మేధావులెవరయితే ఉన్నారో వారు యీ కౌన్సిల్‌లో వస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో యీ సెకండ్ హౌస్‌ను మనము ప్రారంభించినాము. ఎల్క్టెడ్ బాడీనే నిశ్చయం తీసుకుంటే టీచర్స్ గ్రాడ్యుయేట్ కాన్స్టిట్యుయన్సీస్ లోకల్ బాడీస్ లెజిస్లేచర్ నుంచి యీ రకంగా యెన్నికల ద్వారా నచ్చేటటువంటి పెద్దలను మనము చేసుకుంటూ వచ్చినాము. అయితే యివి ప్రజలనుపూర్తిగా రిప్రజెంట్ చేస్తున్నాయా అనేది ఆలోచించాలి. ఇందులో వీరు ఒకరే కాదు యితరులు కూడా ఉన్నారు. వీరికి ఎలక్షను ద్వారా కౌన్సిల్‌కు వచ్చే మార్గం లేదు. కౌన్సిల్ కాని అసెంబ్లీ కాని నామినేటెడ్ బాడీ, చట్టాలు చేసేటటువంటిది. ఇప్పుడు ఎడ్వకేట్స్ ఉన్నారు. చాలా అధిక సంఖ్యలో ఉన్నారు. మరి చట్టాలు చేసేటటువంటి హౌస్‌లో టీచర్స్ కాన్స్టిట్యుయన్సీగాని ఎడ్వకేట్ కాన్స్టిట్యుయన్సీ లేదు. ఆ విధంగా చూస్తే మన గవర్నమెంటుకు అధికంగా మన్నలు యిస్తున్నటువంటి చాంబర్ ఆఫ్ కామర్స్ క్రింద కమర్షియల్ కమ్యూనిటీ క్రింద వారినుంచి రిప్రజెంటేషన్ లేదు. అలాగే రైతు కూలి వర్గాలు గవర్నమెంట్ యూనియన్స్ గాని, వీరికి కౌన్సిల్‌కు వచ్చే మార్గము లేదు. ఈ విధంగా రిప్రజెంటేషన్ వారిగా చూచినా, ఎవరికి వివిధమైన ఫలితమూ లేదు. సోషల్ ఎడ్యుకేషన్ ద్వారా మేధావులకు అయినా ఇమ్మ్యూనిటీ అంటే అది అడ్మినిస్ట్రేషను ద్వారా [illegible] అవసరమైన వాళ్లను తీసుకోవడం లేదు. ఒక చిన్న అనుభవం కూడా

వుంది. ఒక ఆయనను కౌన్సిల్‌కు నామినేట్ చేశారు. ఎందుకు చేశారంటే ఆ కాల ములో వున్న ముఖ్యమంత్రి గారి పెండ్లికి నాదస్వరం వాయించాడట. అందువల్ల కౌన్సి ల్‌కు నామినేట్ చేశారు ఆయన్ని. ఆయన ఆరు సంవత్సరాలు ఇక్కడ కౌన్సిల్‌లో ఎం. ఎల్. సి. గా వున్నారు. అటువంటి చిన్న చిన్న కారణాలతో వచ్చే ఎం. ఎల్.సి. లు తప్ప మేధావులు రావడం లేదు. మనకు టీచర్స్ ఒక ఎక్స్‌పీరియన్స్ వుంది. తెలుగు దేశం పార్టీ తొందరలో అధికారములోకి వచ్చే ముందు నలుగురిని కౌన్సిల్‌కు నామి నేట్ చేశారు. ఈ నలుగురు ఏరకంగా ఏ ఫీల్డులో గొప్పవారో వారి పేరు చూస్తే అంతుపట్టడం లేదు. ఈ విధంగా మేధావుల విషయంలో అధికారాన్ని దుర్వినియోగము చేసుకొంటున్నారు. ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌లో, బాడిస్ సరియైన ఎగ్జాక్టివ్ లిస్ట్ ఆఫ్ గ్రూపు మనకు రావడం లేదు. ఆ రకంగా చూసినా అది ఫెయిల్ అవుతున్నది. ఈ కౌన్సిల్‌కు చాలా విపరీతంగా ఖర్చు అవుతున్నది. ఖర్చుకు తగ్గట్టుగా ఉపయోగముందా అంటే అదీ లేదు. కౌన్సిల్‌లో ఎట్లా చర్చలు జరుగుతున్నాయో మనకు తెలుసు. 1877లో మొరార్జీ దేశాయి ప్రధాన మంత్రిగా వుండగా ఆయన ఒక ప్రకటన చేశారు. ఈ సెకండ్ కౌన్సిల్ వల్ల ప్రయోజనం ఏమీ లేదని, అది రెడండెంట్ అని ఆయన తన అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ విధంగా సర్వతోముఖంగా ఎన్నో అభిప్రాయా లను మనకంటే ముందుగానే వెస్ట్ బెంగాల్ గాని పంజాబు గాని, మేల్కొని కౌన్సిల్‌ను రద్దు చేసుకొన్నారు. ఇంతవరకు ఏ ప్రభుత్వాలూ ఆరకంగా తెలివిని ప్రదర్శించలేక పోయాయి. తెలుగు దేశము మొదటిసారిగా మేల్కొని ఈ చర్యను తీసుకొంటున్నది. ఇతరుల మనసులలో కల్మషాలు లేకపోతే, ఈ తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపర్చ వలసిన అవసరము ఎంతయినా వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :– ఒక విషయాన్ని అపుడు క్లారిఫయి చేయడంలో తొందర పాటులో వదలి పెట్టాను. మన భారత దేశములో కాన్‌స్టిట్యూషన్‌లో రాష్ట్రాలుగా పేర్కొనబడిన వాటి సంఖ్య 22 వున్నాయి. యూనియన్ టెరిటరీస్ 9 వున్నాయి. దాన్ని వదలి పెట్టండి. 22 రాష్ట్రాలుండగా, ఇపుడు కౌన్సిల్స్ వున్నవి 8 రాష్ట్రాలు అవి ఆంధ్ర ప్రదేశ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్య ప్రదేశ్, మరియు జమ్ము అండ్ కాశ్మీర్. ఈ విషయాన్ని దృష్టిలో వుంచు కొన్నా, అన్ని రాష్ట్రాలలో ఎగువ సభలు లేవు. పంజాబు, పశ్చిమ బెంగాల్ వాళ్ళు ఇదివరకే కౌన్సిల్‌ను రద్దు చేసుకొన్నారు. ఈ స్టేట్‌లో కౌన్సిల్ రద్దు అయితే, మిగతావారు కూడా దీనిని అనుసరిస్తారని అనుకొంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی - اسپیکر صاحب - آج ایوان میں جو ایک قرارداد پیش کی گئی ہے یقیناً بہت سے کام تلگو دیشم کی گورنمنٹ نے اچھے کئے اور صرف ایک دو چیزوں سے اختلاف کرتا ہوں - ایک تو یہ کہ جو وظیفہ کی عمر گھٹا دی گئی جن لوگوں کو جو سابقہ ایم ایل ایز تھے انکے وظیفہ بند کردیے گئے - کونسل کے تعلق سے جو قرارداد اس وقت پیش کی گئی ہے اور جو کانگریس

پارٹی کی طرف سے جو باتیں آئی ھیں جس میں یہ کہا گیا کہ قابل لوگوں کو لایا جائیگا - انکی قابلیت سے استفادہ کیا جائیگا - میں تو قابلیت اور استفادہ کی طرف سے کہونگا نہ جن کو عوام نے رد کریا جن کو عوام نے ٹھکرا دیا وہ پورے کے پورے کونسل کے ممبر بنتے ھیں کانگریس پارٹی کے یہ جو پولیٹیکل بیروزگار ھیں ان لوگوں کا امپلائمنٹ اکسچینج بن گیا ھے اگر اس طریقہ سے دلانا چاھتے ھیں تو کونسے قابل لوگوں کو لایا جا رھا ھے ایک منسٹر صاحب جو سٹی ایریا (Area) سے ھار جاتے ھیں ھارنے کے بعد انکو راجیہ سبھا کا ممبر بنایا جاتا ھے اسکے بعد یہاں پر چیف منسٹر بنایا جاتا ھے یہ استفادہ ھو رھا ھے - یہ عوام کی توھین ھو رھی ھے ھم عوام کے منتخبہ نمائندہ ھیں ھمیں عوام کی رائے کی عزت کرنی چاھئے - عوام کی بے عزتی نہیں کرنی چاھئے - - آپ بتائیے جب ایک ایم ایل اے ھارا تھا ھم اسکو چیف منسٹر بنا کر اگر لاتے ھیں اور کہتے ھیں کہ منسٹر ھے - جو ملک پیٹ سے ھار گیا کونسل میں گیا پھر بعد میں منسٹر بن گیا - کیا یہ ڈیماکریسی ھے - آپ ڈیماکرسی کی بات کرتے ھیں معلوم ھوگا کہ کس طریقہ سے یہ ڈیماکریسی کا مذاق کیا گیا - کونسل کے اندر قابل کونسے لوگ ھیں سوائے بیروزگار لوگوں کے روزگار دلانا - آپ اندازہ کرسکتے ھیں ایک کونسل کی ممبری کیلئے کم سے کم ۱۲ لاکھ روپیہ ھونا اسمبلی الکشن لڑنے کیلئے اتنے پیسے کی ضرورت نہیں ھوتی - جتنی کہ کونسل کے الکشن لڑنے میں صرف ھوتی ھے - میں سمجھتا ھوں کہ یہ ٹھیک کام کیا گیا ایک طریقہ سے یہاں جو اندر ھمارے کرپشن تھا وہ دور ھوسکتا ھے ورنہ اسکے لئے کیا کیا دھندے بازیاں نہیں ھوتی - جو ایک کھلی چھپی بات ھے کہ کتنا کیا کیا اسکے اندر جو دھندے بازیاں ھوتی ھے اس میں بیچارہ ایم - ایم - ھاشم بھی ختم ھوا کیونکہ بیچارہ غریب آدمی تھا لہذا زیادہ پیسہ خرچ نہیں کرسکا - اسلئے الکشن میں ایم ایم ھاشم ھار گیا - کونسل کا الکشن کیا ھے ایک زبردست کرپشن کا اڈا بن گیا ھے میں سمجھتا ھوں کہ انکو جتنا جلدی ھوسکے برخاست کردیا جائے - یہ ایک سفید ھاتھی ھے جس کو پال کر رکھیں ھیں اسکو ختم کرنا چاھئے جسقدر جلد ممکن ھوسکے - اگر ھم اسکو ختم کریں تو اچھا ھے میں سمجھتا ھوں کہ سنٹرل گورنمنٹ ان تمام چیزوں کو قبول کریگی میں یہاں این - ٹی راما راؤ صاحب کو مبارکباد دیتا ھوں جو اسکو ختم

శ్రీమతి కె. ప్రసూన (నెల్లూరు సిటీ) :— అధ్యక్షా, ఈ రోజు కౌన్సిల్‌ను రద్దు చేయాలనే ఆలోచన తెలుగు దేశానికి కలగడం ప్రజాస్వామ్యం పట్ల తనకున్న సంపూర్ణ గౌరవాన్ని సూచిస్తున్నది. అంతకు ముందు రాజ్యాంగాన్ని ఏర్పరచే రోజులలోనూ మన భారత దేశములో మేధావులు చాలా తక్కువగా వున్నారు. అప్పుడే ప్రజాస్వామ్యమన్నా, జాతీయత అన్నా, ఆ భావాలన్ని కొత్తగా అలవరచుకొన్న రోజులు కనుక ప్రజలలో ఎన్నుకోబడిన ప్రతినిధులలో అంత మేధా సంపత్తి లేదనే ఉద్దేశముతో రాజ్యాంగాన్ని ప్రతిపాదించిన డాక్టర్. అంబేద్కర్ గానివ్వండి, హృదయనాథ్ కుంజ్రూ గానివ్వండి, మొదలైన నిష్ణాతులైన వ్యక్తులంతా కూడా, ఒక ప్రత్యేక మేధావి వర్గానికి కౌన్సిల్ లాంటిది ఏర్పాటు చేసి, లక్కడ స్థానాన్ని కల్పించిలే, చట్టాలకు వ్యాయం జరుగుతుందని, చట్టాలు ఏజన్సీ పద్ధతిలో అమలు జరుగుతాయని ఆశించారు. అందుకే ప్రత్యేకంగా, ప్రజాప్రతినిధిగా ఎన్నుకోబడకుండా, మేధావులుగా వున్న వ్యక్తులు వివిధ రంగాలల్లో నిష్ణాతులైన వ్యక్తులు, వివిధ సమస్యలకు సంబంధించిన వ్యక్తులు వాళ్లను కూడా పరిపాలనలో ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశములో అనాడు ప్రత్యేకంగా కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈనాటి కాలం మారింది. ఈ రోజున ప్రజాస్వామ్యం అంటే నిజమైన అర్థాన్ని ప్రజలు నేర్చుకున్నారు. మేధా సంపత్తి పెరిగింది. ఆలోచించే పరిజ్ఞానము పెరిగింది. కనుక ఈ రోజున ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులలో, నిజంగా మేధావి వర్గానికి చెందిన అనేక మంది వున్నారు. కనుక ప్రత్యేకంగా మరొక కౌన్సిల్ వుండాలనేది కాంయాసు కోసం తప్ప మరొకటి కాదని, సాంఘికంగా ఆలోచన చేసినా, ఆర్థికంగా ఆలోచన చేసినా, సామాజికంగా ఆలోచన చేసినా, ఏ పరిస్థితులలో కూడా ఈ రోజున కౌన్సిల్ వుండవలసిన అవసరం లేదు. కనుక, శాసన సభలోనే, చట్టాల కాల వ్యవధిలోనే ఇక్కడే వాదోపవాదాలు చేసుకొన్నాము. ఒక బిల్లును ప్రతిపాదించుకొన్నాము, దాని మీద తర్జన భర్జన చేసుకొన్నాము. దానిలో న్యాయాన్యాయాలను గురించి ఔచిత్యాన్ని గురించి, పరిశీలన చేసుకొన్నాము. ఆ పరిశీలనను మరల మరల అనేక మంది పరిశీలన చేయవలసిన అవసరమేం ఎందుకు ? ఇక్కడే ప్రతిపక్షానికి చెందిన నాయకులు వున్నారు కదా ? వారంతా ఏ విషయాలలో ఈ చట్టము సరిగ్గా లేదో, తప్పులను ఎత్తి చూపిస్తున్నారు. దాన్ని పరిశీలన చేయమని కోరుతున్నారు. ఆ పరిశీలనను ఇక్కడ చేస్తున్నారు కనుక, మరల అది కౌన్సిల్‌కు వెళ్లడం అక్కడ ఆ చట్టము మరల రూపు దిద్దుకోవడం అవసరం లేదు. కనుక, కౌన్సిల్ ఏ పరిస్థితిలోనూ వుండవలసిన అవసరం లేదు. ముఖ్యంగా ఈనాడు మనము కౌన్సిల్‌లోకి ఎవరిని ఎన్నుకొంటున్నాము ? ఎవరయితే ప్రజా తీర్పు ననుసరించి ఎన్నుకోబడకుండా వున్నారో, ఎవరయితే ఎలెక్షన్‌లో ఓడిపోతున్నారో, ఎవరయితే వారి స్వార్థము కోసము, అధికారాన్ని చొంగదొరిన సంపాదించుకోవలెనని ఆశిస్తున్నారో, వాళ్లను ఈ కౌన్సిల్లోకి సభ్యులుగా పంపుతున్నారు. కాని నిజంగా ఈ నాడు రాజ్యాంగ బద్ధంగా ఒక చక్కని విధాన పూర్వకంగా, మేధావి రంగానికి చెందిన వ్యక్తులను తీసుకోవలెనని

తంపు కౌన్సిల్‌లో వుండేమో ఆలోచనచేసి చెప్పండి. ఆ విధంగా ఎన్నుకోబడిన వ్యక్తులు ఈ రోజు కౌన్సిల్‌లో ఎంత మంది వున్నారు? ముఖ్య మంత్రిగా వచ్చిన అంజయ్య గారిని పరిశీలన చేసుకొన్నాము. ఆ తరువాత వెంకటరాం రెడ్డి గారిని తీసుకొన్నాము. వారి తరువాత విజయభాస్కర రెడ్డి గారిని తీసుకొన్నాము. వారంతా ఎక్కడ నుండి వచ్చారు? ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడినారా? ప్రజా సమస్యలను గురించి ఆలోచించి, న్యాయం చేస్తానని చెప్పి, ప్రజా తీర్పుననుసరించి వారు వచ్చారా? లేదు. వాళ్ళు రాలేకపోయారు, ప్రజా తీర్పు వారికి సహకరించలేదు. అటువంటి సమయంలో ఏదోరకంగా పరిపాలనలోనికి రావాలని, అధికారంలోకి రావాలని కౌన్సిల్‌ను వారు ఉపయోగించుకుంటున్నారు తప్పితే యీ కౌన్సిల్ స్థానంలో ఎవరు అయితే సాంఘిక సంక్షేమం కోసం, ప్రజాశ్రేయస్సుకోసం ఆలోచన ఉండేవారిని వేసుకోవడంలేదు. అలా జరగని పక్షంలో ఎందుకు యీ కౌన్సిల్? ఇక్కడ శాసనసభలో 200 మంది అధికార సభ్యులు, 94 మంది ప్రతిపక్ష సభ్యులు లేరా? వారు చాలా మంది మేధావులు కారా? ప్రజాభిప్రాయాన్ని వారు శాసన సభలో తీసుకు రాలేరా? లేకపోతే ఇది మాకు తెలియడంలేదు, సక్రమంగా చెప్పండి ఆని అడగడం కూడా మనలో సక్రమమైన ఆలోచన సరళి లేదని నిరూపిస్తుంది. అందువల్ల యీ చట్టం శాసనసభలో తీసుకురావడం మూలంగా యీ రోజున ఈ శాసన సభ చట్టాన్ని రూపొందించడానికి చాలని, దీనికి వేరే కౌన్సిల్ ఆమోద ముద్ర అవసరంలేదనే భావంతో అధికారపార్టీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఒక గొప్ప మార్పును తీసుకువచ్చేందుకు ఉపయోగపడింది. కౌన్సిల్‌ను రద్దుచేయడానికి బెంగాల్‌లో అంగీకరించారు. ఆ విధంగానే యిక్కడ కూడా మన ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించాలని సభ్యులను కోరుతున్నాను. ఇప్పుడు కౌన్సిల్‌లో తెలుగు దేశం పార్టీకి బలం లేదని యీ విధంగా చేస్తున్నారని, యిక్కడ మెజారిటీ ఉన్నదనే ఉద్దేశ్యముతో ఆ విధంగా చేస్తున్నారని యిక్కడ కొందరు సభ్యులు అన్నారు. కాని మాకు ఆ భయం లేదు. మేము బలం కోసం రాలేదు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అసెంబ్లీకి వచ్చాము కనుక,అధికార వ్యామోహంతో మేము రాలేదు కనుక, మా లక్ష్యం సాధించడంకోసమే రాజ్యాంగంలో ఉండే పరిస్థితులు ప్రకారం వారుచేసారు కాబట్టి వాటికి మార్పులు చేర్పులు కాలానుగుణంగా అవసరం కాబట్టి కౌన్సిల్‌ను రద్దు చేయడానికి పూనుకున్నాము. దీనిని ప్రతిపక్షమువారితో సహా అందరూ తగిన మద్దతు యివ్వాలని కోరుతూ నాకు యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారిని అభివందిస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ (నుజాతనగర్) :– అధ్యక్షా, యీ విధాన పరిషత్తు రద్దు చేసే సందర్భంలో కొన్ని విషయాలు నేను మనవిచేయాలి. ఇపుడు మిత్రులు ఓంకార్‌గారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. ఈ విధాన పరిషత్తు అనేది చాలా కాలంగా ఎంతమందో ప్రజలు ఓడించిన వారికి మరల పదవులను కల్పించి, వారు రాజకీయ సన్యాసులు కాకుండా మరల వారికి రక్షణ, జీవనోపాధి కల్పించేదానికి ఏర్పరచబడినది. ఇపుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. భారతదేశ వ్యాప్తంగా 22 రాష్ట్రములలో కేవలం కేవలం 9 రాష్ట్రాలలో మాత్రమే యీ విధాన పరిషత్తులు ఉన్నాయి. ఇపుడు యీ

తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చినతరువాత వారు తమ సంఖ్యా బలంతో, కాంగ్రెసు పార్టీమీద కక్షతో యిట్లా విధానపరిషత్తును రద్దు చేస్తున్నారనే అపోహలు వ్యాప్తిలో ఉన్నాయి. వాటిని ఎవరు సృష్టిస్తున్నారనేది వేరు విషయం. తెలుగుదేశం పార్టీ చేస్తున్న సంస్కరణలు అవి మంచివి అయితే వాటిని బలపర్చడానికి కమ్యూనిస్టుపార్టీ ఉంది. ప్రీవియస్ గవర్నమెంటు విధాన పరిషత్తులో డైరెక్టుగా ప్రజలు ఎలక్షన్స్‌లో ఓడించినవారిని రాజకీయ ఆశ్రయము కల్పించారు. ఇపుడు యీ పాలకవర్గము చేయరాని తప్పు చేస్తున్నట్లు కాంగ్రెసు పార్టీ మిత్రుడు అనేక కొశ్చన్స్ యిచ్చారు. కాని నేను చెప్పేది డైరెక్టుగా ఒక విషయం ఉంది. 10 సంవత్సరాల తరువాత గత సంవత్సరం జరిగిన గ్రామ పంచాయతీ, పంచాయతి సమితి, జిల్లాపరిషత్తు ఎన్నికలలో ఖమ్మం జిల్లాలో ప్రజలు కాంగ్రెసు పార్టీని తిరస్కరించారు. మొత్తం ఖమ్మం జిల్లాలో 27 మంది మెంబర్సులో 16, 17 మంది మెంబర్లు కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు రావడంవల్ల ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా శాసనమండలి సభ్యులను ఖమ్మం జిల్లా పరిషత్తుకు నామినేట్ చేసారు. అంటే ఆనాడు కాంగ్రెసు ప్రభుత్వమునకు ప్రజాస్వామ్య విలువలు కనపడలేదు. మొత్తం రాష్ట్రంలో 23 జిల్లాలలోనూ ఒక్క రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీని తిరస్కరిస్తే అక్కడ చేసిన కార్యక్రమం ఏమిటంటే సంయుక్త బుల్లయ్య, బోయి భీమన్నలతో సహా అనేక మందిని దిగుమతి చేసి, దొడ్డిదారినిఅక్కడ అధికారాన్నిహస్తగతం చేసుకోవడం కోసం ఖమ్మం పంచాయతి సమితి మెంబర్లను కూడా జిల్లాపరిషత్తు వోటింగులకు రాకుండా చేసిన తంతు అంత కూడా యీ ప్రజాస్వామ్యవాదులకు ఆనాడు కానరాలేదా? ఇపుడు విధాన పరిషత్తును ఖర్చులతో కూడుకున్నది చట్టానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య విలువలు లేకుండా చేసిన దానిని రద్దు చేయడానికి తెలుగుదేశం పార్టీ పూనుకున్నపుడు ఎందుకు బాధపడాలి. ఖమ్మం జిల్లా పరిషత్తు యొక్క దొడ్డిదారి చర్యను దాని వాలిడిటీని రద్దు చేయడానికి ఒక సవరణ తెచ్చి, దానికి వ్యతిరేకంగా జరుగుతున్న సుప్రీమ్ కోర్టు అప్పీలును రద్దుకు పూనుకున్నపుడే తెలుగుదేశం ప్రజాస్వామ్యం విలువలు కాపాడుతున్నట్లు తెలుస్తుంది.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

లేకపోతే ఒక చోట ఒక రకంగా మరొక చోట మరొకరకంగా చేయకూడదు. ఈ రోజు కూడా మంచి సంస్కరణలు తెలుగుదేశం పార్టీ తెస్తూ ఉంటే ప్రతిపక్షంలో ఉన్న మేము బలపరుస్తాము. ఇపుడు యీ కౌన్సిల్ అనేది కాంగ్రెసు పార్టీవారు వారి రాజకీయవాదులకు జీవనోపాధి కల్పించడానికి పెట్టుకున్న ఇన్‌స్టిట్యూషన్ కాబట్టి అది కొనసాగడానికి వీలులేదని, కమ్యూనిస్టు పార్టీ మెంబరుగా నేను అభిప్రాయపడుతున్నాను. ఇపుడు రామారావు గారు పెట్టిన రిజల్యూషన్ రికమెండెటరీగా ఉంటుంది. కాబట్టి మనం దీనివి పాస్ చేయవలసిన అవసరం మన అందరికీ ఉంది. ఇపుడు వసంత నాగేశ్వరరావుగారు కొన్ని విషయాలు వెలిబుచ్చారు. ఇక్కడ ఉన్న మెంబర్లు అంతా కూడా నియంతృత్వ ధోరణులవైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఎందుకంటే ఆయా జిల్లాలలో ఓడిపోయిన వారు పరిపాలనా యంత్రాంగంలో దొడ్డిదారిన ప్రవేశించిన వారు ఎట్లా పరిపాలన చేస్తారు? ఈ ప్రజాస్వామ్య విధానంలో ఆదిలక్ష్మి మంచిది కాదు. న్యాయం కాదు. కనుక దానిని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. తక్షణం కొన్ని మా

కోవడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఆత్మ ఎమర్జ్ ఎమర్జనాత్మకంగా ఉంటుంది. సఫలీకృతం అవుతుంది. ఈ విధాన పరిషత్తు రద్దు చేసే తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎం. కిషన్ రావు (సికింద్రాబాద్) :— అధ్యక్షా, మీ ద్వారా ఈ సభకు రెండు విషయాలు మనవి చేస్తున్నాను. ఆర్థిక వనరులు కాని లేదా ఏదో దురుద్దేశంలో కౌన్సిల్‌లో సభ్యులను చేర్చినటువంటి విషయం అని కాని నేను ప్రధానంగా భావించడంలేదు. కారణమేమంటే ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు మేధావులు ఎక్కువ పడితే బాగుంటుందని తప్ప లేదని నేను భావిస్తున్నాను. ఒక వేళ పొడ్డిదారినుండి వచ్చినవారి ఆపటానికి వీళ్ళమైనా ఏమీ కాదు. వాళ్ళు ఆ రెండూ కారు. అంత కంటే ఎక్కువమైన విషయం మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను. రాజ్యాంగాన్ని ఎన్నో సార్లు చేయటం తప్పదు సమాజానికి ఈ కౌన్సిల్ అనేది ఎంతవరకు అవసరం? దాని ప్రయోజనాలు రాష్ట్ర అభివృద్ధికి ఎంత వరకూ దోహదం చేస్తున్నాయి? అన్న విషయాన్ని ఈ రోజు పరిస్థితుల తరువాత ఆలోచించి వలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ప్రత్యేకంగా ఈ కౌన్సిల్ అనేది ఏదైతే ఏర్పాటు చేయబడిందో ఆర్టికల్ 198, 199 లో కొన్ని పవర్స్ ఇవ్వడం జరిగింది.

Article 198. (1) A Money Bill shall not be introduced in a Legislative Council.

(2) After a Money Bill has been passed by the Legislative Assembly of a state having a Legislative Council, it shall be transmitted to the Legislative Council for its recommendations, and the Legislative Council shall within a period of fourteen days from the date of its receipt of the Bill return the Bill to the Legislative Assembly with its recommendations, and the Legislative Assembly may thereupon either accept or reject all or any of the recommendations of the Legislative Council.

Article 199. (3) If any question arises whether a Bill introduced in the Legislature of a State which has a Legislative Council is a Money Bill or not, the decision of the Speaker of the Legislative Assembly of such State thereon shall be final.

So far what purpose the Council is there? Council is a recommendatory body.

దీనిని బట్టి మనకు స్పష్టంగా రాజ్యాంగం కౌన్సిలుకు సమకూర్చిన హక్కు కేవలం రికమండ్ చేయడమేనని తెలుస్తుంది. కాబట్టి ఇంతకు ముందు గౌరవ ప్రతిపక్ష సభ్యులు చెప్పిన దానిని గురించి ఆలోచించేటప్పుడు ఈ నాడు ఈ కౌన్సిల్ కేవలం రికమండెడ్ బాడీ అని మాత్రమే గమనించాలి. అసెంబ్లీలో ఉన్న వారు తెలివి గల వారు విజ్ఞానవంతులు కారు కాబట్టి పెద్ద పెద్ద విజ్ఞానవంతులు తమ మేధా సంపత్తితో వారేదైతే రికమండ్ చేస్తారో దానిని ఏమీ తెలీని వాళ్ళు ఆక్సెప్ట్ చేయాలా లేదా రిజెక్ట్ చేయాలా అనేది ఆలోచించాలి. అంతకు మించి మరేదీ లేదు. నా దగ్గర అసెంబ్లీ

మరియు కౌన్సిల్ లిస్టు ఉంది. ఈ లిస్టు ద్వారా చదువుకున్న వారెందరు అనేది తెలుస్తుంది. హెచ్ ఎన్. సి. పెయిల్ అయిన వారు కూడా ఎందరో ఈ కౌన్సిల్‌లో ఉన్నారు. ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్స్ ప్రకారం చూస్తే తెలుగుదేశం పార్టీలో చాలా మంది గ్రాడ్యుయేట్స్ పోస్టు గ్రాడ్యుయేట్స్ మరియు అన్ని వర్గాలలో ఎంతో నైపుణ్యం గల వ్యక్తులు ఉన్నారు. కనుక కౌన్సిల్ నుండి వచ్చే రికమెండేషన్స్ ఎంత వరకూ అవసరం అనేది మనం ఆలోచించాలి. ఇంకో విషయం మనం ఆలోచించాలి. అవిజ్ఞానులు డెమోక్రసి విలువలు తెలియని వాళ్ళు అసెంబ్లీలో ఉంటే, తెలివి గల వారు కౌన్సిల్‌లో ఉంటే పరిపాలన సరిగా చేయవచ్చుననే అభిప్రాయంతో అనాడు అంబేద్కర్ అనుకుని ఉండవచ్చును. కానీ ఈ నాడు ఆ విధంగా లేదు కాబట్టి కౌన్సిల్‌ను ఉంచవలసిన అవసరం లేదు మనం 2/3 మెజారిటితో ఈ తీర్మానం ప్రవేశపెడుతున్నాము కనుక దీనిని పార్లమెంటు తప్పక అంగీకరించవచ్చుననేది మీ దృష్టి కి తెస్తున్నాను.

Article 169. (1) Notwithstanding anything in Article 168, Parliament may by Law provide for the abolition of the Legislative Council of a State having such a Council or for the creation of such a Council in a State having no such Council, if the Legislative Assemly of the State passes a resolution to that effect by a majority of the total membership of the Assembly and by a majority of not less than two-thirds of the members of the Assembly present and voting.

The word "may" is not mandatory. It is not 'shall' or 'will'. It is not the prerogative of the Parliament to say 'no' when it was passed by the Legislative Assembly as per Article 169. Therefore the Council can be dissolved by passing of the Resolution.

కాబట్టి 2/3 మెజారిటీ దీనిని పాస్ చేస్తే, కౌన్సిల్ అబాలిష్ కాగిలదని మనని చేస్తూ నాకీ అవకాశం కలిగించిన స్పీకర్ గారిని అభివందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. గోపాల్ (పుంగనూరు) :— అధ్యక్షా, ఈ రోజు తెలుగుదేశం పార్టీ ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గారు ప్రవేశపెడుతున్న కౌన్సిల్‌రద్దు బిల్లును సంపూర్ణంగా ఆమోదిస్తూ నా మద్దతును తెలియచేస్తున్నాను. ముఖ్యంగా సామాన్య ప్రజల వద్ద నుండి, గ్రామస్థాయిలో అయితేనేమి, పంచాయితి లలో అయితేనేమి, సమితులలో నైతేనేమి, ప్రజల మన్ననలను పొందలేని వారు, ప్రజలు మాకు అక్కరలేదు అన్నవారు, పరిపాలించే హక్కు పొందనివారు అనేకమంది దొడ్డి దారిలో కౌన్సిల్‌సభ్యులుగా వస్తున్నారు. కనుక ఈ కౌన్సిలును రద్దుచేయడం సమంజసమే అని నేను భావిస్తూ, నాకీ అవకాశం కల్పించిన స్పీకరు గారికి ధన్యవాదములు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, ఈ నాడు ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తోంది. నాగేశ్వర రావు గారు తెలుగు దేశం యొక్క చీఫ్ స్పోక్స్‌మాన్ ఏమో నాకు తెలీదు కాని వారు స్వార్థపర సంకుచిత ప్రయోజనాల కోసం దయచేసి ఎవరూ దీనిని వ్యతిరేకించరాదు అన్నారు. మంచి మాట్లు చెప్పారు. ఆలస్యంగానైనా వారే వారు అన్ని గమనిస్తూ ఉంటారు. 1978-83

వరకూ వారికి ఇందిరా గాంధీ నియంతృత్వం అర్థము కాలేదు. ఈ రోజు అర్థమైంది విధాన పరిషత్తు ఉండాలా లేదా అన్న దాన్ని గురించి చర్చించ వచ్చు. అభిప్రాయాలు రెండువైపులా ఉండవచ్చు. రాజకీయ మేధావులు, శాస్త్రవేత్తలు గల కౌన్సిలు సభ్యులు నెలలు తరబడి ఆలోచించి చేసిన నిర్ణయాలను సూచనలను నిముషంలో అసెంబ్లీలో కొట్టి వేయ
11-00 a. m వచ్చును. కౌన్సిల్సులో రాజకీయాలలో తిరిగే వారు ఉండరనా ? లేక, శాసన సభలోని మేధావులుఅత్యుత్తమ ప్రజా జీవితం గడిపే వారు వస్తారని అనుకుంటే ఈ శాసన సభలలో వచ్చే మేధావులను ఒక్కసారి గమనించి చూస్తే ఆ అభిప్రాయం సరైనది అవునో కాదో తెలుస్తుంది. ఈ మధ్య ఒరిస్సా రాష్ట్రంలో ఒక మంత్రిని పిక్ పాకెట్ నేరానికి అరెస్టు చేసారు. మధ్య ప్రదేశ్‌లో ఒకరు రేప్ కేసులో ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో ఇద్దరు శాసన సభ్యులు విమానం మళ్లించిన నేరానికి అరెస్టు అయివారు. వారిప్పుడు మంత్రులైనారు. ఎవరో కొంతమంది వ్యక్తులు దుర్వినియోగం చేసినందు వల్ల ఈ ఇన్‌స్టిట్యూషనే చెడ్డది అనుకోడం మనస్తాపం కలిగిస్తుంది. ఇంట్లో ఎలుకలున్నాయని ఇంటిని నిగల పెట్టడం అవివేకం అవుతుంది కాని మరొకటి కాదు. There are other reasons, I do know for dissolving the Legislative Council. ఈ దేశంలోని పరిస్థితుల దృష్ట్యా ఈ సమస్య పై విశాలమైన ప్రతిపదికపై దేశవ్యాప్తంగా చర్చ జరగవలసి ఉంది. నేను సూటిగా అడిగే ప్రశ్న —లెజిస్లేటివ్ కౌన్సిలును రద్దు చేయాలనే విషయం నల్లపురెడ్డి శీనయ్య తెలుగుదేశం పార్టీలో చెబితేనే గుర్తుకు వచ్చిందా? అంతవరకు మీకు తెలియదా? ఆంధ్ర దేశంలోని ఆరు కోట్ల ప్రజానీకం గురించి వివిధ ప్రజా సమస్యల గురించి నేదురుమల్లి జనార్దనరెడ్డి ధాన్యం ధర రు. 150 లు అడిగితే అది కూడా పారపాటు, చిత్త శుద్ధి లేదని మీ మానిఫెస్టోలో పెట్టిన మీరు లెజిస్లేటివ్ కౌన్సిలు పనికి రాదు, విరర్థకమనే విషయం ప్రజల వద్దకు ఎందుకు తీసుకువెళ్ల లేదు? ఎన్నికల ప్రణాళికలో పొందుపరచకుండా ఈ శాసన పరిషత్తు మాకు అడ్డం వస్తున్నది కనుక అక్కడ మాకు సంఖ్యాబలం లేదు కనుక మీరు ప్రోత్సహించినప్పటికి ఫిరాయింపులు ఇంక చాల లేదు కనుక ఈ రోజున ఇక్కడ మనకు మెజార్టీ ఉంది కనుక శాసన పరిషత్తును రద్దు చేయాలని అంటే ఏమైనా చేయవచ్చును. మెజార్టీ ఎక్కువైతే మాటలు దొర్లుతూంటాయి. అధికారం బాగా పెరిగిపోయినప్పుడు దేనిని రద్దు చేయాలో తెలియక భస్మాసురుని మాదిరిని వెత్తివి చెయ్యి పెట్టుకునే లక్షణం ఈ విధంగా కనిపిస్తున్నప్పుడు విధాన సభను రద్దుచేసే పరిస్థితి వచ్చినా ఆశ్చర్యపడనక్కర లేదు. తెలుగు దేశం పార్టీ ఈ పాలసీని ప్రజల ముందు పెట్టి ప్రజల నుండి తీర్పు పొంది ఆమోదం పొంది తరువాత చర్చలు జరిపి రద్దు చేస్తే నేను సంతోషించే వాణ్ణి. ఈ నాడు ప్రతి దానికి ప్రజల వద్దకు వెళ్లాలా? మనం పాస్ చేసే వాటన్నింటికి ప్రజల వద్దకు వెడుతున్నామా అనవచ్చును. నిజమే. అనేక సందర్భాలలో ప్రజల ముందు చెప్పేది ఒకటి, చేసేది మరొకటి ఇక్కడ అటువంటివి జరిగాయి. కాని మేము చెప్పినవే మేము చేస్తాం, వాటికి వ్యతిరేకంగా ఇస్తామని చెప్పిన మీరు ఈ విషయమై మీరు ఏమీ చెప్పకుండా కాన్‌స్టిట్యూయంట్ ఎసెంబ్లీ ద్వారా వీర్పడి 35 సంవత్సరాలుగా నడుస్తున్న వ్యవస్థను

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఎన్నికల సభలలో తెలుగు దేశం నాయకులు ఎన్. టి. రామారావు గారు——

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్——

శ్రీ వి. నాగేశ్వరరావు :— అనేక ఎన్నికల సభలలో లెజిస్లేటివ్ కౌన్సిల్ రద్దు గురించి ప్రస్తావించారు.

(అనేక మంది గౌరవ సభ్యులు తమ స్థానాల్లో నిలబడ్డారు)

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— వసంత నాగేశ్వరరావు గారికే కాదు ఎన్. టి. రామారావు వారి నాయకుడికైనా నేను సమాధానం చెప్పగలను అని మిత్రులు ఇంద్రసేనా రెడ్డి గారికి చెబుతున్నాను. ముఖ్య మంత్రిగారు ఎన్నికల సభలలో చాలా చాలా విషయాలు చెబుతూంటారు. హిమాయత్‌నగర్ ఎన్నికల సభలలో అందరికీ రూ. 2 లకు కిలోబియ్యం ఇస్తాం అన్నారు. నిన్న సభలో చెబుతూ అందరికీ పోయి కొందరికే అన్నాను. అందువల్ల ముఖ్య మంత్రి ఆ రోజున ఎన్నికల సభల్లో చెప్పారా, లేదా అనే దానికి నేను పోవడం లేదు. ఎన్నికల ప్రణాళిక పెట్టిన తరువాత శాసన బద్ధంగా మనం వెడతామని అన్నప్పుడు అందరూ ఆమోదించిన శాసన పరిషత్తును రెండు గంటల చర్చతో తీసివేయడం ఏ మాత్రం సమంజసం అనిపించుకోదని చెబుతున్నాను. మనం ఇక్కడ 295 మంది శాసన సభ్యులము ఉన్నాం. 200 మంది ఉంటే చాలును అని మనం ఎలక్షన్ మానిఫెస్టోలో పెడితే ప్రజలు దానిని ఆమోదించరని గారంటీ ఏమైనా ఉందా ? ప్రజాస్వామ్యం లోని బలహీనతలు మాకు తెలుసు. ఇంతమంది మంత్రులు అనవసరం, ఇంతమంది శాసన సభ్యులు అనవసరం అంటే అనవచ్చు. మంత్రులన్నా, రాజకీయ నాయకులన్నా, శాసన సభ్యులన్నా, శాసన పరిషత్తు సభ్యులన్నా, ప్రజలలో ఉండే భావం మనకు తెలుసు. ఈ సంస్థలపై రెస్పక్టబిలిటి పోవడానికి కాంగ్రెసు పార్టీయే కారణం. ఈ డిస్‌క్రెడిట్ కాంగ్రెసు పార్టీకే దేశంలో లభిస్తుంది. భవనం వెంకట్రాం గారు ఎక్కడ నుంచి వచ్చారు. వెంకటస్వామి గారు ఎక్కడ నుంచి వచ్చారు, మరొకరు ఎక్కడ నుంచి వచ్చారు అనే ప్రశ్న వేసారు. నిజమే. ఈ ప్రశ్న వేయడానికి అవకాశం కాంగ్రెసు వారు కలిగించారు. అందుకే వేయగలుగుతున్నారు. వారు సక్రమంగా ఉపయోగించుకోలేక అసమర్థులు, అమాయకులను, అజ్ఞానులను వామినేట్ చేసారు కనుక దీనిని రద్దు చేస్తామంటే అది అబ్‌సర్డ్ అర్గ్యుమెంటు అవుతుంది. వారిచేతులలో అధికారం ఉంది కదా, చక్కని వారిని గెలిపించవచ్చును కదా, వీళ్ళని వరకు మిమ్మల్ని విమర్శిస్తుండే వారిని వారి పార్టీలో చేర్చుకోడానికి పిచ్చ వాళ్ళైనారా ? వారి పార్టీలో చేరగానే మంచివాడు, ప్రోగ్రెసివ్ అవుతాడా లేకపోతే కాడా ? ఎక్కడో ఏర్ కండిషన్ గదిలో కూర్చున్నవాడో, ఏమీ సంబంధం లేని కొండక్క మీద కొండయ్యను శాసన సభలోనికి రావాలని ఎవరూ కోరుకోలేదు. ఆలాంటి బాష ఉపయోగించడం మంచిది కాదు. ఇక్కడ లెజిస్లేటివ్ కౌన్సిలులో ఉపాధ్యాయ సమస్యలపైన విద్యావంతుల సమస్యలపైన ఆంధ్ర ప్రదేశ్‌లో అనేక సమస్యలపై నియమ బద్ధంగా తెలివిగా సలహాలు ఇచ్చే వ్యక్తులు అక్కడ ఉన్నారని మరచిపోకూడదు. ఇక్కడ 295 —ది ఉంటే ఎంతమంది శాసన సభకు వస్తున్నారు ? ఎంతమంది చరిత్ర [illegible]

టున్నారు. ? ప్రజలకు వారి సమస్యలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఎంతమంది తమ విధులను నక్రమంగా నిర్వహిస్తున్నారు ? ప్రజల అభిమానం ఉంది కనుక ఇక్కడకు పెద్ద ప్లెంట్‌లో వచ్చారు. మొన్న వోట్ ఆన్ ఎక్కౌంటు చర్చలో నేను మాట్లాడే టప్పుడు లెక్క వేసాను ఎంత మంది ఉన్నారని. ఏ పార్టీని క్రిటిసైజు చేయడం నా ఉద్దేశం కాదు. శాసన సభకు రాకుండా మాట్లాడకుండా ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా తమ సుందర ముఖారవిందాన్ని అందరికి అందుబాటులో ఉంచకుండా నోరు మెదపకుండా ఉన్న మహానుభావులు మన శాసన సభ చరిత్రలో అనేక మంది ఉన్నారని మనకు తెలుసు. ఈ శాసన సభలో మెజార్టీ సభ్యులు మాట్లాడ లేదు కనుక ప్రజా సమస్యల పట్ల అభిమానం, శ్రద్ధ, పరిష్కారం చేయాలని ఆసక్తి, పట్టుదల చూపించ లేదు కనుక మన శాసన సభనే రద్దు చేయాలనే తీర్మానం పాస్ చేయవచ్చును కదా. మీకు మెజార్టీ ఎక్కువగా ఉంది కనుక రామకృష్ణ స్టూడియోలోని తెలుగు దేశం పార్టీ ఆఫీసులోనే సమావేశమై ఏది కావాలంటే దానిని ఆమోదించవచ్చును. ఎందుకు ఈ ప్రక్రియ ? ఎందుకు సెలక్టు కమిటీలు, ఫస్ట్ రీడింగ్, క్లాజు బైక్లాజు డిస్కషన్, సెకండ్ రీడింగ్— ఎందుకు ఇదంతా ? ఒక క్రమ బద్ధం ? జరగడానికి. మిల్లులో వడ్లు వేస్తే దానివల్ల వచ్చే బియ్యం చేతికి వచ్చే లోపల అనేక ప్రక్రియలు ఉన్నాయి. అప్పుడే సిద్ధంగా సరుకు బైటకు వస్తుంది. శాసన పరిషత్తును ఏర్పాటు చేయడం వల్ల ప్రజా బాహుళ్యంలో ఎన్‌లైటెనింగ్ అయే చర్చలు వస్తాయేమో అనే ఉద్దేశంతో రాజ్యాంగ నిపుణులు దీనిని పెట్టడం జరిగింది. ఆ ఉద్దేశం ఎంతవరకు నెరవేరింది, ఎంతవరకు వాస్తవంలో ప్రతిబింబిస్తున్నది అనేది పరిగణనలోనికి తీసుకోవాలి. ఎవరో కొంతమంది బాధ్యతలు నెరవేర్చడం లేదు కనుక చేస్తామంటే కాదు. చేతులు ఎత్తమంటే చేతులు ఎత్తేవాళ్ళు, కాళ్ళు ఎత్తమంటే ఎత్తేవాళ్ళు, ఏమి ఎత్తమన్నా ఎత్తేవాళ్ళు ఇటువంటి వారందరిని మనం చూచాము. అది ఉదాహరణ కారాదు. అన్నిటికంటే ప్రమాదం— తనకు అధిక్యత లేదనే భావంతో ఒక ప్రజా స్వామ్య సంస్థను మటుమాయం చేయాలి అనుకోడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం, కొన్ని రాష్ట్రాలలో కౌన్సిల్సు ఉన్నాయి, కొన్ని రాష్ట్రాలలో లేవు. ఓంకార్ గారు లెక్కలు చెప్పారు. ఎక్కువ జనాభా ఉన్న ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో ఉంది కనుక ఉండాలని నేను చెప్పదలచలేదు. ఈ విషయం పై దేశ వ్యాప్తంగా డిబేటు జరగవలసి ఉంది. మాట్లాడవలసిన వారు అనేక మంది ఉన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలి. తాత్కాలిక స్వార్థ సంకుచిత ప్రయోజనాల కోసం చేస్తే తరువాత బాధపడవలసి వస్తుందని స్పష్టంగా మనవిచేస్తున్నాను. నండూరి ప్రసాదరావు గారి వంటి కార్మిక నాయకుడు, జాతికి త్యాగం చేసిన వ్యక్తి కౌన్సిలుకు రాలేక ఓడిపోయారని ఓంకార్ గారు అన్నారు. ఎవరో కోటీశ్వరుడు వచ్చాడు. రావచ్చు. రాడని కాదు. కాని ఎవరు నిలబడినా వెనుక సపోర్ట్ చేసే కోటీశ్వరులు అటు ఉన్నారు, ఇటు ఉన్నారు. కోట్లు వేసుకోడం లేదు కనుక ఎన్ని కోట్లు ఉన్నాయో వాకు తెలియదు కాని కోటీశ్వరుల బలంతో రావడం ఉంది. కాదనలేము. శాసనసభ ఎన్నికలలో వావిలాల గోపాలకృష్ణయ్య గారు ఓడిపోయారనే విషయాన్ని మరచిపోయారా? ఏమాత్రము ఆశించకుండా రాత్రింబవళ్లు కష్టపడి సేవ చేసిన వావిలాల గోపాలకృష్ణయ్య గారు శాసన సభకు ఎన్నిక కాని రా?

ప్రజాస్వామ్యవాదులలో ప్రజలు ఏమి తీర్పు చెప్పినా శిరసావహించవలసిందే Sri Deendayal Upadhyaya and Acharya Narendradev are the same people who have devoted their entire life for the sake of humanity. ప్రజల తీర్పును శిరసావహించవలసిన అవసరం వుంది. గోపాలకృష్ణయ్య గారు ఓడిపోయినంతమాత్రాన సిస్టమ్ అంతా డిఫెక్ట్ అని కాదు. ఈ ఎలక్షన్స్ బోగస్ అని కూడా చెప్పడం లేదు. ప్రజల తీర్పును గౌరవించాలి. ఆనాడు రాజ్యాంగ సభలో మాట్లాడిన వారు విజ్ఞులు, క్యారెక్టరు, కెపాసిటీ, కాండక్ట్ వున్నవారికి ఉచితమైన స్థానాలు రావాలని ఆశించారా వారు చేయలేదు. లెక్క పెట్టుకొంటే వారు చేసినవి చెప్పలంటే మహాభారతములా వుంటుంది. అది ఇంట్రెస్టింగ్‌గా వుండదు. మనము ఏమి చేస్తున్నాము. వారు ఎందుకు సక్రమ మార్గములో పెట్టకూడదు? శాసనపరిషత్తులో 6 మందిని మీరు ఎందుకు డిఫెక్ట్ చేయించారు అని ముఖ్యమంత్రిగారిని నిన్న అడిగితే శాసనపరిషత్తు తొందరలోనే రద్దు అవుతుంది, దాన్ని గురించి మాట్లాడడము ఎందుకు అన్నారు. రేపో, మాపో రద్దు చేస్తున్నాం కాబట్టి ఏమైనా చేస్తామనేదోరణి ప్రజాస్వామికసూత్రాలకు ఏ మాత్రము అనుగుణముగా లేదు. That means the Chief Minister is having doubt about the continuity or about the abolition of the Legislative Council. He is having a second opinion about that. అనే విషయం ఈ సందర్భముగా స్పష్టమవుతుంది. మేధావులు, పట్టభద్రులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయ ప్రతినిధులు అన్నిరకాల వారు వుంటారు. ఎన్నికల సందర్భములో ముఖ్యమంత్రిగారు కౌన్సిల్‌ని రద్దు చేస్తామని, కౌన్సిల్‌లో లేబర్ ప్రతినిధులకు ప్రాతినిధ్యము యిస్తామని చెప్పారో అని అడుగుతున్నాను. శాసన పరిషత్తులో లేబర్ ప్రతినిధులకు అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటను వారు మరచిపోయారా ? కౌన్సిల్‌లో లేబరుకు ప్రాతినిధ్యము కల్పించాలనే ఆలోచన ముఖ్యమంత్రిగారికి వుంటే మరొక పక్క కౌన్సిల్‌ని రద్దు చేస్తామని ఎప్పుడో చెప్పాము అనేది అర్థం లేదు

శ్రీ వసంత నాగేశ్వరరావు :— కార్మిక ప్రతినిధి ఆర్. టి. సి. కండక్టరుకు యీ శాసన సభలో అవకాశం యిచ్చారు.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :— కాంగ్రెస్ పెద్దలు వెంకటస్వామిగారికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవి యిచ్చారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆర్. టి. సి. కండక్టరుకు సీటు యిచ్చారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— గోపాల్ నాకు తెలుసు. వారిని కించపరచడం లేదు It is good if an youngster, if a worker, if a conductor, if an ordinary man is given a ticket. I appreciate him. రామారావుగారు కండక్టరుకు టికెట్ యిచ్చారు. రామారావుగారు కార్పొరేషన్ సభ్యుడైన నాగేశ్వరరావుగారికి టికెట్ యిచ్చారు. ఆయన పార్టీలో ఎవరికి టికెట్ యిచ్చారో మీరు తెలుసుకోవాలి. మంచి పనే చేశారు. కాదనడం లేదు. ఎవరికి టికెట్ యిచ్చారో జైపాల్ రెడ్డిగారు చెప్పారు. నేను ఆ విషయంలోకి పోవడం లేదు. ఈ రోజున శాసన సభలో మెజారిటీ సభ్యుల అభిప్రాయానికి విరుద్ధముగా నేను మాట్లాడుతున్నానని

నాకు తెలుసు. శాసన పరిషత్తు ప్రాధాన్యము మనకు తెలిసినంతగా బయటవారికి తెలియదు. వారిలో వేరు వేరు అభిప్రాయాలున్నాయని తెలుసు. ఉద్యోగులపైన బయట చెడు అభిప్రాయం వుంది. చాల మంది కలెక్టర్స్ మీద చెడు అభిప్రాయం వుంటుంది. మంత్రులపైన చెడు అభిప్రాయము వుంటుంది. బయట వారికి అటువంటి అభిప్రాయం వుందని రద్దు చేసుకొంటూ పోతామా ? శాసనపరిషత్తులో గొడవలు జరుగుతున్నాయి అంటే శాసనసభలో గొడవలు లేవా ? శాసనసభలో కూడ చర్చ జరుగుతున్నపుడు కొంతమంది గౌరవ సభ్యులు హద్దు మీరి ప్రవర్తించవచ్చు. శాసనసభలో కూడ అలాంటి జబ్బును చూస్తున్నాము. శాసనసభలో పాదరక్షల ప్రయోగము చూశాము. శాసనసభలో ముష్టి యుద్ధాలను చూశాము. అందువల్ల శాసన పరిషత్తులో గందరగోళము జరుగుతున్నదని అనుకోవలసిన పనిలేదు. శాసనసభ కావి, పరిషత్తు కావి ఈ ఇన్స్టిట్యూషన్ క్రెడిబిలిటీని పెంచుకోవలసినది Collective wisdom of the individual, collective wisdom of the political parties ... వీటిద్వారా మెరుగుపరచుకోవాలనేది ఆలోచించాలి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి):— సభ్యుల సుందరముఖారవిందాలు ఎవరికి కన్పించడం లేదు అన్నారు. వారే గంటలతరబడి మాట్లాడితే మాకు మాట్లాడే అవకాశం దొరకడంలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— దేశవ్యాప్తముగా ప్రజలలో విస్తృతస్థాయిని చర్చలు జరగడానికి వీలుగా ఈ తీర్మానమును వాయిదా వేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. తీర్మానమును పాస్ చేసి కేంద్రప్రభుత్వానికి పంపడంద్వారా మనకు ఒక అవకాశం వుంటుందనుకొంటే మంచిది. ముఖ్యమంత్రిగారు డిల్లీ పర్యటన సందర్భములో శాసన పరిషత్తును రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. పరిషత్తు రద్దును అంగీకరించండలేదని ఢిల్లీ పెద్దలు చెప్పారు. శాసనసభకు, పార్లమెంటుకు యిప్పుడున్న పరిస్థితులలో వైడర్ డిస్కషన్ జరగకుండా ఈ కన్ఫ్రంటేషన్‌ని పెంచడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. ప్రజాబాహుళ్యముయొక్క ఆమోదముతో, ప్రజానీకములో బాగా చర్చ జరిగినతరువాత తీసుకువస్తే ఆరోజున మన వైఖరి వేరుగా వుంటుంది. రాజ్యాంగ పరిషత్తు చర్చలలో శాసనపరిషత్తు వుండాలని చెప్పినవారు వున్నారు, అవసరం లేదని చెప్పినవారు వున్నారు. నేను ఏమీ వారికి మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేయడం లేదు. డా. అంబేద్కర్ , హెచ్. పి. కామత్, కైలాస్‌నాథ్ కట్జూ వంటి పెద్దలను గురించి మాట్లాడడానికి ఏమీ లేదు. వారు ఏమి మాట్లాడినా ప్రజాశ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మాట్లాడేవారు: ఇప్పుడు ఏమి మాట్లాడినా వీరికి ఏదో ఉద్దేశ్యము వుంది అంటున్నారు. వారి ఉద్దేశ్యమును శంకించవలసివుంటుంది. వారు తమ ఎన్నికల ప్రణాళికలో చెప్పలేదు. ప్రజలకు చెప్పలేదు. తెలుగుదేశం పార్టి సమావేశములో అయినా చర్చించారో లేదో తెలియదు. శ్రీవాసుల్‌రెడ్డిగారు ఎప్పుడైతే స్టేటుమెంటు యిచ్చారో దానిని ముఖ్యమంత్రిగారు కాదని చెప్పి, అది శ్రీవాసుల్‌రెడ్డిగారి వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. తరువాత ఢిల్లీలో స్టేటుమెంటు చేశారు. వైడర్ డిస్కషన్ జరిగినట్లు కన్పించలేదు. పార్టీ లెవెల్‌లో అయినా విస్తృతస్థాయిలో చర్చలు జరపకుండా ఇక్కడ ఇలాంటి వుంటి కాలట్టి దీనిని పాస్ చేద్దాము అనే తత్వము మంచిది కాదు. దీనిపై ప

పునరాలోచన చేయాలి. 30 లక్షల ఖర్చు గురించి మాట్లాడుతున్నారు. ముఖ్య మంత్రిగారు రెండు విషయాలు చెప్పారు. కౌన్సిలు పవిత్రముగా వుండలేదు, పాదుపు చేద్దాము అనే కారణాలవల్ల రద్దు చేస్తున్నట్లు చెప్పారు. సుమారు 1600 కోట్ల బడ్జెట్ వున్న మనకు 35 లక్షలు సేవ్ చేస్తున్నాము అన్నారు. అలా అనుకొంటే చాల సేవ్ చేయవచ్చు, సేవింగ్స్ కాదు, షేవింగ్ కూడా చేయవచ్చు. 295 మంది సభ్యులున్న ఈ హవుస్‌ని కూడా తగ్గించుమని ఎలక్షన్ కమిషన్‌కి చెప్పవచ్చు. సంఖ్యా బలము యింత అవసరం లేదు మాట్లాడడానికి అందరికి అవకాశం రావడంలేదు. అందరికి అవకాశం వచ్చే విధంగా వుండడానికి ఈ హవుస్‌ని కూడా తగ్గించుకోవచ్చు. ఒకే మంత్రి అన్ని శాఖలను నిర్వహించవచ్చు, ముఖ్యమంత్రిగారి శక్తిసామర్థ్యాలని శంకించడంలేదు. ఒక్కొక్క మంత్రి 6, 7 శాఖలను నిర్వహిస్తున్నారు, అంతకు ముందు ఒక పోర్ట్‌ఫోలియోను ఇద్దరు పంచుకొన్నారు. కొన్ని పోర్ట్‌ఫోలియోస్‌కు ముగ్గురు వుండేవారు, మైనరు, మీడియం, మేజరు అవి. మరి అడ్మిని స్ట్రేషను అంతా ముఖ్యమంత్రిగారి వద్ద వుండేది. ఇక వారు చేసేది ఏమిటో మాకు అర్థం కాలేదు. ఎవరికి దొరికింది వారు. ఈ రోజు మీరు 7 పోర్ట్ ఫోలియోస్‌ను నిర్వహిస్తున్నారు. ఆ ఏడు పోర్ట్‌ఫోలియోస్ సక్రమంగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని మీరు చెప్పగలరా, లేదు, సమర్థవంతంగా లేదు. సమర్థరహితంగా వుందని మేము చెప్పగలమా, చెప్ప లేము. ఉన్నపరిస్థితులదృష్ట్యా, వున్న వనరులను దృష్టిలో పెట్టుకొని ఏవైతే అవసరాలు వున్నవో వాటిని ప్రజాస్వామ్యపద్ధతుల్లో నిర్వహించాలనేది గుర్తించుకోవాలి. లెజిస్లేటివ్ కమిటీస్ వున్నవి. పబ్లిక్ ఎకౌంట్స్ కమిటి వుంది. పి. యు. సి వుంది, ఎస్టిమేట్స్ కమిటీ వుంది, బి.సి, ఎస్. సి. యిట్లా అనేక కమిటీలు వున్నవి. ఈ కమిటీలు టూరు చేస్తున్నవి. ఇన్‌స్పెక్షను రిపోర్ట్స్ యిస్తున్నవి వాటిని పరిశీలించే అవకాశం దొరకడం లేదు. 78–79 లో యిచ్చిన రిపోర్ట్స్ లాంఛన ప్రాయంగా సెక్రటరీముందు యిక్కడ పెడుతున్నారు. మరి ఆ రిపోర్ట్స్‌ను ప్రింటు చేయడం ఎందుకు, సభలో పెట్టడం ఎందుకు? ఈ కమిటీలకు ఎంత ఖర్చు అవుతుందో తెలుసా? ఈ శాసనసభ్యులకు జీతభత్యాలకు ఎంత ఖర్చు అవుతుందో అంత కంటే ఎక్కువ ఆ కమిటీలపైన ఎక్స్‌పెండిచరు అవుతున్నది. అయితే వాటిని రద్దు చేస్తామా? రద్దు చేయడానికి వీలు లేదు. కారణం ఏమంటే, ఒక ప్రక్రియ, కమిటీ సిస్టం వుండబట్టే యీ మాత్రము అయినా చెక్ వుంది. 365 రోజుల్లో అసెంబ్లీ కూర్చునే కేవలం 70 రోజులు. ఈ 70 రోజుల్లోను, క్వశ్చన్స్‌కు సమాధానం రాక వాయిదా పడి, లేకపోతే సమాచారం లేదు రేపు చెబుతామని మంత్రులు తప్పించుకునే వుదంతాలు పాతవి వున్నవి, యిప్పుడు వున్నవి అందువల్ల ప్రాపర్ స్క్రూటినీ వుండాలి, **At every time there should be a body to look after us, to check us.** అనే విషయము మీద నిఘా వుండడం కొరకు కమిటీలను పెట్టుకున్నాము. ఈ వివరీతార్థం తీసి 35 లక్షలు తగ్గించు వడం అనుకుంటే Then you have to dissolve every things. కార్పొరేషన్సును రద్దు చేశారు, కొన్నింటిని తగ్గించారు. మేము హర్షించాము. కాని మెర్జర్ చేశామని చెప్పి కార్పొరేషనుకు ముగ్గురు నలుగురు యం. డీ. లు వుంటూతన్నారు. అంటే

చైర్మన్ ఖర్చు పెట్టిందే కనబడింది. మీ రికార్డు తీసి చూడండి. **M.Ds. have spent more than the Chairmen, M.Ds. have visited more countries than the Chairmen, your M.Ds. made more flights than the Chairmen and your M.Ds. spent more money than the non-officials who were on the Board.** అందువల్ల వారికి వీరికి భారతమ్యం లేదని మనవి చేస్తున్నాను. వారు పెడితే కరక్టు, వీరు పెడితే తప్ప అని చెప్పడం లేదు. వాటి సంఖ్యను కూడ తగ్గించండి. సంతోషిస్తాము. మీరు పాదుపు పాటిస్తాము, ఆడంబరాలకు వెళ్లవద్దు అన్నారు, సంతోషిస్తున్నాము. వాటిని గట్టిగా అమలుపరిస్తే మేము సంతోషిస్తాము. మీ మంత్రి గారు చెప్పారు పాదుపు పాటించండి అని. సంతోషము. హరిజనవాడలో ఒక గుడిసె కట్టించండి, మేము వెళ్లినప్పుడు దానిలో వుంటామని మంత్రిగారు ప్రకటించారు. మంచిదే, కాదనడానికి లేదు. ఎందుకంటే అది పాదుపు కార్యక్రమములో భాగం ఆర్థిక మంత్రిగారు ఫండ్సుకు ఫ్రీజు పెట్టారు గుడిసె కట్టడానికి పెద్ద ఖర్చు కాదు. ఎక్కడెక్కడికి పోతే అక్కడ గుడిసెలు కట్టాలి, యీ విధంగా ఫ్రీజు పెట్టి గుడిసె కట్టించి పాదుపు అనుకుంటే శాసనపరిషత్తును రద్దుచేయడం పాదుపే, దానిని కాదనడం లేదు. అందువల్ల దీనిగురించి వాదోపవాదాలు గాకుండా యీ విషయములో విశాల హృదయముతో ఎంతో ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రజాభాభిప్రాయము యొక్క సమర్థనను తీసుకునేంతవరకు దీనిని ఆమోదించవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వము తీసుకువచ్చిన బిల్లును ఎందుకు సమర్థించడం లేదంటే దీనిపైన వైడర్ డిస్కషను జరగి లేదు, రెండవది ఎన్నికల ప్రణాళికలో ప్రకటించకుండా, వారికి యీ రోజు అక్కడ యిబ్బంది వుందని రద్దు చేస్తామనే తత్వం మంచిది కాదనే ఉద్దేశముతో యీ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజకుమారి (సత్తెనపల్లి) :— అధ్యక్షా, శాసనపరిషత్తు రద్దుకు బిల్లును ప్రవేశపెట్టినటువంటి ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ దీనిని పూర్తిగా సమర్థిస్తూ కొన్ని విషయాలు మాట్లాడ దలచుకున్నాను. కొందరు యీ విషయాన్ని అపార్థం చేసుకొని ఏదో దురుద్దేశముతో అక్కడ మెజారిటీ లేదని రద్దు చేస్తున్నారన్నారు. వెంకయ్యనాయుడుగారు ఆ విధంగా చెప్పారు. మదన్‌మోహన్ గారు మెజారిటీ లేదు. నియంతగా కూడ వ్యవహరిస్తున్నారనే విషయం చెప్పారు. ముఖ్యమంత్రిగారేమో పాదుపు చేయడం కొరకు అనవసరమైనదానిని తీసివేయడం కొరకు దానివల్ల ప్రయోజనం లేనందున, జరిగే పనులు అన్నీ కూడ అసెంబ్లీలో జరుగుతున్నందువల్ల ఎక్స్‌ట్రాగా దానివల్ల వచ్చేది ఏమి లేదని గౌరవసభ్యులకు చెప్పారు. ముందుగా మెజారిటీ లేదని మాత్రం కాదని నేను చెబుతున్నాను. మెజారిటీ వున్నంత మాత్రాన చేయాలనుకుంటే, యీనాడు అధికారములో వుండి ఎంతోమందిని మంత్రులుగా చేయవలసిన అవసరం వుండినా, తమను గెలిపించిన బీద ప్రజల అవసరాలను తీర్చాలని, తిండి లేని, తాగడానికి నీరు లేని ప్రజల అవసరాల కొరకు డబ్బువెచ్చించవలసి వుందని గాబట్టి అనవసర ఖర్చులు తగ్గించాలనే వుద్దేశముతో వారు ఎంతో మంది మంత్రులను తీసివేశారు. ఎన్నో కార్పొరేషన్లను రద్దు చేశారు. ఎన్నో కార్లను తద్వారా పెట్రోలు ఖర్చును, టెలిఫోను ఖర్చులను తగ్గించారు. అవసరమైన వుద్యోగులనే వుంచి, ప్రభుత్వములో వుండి ప్రజలకు వుపయోగపడకుండా డబ్బు దుర్వినియో

యోగం చేస్తూ అవినీతి, లంచగొండితనమునకు పాల్పడినవారిని తీసివేయడములో ధైర్యంగా అన్ని పనులు చేశారు. అధికారములో వుండి వారు ఎంతో మంది మంత్రులను చేసుకోవచ్చు, పనులు తగ్గించుకోవచ్చు. కాని ప్రజలకు సేవ చేద్దామనేది వుంది. అధికారం వున్నంత మాత్రానా చేయాలనుకుంటే చాలా పనులు కాంగ్రెస్‌వారిలా చేసి వుండేవారు. అక్కడ మెజారిటీ లేదని మాత్రం కాదు. మెజారిటీ లేదన్నంతమాత్రానా తీసివేయాలనుకుంటే చాలా తీసివేయవచ్చు. నాకు తెలిసినంతవరకు శాసన పరిషత్తులో మేధావులైన వారిని ఎన్నుకొంటారు. మేధావులు ప్రభుత్వానికి మంచి సలహాలు యిస్తారు. కాని అక్కడి మేధావులు అంతా మేతావులుగా మారిపోయారు. ఓంకార్ గారు చెప్పినది సమర్థిస్తున్నాను. కేవలం డబ్బు వుండి పెద్ద పెద్ద కంపెనీల నుండి వచ్చి పెద్ద ఆస్తిపాస్తులు వుండి లక్షలు, కోట్లు సంపాదించుకోడానికి పదవుల్లో వుంటూ ప్రజలకు ఏమాత్రం సలహాసంప్రదింపులు యివ్వకుండా, ప్రభుత్వానికి మంచి సలహాలు యివ్వకుండా కేవలము నిరాధారమైన ఆరోపణలు చేస్తూ అక్కడ గందరగోళాన్నిసృష్టిస్తూ కాలాన్ని వృధాపరుస్తున్నారు. వుపయోగం లేదు. అనేది అందరికి తెలిసిందే. మేధావులై సలహాసంప్రదింపులు యివ్వడం పోయి అధికార దుర్వినియోగం జరుగుతున్నది. శాసనపరిషత్తులో వున్న సభ్యుడు ప్రజల మధ్యకు రాగలుగుతాడా, ప్రజల సమస్యలు పరిష్కరించగలడా. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు ఏ ఒక్కరైన శాసనపరిషత్తు నుండి వచ్చి వాటిని పరిష్కారం చేస్తున్నారా? కాబట్టి ప్రజలకు ఏమాత్రం వుపయోగపడడం లేదు. ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నాడు. దొడ్డి దారిన వచ్చి మంత్రులు, ముఖ్యమంత్రులు అవుతున్నారు. లోగడ వచ్చారు. ఇటువంటి పరిస్థితులలో ఏమాత్రం ప్రజలకు వుపయోగపడడం లేదు, ప్రజలకు వుపయోగపడే పనులు చేయడం లేదన్నప్పుడు పోదుపు చేయడం అవసరం గాబట్టి యిన్ని రకాల పోదుపు చేసినవారు యీరు. 35 లక్షలు మాత్రం ఎందుకు పోదుపు చేయకూడదు? ఈ విషయములో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదని దానికి పూర్తిగా నా మద్దత్తును ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఉమా వెంకట్రామరెడ్డి (మేడ్చెల్) :— అధ్యక్షా, ఈ రోజు కౌన్సిల్ ఎబాలిషన్ తీర్మానాన్ని యీ సభలో ప్రతిపాదించడం చాలా విచారకరమైనటువంటిది. ఇందాక వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లు మెజారిటీ లేదనే వుద్దేశముతో ఆ హవుస్‌ను రద్దు చేయడం ముఖ్య కారణంగా కన్పిస్తున్నది. తెలుగు దేశము పార్టీకి మెజారిటీ రావాలంటే వాలుగైదు సంవత్సరాలు పడుతుంది. ఎందుకు వచ్చిన గొడవ, ఆయిదు సంవత్సరాల పుణ్యకాలం కాస్త గడచిపోతుందనే వుద్దేశముతో యీ కౌన్సిల్‌ను రద్దు చేయడం చాలా అన్యాయం, అక్రమమని చెబుతున్నాను. మేధావులు,విజ్ఞులతో కూడిన ప్రజాప్రతినిధులు, సోషల్‌వర్కర్లు, కళాపోషకులు, యిలాంటి వారికి అక్కడ స్థానం కల్పించి అన్ని రంగాల్లో వారి అభిప్రాయాలను తెలుసుకొని అసెంబ్లీలో చేసిన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించడం జరుగుతుంది. అయితే వారు చేసిన తీర్మానాలు కూడ చాలా విషయాలలో అమలు కూడ జరిగినవి. నేను కూడ ఆ పథమండి వచ్చిన సభ్యురాలినే. నా అనుభవం చెబుతున్నాను 1958 లో కౌన్సిల్ ఏర్పాటు జరిగింది. ఈ 25 సంవత్సరాలుగా ఎన్నో గొప్ప తీర్మానాలు చేసి ప్రభుత్వానికి ఎంతో వుపయోగ

కర్రుగా వుందని చెబుతున్నాను. ఉదాహరణకు రెండు మచ్చుతునకలు చెబుతాను. పోయిన సంవత్సరం మా పార్టీ ప్రభుత్వములో వుంది. ఢిల్లీ గెస్ట్ హవుస్‌లో చాలా అవకతవకలు జరుగుతున్నాయని, దాని గురించి క్షుణ్ణంగా ఆలోచించాలని అక్కడ ఒక హవుస్ కమిటీ చేయడం, ఆ కమిటీ సభ్యులందరు దానిని క్షుణ్ణంగా పరిశీలించి ఒక రిపోర్టు యివ్వడం జరిగింది. ఆ రిపోర్టు ప్రకారం ప్రజలయొక్క డబ్బును దుర్వినియోగం కాకుండా ఆగడానికి అవకాశం ఉంది. 1969లో సోషల్ వెల్ఫేరు హాస్టల్సు ప్రయివేటు యాజమాన్యం క్రింద ఉండేవి. దానిని అప్పుడు కౌన్సిలులో విమర్శించడం జరిగింది. అప్పుడు దానికి ఒక హవుసు కమిటీని వేయడం, వారు వాటి పనితీరును పరిశీలించి రిపోర్టు ఇవ్వడం జరిగింది. వారి రిపోర్టు ఆధారంగా గవర్నమెంటు వాటిని టేకోవర్ చేయడానికి అవకాశం కలిగింది. ఈ విధంగా కౌన్సిలువల్ల చాలా మంచి పనులు జరిగాయని ఎంతో గర్వంగా చెబుతున్నాను. ఓడిపోయిన వారికి సభ్యత్వం కల్పించడానికి కౌన్సిలు ఉపయోగిస్తున్నది కనుక దానిని రద్దు చేస్తామని చెప్పడం అన్యాయం. ఆ ఉద్దేశం కనుక వారికి ఉంటే ఎన్నికల పద్ధతిని మార్చాలని మనవి చేస్తున్నాను. తెలుగు దేశం పార్టీకి కౌన్సిలులో మెజారిటీ ఉంటే దానిని రద్దు చేయడానికి సాహసించేవారా అని అడుగుతున్నాను. వారికి ఆ ఉద్దేశం ఉంటే వారి ఎన్నికల ప్రణాళికలో మీరు ఎందుకు చెప్పలేదు కౌన్సిలును రద్దు చేస్తామని, అప్పుడు ప్రజలు ఆ పార్టీ అభిప్రాయం తెలుసుకొనడానికి అవకాశం ఉండేది. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈమధ్య పాదుపు ఉద్యమం పాటిస్తున్నారు. పాదుపు పాదుపు అని చాలా కార్పొరేషన్సును రద్దు చేస్తున్నారు. కౌన్సిలుకు కేవలం రు. 29 లక్షలు మాత్రమే ఖర్చు అవుతుంది. రు. 1500 కోట్ల వ్యయంతో కూడిన మన బడ్జెటులో ఈ రు. 29 లక్షలు ఏ పాటిది? ఇది వెల్ఫేరు స్టేటు వెల్ఫేరు స్టేటులో ఎంత నుండికి ఉపయోగకరంగా ఉందని ఆలోచించాలి కాని లాభనష్టాలతో పోల్చుకోకూడదు. అది ప్రజలశ్రేయస్సు కోసం ఉపయోగపడేది. కాబట్టి కౌన్సిలును రద్దు చేయవద్దు. ముఖ్యంగా టీచర్సుకు, గ్రాడ్యుయేట్సుకు చాలా ఉపయోగంగా ఉంటుంది. వారి సమస్యలను పరిష్కరించుకొనడానికి అవకాశం ఉంటుంది. ఈ గవర్నమెంటును ముఖ్యమంత్రిగారు ఒక ప్రయివేటు లిమిటెడ్ కంపెనీగా మార్చి సీటువ్వినింటిని రద్దు చేయడం చాలా విచారకరమైన విషయం. రేపు సెక్రటేరియట్‌లో స్టాఫ్, ఆఫీసర్సు సరిగా పని చేయడం లేదని, అవక తవకలు జరుగుతున్నాయని దానిని కూడా రద్దు చేస్తారేమోనని అనుమానం నాకు కలుగుతున్నది. కనుక కౌన్సిలును రద్దు చేస్తామనే విషయంలో పునరాలోచించాలని, ఈ తీర్మానాన్ని వుపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాము. నేను ఈ తీర్మానాన్ని రిజక్టు చేస్తున్నాను, తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అభివందనములు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

11-00 a. m

శ్రీ ఎస్. వీర్రాజు (ఆముదాలవలస) :— అధ్యక్షా, ఈ రోజున కౌన్సిలును రద్దు చేయడానికి ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సంపూర్ణంగా, హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాము. ఈ శాసనసభలో ప్రజా ప్రతినిధులు ఎన్నికై వస్తూ ఉంటారు, వారిలో కొంతమంది మేధావులు ఉండవచ్చు, లేకపోవచ్చునని,

వారు శాసనాలు చేసినప్పుడు వాటిలో ఏమైనా తప్పులు ఉంటే మేధావి వర్గాలవారు కౌన్సిలులో ఉండి వాటిని సవరించాలనే ఉద్దేశంతో, ఆలోచనతో కౌన్సిలును పెట్టడం జరిగింది. కాని కౌన్సిలులో దానికి పంపూర్ణమైన న్యాయం జరుగుతున్నదా అంటే లేదు అని చెప్పక తప్పదు. శాసన సభ ఎన్నికలలో ఓడిపోతే వారిని తీసుకొని వెళ్ళి కౌన్సిలులో కూర్చోబెడుతున్నారు. అది ఒక రాజకీయ అనాథ శరణాలయంగా మారింది. తమిళనాడు పశ్చిమ బెంగాలులో కౌన్సిలు లేదు. పంజాబులో లేదు. అక్కడ కౌన్సిలు లేకపోతే అక్కడ రాజ్యాంగం ఏమైనా స్తంభించిపోయిందా? పరిపాలన స్తంభించిపోయిందా? గగనం బద్దలైపోయిందా అని అడుగుతున్నాను. శాసన సభకు ఎన్నికైన వారిని మంత్రులుగా ఎన్నుకోవడమనేది ఒక ఆచారం, ఒక సాంప్రదాయం. అది రాజ్యాంగ బద్ధంగా వస్తున్నది. కాని కాంగ్రెస్‌వారి హయాములో కౌన్సిలుకు ఎన్నుకున్న ఎమ్. ఎల్. పిలిమ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులుగా చేయడం అనేది కౌన్సిలులో ఉన్నటు వంటి మేధావి తనమా? ఇటువంటి చర్యలు చేస్తున్న కౌన్సిలును ఉంచవలసిన ఆవసరం ఏమి ఉందని అడుగుతున్నాను. వాళ్ళు మేధావులే అని చెప్పే ఆలోచనతో ఇక్కడ ముఖ్యమంత్రులుగా చేసి ఉన్నారు. అదే ముఖ్యమంత్రులను కనీసం 6 మాసాలు అయినా ఉంచకుండా ఇంటికి పంపించిన శ్రీమతి ఇందిరా గాంధీగారి మేధాసి తనం ఏమిటో? వారు మేధావులనా, అజ్ఞానులనా ఒక టరంలో నలుగురు ముఖ్య మంత్రులను మార్చారు. కౌన్సిలును రద్దు చేయడమనే తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం నియంతృత్వపు చర్య అని శ్రీ మదనమోహన్‌గారు అభివర్ణించారు. నియంతృత్వం యొక్క పుట్టినిల్లు ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వమే. ఆ రోజున శ్రీ జగన్‌మోహన్‌లాల్ పిన్హగారు అలహాబాద్ హైకోర్టులో శ్రీమతి ఇందిరా గాంధీగారి ఎన్నిక చెల్లదని చెప్పి నప్పుడే దేశంలో ఎమర్జన్సీని ప్రవేశపెట్టి ప్రజలలో భయభ్రాంతులను సృష్టించి, ఆది నియంతృత్వం కాదని ఏవిధంగా వారు సమర్థించుకొంటున్నారో నాకు అర్థం కావడం లేదు. శ్రీ వెంకయ్యనాయుడుగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. పై వాన్ను మినిస్టరు శ్రీ నాదెండ్ల భాస్కరరావు గారు పాదుపు పేరుతో గ్రామాలకు వెళ్ళినప్పుడు గుడిపెలలో ఉంటామని చెప్పారని చెప్పారు. శ్రీ అతల్‌బిహారీ వాజ్‌పాయ్‌గారు పార్ల మెంటుకు పోయినప్పుడు పెట్రోలు పాదుపు కోసమని ఎడ్లబండిలో పోయిన విషయం శ్రీ వెంకయ్యనాయుడుగారు మరచిపోయారా అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :— పార్లమెంటుకు వెళ్ళింది **to heckle the Government. Whether Mr. Nadendla Bhaskar Rao also is trying to stay in the huts to heckle the Government?**

శ్రీ టి. సీతారాం :— శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు శాసనసభకు పోటీచేసి ఓడిపోయారని అన్నారు. అంటే శాసన సభకు కూడా శ్రీ వెంకయ్యనాయుడుగారు రద్దు చేయమంటారా అని అడుగుతున్నాను. అసలు ఓటింగు విధానాన్నే శ్రీ వెంకయ్య నాయుడుగారు కాన్సిల్‌చేయిస్తారా అనిఅడుగుతున్నాను. అందులోని ఉద్దేశంఏమిటి? నరైన నిర్ణయాలు అక్కడ జరగిడం లేదు కనుక, ఇప్పుడు దాని అవసరం లేదు కనుక కౌన్సి లును రద్దు చేయమంటున్నాము. కౌన్సిలు లేకుండా అనేక రాష్ట్రాలు అభివృద్ధి పైపు పోతున్నాయి కనుక పేవింగ్సు ఉద్దేశంతో కాని మరే ఉద్దేశంతో అయినా కాని దానిని

రద్దు చేయాలని చెప్పడం జరిగింది. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు శాసనసభకు ఓడిపోయినంత మాత్రాన ఈ రోజున అసెంబ్లీని కూడా శ్రీ వెంకయ్యనాయుడుగారు రద్దు చేస్తుమని అంటారా? ఈ విషయం ఆనాడే మీ ఎన్నిక ప్రణాళికలో పొందుపరిచారా అని శ్రీ వెంకయ్యనాయుడుగారు అన్నారు. నేటి ముఖ్యమంత్రి శ్రీ శ్రీ ఎన్, టి. రామారావుగారు ఆనాడు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడుగా ఎన్నో బహిరంగ సభలలో ఖచ్చితంగా చెప్పారు. మా పార్టీ అధికారంలోకి వస్తే కౌన్సిలును రద్దు చేస్తానని బహిరంగ సభలలో చెప్పారని మనవి చేస్తున్నాను. ఒక సారి ఆ దిన పత్రికలను తీసి చదివి ఆ విషయం పరిశీలించాలని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. శ్రీ ఎన్. టి. రామారావుగారు ఈ కౌన్సిలు రద్దు చేయడం గురించి ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీగారితో చెప్పారు. అటువంటప్పుడు ఈ రోజున అది నియంతృత్వపు చర్య అని ఏవిధంగా అభివర్ణించారో వారికే తెలియాలి. ఎన్. ఎల్. పిలను ముఖ్యమంత్రులుగా పెట్టారు కనుక మీరు విమరిస్తున్నారని శ్రీ వెంకయ్య నాయుడుగారు అన్నారు, నిజం. తప్పు జరిగితే తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఏనాడు క్షమించదని, సహించదని మనవిచేస్తున్నాను. తప్పు అని తెలిసి కూడా నిస్సహాయతతో తల గోకుకోవడం అనేది మాకు అలవాటు లేదు. అది ఉండదని మనవిచేస్తున్నాను. ఈ రోజున అక్కడ తప్పు చేస్తున్నారని ఇక్కడ కళ్లు మూసుకొని కూర్చోమంటారా? తప్పులు జరిగితే 10 సార్లు కమిట్‌మెంటుకు ఒప్పుకోసుంటారా? అందుకే ఈవాడు కౌన్సిలును రద్దు చేయమని తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సభలో ఎందుకు ప్రవేశపెట్టారు, పార్టీలోనే మీరు అంతా కూర్చొని ఒక నిర్ణయం తీసుకుని చేస్తే సరిపోలేదా అని వెంకయ్యనాయుడుగారు అన్నారు. పార్టీలో చేయడం అనేది కాదు. మేము శాసన సభా సాంప్రదాయాలను పాటిస్తాము. ప్రజాస్వామ్యం మా ఊపిరిగా, ప్రజాస్వామ్యం పునాదులుగా చేసుకుని ఈ రోజు తెలుగు దేశం పార్టీ అధికారంలోనికి వచ్చింది కాబట్టి ప్రజాస్వామ్య విలువలను ప్రజాస్వామ్య పద్ధతులను పరి రక్షించడమే మాద్యేయము కాబట్టి మేము ఈ బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టడం జరిగింది. శంఖంలో పోస్తేనేగాని తీర్థం కాదు కాబట్టి మేము దీనిని శంఖంలో పోసి తీర్థం పంచిపెడుతూ ఈ శాసన సభ ద్వారా మేము ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. నాకు ఈఅవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి నా హృదయపూర్వకమైన దన్యవాదాలు తెలియజేసుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. లక్ష్మణరావు (పాలవరం) :— ఆధ్యక్షా, కౌన్సిలు ఏబాలిషన్ రిజల్యూషనును నేను హృదయపూర్వకంగా సపోర్టు చేస్తున్నాను. మన అప్పోజిషన్ లీడర్ మదన్‌మోహన్‌గారు హవుస్ ఆఫ్ లార్డ్స్ గురించి ప్రస్తావించారు. వారికి కూడా తెలుసు బ్రిటన్‌లో హవుస్ ఆఫ్ లార్డ్సు ఏపరిస్థితిలో ఎస్టాబ్లిష్ అయిందో. బ్రిటన్‌లో ప్రజాస్వామ్యాన్ని పరిమాస్తున్న వ్యూడలిస్టులు వారియొక్క ప్రయోజనాన్ని పరిరక్షించుకోవడం కొరకే హవుస్ ఆఫ్ లార్డ్సు ఎస్టాబ్లిష్ అయింది. అదే విధంగా ఒకమాట అన్నారు. ప్రజాస్వామ్యానికి మీకు ఇంకా మెచ్యూరిటీ రాలేదు. ఇంకా మీరు ప్రాపెస్

లోనే ఉన్నారు అన్నారు. మనకు ప్రజాస్వామ్యం వచ్చి 35 సంవత్సరాలు అయింది మరి ఈ 35 సంవత్సరాలకి కూడా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తెలియలేదు అంటే అది నిజంగా మనలను మనం కించ పరచుకోవడం తప్ప ఏమీ లేదు.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. మేము హవుస్ ఆఫ్ లార్డ్సుని ఎందుకు రిఫర్ చేశామంటే, వారికి అన్ని రోజులయి ప్రజాస్వామ్యం ఇచ్చినా కూడా దానివి వారు డిస్‌కంటిన్యూ చేయలేదు, తమిళనాడులో అప్పర్ హవుస్ ఉంది, కర్ణాటకలో ఉంది, మొన్ననే మరి సదరన్ స్టేట్సు కాన్‌ఫరెన్సు వేశారు ముఖ్య మంత్రిగారు మరి ఏమి చేసినారో నాకు తెలియదుగాని ఎక్కడా లేని ఆత్రత ఇక్కడ ఎందుకు అని. కర్ణాటక ముఖ్యమంత్రిగారు వారు కూడా మరి ఏమీ ఆలోచించకుండానే మేము అప్పర్ హవుస్‌ని ఉంచుతాము అని చెప్పారా? మరి కాంగ్రెస్ యేతర ప్రభుత్వము అయినవారు కూడా దీనికి తొందరపడటం లేదు మరి ఇక్కడ ఈ తొందరపాటు చర్య ఎందుకు అని అది మంచిదికాదు అని చెప్పాము గాని వేరే ఉద్దేశం కాదు.

శ్రీ ఎన్. లక్ష్మణరావు :— ఇది వెస్టు బెంగాలులో ప్రవేశపెట్టారు. ఇక్కడ ప్రవేశ పెట్టడం తొందరపాటు అనడం తొందరపడి మాట్లాడుతున్నట్లే అవుతుందని మనవి చేస్తున్నాను. కాన్‌స్టిట్యూయంటు ఎసంబ్లీలో కూడా ఎంతోమంది మేధావులు దీనిని గురించి చర్చించారు. దానిలో ఒక ప్రావిజను కూడా పెట్టారు. ఏదైనా రాష్ట్రంనకు వారికి కౌన్సిలు అవసరం లేదు అని అనుకుంటే ఆ ఏసంబ్లీకి ఒక రిజల్యూషన్ పాస్ చేసే అధికారము ఉంది అని. రాబోయే ఈ కాలంలో అటువంటి అవసరం ఉంటుందని మన పెద్దలు ఆనాడే ఊహించారు. అందుకనే ఆ మేధావులు ఈ ప్రావిజను పెట్టడం జరిగింది. అప్పటిలో అక్షరాస్యత తక్కువ ఉండటం చేత అప్పర్ హవుస్ ఉంటే బాగుంటుందనుకున్నారు. ఇప్పుడు మొత్తం 22 రాష్ట్రాలలో 6 రాష్ట్రాలలో మాత్రమే ఈ అప్పర్ హవుసులు వున్నాయి. మిగతా రాష్ట్రాలలో ఈ కౌన్సిల్సు లేవు. అయితే వారికి విజ్‌డమ్ లేదని అనుకోవడం పొరబాటు అని మనవి చేస్తున్నాను. విజ్‌డమ్ అని అంటున్నాము. అయితే ప్రతి యూనివర్సిటీలోను ప్రతి డిపార్ట్‌మెంటులోను మనకు అనేకమంది ప్రొఫెసర్సు ఉన్నారు. వారినందరిని తీసుకువచ్చి ఎసెంబ్లీలో ఉంచితే సరిపోతుంది కదా? చాల విజ్‌డమ్ ఉంటుంది. ఇక ప్రజలచేత ఎన్నుకోబడిన సభ్యులు ఎందుకు? ఈ రాజ్యాంగం ఎందుకు అనినేను అడుగుతున్నాను. సంజీవరెడ్డిగారు కౌన్సిల్‌ను ఎబాలిష్ చేయవద్దు అని చెప్పారు అన్నారు. వెస్టు బెంగాల్‌లో కూడా అనేకమంది మేధావులు ప్రజాసేవకులు ఉన్నారు. అటువంటి మేధాసంపత్తి కలిగిన కౌన్సిల్సును ఎబాలిషన్ పెట్టారు. అయితే వారు తెలివి తక్కువ దద్దమ్మలు అని అనుకుందామా? మదన్ మోహన్‌గారు ఇంకొక రిమార్కు చేశారు. ఇది ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో బ్లాక్ డే ఆన్నారు. నేను ఇది స్టేటు ఎసెంబ్లీ చరిత్రలోను, ఆంధ్రప్రదేశ్ చరిత్రలోను కూడా బ్లాక్ లెటర్సు డే అని చెబుతూ ముగిస్తున్నాను.

శ్రీ పి. గంగయ్య (కామారెడ్డి) :—అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన విధాన మండలి రద్దు రిజల్యూషను చాల సమంజసమైనదని మా నంజయ విచార మంచ్ తరపున దానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాము. కాని ఉపాధ్యాయుల

తరపున పట్టభద్రుల తరపున ప్రతినిధులు ఉండే అవకాశము దీని రద్దు వలన కోల్పోతున్నాము. కాబట్టి ఈ విధాన సభకు ఒకరిని నామినేట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది కాబట్టి దానిని పదికి పెంచి దానిలో ఉపాధ్యాయ ప్రతినిధులను పట్టభద్రుల ప్రతినిధులను నామినేటు చేయుటకు వీలుగా సవరణ ప్రతిపాదించాలని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

شری خواجہ ابو سعید - جناب اسپیکر صاحب جس طرح ہندوستان کا دستور مختلف ریاستوں اور مختلف ممالک کے دستور کی جو چیزیں ہیں وہ حاصل کرنے کے بعد بہترین دستور ہمارے ہندوستان کیلئے بنایا گیا ہے - اسطرح خود خو برطانیہ اس زمانہ میں ہم پر حکمران تھے - اس دستور کی یہ بات لی گئی دراصل آپ غور فرمائیں کہ ہاوز آف کامن (House of Common) اور ہاوز آف لارڈ (House of Lord) کا تصور تھا - برطانیہ کے اندر آپ جانتے ہیں کہ جب شاہی ختم ہوا ویسا شاہی کا نام آج بھی موجود ہے- لیکن برائے نام ہے - ہماری جمہوریت بہترین جمہوریت کہلاتی ہے چونکہ اس زمانہ میں جاگیردارانہ نظام تھا اس جاگیر دارانہ نظام کو برخاست کرنے کیلئے یہ لوگ ضروری سمجھے - ہاوز آف لارڈ بنائے تھے کیونکہ وہ جاگیر دار تھے لیکن ان جاگیر داروں سے چونکہ رموزے مملکت سے واقف تھے جو حکومت کیسا کرنا وہ چاہتے تھے - اسلئے انکو ہاوز آف لارڈ کے طور پر ایک ہاوز آف لارڈ بنایا گیا - انکو جب مشکلات ہوتی انکو مشورہ دیتے تھے - اسلئے اس سے استفادہ کیا گیا برطانیہ کیلئے بڑی مناسب بات تھی وہی کیا گیا چونکہ آپ بتائے ہمارا دستور مختلف ریاستوں ممالکوں کا دستور کی جو اچھائیاں ہیں ہمارے ہندوستان کیلئے مفید ہوسکتا ہے ایسے اچھائیوں کو لیکر ہم اپنا ایک دستور بنایا گیا - اس لحاظ سے وہ بات آتی ہے لیکن آج ایک اچھے مسئلہ کیلئے جو کونسل کا مسئلہ ایک صحیح انداز میں انداز فکر کے ساتھ ہم آگے بڑھ رہے ہیں تو میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ ہمارے پاس جو کونسل ہمیں جسے برطانیہ کے اندر ہاوز آف لارڈ کو مسئلہ جاتوا ہے تو وہ لوگ اچھی رائے دیتے ہیں اس مسئلہ کو بھیجئے ہیں کہ اسکی اصلاح کرلیجئے -

میں گذارش کرتا ہوں کہ جناب والا ۳۰ سال کے بعد ایک اچھے مسئلہ پر سوچ رہے ہیں مجھے ۳۰ منٹ تو دیجئے تاکہ سال کے ایک منٹ کے لحاظ سے ں ایوان کا اتنا وقت ضائع نہیں کرونگا بہت اختصار کے ساتھ عرض

ایک اچھے مسئلہ پر سوچ رہے ہیں یہ عرض کر رہا ہوں اس ۳۰ سال کے دوران وہاں ایسے کتنے مسائل ہیں جو یہاں پاس ہو کر گئے لیکن وہاں سے کتنے واپس آئے آپ اس پر غور و فکر کیجئے - آپ نے درست طریقہ سے اس مسئلہ پر نہیں سوچے - میں بس یہاں یہ عرض کرنا چاہتا ہوں کہ ہاوز آف لارڈ کا تصور وہاں تھا ہمارے پاس اور کوئی تصور نہیں ہے اگر یہاں دارلعمرا کا تصور آج بھی یہاں ہے یہ کہونگا کہ اگر یہ کانگریس پارٹی کا دارلعمرا چلا ہے تو آج تمام حالات بدل گئے ہیں دارلعمرا کا تصور نہیں ہے آج کونسل کی قدر کی ضرورت نہیں ہے میں یہاں یہ بات آپ کے سامنے ابھی ہمارے لیڈر صاحب نے کہا یہ ایک سیاسی بیروزگاروں کا اڈا ہے اس اڈے کو برخاست کرنا چاہئے جو آپ نے اقدام کیا ہے نہایت ہی مناسب اور مستحسین اقدام ہے جسکی میں پوری پوری تائید کرتا ہوں -

శ్రీ ఎన్. టి. రామారావు :— ఆధ్యక్షులకు, గౌరవనీయులైన సభ్యులకు ఈ నాడు ప్రభుత్వ పరంగా ప్రవేశపెట్టిన తీర్మానం చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నం అని సభకు మనవిచేస్తున్నాను. అతి ప్రాముఖ్యం కలిగిన, సమాజము నివాళులు యిచ్చిన సామాజిక దేశ భక్తిని నిష్ణాతులయిన మహనీయులు, మహానాయకులు, శాసన సభ్యులు న్యాయాధికారులు ఉద్యోగులు, అధికారులు, అధ్యాపకులు యెవరయినా వారి సమాజము నుంచి వెలుగులోకి వచ్చిన దీపు లేవని మరచిపోకూడదని మనవిచేస్తున్నాను. ఏ ఒకరు మంచికి దూరం అయినంత మాత్రాన సమాజంలో మంచి లేదనడం సాహసం. చెడుకు దూరం అయి మంచిని పెంచుకోవడమే మానవాదర్శం. అత్యధిక సంఖ్యాక వర్గాల విజ్ఞాన విధానంతో యేకీభవించడం మా ఆదర్శంగా భావిస్తున్నాము. మొత్తం ఇండియన్ యూనియన్‌లో గల భాగస్వాములుగా 23 రాష్ట్రాలలో 6 రాష్ట్రాలలో తప్ప మిగిలిన 17 రాష్ట్రాలలో లేని ఈ వ్యవస్థ మనకు అగత్యం లేదని, ఆదర్శం కాదని, దీనిని రద్దు చేయాలనుకున్నాము. కాని యెవరిమీద ద్వేషంతోను, యే వ్యవస్థపై ఆక్రోశంతో కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. నూటిగా ప్రజలు చెప్పే తీర్పు ప్రభావితం కాని వ్యక్తి అభీష్టాలకు , ఆచరణకు గుర్తింపు లభించదని మనవిచేస్తున్నాను. నలుగురిచే నవ్వులు పాలయిన గత పరిపాలనావ్యవస్థ విధానాలే ఈ నిర్ణయానికి ప్రాణం. నేటి ఈ తీర్మానానికి జీవం. నేడు నేను ప్రజా సమూహంలో .....

శ్రీ ఎ. జి. కృష్ణ (ఇబహింపట్నం) :— పాయింట్ ఆఫ్ ఆర్డరు సార్. హౌస్‌లో ముఖ్యమంత్రిగారు రికెన్ స్టేటుమెంటు చదవవచ్చునా?

శ్రీ ఎన్. టి. రామారావు :—ఆ నాడు నేను ఈ ప్రజాసమూహంలో సమావేశాలో యెన్నోసార్లు ప్రసంగించి ప్రజామోదం పొందినటువంటి ఆ తీర్మానానికి యిది ప్రతి రూపం అని సోదర సభ్యులందరికి మనవిచేస్తున్నాను. ఆనాటి భవిష్యత్తు

పరమార్థాన్ని యే విధంగా ఉపయోగించుకుంటున్నారో మీకు అందరికి తెలుసు. గత అనుభవాన్నే గుర్తుచేస్తున్నది; యే విధంగా పరిపాలన సాగిందో, యే విధంగా ఎం. ఎల్ ఏ. లుగా ఉన్నవారు ప్రజానాయకులుగా చలామణి అయి ప్రజా వ్యవస్థను కూలగొట్టినారో మీకందరికి తెలుసునని మనవి చేస్తున్నాను. పరమార్థాన్ని యెట్లా ఉపయోగించు కుంటున్నారో...

Sri A. Madan Mohan:—Mr. Speaker, one of our members has raised a valid point of order. I am not making an issue out of it because I know the limitations of the Chief Minister. What I am saying is—this was pointed by Mr. Jaipal Reddy on an earlier occasion. The procedure is that nobody including a Minister or Chief Minister or Leader of the Opposition or member has a right to make a written statement. I leave it at that. I am not stretching it far.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, నా భావాలే దీనిలో వ్యక్తీకరించు కున్నాను కాని ప్రత్యేకంగా యెవరి భావాలు చదవడం లేదని మనవిచేస్తున్నాను. గుర్తుకు తెచ్చుకుంటున్నాను అంతే. ఈ నాడు పరమార్థాన్ని యెట్లా ఉపయోగించు కుంటున్నారు, గత అనుభవంలో దీనివల్ల మనము సాధించిందేమిటి,సాధించగల్గిందేమిటి? ఆలోచించండి. వ్యక్తి, యంత్రతత్వం, నిరంకుశత్వానికి నివాళి. తమ స్వార్థా నికి, స్వప్రయోజనాలకు వినియోగించుకొని పరమార్థం లేని పాత వ్యవస్థ పరిపూర్ణ మైన వ్యవస్థే కాదు. కనుకనే ఈ ఆధునిక ప్రజాస్వామ్య పరిధిలో ఈ వ్యవస్థకు జీవనం పోయడం కేవలం అనుచితం అని మా ప్రభుత్వం భావిస్తున్నదని మనవిచేస్తున్నాను. ప్రజా ధనం పైసా దుర్వినియోగం అయినా అది ఆమోదయోగ్యం కాదు. కాజాలదు. కనుక యిటువంటి యే వ్యర్థ ధన దుర్వినియోగాన్ని సహించకూడదు. బలపరచ కూడదు. ప్రజావాణి ప్రతిబింబిచే వ్యవస్థ పని చేస్తూ ఉండగా దాని ప్రక్కనే యిటువంటి వ్యవస్థ ఉండడం అనవసరం అని మా ప్రభుత్వం భావిస్తున్నది. ప్రజ అందరూ యెంతో ఆశ, నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజావాణిని కాని ప్రజాభీష్టాలకు ప్రతీకగా నిలిచిన తెలుగుదేశ ప్రభుత్వాన్ని కాని ఈ నాడు మీ ముందు ఉన్నటు వంటి తెలుగు యువతకు విజ్ఞానానికి ప్రతీకగా నిలిచినటువంటి ఈ గౌరవ సభ్యులు అత్యధిక విద్యార్హులు కాని ప్రశ్నించేటటువంటి హక్కు యెవరికీ లేదని మనవిచేస్తున్నాను. ప్రతిపక్షం అంటే దేనిని అయినా విమర్శించడమో, వీగిపోయే విధానాన్ని అనుసరించడమో ఆదర్శంగా పెట్టుకోవడం, మా ప్రభుత్వాన్ని కుర ప్రభుత్వం అనో, క్రొత్త ప్రభుత్వం అనో చులకన చేయడం అనుభవజ్ఞులయిన పెద్ద రాజకీయవేత్తలకు ఆదర్శం కాకూడదని మనవిచేస్తున్నాను. ఇది తెలుగునాటి శాసనసభ. తెలుగువారి అభ్యుదయ భావాలకు ప్రతీకగా నిలిచే సంస్కృతి సభ. స్వార్థానికి, స్వప్రయోజనాలకు స్వస్తి చెప్పి ప్రజల సంక్షేమానికి బహుళ పరమార్థ సాధనకే ప్రోత్సాహం యిచ్చే పవిత్ర వ్యవస్థగానే యిది కృషి చేయాలి. అందువల్ల యీ వ్యవస్థ విర్జ్యయాలకు అంత విలువ ఉంది. అంతటి పవిత్ర తీర్మానాన్ని చర్చించే అర్హత యీ సభకు కలిగిందని మనవిచేస్తున్నాను. దీనికి యేవో వివరీత భావాలు అంటగట్టడం ధర్మం కాదు. నిష్ప యోజనం అయి, వ్యర్థమయి, స్వార్థపూరితమయి తన ఉనికికే కారణభూతమై న

ఆదర్శాలనే నాడు విస్మరించిన యీ విరంకుసత్వ వ్యవస్థకు యీ నాటి రాజకీయ సమాజ వ్యవస్థలో చోటు లేదని, యే ఒక్క ముఖ్యమంత్రివల్లనో, 15 మంది మంత్రివర్గం వల్లనో సుమారు 200 మంది శాసన సభ్యుల వల్లనో ప్రభుత్వ నిర్వహణం జరగడం లేదు. 6 కోట్ల ప్రజానీకం మనోభీష్టం, అభిరుచులే, ఆకాంక్షలే యీ నాటి ప్రభుత్వానికి మార్గదర్శకులని మనవిచేస్తున్నాను. వారి అంగీకారమే ప్రభుత్వ మనుగడకు ప్రత్యక్ష నిదర్శనం అని తెలియజేస్తున్నాను. మూడున్నర దశాబ్దాలుగా అనుభవం అధికారం సాధించలేని, చేయలేని, యీ ప్రభుత్వం సాధించడం, చేయబూనడం మా కెవ్వరికి కూడా కన్నెర్ర కాకూడదు. ఈర్ష్యా ద్వేషాలతో వక్రీకరించకూడదు. ఇది యీ నాటి అనుభవం కాదు. ఇది మా కర్తవ్యం. ఇది మా ప్రభుత్వ విధానం. ముందే ప్రధానికి చెప్పడం జరిగింది. ఇది యీ నాటిది కాదు. ఇది యే నాడో మా మనసులో మెలిగిన భావం. దీనికి యీ నాడు మేము యిచ్చిన ప్రతిరూపం, ఈ నాడు తెచ్చిన తీర్మానం.

Sri A. Madan Mohan:—Before we pass on to the Resolution, I wish to say that, as a protest, we are not participating in this. This I want to register—and we are walking out.

(At this stage except Sri S. Sidda Reddy, all Congress (I) Members staged a Walk Out.)

Mr. Speaker:—Members are requested to be in their respective seats. No member will be allowed to enter the House or leave the seat until the counting of the vote is completed.

శ్రీ ఎన్. సిద్ధారెడ్డి (మధిర) :—అధ్యక్షా, ఒక చిన్న పాయింట్ ఆర్డరు రెయిజు చేస్తున్నాను. ఓటింగు తీసుకొనేటప్పుడు ఈ హౌస్‌లో ఎంత మెంబర్ షిప్ వుండాలి?

(బెల్)

Unless there are 222 members present and voting.....

Mr. Speaker:—Not necessary.

Sri S. Siddha Reddy:—My contention is—unless there are 222 members present and voting this cannot be passed.

Mr. Speaker:—Not necessary.

Sri S. Sidda Reddy:—I will read out; after all books are there.

Mr. Speaker:—The relevant Article is 169—I will read it. "Notwithstanding anything contained in Article 168, Parliament by law may provide for the abolition of Legislative Council of a State or for the creation of such Council.....if the Assembly passed a resolution by a majority of the total membership of the Assembly and by a majority of not less than 2/3 of the members present and voting.

టోటల్ మెంబర్‌షిప్ వుండి, వాళ్లలో సగం కంటే ఎక్కువ మెజారిటీ వుండాలి. రెండవది ప్రజెంటు అయిన వాళ్లలో మూడింట రెండు వంతులు మెజారిటీ వుండాలి నెగ్గాలంటే.

శ్రీ ఎన్. సిద్దారెడ్డి :— కాదు. నాదగ్గర ఇల్లస్ట్రేషన్‌తో ఏపో వుంది. మీదగ్గర వున్న పుస్తకము నా దగ్గర కూడ వుంది. మీరు ఏమంటున్నారంటే ప్రెజెంట్ అయిన వాళ్లలో మూడింట రెండువంతులు వుండాలని అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :— హవుస్ టోటల్ స్ట్రెంగ్త్‌లో మెజారిటీ వుండాలి ప్రెజెంట్ అయిన వారిలో మూడింట రెండు వంతులు వుండాలి, నెగ్గాలంటే.

శ్రీ ఎన్. సిద్దారెడ్డి :— మొత్తము హవుస్ మెజారిటీ అంటే 148 అవుతుంది. రెండవ పాయింట్ ఏమిటంటే, హాజరయి, ఓటు అయిన వాళ్లలో అందరినీ మీరు ఓటుకు తీసుకోడానికి వీలు లేదు. ఓటు చేసిన వాళ్లలో మూడింట రెండు వంతులు లెక్క తీసుకుంటే, అది 148కి మించి వుండాలి. దానికి వాకు అబ్జెక్షన్ లేదు. ఈ హ్యూస్‌లో ఇపుడు హాజరయి, ఓటు వేసిన వాళ్లవరకు అ రిని మీరు లెక్కపెట్టడానికి వీలులేదు. ... (ఇంటరప్షన్స్)

Mr. Speaker:—That may be your view.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. సిద్దారెడ్డి :— ఇక్కడ ఇల్లస్ట్రేషన్ వుంది. ఈ గ్రూప్ మెజారిటీతో, పాగదు. నన్ను కన్విన్స్ చేయండి. ఇల్లస్ట్రేషన్ చదువుతాను వినండి. పార్లమెంటులో సింపుల్ మెజారిటీ అంటే, 520 లో 261 అవుతుంది. 261 కావాలంటే హవుస్‌లో 329 ప్రజెంట్ అవాలి. ఓటు ఇవ్వాలంటే ఇక్కడ కాన్‌స్టిట్యూషన్‌లో ఇల్లస్ట్రేషన్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ :— నేను అగ్రీ కాను.

శ్రీ ఎన్. సిద్దారెడ్డి :— ఈ పుస్తకములో వుంది. మీరు ఆలా అంటే ఎట్లా. ప్రెజంటయి ఓటు వేసినవారినందరిని లెక్క తీసుకోడానికి వీలు లేదు. ఓటువేసిన వారిలో మూడింట రెండు వంతులు మాత్రమే లెక్కలోకి తీసుకోవలెను.

Mr. Speaker:—It is your opinion.

Sri S. Sidda Reddy:—It is not my opinion; it is a legal opinion.

(The Bell was rung.)

శ్రీ ఎన్. సిద్దారెడ్డి :— మీరు అన్నీ కౌంటింగ్ చేయాలి. ఎంత మంది వున్నారో లెక్కపెట్టాలి.

మిస్టర్ స్పీకర్ :— సభ్యులు ఎవరి సీటులో వారు కూర్చోవాలి. మీరు కూడా (శ్రీ సిద్దారెడ్డి గారిని వుద్దేశించి) అనుమానముంటే లెక్క పెట్టుకోవచ్చు

(The Resolution was put to vote.)

Ayes—210.

Noes—1.

Neutrals—Nil.

(Total number of members present in the House at the time of voting—211.)

Mr. Speaker:—The Resolution was adopted by a majority of not less than 2/3 of the members present and voting.

మిష్టర్ స్పీకర్:— ఇపుడు ఇక్కడ 211 మంది శాసనసభ్యులు హాజరు అయినారు. అందులో 210 మంది తీర్మానానికి అనుకూలంగా ఓటు చేసారు. ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఒకరు మాత్రమే ఓటు చేసారు. తటస్థులు ఎవరూలేరు. మొత్తం 211 లో 2/3 వంతు అంటే 142, 210 మంది ఓటు చేసారు కనుక ఈ తీర్మానం 169 ఆర్టికల్ ప్రకారం కూడా అనుకూలురు ఎక్కువగా ఉన్నారు కనుక ఈ తీర్మానం ఆమోదింపబడింది. సగం అంటే 149 కాదు. మొత్తం శాసనసభ్యులలో ఎక్కువమంది హాజరులో అంటే 211 మంది శాసనసభ్యులలో 2/3 వంతు అంటే 142. ఈ 142 కు బదులు అనుకూలుర సంఖ్య 210 గా ఉంది కనుక ఈ రెండు విధాలా కూడా రాజ్యాంగంలోని 169 ఆర్టికల్ ప్రకారం ఈ తీర్మానం పాస్ అయినట్లు డిక్లేర్ చేస్తున్నాను.

శ్రీ శీలం సిద్దారెడ్డి:— అధ్యక్షా, మొత్తం ఎంతమంది హాజరు అయినారు?

మిష్టర్ స్పీకర్:— మొతం 211 మంది హాజరు అయినారు.

శ్రీ శీలం సిద్దారెడ్డి:— ఎంతమంది అనుకూలంగా ఓటు చేసారు?

మిష్టర్ స్పీకర్:— 210 మంది ఓటు చేసారు.

శ్రీ శీలం సిద్దారెడ్డి:— 210 లో 2/3 వంతు మినిమమ్ 142 యివుడు ఉంది. కాని ఆ సంఖ్య 148 ఉండాలి. అందువల్ల ఈ తీర్మానం యిల్లీగల్, అవుట్ ఆఫ్ ఆర్డర్, అన్ కానిస్టిట్యూషనల్, అన్ డెమొక్రటిక్.

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షా, ఒక పత్రికా ప్రపంచంలో ఒక పత్రికా ప్రదాయం నెలకొల్పి, ఈనాడు మంచికి నివాళులు ఇచ్చే మన ఆదర్శాన్ని వెలికి తెచ్చిన గౌరవ సభ్యులకు, ఈ తీర్మానాన్ని బలపరచి గెలుపొందే విధంగా సహాయ పడిన మిత్రులందరికి, ముఖ్యంగా గౌరవ ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఓంకార్, రజాబ్ అలీ, ఒవైసీ, సంజయ్ విచార్‌మంచ్ సభ్యులందరికి, ఇండిపెండెంట్స్ శ్రీ రామచంద్రారెడ్డి, మోహన రెడ్డి మొదలైన వారికి, మన ప్రభుత్వ పక్షాన ఉన్న తెలుగు దేశం సభ్యులందరికి వారెంతో గౌరవంతో, అభ్యుదయ భావాలతో ఈ తీర్మానాన్ని బలపరచినందుకు ప్రభుత్వం తరపున హృదయపూర్వకమైన కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియ చేస్తున్నాను.

Sri A. Madan Mohan:—A valid point has been raised and it was explained by our senior member sufficiently, but the Government because it is having a road-roller majority is bruhing aside and the valid point raised under the Constitution is not taken care of. Tomorrow, should anything happen, this Government and the members who have voted are accepting the responsibility and are answerable to the people. This I would like to point out on behalf of my party.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, ఒక తీర్మానమును శాసన సభలో నోటింగ్ పెట్టి, ఆమోదం పొందిన తరువాత ఓట్ ఆఫ్ థాంక్స్ చెప్పే సాంప్రదాయం శాసన సభలో లేదు. మరి జనగణమణ కౌన్సిల్లో పెడతారా? ఎవరో కొంత మంది తీర్మానాన్ని ఆమోదించినంత మాత్రాన జరిగేదేమీ లేదు. ఇది సహజమైన విషయం. ఎందుకు క్రొత్త సాంప్రదాయాలు ప్రవేశ పెడతారు. I have strong objection to this practice. దయచేసి మొదటిసారిగా ప్రవేశ పెట్టారు. ఇంతటితో దీన్ని అంతం చేయాలి. ఒకరిని ఎగతాళి చేసినట్లుగా ప్రవర్తించటం బాగుండదు. ఎన్నికల ముందు కాంగ్రెసు వారు తెలుగు దేశం గురించి చేసిన వ్యాఖ్యానాలు గుర్తు చేసుకుంటే మనసులు ఎంత బాధపడతాయన్నది వారు గ్రహించాలి. సభకు కొన్ని సాంప్రదాయాలున్నాయి. వాటిని విలబెట్టడానికి మనం ప్రయత్నించాలి. ఈ రోజు మీరు గెలవవచ్చును రేపు ఓడిపోవచ్చును. సహజం. అందువల్ల ఈ పనులు తిరిగి పునశ్చరణ కాకుండా చూడాలి. After all we accept whatever resolution is passed or has failed.

శ్రీ ఎం. ఓంకార్:— నేను ఇది వరకు రెండు టర్మ్స్ నుండి ఉన్నాను. కొన్ని సందర్భాలలో ఆ నాటి పాలక పక్షం వారైన కాంగ్రెస్. ఐ వారు కూడా థాంక్స్ చెప్పటం జరిగింది. ఇది క్రొత్తది కాదు.

నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకు వస్తున్నాను.

BUSINESS OF THE HOUSE.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఎన్. ఎన్. క్యూ. లు అయిపోయినవా? జీరో అవర్‌లో ఉన్నామా?

శ్రీ ఎం. ఓంకార్:— స్పీకర్ పర్మిషన్‌తోనే తెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— జీరో అవర్‌లో లేము.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:— ఎప్పుడైనా కావలసిన విషయం రైజ్ చేయవచ్చా?

మిస్టర్ స్పీకర్:— మినిస్టర్స్ కౌన్సిల్‌లో ఉన్నారు. ముందు రూలు నోటీసులు తీసుకుందాము.

డా॰ వై ఎన్. రాజశేఖరరెడ్డి:— ఎజెండాలో లేవి జీరో అవర్‌లో తీసుకోవడం ఆనవాయితీ. ఏదైనా మరీ అర్జెంట్ ఇంపార్టెన్స్ ఉంటేనే తీసుకోవాలి.

మిస్టర్ స్పీకర్:— శ్రీనివాసులు రెడ్డి గారు, రెవెన్యూ మినిస్టర్‌గారు కౌన్సిల్‌లో ఉన్నారు. కనుక ముందు 329 తీసుకుందాము.

శ్రీ పి. హెచ్. జంగారెడ్డి:— ఈ సభ నది పోయినట్లు పోతోంది.

మిస్టర్ స్పీకర్:— మంత్రులు నా అనుమతితోనే కౌన్సిల్‌కు వెళ్లారు ముందు 329 తీసుకుందాము అన్న విషయాన్ని వేను ముందే చెప్పాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఓంకార్ మీ అనుమతి తీసుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు. మీరు ముందే చెప్పారు. మీ అనుమతిని మేము క్వశ్చన్ చేయము. కానీ ఇప్పుడు కౌన్సిల్‌లో ప్రశ్నోత్తరాల సమయం లేదు. కనుక వెంటనే మంత్రులమ సభకు రప్పించే ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నడిపించండి.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (ముమ్మగోడ) :— కౌన్సిలులో క్వశ్చన్ అవర్ అయి పోయింది. సభా సాంప్రదాయ ప్రకారం పోతే ఏ ఇబ్బంది ఉండదు.

మిస్టర్ స్పీకర్:— ఇదివరలో ఎసెంబ్లీ ప్రొద్దుట ఉంటే కౌన్సిలు సాయంత్రం ఉండేది.

శ్రీ. పి. గోవర్ధనరెడ్డి:— అప్పుడు కూడా సైమల్టేనియస్ సిటింగ్స్ ఉండేవి. రెండు ఒకసారి నడిపినాము.

POINT OF INFORMATION.

re: Alleged Death of an Youth in Guntur Police Station.

శ్రీ ఎం. ఓంకార్:— గుంటూరులో కంకరకొండ వీధి నుంచి 25 సంవత్సరాలల 12-30 p. m
యువకుడు పులి ఓబుల్ రెడ్డిని మార్చి 2 న పోలీసులు తీసుకుపోయారు. పోలీసులు అప్పటి నుంచి చిత్ర హింసలు పెడుతూండగా చిలకలూరిపేట పోలీసు స్టేషనులో చచ్చిపోయాడు. చల్లిదండ్రులు వచ్చేవరకు కూడా అతడి శవాన్ని ఉంచకుండా డాక్టరు వద్దకు తీసుకువెళ్లి పోస్టు మార్టం కూడా చేయించినారు. టిబి వచ్చి చచ్చిపోయాడని కథలు అల్లారు. అతి దుర్మార్గమైన దారుణమైన విషయం. అతి నగ్నంగా పోలీసు స్టేషనులో పోలీసులు చంపిన విషయం. దీనిపై న్యాయ విచారణ జరిపించవలసిన అవసరం ఉంది. పోలీసు కమిషను రిపోర్టు ప్రకారం పోలీసు స్టేషనులో మరణించడం అంటూ సంభవించినప్పుడు బహిరంగ న్యాయ విచారణ జరిపించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ఆలోచించి బహిరంగ న్యాయ విచారణకు పూనుకోవాలని మనవి చేస్తున్నాను. ధొంగతనం వంటి ఫిర్యాదులుంటే ఆ సంగతి

వేరు. చిత్ర హింసలు పెట్టి చంపడం దుర్మార్గమైన సంఘటన. ఇటువంటిది తెలుగు దేశం పార్టీ హయాంలో జరగడం క్షంతవ్యం కాదు. బహిరంగ న్యాయ విచారణకు ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షా, ఈ విషయం నాదృష్టికి వచ్చింది. పరిపూర్ణంగా సమగ్రమైన రిపోర్టు తెప్పించి తెలియచేస్తానని మనవి చేసుకున్నాను.

ORAL ANSWERS TO QUESTIONS.

Srisailam Left Canal Scheme for Mahboobnagar and Nalgonda

94—

*65-Q—Sarvasri N. Raghava Reddy (Nakrekal), M. Ram Kishan Rao (Khammam), M. Omkar, M. Yerraiah Reddy (Bhadrachalam) and Smt. M. Swarajyam:—Will the Minister for Works be pleased to state:

(a) whether the Srisailam Left Canal Scheme which will prevent Mahaboobnagar and Nalgonda districts from drought has been sent to the Central Government for their approval; and

(b) if so, when the work will commence;

నిర్మాణాల శాఖా మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి):—

(ఎ) లేదండీ. నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలను సాగు చేయడానికి వీలుగా రూ. 314 కోట్లు ఖర్చుకాగల శ్రీశైలం ఎడమ కాలువ సాధ్యతకు సంబంధించిన వివేదికను తయారు చేశారు. వివరంగా దర్యాప్తులు జరిపిన మీదట ప్రాజెక్టు వివేదికను కేంద్ర జల సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి, పంపి ప్రాజెక్టు పనిని చేపట్టేందుకు అమోదం పొందడం జరుగుతుంది. కాలువ యొక్క ప్రధాన రెగ్యులేటరు నిర్మాణపు అంచనా వరిపాలక ఆమోదానికి తయారుగా ఉంది.

(బి) కేంద్ర ప్రభుత్వం ఆమోదం అందేలోగానే, ప్రధాన రెగ్యులేటు పనిని సత్వరమే ప్రారంభిస్తారు.

Starting of Excavation of Left Bank Canal at Srisailam Project.

95—

*273-Q.—**Sarvasri M. Omkar, N. Raghava Reddy, M. Ram Kishan Rao, M. Yerraiah Reddy and Smt. Swarajyam:—Will the Minister for Works be pleased to state:**

(a) whether it is a fact that the excavation of Left Bank Canal at Srisailam Project has been started; and

(b) if not, the reasons therefor?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—

(ఎ), (బి) లేదండీ. రూ. 314 కోట్లు ఖర్చు కాగల ఈ ప్రాజెక్టు సాధ్యతను గురించి ఒక నివేదిక తయారు జేయడం జరిగింది. దీనివల్ల నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సేద్యపు నీటి సౌకర్యం చేకూరుతుంది. వివరంగా దర్యాప్తులు జరిపిన మీదట ప్రాజెక్టు నివేదికను కేంద్ర జల సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి, పంపి ప్రాజెక్టు పనిని చేపట్టేందుకు ఆమోదం పొందడం జరుగుతుంది.

జలమార్గంపై గేట్లు ఏర్పాటు చేసినపుడు ఆ ప్రాంతం ముంపునకు గురి అవుతుంది. గనుక ప్రధాన రెగ్యులేటరు నిర్మాణాన్ని చేపట్టాలని ప్రతిపాదించడమైనది. అందుచే కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించేలోగా ప్రధాన రెగ్యులేటరు పనివి వెంటనే ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— కొన్నిలు ఎబాలిషనుపై అక్కడ నాలుగున్నర గంటల చర్చ జరిగింది. ప్రభుత్వం తరపున అక్కడ సమాధానం చెప్పవలసి అక్కడ ఉండవలసి వచ్చింది. ఇక్కడ సభలో లేనందుకు రిగ్రెట్స్ చెబుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:— ఎడమ కాలువకు కట్టే రిగ్యులేటరు నిర్మాణం విషయంలో అంజయ్యగారి కాలంలోనే ప్రభుత్వం వాగ్దానం చేసినది వేనవి కాలంలోనే ప్రారంభిస్తామని. రెండు వేసవి కాలాలు దాటిపోయాయి. మరల

వర్షాకాలం వస్తే ప్రాజెక్టు నిండి పని చేసుకోవడం కష్టం అవుతుంది. వెన్వెంటనే తక్షకం పని ఆరంభించి రిగ్యులేటరు నిర్మాణానికి పూనుకుంటారా? ఏ నెలలో నెలలోనే పూనుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— గేట్లు కట్టేటప్పుడు ముంపు వస్తుంది. వెంటనే చేపట్టాలనే నిర్ణయం జరిగింది. దానికి 3.55 కోట్లు కేటాయించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— నల్గొండ జిల్లాలోనే మూడు లక్షల ఎకరాలకు పైగా పారుతుంది అంటున్నారు. ఏ ఏ తాలూకాలో ఎంతెంత పారుతుందో వివరాలు చెబుతారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషను కంప్లీటైనది. 314 కోట్లకు అంచనా తయారైనది. డిటైల్డ్ ఇన్వెస్టిగేషను చేసి పి డబ్ల్యుపిసి కి పంపవలసి ఉంది. ఆ విధంగా చేస్తారు. మొదటనే ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషను రిపోర్టు, ఫీజిబిలిటి రిపోర్టు వారికి పంపితే వారేమైనా కామెంట్సు చేస్తే డిటైల్డ్ ఇన్వెస్టిగేషను రిపోర్టులో వాటికి కూడా సమాధానాలు పొందుపరచి పంపడానికి వీలుగా ఉంటుందని చెప్పినాము, తొందరలోనే ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషను రిపోర్టు వెడుతుంది. సైమల్టేనియస్‌గా డిటైల్డ్ ఇన్వెస్టిగేషను రిపోర్టు అవుతూంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఇంటరెస్ట్ ఉన్న సభ్యులకు మూడు లక్షల ఎకరాలకు సంబంధించిన వివరాలు అందచేస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— తప్పకుండా అందచేస్తాం.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి):— 3.55 కోట్లు బడ్జెటులో ఎడమ కాలువ రిగ్యులేటరు నిర్మాణం కొరకు కేటాయించినాము అన్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— ఆ ప్రాజెక్టుకు కేటాయించిన దానిలో 3.55 కోట్లు రిగ్యులేటరు నిమిత్తం——

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి:— ఎడమ కాలువ రిగ్యులేటరు నిర్మాణం చేయాలని అఖిలపక్ష సభలో అంజయ్య గారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు నిర్ణయం తీసుకోబడింది. ఈ సంవత్సరం ఇప్పుడు నడిచే ఆర్థిక సంవత్సరములోనే పూర్తి చేయవలసి ఉంది. కేటాయించిన డబ్బు అయినా ఖర్చు చేయవలసి ఉంది. నయాపైన ఖర్చు కాలేదు, వచ్చే సంవత్సరం అదే ఎలక్షేట్ చేసారు. అందుచేత శ్రద్ధ పెంచాలి.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:— 3 లక్షల ఎకరాలు తెలంగాణా ప్రాంతములో యివ్వాలని అఖిలపక్ష సమావేశములో తీర్మానం చేయబడింది. నల్గొండ జిల్లా అనే కాదు. మహబూబ్ నగర్ జిల్లా కూడ దానిలో ఉంది. అచ్చంపేట, కల్వకుర్తి కవర్ చేసేటట్లు లేదు. అందువల్ల రీకన్సిడర్ చేస్తారా? 3 లక్షల ఎకరాలు తెలంగాణా ప్రాంతములో అంటే ప్రధానముగా మహబూబ్‌నగర్ జిల్లాకు కూడ యివ్వాలని ఉద్దేశించబడింది. మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క ఎకరం కూడ ఉపయోగించకుండా వేరుగా నల్గొండకు తీసుకువెడుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు లెఫ్ట్ బ్యాంక్ రెగ్యులేటరు మహబూబ్‌నగర్ ప్రాంతములో నిర్మాణము అవుతుంది. పంప్డ్ స్టోరేజి ద్వారా గాని మరొక విధంగా గాని అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాలకు నీరు వచ్చే విధంగా సర్వే చేయిస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—నిన్న ఇంజనీర్లతో చర్చించాను, ప్రిలిమినరీ రిపోర్టులో 3 లక్షలు ఎకరాలు నల్గొండ జిల్లాకు పరిమితము అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చే అవకాశం వుందా అంటే తక్కువ అన్నారు. వీలుంటే చూడాలని చెబుతాను. మహబూబ్‌నగర్ జిల్లాను దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేయాలని చెబుతాను లెఫ్ట్ కెనాలుకు సంబంధించి ఇన్ఫర్మేషన్ యివ్వవలసినది వుంది. ఇది 36 కిలోమీటర్ల టన్నెల్ ప్రపంచములోనే పొడవైన టన్నెల్. సాంకేతికముగా చాల కష్టమైన విషయం. అయినా కూడ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్‌కార్పొరేషన్ వాళ్ళ యుఎన్ఎన్ఆర్ నుంచి నిపుణులను తీసుకువచ్చి చూపించారు. పశ్చిమజర్మనీ నుంచి నిపుణులను తీసుకువచ్చి చూపించారు మెషిన్స్ తయారుచేసి టన్నెల్‌కి ఆ వైపు నుంచి ఈ వైపు నుంచి సైమల్‌టేనియస్‌గా ఆపరేట్ చేస్తామని చెబుతున్నారు. సంతోషముగా వుంది, పీడబ్ల్యుపిసి ఆమోదము తీసుకొన్న తరువాత ఫండ్స్ అవైలబిలిటీని బట్టి జైపాల్‌రెడ్డిగారు చెప్పిన పని జరుగుతుంది. 3.5 కోట్లు కేటాయించి రెగ్యులేటరు పని చేయించడం జరుగుతున్నది. సబ్‌మెర్షన్ వస్తుందని రాష్ట్రప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఖచ్చితముగా పని జరుగుతుంది.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ రెగ్యులేటర్ నిర్మాణము మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలుకాలో వుంది. వారు ఇదివరకు చేసిన టెక్నికల్ సర్వే ప్రకారము ఈ 36 కిలోమీటర్లు కూడ మహబూబ్‌నగర్ ప్రాంతములో దిండి వరకు పోతుంది. అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ తాలూకాలకు నీరు వచ్చే విధంగా తిరిగి సర్వేను చేయిస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— జైపాల్‌రెడ్డిగారు చెప్పిన అంశాలను దృష్టిలో పెట్టుకొని డీటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ చేయాలని చెబుతాను.

శ్రీ జి. మోహనరెడ్డి (నల్గొండ):—2 సంవత్సరాలక్రితము అఖిలపక్ష సమావేశములో వాగ్దానం చేశారు. అప్పుడు కూడ రూ. 3 1/2 కోట్లు కేటాయించామన్నారు. ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడూ కేటాయించామంటున్నారు కాని పని ఎప్పుడు ప్రారంభిస్తారు? ఈ సంవత్సరం కాలువ పనులకు కేటాయిస్తున్నారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:— కాలువ పనికి పీడబ్ల్యుపిసి అనుమతి యిచ్చిన తరువాత చేయాలి సబ్‌మెర్షన్ వస్తున్నది కాబట్టి పీడబ్ల్యుపిసి అనుమతి లేకుండానే సాహసముతో రెగ్యులేటర్ పని ప్రారంభిస్తున్నాము.

శ్రీ ఎన్. సిద్దారెడ్డి :— సర్వే జరుగుతున్నది. సిడబ్ల్యుపిసి కి ప్రాశాము అన్నారు శ్రీశైలం లెఫ్ట్ కెనాలు, రైట్ సైడ్వ రెండు కెనాల్స్ వున్నాయి. సిడబ్ల్యుపిసి వారు నీరు అలోకేట్ చేశారా లేదా? నీరు అలాకేట్‌చేయకుండా ఎంత చేసినా ఏమి ఉపయోగము? శ్రీరామసాగర్ సెకండ్ ఫీజ్ విషయం వచ్చినప్పు మేము తయారుగా వున్నాము కాని సిడబ్ల్యుపిసి వారు నీరు లేదని అంటున్నారనే అంశము వచ్చింది. 36 కిలోమీటర్ల టన్నెల్‌కి డబ్బు ఖర్చు కావచ్చు. 3 లక్షల పైన ఆయకట్టు అంటున్నారు. 16,17 టి.ఎం.సి. అయినా 3 లక్షల ఎకరాలకు సుమారు 60 టి. ఎం.సి. నీరు కావాలి. సిడబ్ల్యుపిసి శ్రీశైలం లెఫ్ట్ కెనాల్‌నుంచి యివ్వడానికి ఒప్పుకున్నారా లేదా?

శ్రీ వల్లపరెడ్డి (శీనివాసుల్‌రెడ్డి :— సిడబ్ల్యుపిసి వరకు పోలేదు. పోయిన తరువాత చర్చకు వస్తుంది. గోదావరినుంచి (కింది భాగములో 45 టి.ఎం.సి తీసుకొనే దానికి (ప్రయత్నము చేస్తున్నాము. పైన దీన్ని ఉపయోగించుకొనడానికి (ప్రయత్నము చేయవచ్చు. లెఫ్ట్ కెనాల్‌కు ఎలొకేషన్ వుంటుంది. సిడబ్ల్యుపిసి పెర్మిషన్ యిస్తుంది అనే నమ్మకము వుంది.

శ్రీ పి. జంగారెడ్డి :—సిడబ్ల్యుపిసి క్లియరెన్స్ యివ్వకపోయినా చేస్తామన్నారు అవైలబిలిటీ ఆఫ్ ఫండ్స్ అన్నారు. అంటే పైన లేక చేయడం లేదా? లేక నీరు లేదా?

శ్రీ వల్లపరెడ్డి (శీనివాసులరెడ్డి :—సిడ్లబ్ల్యుపిసి అనుమతి లేకుండా హెడ్ రెగ్యులేటర్ చేయడానికి సాహసిస్తున్నాము పబ్‌మెర్షన్ వస్తుంది కాబట్టి. తరువాత కట్టడానికి వీలులేకుండా పోతుంది. లెఫ్ట్ కెనాలు సిడబ్ల్యుపిసి అనుమతి తీసుకొన్న తరువాతనే చేయాలి. వెంటనే చేయడానికి ఎలా వీలుంటుంది.

శ్రీ పి. జంగారెడ్డి :—(ప్రభుత్వం దగ్గర డబ్బు లేక చేయడం లేదా లేక సిడబ్ల్యుపిసి అనుమతి యివ్వక చేయలేదా?

శ్రీ వల్లపరెడ్డి (శీనివాసుల్‌రెడ్డి :—ఎంత చెప్పినా వారు అదే చెబుతున్నారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అఖిలపక్ష సమావేశం తరువాత 3.55 కోట్లు గత సంవత్సరం అలాట్ చేశారు. టెండర్స్ పిలిచారు. పటేలు ఇంజనీరింగ్ కంపెనీ టెండర్స్ పెట్టారు. పని ఎందుకుజరగలేదనేది మంత్రిగారి దృష్టికి తెచ్చాను. ఫారెస్ట్‌లో రోడ్, ఎలక్ట్రిక్ లైన్ వేయాలి ఈ రెంటికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతి కావాలి. దీనిని దృష్టిలో పెట్టుకొని అలాట్ చేశారా? పని కాకపోయినా అలాట్ చేశారా? మంత్రిగారు డిల్లీ వెళ్లి ఫారెస్ట్‌లో రోడ్, ఎలక్ట్రిక్ లైన్ వేయడానికి ఒప్పిస్తే గాని ఎగ్జిక్యూట్ చేయడానికి వీలులేదు అనేది తెలుసునా?

శ్రీ వల్లపరెడ్డి (శీనివాసుల్‌రెడ్డి :—దాని స్థితివిషయం విచారిస్తాము. అవసరమైతే కేంద్ర (ప్రభుత్వ అనుమతి తీసుకొవడానికి (ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—రోడ్, ఎలక్ట్రిక్ లైన్ లేదని పటేలు ఇంజనీరింగ్ కంపెనీ వేసిన టెండరును ఆంధ్ర (ప్రదేశ్ గవర్నమెంటు ఆంగీకరించలేదు.

This is the only important matter in th t. Government of Andhr. Pradesh has not accepted. The Government of Andara Pradesh has not even cared to send proposal to disreserve the forest and ay the road. Unless and until that is done that work cannot be taken up. Therefore he should take into consideration that point. దిండి రిజర్వాయరు వుంది. కొల్లిపాకల వాగు వుంది. హోతూ నది వుంది. బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కట్టి వరదలు వచ్చినపుడు నీటిని స్టోర్ చేసే స్కీమును సర్వే చేయించి అమలుచేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—తప్పకుండా వారు చెప్పిన మాచనలను దృష్టిలో పెట్టుకొని పని చేయడానికి ప్రయత్నం చేస్తాను.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS.

100-E—

Construction Work on Madduvalasa Reservoir.

S.N.Q. No. 413-G—Kum. Tripurana Venkata Ratnam (Cheepurupalli):—Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that the Construction Work on Madduvalasa Reservoir in Srikakulam district was started and stopped subsequently;

(b) if so, the reasons therefor; and

(c) the estimated amount and the expenditure incurred till now?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—

(ఎ) లేదండీ.

(బి) ఇది వుత్పన్నం కాదు.

(సి) అంచనా వ్యయం రూ. 1917 లక్షలు. 1983, జనవరి మాసాంతం వరకు రూ. 420.25 లక్షలు ఖర్చు చేయడం జరిగింది.

శ్రీ జి. శ్యాంరావు (పాలకొండ):—అధ్యక్షా, మద్దువలస ప్రాజెక్టుకు ఈ సంవత్సరం డబ్బు మంజూరి యివ్వలేదని తెలిపింది. వాస్తవమా? ఇప్పటికి 6 సంవతర్సాలు పట్టింది. దానికి నిర్దిష్టమైన సమయం నిర్ణయించి ఆ సమయములో పూర్తి చేయడానికి చర్య తీసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—దానిని త్వరగా పూర్తిచేయాలని కోరిక వుంది. మేన్‌కెనాల్ 9.60 కిలో మీటర్ల వరకు పని చేయాలని నిర్ణయించడం జరిగింది. తరువాత దానిని యింకా అంటే 58.5 కి.మీ. వరకు చేయాలని ఎస్టిమేటులో వుంది. 97 కి. మీ. వరకు పాడిగించాలని డీకేల్డ్ యివ్వెస్టిగేషను జరుగుతోంది. ఒరిజినల్ ఎస్టిమేటు ఆయకట్టు 24 వేల 700 ఎకరాలు ఆయితే ఎడిషనల్ ఆయకట్టు 50 వేల 300 ఎకరాలు చేర్చి మొత్తం 75 వేల ఎకరాలతో

ఒక మేజరు ప్రాజెక్టుగా తయారు చేయాలనే వుద్దేశముతో డీటేల్డ్ యిన్వెస్టిగేషను జరుగుతున్నది. అది సెంట్రల్‌వాటరు కనిూషనుకు పోయి రావాలి. ఈ కాలవ పని తప్ప మిగతా పనులు పూర్తి చేయుమని ఆదేశించడం జరిగింది. ఈ కాలవ ద్వారా యింకా ఎక్కువ స్లో వచ్చేట్లు చేసుకోవాలి, 75 వేల ఎకరాల ఆయకట్టుకు పెంచాలంటే మేజరు ప్రాజెక్టుగా తయారు చేయాలంటే — మొదట 24 వేల ఎకరాలకు డిజైన్ చేసిన కాలవను, యింకా లోతుగా వెడల్పు చేయవలసిన అవసరం వుంది గాబట్టి ఈ కాలవ పనిని స్లోడౌన్ చేసి మిగతా కార్యక్రమాలు తొందరగా చేయుమని చెప్పడం జరిగింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ప్రస్తుతం పని జరుగుతున్నదని మంత్రి గారు చెబుతున్నారు. ఇఫ్ What are the blocks that are going to be benefitted by the additional ayacut that is going to come into operation?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—డీటేల్డ్ యిన్వెస్టిగేషనులో వుంది. ఒరిజినల్ ఎస్టిమేటులో వుండేది 24 వేల 700 ఎకరాలు. దానిని 75 వేల ఎకరాలకు పెంచాలని డీటేల్డ్ యిన్వెస్టిగేషను జరుగుతున్నది. వివరాలు కావాలంటే తరువాత చెబుతాను. అన్ని పనులు జరుగుతున్నవి. కాలవ పని మాత్రం 9.60 కి.మీ వరకు జరుపుమన్నారు. ఎందుకంటే భవిష్యత్తు ఎక్స్‌పాన్షన్ దృష్టిలో పెట్టుకొని ఈ కాలవను వెడల్పు చేయవలసి వుంటుంది. అందువల్ల ఫర్దర్ ఎక్స్‌కావేషన్ ప్రస్తుతానికి ఆపి యిన్వెస్టిగేటు అయిన తరువాత చేయవచ్చు. అందువల్ల ప్రాజెక్టుకు సంబంధించినంత వరకు యితర కార్యక్రమాలు అన్ని చురుకుగా జరుగుతున్నవి.

శ్రీ కె. వెంకటరత్నం (చింతపల్లి) :—మద్దువలస రిజర్వాయరు గ్రాంట్ల లోపంవల్ల కాలయాపన జరిగింది. 18 గ్రామాలు మునిగిపోయే పరిస్థితి వుంది. కాబట్టి వాటి అన్నింటికి నోటిఫికేషను యిచ్చి కాంపెన్సేషను పే చేస్తామని చెప్పారు. ఇప్పటికి 8 సంవత్సరాలు అయింది. గ్రాంటు లోపంవల్ల వారికి ఏవిధమైనటువంటి బ్యాంకు రుణసహాయం గాని వ్యవసాయ ఖర్చుల నిమిత్తం గాని ఏమీ దొరకడం లేదు. ఈ కాలయాపన జరుగుతున్న ఈ టైములో మినిస్టరు గారు వారికి రుణసదుపాయం కల్పించడానికి శ్రద్ధ తీసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—83 జనవరి వరకు 420.25 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. 1983–84 లో రు. 100 లక్షలు యిస్తున్నాము. ల్యాండు ఎక్విజిషనుకు సంబంధించి వాకు యిన్ఫర్మేషను యిస్తే వారికి కాంపెన్సేషను రావాలన్నా, ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

కుమారి టి. వెంకటరత్నం :—ఈ మద్దువలస రిజర్వాయరు పథకానికి సాలీనా ప్రభుత్వం ఎంత కేటాయిస్తున్నది. అందులో ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చు ఎంత అవుతుంది? మిగిలిన ఎంత డబ్బు పథకానికి కేటాయిస్తున్నారో మంత్రిగారు చెబుతారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—1980–81 లో రు. 54 లక్షలు కేటాయించడం జరిగింది. 1981–82 లో రు. 50 లక్షలు కేటాయించడం జరిగింది. 1982–83లో రు. 70 లక్షలు కేటాయించడం జరిగింది. 1983–84 లో రు. 100 లక్షలు కేటాయించడం జరిగింది. ఎస్టాబ్లిష్‌మెంటుకు సంబంధించిన వివరాలు లేవు.

శ్రీ జి. శ్యాంరావు :—సంవత్సరానికి రు. 50 లక్షలు యిస్తే ఈ చిన్న ప్రణాళికకు కూడ 20 సంవత్సరాలు పడుతుంది. అంత కాలయాపన చేస్తే ప్రజలకు వుపయోగపడుతుందా? కాబట్టి సంవత్సరానికి రు. 3 కోట్లు నిధులు మంజూరు చేసి మూడు సంవత్సరాలలో పూర్తి చేయడానికి చర్య తీసుకుంటారా? 10 కి. మీ. కాలవ త్రవ్వారు. అది అప్పుడే 3 అడుగుల సిల్టవ్ అయిపోవడం జరిగింది. దాని గురించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తారా? ఈ అవకతవకలు లేకుండా ప్రాజెక్టుతోపాటు కెనాల్‌ను త్రవ్వించి ఆ ప్రణాళికను పూర్తి చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఎర్త్ డాం వర్కు దాదాపు పూర్తి కావచ్చింది. స్పిల్‌వే వర్కు కూడ మొదలు పెట్టడం జరిగింది. మేన్ కెనాల్ ప్రోగెస్‌లో వుంది. అది 24 వేం ఎకరాలకు గాకుండా 75 వేల ఎకరాలకు పెంచాలనే వుద్దేశముతో ఫర్దర్ డీటేల్డు యిన్వెస్టిగేషను జరుగుతోంది. కాలవకు సంబంధించి తప్ప మిగిలిన ప్రాజెక్టు వర్కున్ని నిలిపే ప్రశ్న లేదు. తొందరగా పూర్తి చేయించడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ జి. శ్యాంరావు :—ప్రాజెక్టు కట్టేప్పుడు కాలవ త్రవ్వనందున వుపయోగం ఏమిటి?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—నేను చెప్పింది వారు అర్థం చేసుకోలేదు. కాలవ 9.60 కి. మీ. వరకు త్రవ్వడం జరుగుతోంది. అది 58.5 కి. మీ. వరకు త్రవ్వాలని ఎస్టిమేటులో వుంది. కాని ఎడిషనల్ ఆయకట్టు 50 వేలు పైగా యిచ్చేదానికి ఆ కాలవను 97 కి. మీ. వరకు పెంచాలనే వుద్దేశం వుంది. దాని కొరకు డీటేల్డు యిన్వెస్టిగేషను జరుగుతోంది. 75 వేల ఎకరాలకు నీటి పారుదల సవ్యము చేయడానికి కావలసిన కెపాసిటి వుండే కాలవను నిర్మించుకోవాలి. అందువల్ల మనం తొందరపడి కాలవను పూర్తి చేస్తే 75 వేల ఎకరాలకు లాభం రాదు. అది దాని వుద్దేశము.

కుమారి టి. వెంకటరత్నం :—ఒరిజినల్ ప్రణాళిక ప్రకారం ఎంత ఆయకట్టు వుంది? ఆ ప్రణాళికను మార్చి ముందుకు సాగదీయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? దయచేసి కారణాలు చెబుతారా? దానిని పెంచినందున యింతవరకు అది పూర్తి కాలేదనే అభిప్రాయం ప్రజలలో ప్రబలంగా వుంది. కాబట్టి ఆ వివరాలు తెలిస్తే మేము ప్రజలకు చెప్పడానికి వీలుంటుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఇంకా యిరిగేషను ఫెసిలిటీస్ విస్తృతం చేయాలనే వుద్దేశముతో అందరికి వుపయోగపడే వుద్దేశముతో ఒరిజినల్ ఎస్టిమేటు 24 వేల 700 ఎకరాలకు ప్రొవిజను వున్నదానిని ఎడిషనల్ ఆయకట్టు 50 వేల 300 ఎకరాలకు పెంచాలని, మొత్తం ఆయకట్టు 75 వేలకు పెంచాలనే వుద్దేశముతో, నదుద్దేశముతో, అది జరిగింది. కేవలం పరిమితం చేసి కొంత మందికే లాభం వుండేట్లుగా గాకుండా మిగతా అందరికి లాభం వుండాలనే వుద్దేశముతో విస్తృతం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

కుమారి టి. వెంకటరత్నం :—నిధుల కేటాయింపు దానికి సరిపోయే విధంగా పెంచారా? ఎందుకంటే ఎస్టాబ్లిష్‌మెంటుకే మొత్తం అంతా పోతుంది. దానిలో ఎంత భాగం వర్క్‌కు పోతుంది?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రు.100 లక్షలు ఇచ్చింది. ఇంతకుముందు ప్రభుత్వం ఒక సంవత్సరం, రు. 50 వేల చిల్లర, మరొక సంవత్సరం రు. 50 వేల చిల్లర యింకొక సంవత్సరం రు. 70 లక్షలు యిస్తే, యీ ప్రభుత్వం 1983–84 లో రు. 100 లక్షలు ఇచ్చింది.

100-F—

Collapse of Regulator over the Ryves Canal at Vijayawada.

S.N.Q. No. 420-G—Sarvasri Mandali Venkata Krishna Rao (Avanigadda), P. Rajam (Narella), M. Ramachandra Reddy (Kamalapur):— Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that the Regulator over the Ryves Canal at Vijayawada in Krishna Delta, which was constructed 120 years ago, has collapsed;

(b) whether the construction of a new regulator is taken up at upstream of it; and

(c) when it will be completed?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—

(ఎ) అవునండీ. రైవిన్ కాలవకు కి. మీ. 2.613 వద్ద వుండిన పాత రెగ్యులేటర్‌కు చెందిన ఆరుతూములు 22–8–1982 వ తేదీన కూలి పోయాయి.

(బి) అవునండీ. పాత రెగ్యులేటర్‌కు 24 మీటర్ల ఎగువన కాలువకు కొత్తరెగ్యులెటర్ నిర్మాణం చేపట్టడం జరిగింది.

(సి) ఈ పనిని 1983 ఖరీఫ్ సీజనులో కాలువలు తెరిచే దానికి ముందు గానే 1983 జూన్‌లో పూర్తిచేయాలని కార్యక్రమం నిర్ణయించడం జరిగింది.

శ్రీ మండలి వెంకట కృష్ణారావు :— కొత్తగా కట్టే రెగ్యులేటరుయొక్క ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత ? గతసంవత్సరం ఎంత ఖర్చు పెట్టారు ? మార్చి లోపల ఖర్చు పెట్టడానికి ఏమైనా ఎలాట్‌మెంటు చేసారా ? అది పూర్తి చేయడానికి కావలసిన డబ్బు కేటాయించారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— ఏ పరిస్థితులలోను ఫండ్సుకు లోటు రాకుండా రివైజ్డ్ ఎస్టిమేషను 55.50 లక్షలు. ఇప్పటికి ఖర్చు పెట్టింది 11.28 లక్షలు. ఏ పరిస్థితులలోను దీనిని పూర్తి చేయడం జరుగుతుంది.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— ఆ రెగ్యులేటరు మొదలు పెట్టారని మంత్రిగారు చెప్పారు. ఈనాడు ఖర్చుకు బ్రేక్ పెట్టారు. అందుచేత దానికి బ్రేక్ వర్తించకుండాచేస్తే అది తొందరగా పూర్తి అవుతుంది. గత ప్రభుత్వ కాలంలో చేసిన పనులకు 53 లక్షల రూపాయలు బకాయి ఉండి పోయింది. ఇప్పుడు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. చెప్పడానికి మాకు ఇబ్బందిగా ఉంది. పర్కు చేసిన కాంట్రాక్టర్సుకు 53 లక్షలు ఇవ్వాలి. అది బకాయి ఉంది. అది వెంటనే ఇస్తారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అది పడిపోతుందని ముందుగా ఊహించే ఆ పని ప్రారంభించడం జరిగింది. డబ్బు ఇబ్బంది ఉండదు. బ్రేక్ చేయడంవల్ల కొంత ఇబ్బంది జరిగితే ఈ నెలలో పే చేసి ఉండకపోవచ్చును. వచ్చే ఫైనాన్సియల్ ఇయర్‌లో ఇస్తారు, డబ్బు కొరత ఉండదు.

శ్రీ కె. బాపిరాజు :— పర్కు అయిపోయింది. ఆ పని చేసినవారికి ప్రభుత్వం బాకీ ఉంది. అందుచేత ఈ ప్రభుత్వం అయినా వారికి వెంటనే డబ్బు ఇస్తుందా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— మీరు అప్పచేసి పోయిన దానికి తీర్చుకోవలసిన బాధ్యత మా నెత్తిని ఉంది.

(మిస్టర్ డెప్యూటీ స్పీకరు ఇన్ ది చెయిర్)

MATTERS UNDER RULE 329.

re: Stoppage of Jurala Project Work at Mahaboobnagar.

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి (గద్వాల్) :— అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు జీవ నదులు ప్రవహిస్తున్నా తీవ్రమైన కరువుకాటకాలతో ఈ ప్రాంత ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఎంతోకాలంగా ప్రజలు జరుపుతున్న ఆందోళనవల్ల బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు పుణ్యమా అని 78.84 టిఎమ్‌సి తో జూరాల ప్రాజక్టు కార్యక్రమం రెండు సంవత్సరాల క్రిందట మొదలు పెట్టడం జరిగింది. మొదలు పెట్టిన తరువాత విఘ్నేశ్వరుని పెళ్లికి వెయ్యి విఘ్నాలు అన్నట్లు ఎన్నో అటంకాలు ఎదుర్కొంటూ నత్తనడకగా కొంచెము పనిచేస్తూ వచ్చారు. ముఖ్యమైన పర్కు కన్‌స్ట్రక్షను కార్పొరేషనుకు ఇవ్వబడింది. వారు కొందరు కాంట్రాక్టర్సుకు సబ్ లీజుకు ఇవ్వడం జరిగింది. ఎవరు చేసినా మాకు అభ్యంతరం లేదు. పని

జరిగితే చాలు. ఆ ప్రాంతంలో ఉన్న 5 తాలూకాలలోవివారు ఈ ప్రాజక్టు క్రిం(లాభ పడతారని, అక్కడ కాలువలు త్రవ్వితే ఆ ప్రాంత కూలీలకు పనిదొరుకుతుంద(అందరూ సంతోషిస్తూ ఉండగా ఇప్పుడు ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క సారిగా ఈ కన్ స్ట్రక్షన్ ను కార్పొరేషనును రద్దు చేసామనే పిడుగు లాంటి వార్త రావడంత వారికి ఇచ్చిపటువంటి డబ్బును ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులకు వాడుకొంటూ పని చేసి(కాంట్రాక్టర్లకు కాని లేబరుకు కాని డబ్బు లేదని కార్యక్రమం నిలుపుదల చేయడం జరిగింది. దానికి సంబందించిన అధికారులలో నేను మాట్లాడగా ఈ మధ్య చీఫ్ ఇంజనీరుగారు ఆ ప్రాంతానికి పోయి వచ్చారు. అక్కడి ప్రజలయొక్క అలజడిని, అక్కడ పని చేస్తున్నటువంటి కూలీల ఆవేదన విని తట్టుకోలేక తాము చేసేది ఏమీ లేక తిరిగి హైదరాబాద్ వాపస్ రావడం జరిగింది. గౌరవనీయులైన మంత్రిగారు దీనిని జాగ్రత్తగా పరిశీలించాలని మనవిచేస్తున్నాను. ఇది తెలంగాణాలో ముఖ్యమైన ప్రాజక్టు. ఈ ఒక్క ప్రాజక్టుకే బచావత్ ట్రిబ్యునల్ ఎవార్డు క్రింద నీరు ఎలొకేట్ చేయడం జరిగింది. ఏ ప్రాజెక్టుకు అయితే నీరు ఎలొకేట్ చేయలేదో దానికి డబ్బు కేటాయిస్తున్నారు, అక్కడ పని జరుగుతున్నది. వాటికి చేయవద్దని నా అభిప్రాయం కాదు. ఏ ప్రాజక్టు వద్ద నీళ్లు ఎలొకేట్ చేయడం జరిగిందో, ఏ ప్రాజక్టుకు అయితే స్పెసిఫిక్‌గా బచావత్ ట్రిబ్యునల్ క్లియరెన్సు ఇవ్వడం జరిగిందో అటువంటి ప్రాజక్టుకు ఖర్చు చేసే డబ్బును ఆపుచేయడంలో గల ఔచిత్యాన్ని నేను ప్రశ్నిస్తున్నాను. ఆ ప్రాజెక్టు కార్యక్రమాన్ని అంతా స్తంభింప చేయడంలో గల ఔచిత్యాన్ని నేను ప్రశ్నిస్తున్నాను. గౌరవనీయులైన మంత్రిగారు ఈ ప్రాంతం ప్రజలలో ఏర్పడి నటువంటి నిరాశలను విస్ఫోటనం తొలగించి ఈ ప్రాంతం ప్రజలకు ఒక ఊపిరిగా ఉన్నటువంటి ఈ ప్రభుత్వకార్యక్రమాన్ని ఇంకా పెద్ద ఎత్తున చేపట్టి దానిని సత్వరంగా పూర్తిచేయాలి అంటే ఎక్కువగా విధులు మంజూరు చేస్తూ ఇప్పుడు అక్కడ ఏర్పడినటు వంటి ఆ పరిస్థితి మంచి ఆ ప్రజలను ఆ కూలి జనాన్ని ఆదుకోవలసిన పరిస్థితి ఈ కరువు పరిస్థితులలో ఇంకా ఎక్కువగా ఉందన్న విషయాన్ని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :— ఈ జూరాల ప్రాజెక్టు విషయంలో ఇదివరలో ఈ ప్రాజెక్టును మూడు సంవత్సరాల లోపల కంప్లీటు చేస్తామనే ఉద్దేశం ఈ సభలోనే ఈ సభకు పోనూ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఇప్పుడు మన జైపాల రెడ్డిగారు కొంత మంది మిత్రులు కృష్ణాజిలాలు మహాబూబునగర్‌కి కావాలి అనే విషయంలోనే వారు ఆడగడం జరిగింది. శ్రీశైలంనుంచి ఏ విధంగా తరలిస్తారు మీరు అని అడిగినారు. ఇప్పుడు ఈప్రాజెక్టును కంప్లీటుచేయడమే కాకుండా ఈ ప్రాజెక్టుతో లింకప్‌అయిన అప్పర్ కృష్ణా ప్రాజెక్టు మైసూరులో కడుతున్నదానికి దీనికి కూడా కొంత లింకప్ అయి ఉన్నది. దానివల్ల ఇంకా కొన్ని తాలూకాలకు వీరు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇవి అన్నీ కూడా ఏదైతే గోదావరికి తరలించాలని సెంట్రల్ గవర్నమెంట్ ట్రిబ్యునల్ మనకు ఏదైతే వర్మిషన్ ఇచ్చిందో ఆ వాటరును వాడుకోడానికి ఇటు తెలంగాణాకు అటు రాయలసీమకు అవకాశం ఉంది. కాబట్టి ఈ ప్రాజెక్టును అతి త్వరితంగా మీరు చేపట్టి దానిని కంప్లీటు చేస్తే తప్ప ఇక్కడ డ్రవుటు ఎఫెక్టెడ్ ఏరియాగా ఉన్నటువంటి మహబూబ్‌నగరుకి న్యాయం జరగదు కాబట్టి ఈ విషయాన్ని ఇరిగేషన్ మంత్రిగారు బాగా కూలంకషంగా

ఆలోచించి ఈ ప్రాజెక్టును వచ్చే రెండు సంవత్సరాలలో కంప్లీటు చేయాలని నేను కోరుతూ ఉన్నాను. అదేకాకుండా ఈప్రాజెక్టు కంటే ముందుగా అక్కడ లిఫ్టు ఇరిగేషన్ ఒక పది వేల ఎకరాలకు నీరు ఇవ్వాలనే ఉద్దేశంతో పెట్టడం నీరు ఇవ్వడం కూడా ప్రభుత్వం చేపట్టింది. ఆ పని కూడా కంప్లీటు జరిగింది. కాని ఇంకా పూర్తి ఆయకట్టుకు నీరు ఇవ్వలేదు. ఈ ప్రాజెక్టు కంప్లీటు అయ్యేటప్పుడు దీనిని ఇంకా వేరే దగ్గరకు మిళ్ళు చేయాలి అనే ఉద్దేశంతో ఇదే కెనాలును ఈ ప్రాజెక్టు ఉపయోగించుకోవాలని ప్రభుత్వం అనుకోవడం జరిగింది. కాబట్టి ఈవిషయాన్ని ఇరిగేషన్ మంత్రి గారు సుదీర్ఘముగా ఆలోచించి, వచ్చే 2, 3 సంవత్సరాలలో ఈ ప్రాజెక్టును కంప్లీటు చేయడానికి సరిపోయే నిధులు సమకూర్చాలని నేను కోరుతూ ఉన్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— అధ్యక్షా, ప్రియదర్శిని జూరాలలో భాగంగా రేవులపల్లి గ్రామము వద్ద కృష్ణానది మీద బ్యారేజి నిర్మించడానికి పనులను అప్పగిస్తూ 16–1–1982 వ తేదీ నాడు సీటిపారుదల శాఖ ఎం. ఎస్. నెంబరు 30 జి. ఓ. లో ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఈ బ్యారేజి పనిని నామినేషన్ ప్రాతిపదిక మీద గేటులు మినహా మిగతా ప్రధాన పనులను అంచనా రేటులతో నిర్మించాలి అనే షరతుతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నిర్మాణాల సంస్థకు అప్పగించారు. పై సంస్థ ఈ పనిని చేపట్టడానికి వీలుగా ప్రభుత్వం తన ఎం. ఎస్. నం. 286 జి. ఓ లో సంస్థకు రెండు వాయిదాలలో చెల్లించేటట్లు 50 లక్షల రూపాయలను మంజూరు చేసింది. దానికి గాను 1982 ఆగష్టులో రు. 25 లక్షలు 1983 జనవరిలో రు. 25 లక్షలు చెల్లించడం జరిగింది. ఈ సంస్థ పనులను అప్పుడే ప్రారంభించి 1983 ఫిబ్రవరి చివరి నాటికి 16 లక్షల 85 వేలు విలువ చేసే పనులను పూర్తి చేసింది. ఈ సంస్థ పనులను 17 విభాగాలుగా విభజించి ఒక భాగాన్ని శాల్తీ పనివారలకు అప్పగించి వారిద్వారా పనులను చేయిస్తున్నది. ఇందుకు గాను సంస్థ శాల్తీ పనివారికి 2 లక్షల 30వేలు దాకా చెల్లించింది. రు. 11 లక్షల 40 వేలు ఇంకా చెల్లించవలసి ఉంది. ఏది ఏమైనప్పటికి పనులు నిలిచిపోకుండా సాగిపోతున్నవి. మట్టిడాము పని, రెండు తట్టు ప్రధాన రిగ్యులేటరు నిర్మాణము కాలువలు త్రవ్వడం, నిర్మాణం పనులను ఈ శాఖ చేపట్టి వాటిని కెండర్ల ద్వారా కెండరుదార్లకు అప్పగిస్తున్నది. 1982–83 లో 34 లక్షలు 85 వేలు విలువ చేసే పనులు పూర్తి అయ్యాయి. 1982–83 సంవత్సరానికి బడ్జెట్‌లో 2 కోట్ల 80 లక్షల రూపాయలు 1983 ఫిబ్రవరి చివరి నాటికి 196.75 లక్షలు ఖర్చు అయింది. రాష్ట్ర నిర్మాణాల సంస్థను ఎత్తి వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంస్థ ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులను ఏ శాఖకు అయినా లేక వ్యక్తి అయినా ఏలాంటి చిక్కులు గాని ఇబ్బందులు గాని లేకుండా బదిలీ చేయడం సాధ్యం గాని పక్షంలో వాటిని పూర్తి చేస్తుంది. పెండింగు బిల్లులను 1–4–83 తరువాత చెల్లిస్తున్నారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, మొదట ఎస్టిమేటుల ప్రకారం రూ. 80 కోట్లు అయితే మరి ఈ సంవత్సరం 2 1/2 కోట్లు పెట్టడంలో అర్థం ఏమిటి? పదికోట్లు రూపాయలైనా ఇస్తేనేగాని చాలదు కదా? ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా? తక్షణమే ఇది పూర్తి చేయడానికి ఏమి చేస్తున్నారు?

460 Matters Under Rule 329: re: Stoppage of Jurala Project Work at Mahqooqenagar. 24th March 1983:

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:–1982–83 సంవత్సరానికి 2 కోట్ల 50 లక్షల రూపాయలు రిలీజ్ చేసినారు ఇది జరిగిపోయిన సంవత్సరం సంగతి 1983–84 సంవత్సరానికి నాదగ్గర ఇప్పుడు సమాచారం లేదు. తరువాత వారికి చెబుతాను. పెండింగు బిల్లులు 1–4–83 తరువాత పే చేస్తానని హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి:–అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టుకి శంకుస్థాపన చేయబడ్డది. ఈ ప్రాజెక్టుని 5 సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని అప్పుడు వారు ముఖ్యమంత్రి హోదాలో ప్రకటన చేసారు. ఇప్పుడు కాస్ట్ ఎస్కలేషను అది పట్టించుకోకుండా 2 కోట్లు మూడు కోట్లు కేటాయింపుతో దీనివి ఎన్ని సంవత్సరాలు చేస్తారు? ఆలస్యమైతే కాస్ట్ ఎస్కలేటు అవుతుంది. ఇట్లా అయితే క్షామ పీడిత వెనుకబడిన ప్రాంతాలకు వై ప్రయారిటీ ఇవ్వగలుగుతారా? ఎన్ని సంవత్సరాలలో ఇది పూర్తి చేస్తారు?

శ్రీ పి. గోవర్ధన రెడ్డి:–అధ్యక్షా, సెంట్రల్ వాటర్ పవర్ కమిషను వారు తరువాత బచావత్ ట్రిబ్యునల్ వారు ఈ ఒకటే ఒక ప్రాజెక్టుకి ఆంధ్ర ప్రదేశ్‌లో నీళ్లు ఎలాట్ చేసినప్పుడు ఈ ప్రాజెక్టును ఎంత త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వానికి ఉండాలో మీరే ఆలోచించుకోండి. ఇది డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాలో ఉన్నటు వంటి ప్రాజెక్టు. కాబట్టి దీనిని త్వరగా పూర్తి చేయించడం భావ్యమని నేను భావిస్తున్నాను. పింగూరు ప్రాజెక్టు మెదక్ జిల్లాలో ఉంది. దీనికి కూడా ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపు లేదు. పోయిన సంవత్సరం చేసినదానికి బిల్లులు కూడా చెల్లించలేదు. దీనికి ఏమి ప్రయత్నం చేస్తున్నారో మంత్రిగారు దయచేసి శలవు ఇవ్వాలని కోరుతూ ఉన్నాము.

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులురెడ్డి:–సబ్జక్ట్ టు ఎవైలబిల్టీ ఆఫ్ ఫండ్స్ వీలైనంత తొందరగా పూర్తి చేస్తాము.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:–కాదండి. Drought funds and so many other funds are there Let them give more funds from drought. The Project has to be completed quickly. Still Work is there. యీ రెండు విషయాలు ఆలోచించండి. అవేవిధంగా పింగూరు కూడా ఆగిపోయింది. దీనివి కూడా మొదలు పెట్టండి.

మిస్టర్ డిప్యూటీస్పీకర్:–జయపాల్‌రెడ్డి గారు యెన్ని సంవత్సరములలో పూర్తి చేస్తారని అడిగినారు. Again you have repeated the same question జయపాల్‌రెడ్డిగారి ప్రశ్నకు సమాధానం వచ్చేవరకు మీరు ఆగాలి.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి:–ఇవి ప్రాంతాల సమస్యగా మార్చకూడదు. వై దృష్టిలో క్షామపీడిత వెనుకబడ్డ ప్రాంతాలకు ప్రాధాన్యం యివ్వాలి. జిలా వారిగా చూసినా కూడా మొత్తం రాష్ట్రంలో యిరిగేటెడ్ యేరియా సర్వంటేజ్ చూసినట్లయితే 9 యెస్ యిస్ తుపాబాద్‌వార్. యిరిగేషన్‌కు యెంత ప్రయారిటి యిచ్చినా కూడా

యిరిగేషన్‌కు కేటాయించిన కేటాయింపులు లోపల యీ విధంగా వెనుకబడ్డ జిల్లాల్లో ఉండే ప్రాజెక్టులకు అత్యంతమైన ప్రాధాన్యం యివ్వవలసిన విషయం ప్రభుత్వం గుర్తించినారా ? గుర్తించినట్లయితే యిటువంటి ప్రాజక్టులను యెంత కాలం లోపల పూర్తి చేయాలో దీనికి నిర్ణయం అవసరమా? కాదా? ఆ విషయం చెప్పాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— నేను మనవిచేశాను. తప్పకుండా ప్రాధాన్యం యిస్తామని, వెనుకబడ్డ జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా అక్కడ నీటి వనర్లు అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. అందులో జూరాల ప్రాజక్టు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకో వలసిన ప్రాజక్టు అని రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించింది. వీలైనంత తొందరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

329:

re: Stoppage of construction work of Vamsadhara Project.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— వంశధార ప్రాజక్టు నిర్మాణాన్ని ఏ దశలోను ఆపలేదు. పని చురుగ్గా సాగుతున్నది.

1, 48, 230 ఎకరాలకు నీటిపారుదల ప్రయోజనాలను విస్తరింపజేయడానికై ఈ ప్రాజక్టు మొదటి దశను 1972లో చేపట్టారు. ఇంతవరకు 77, 500 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాన్ని ఏర్పాటు చేసారు. గొట్ట బ్యారేజి, ఎడమ కాలువ విషయాలకు సంబంధించి 67 మైళ్లకు గాను 30 మైళ్ల వరకు పని పూర్తి అవుచున్నది. తదుపరి పని చురుగ్గా సాగుతున్నది. ఇది 1984–85 నాటికి పూర్తి కాగలదని ఆశిస్తున్నాం.

వంశధార ప్రాజెక్టు రెండవ దశ విషయంలో ఒరిస్సా ప్రభుత్వం అంగీకారం కావలసి ఉంది. విశాఖపట్నంలో 7–8–1982న అధికారుల స్థాయి సమావేశం జరిగింది.

బ్యారేజిని నది గర్భ స్థాయి మట్టంతో పూర్తి వెడల్పుగా నిర్మిస్తునట్లు ఆంధ్రప్రదేశ్ బృందం తెలియజేసింది. బ్యారేజిని నిర్మించడం వల్ల ఒరిస్సా ప్రాంతంలో వరద పరిస్థితి ఎక్కువగా వుండదు. బ్యారేజితోను, బ్యారేజి లేకుండాను ఒరిస్సా ప్రాంతంలో వరద స్థాయి మనుమ పరిశీలిస్తారు. అయినప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జలాశయ స్థాయి (235) వద్ద శాశ్వత ముంపునకు మాత్రమే బాధ్యత వహిస్తుంది. అది 1961లో ఆంధ్రరాష్ట్ర ఒప్పందంలో పేర్కొన్నట్లు 106 ఎకరాలకు గాను 150 ఎకరాలు మాత్రమే వుంటుంది. బ్యారేజి లేకుండా అయినమా వరదల నుండి భూములను, గ్రామాలను రక్షించడానికై ఎట్టి పరిస్థితిలోనూ ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ఇరువైపుల వరదగట్లను నిర్మించాల్సిన అవసర ముంది. ఒరిస్సా బృందం మన వాదనలోని అంశాలను గమనించింది.

8–8–1982న కేంద్ర నీటిపారుదల శాఖ మాజీ మంత్రి శ్రీ కేదారపాండే గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగారు, కేంద్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీ పి. సి. ఓసేల్ గారు, గొట్టబ్యారేజిని తనిఖి చేశారు. ఒరిస్సా ప్రభుత్వ నీటిపారుదల శాఖామంత్రిగారు వారిని కలుసుకోలేకపోయారు. అయినప్పటికీ ఒరిస్సా ప్రభుత్వ కార్యదర్శి ఆ బృందములో చేరారు.

నేరడి బ్యారేజి నిర్మాణం ఎల్ల ఒరిస్సాలో వరద పరిస్థితి ఎక్కువ కాబోదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలియజేసిన విషయాలను కేంద్రనీటిపారుదల శాఖా మంత్రిగారు మెచ్చుకున్నారు. ప్రాజెక్టు వలన కలిగే లాభాలను లెక్కలోకి తీసుకున్నట్లయితే జలాశయ స్థాయిలో 150 ఎకరాల శాశ్వత ముంపు పరిశీలనలోకి తీసుకోవాల్సిన విషయం కాదనీ కూడా ఆయిన అభిప్రాయపడ్డారు. చిన్నచిన్న నర్సుబాట్ల ద్వారా ముంపును మరికొంత లగ్గించ వచ్చునన్న అధికార్ల అభిప్రాయంతో ఆయన ఏకీభవించినారు. ఒరిస్సా ప్రభుత్వ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిగారు ఈ విషయానికి సమ్మతించారు. ఒరిస్సా ప్రాంతంలో ఒక రిజర్వాయరు ప్రాజక్టు చేపట్టడానికి చర్య ప్రారంభించవలసిందని కేంద్ర నీటిపారుదల శాఖా మంత్రిగారు సూచించారు. ఇందువల్ల ఆ ప్రాంతంలో వరద సమస్య లగ్గడానికి వీలవుతుంది. పెండింగులో వున్న విషయాలన్నిటికి తుది రూపమిచ్చి పరిష్కరించడానికై ఒరిస్సా ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రులలో న్యూఢిల్లీలో తదుపరి సమావేశం జరగాలని కేంద్రనీటిపారుదల శాఖ మాజీ మంత్రిగారు సూచించారు. ఇందువల్ల ప్రాజక్టుకు అతి త్వరలో అనుమతి లభించడానికి వీలవుతుంది.

ఈ సమావేశాన్ని తొందరలో జరపవలసిందని కోరుతూ మాజీ ముఖ్యమంత్రిగారు 3-10-82న, 9-11-82న లేఖలు వ్రాశారు. ఈ సమావేశాన్ని తొందరలో ఏర్పాటు చేయవలసిందని కోరుతూ ప్రస్తుత ముఖ్యమంత్రిగారు కూడా కేంద్ర మంత్రికి 11-2 83న లేఖ వ్రాశారు. తుది దఫా చర్చలు సత్వరంగా జరపడానికై కేంద్ర నీటిపారుదల శాఖా మంత్రి ఒరిస్సా ముఖ్య మంత్రితో సంప్రదిస్తున్నారు.

శ్రీ టి. సీతారాం :— ఈ వంశధార ప్రాజక్టు నిర్మాణం గురించి మరల కచ్చితంగా యిన్నిరోజులనో, యిన్ని నెలలు అనో యీ గడువులో సమావేశం అవుతారో, దాని పని యెప్పటిలోగా ప్రారంభిస్తారనేవి మంత్రిగారు తెలియజేస్తారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— మన రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా సెంట్రల్ యిరిగేషన్ మినిస్టర్‌గారికి లెటర్ వ్రాయడం జరిగింది. తొందరలోనే సెంట్రల్ యిరిగేషన్ మినిస్టరు, ఒరిస్సా ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మీట్ కావాలి. దానిమీదట రాష్ట్ర ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. ఆ సమావేశ డేట్ అండ్ వేను ఫిక్స్ చేయడానికి వారు సంప్రదిస్తున్నారు. ఈ డేట్ అండ్ వేను ఫిక్స్ అయిన తరువాత యీ సమావేశం విషయం పైనలైజ్ చేసి తొందరగా చేపెట్టడానికి ప్రయత్నిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :— ఇప్పుడు దీనికి ఎలాట్ చేసిన మొత్తం ఫండ్స్ దాని ఎస్టాబ్లిస్‌మెంటుకు సగానికి పైగా సరిపోతుంది. మిగిలిన పని దాని ఫండ్స్ పెంచే అవకాశం ఉందా ? ఉంటే దానిని పెంచవలసిన అవసరం కూడా ఉంది. దానివి గురించి వివరణ చేస్తారా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— నేను మనవి చేశాను. ఆ వంశధార ప్రాజక్టు ఫస్ట్ ఫేజు 1984–85 కు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. సెకెండ్ ఫేజు విషయం చెప్పినాను. దానికి సమావేశం యేర్పాటు చేసుకొని ఒక అగ్రిమెంటుకు రావాలి. నేరేడి బ్యారేజి కట్టడం వల్ల ఒరిస్సాలో కొన్ని భూములు మునిగిపోతాయి. అందువల్ల ఒరిస్సా వారికి మనకు మధ్య ఒక అంగీకారానికి రావలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యాన జరుగుతోంది. వీలైనంత తొందరలో యీ సమావేశం యేర్పాటు అయి మిగిలిన కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

ORAL ANSWERS TO QUESTION.

Abolition of Pension Scheme to Freedom Fighters.

93—

*314-Q—Sri B. Lakshmi Kantha Rao(Indurthi):— will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal before the Government to abolish the system of granting and continuing already granted pensions to the Freedom Fighters:

(b) if so, the reasons therefor?

Minister for Revenue (Sri P. Mahendranath):—

(a) No Sir.

(b) Does not arise.

1-30 p.m.

శ్రీ పి. జంగారెడ్డి:— రద్దు చేసే ప్రయత్నము లేదని అన్నారు. గాని మంజూరు చేసినవి ఎన్ని? బోగస్ సర్టిఫికెట్స్ ఎన్ని రద్దు చేశారు? బోగస్ సర్టిఫికెట్స్ తెచ్చిన వారిపై ఏమి చర్య తీసుకొన్నారు?

శ్రీ పి. మహేంద్రనాథ్:— కపరేట్ ప్రశ్న వేయండి.

శ్రీ పి. జంగారెడ్డి:— అది కాదండి. ఇది సంబంధించిన ప్రశ్ననే. ఎంత మందికి మంజూరు చేశారు? ఎన్ని బోగస్ సర్టిఫికెట్స్ రద్దు చేశారు? కరీంనగర్, హుజూరాబాద్ తాలూకాలలో బోగస్ సర్టిఫికెట్స్ పెట్టగా డబ్బు మంజూరు చేశారు. ఈ ప్రభుత్వం రద్దు చేసింది. మరల ఆ రద్దు చేసిన వ్యక్తులకు రెకమెండ్ చేశారు ఏ బేసిస్ మీద రెకమెండ్ చేశారు?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— కపరేట్ ప్రశ్న వేయండి.

శ్రీ మొహమ్మద్ రజబ్ అలీ:— రద్దు చేసే ఆలోచన లేదని అన్నారు. జెన్యూన్ అప్లికేషన్స్ పెండింగులో చాలా వున్నాయి. పెండింగులో వున్న అప్లికేషన్స్ ఎందుకు ఇంతవరకు పరిష్కరించలేదు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— పరిశీలన చేయండి.

శ్రీ పి. మహేంద్రనాథ్:— చాలా తొందరగా, సత్వరంగా అన్ని పరిష్కారము చేయటానికి కృషి చేస్తున్నాము.

శ్రీ సి. జంగారెడ్డి:— బోగస్ సర్టిఫికెట్స్ వున్నట్లుగా, డబ్బులు తీసుకొన్నట్లుగా మీ దృష్టికి వచ్చిందా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— క్వశ్చన్‌కు సంబంధములేని ప్రశ్న వేస్తున్నారు. అనవసరంగా కాలము వృధా చేస్తున్నారు.

MATTERS UNDER RULE 329.

re: Trouble being caused by the Auto Drivers to the Passengers in Twin Cities.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— ఈ సభలో కార్లులేని సభ్యులకు, మరి ఇతరులకు అందరికి అనుభవపూర్వకంగా ఆటోరిక్షాల వల్ల కలిగే ఇబ్బందులు ఎంటనికి చెబుతుండే. కార్లున్న వారు కూడా ఇపుడయినా కారు లేక, ఎపుడయినా ఈ ఆటో రిక్షావాండ్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడవలసి వచ్చినపుడు వారివల్ల ఎదురయ్యే కష్టాల విషయం అందరికి తెలుసు. ముఖ్యంగా ఈరోజు హైదరాబాదు సిటిలో మీరు రైల్వే స్టేషన్ దగ్గరకు పోయినా బస్సుడిపో దగ్గరకు పోయినా, ఆటోరిక్షావాన్ని పిలిచి, ఫలాని చోటుకు రమ్మని అడిగితే రాడు. వారు పోయే స్థలానికి మనము వెళ్లాలంటే వస్తాడు పోలీసు దగ్గరకు పోతే మేము ఏమీ చేయలేని పరిస్థితిలో వున్నామని వారు తమ నిస్సహాయతను చూపుతున్నారు. తిరుపతి నుండి రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చే లెజిస్లేటర్స్ గాని, మరి ఇతరులైనా ప్యాసింజర్స్ గాని, రైల్వే స్టేషన్‌లో దిగినపుడు పోలీసులుంటారు, ఆటోలుంటాయి. కాని వాడు మీటరు ప్రకారం రమ్మంటే రాడు. వాడు చెప్పిన రేటుకు మనము కూర్చోవాలి. వాడు చెప్పిన చోటుకు మనం వెళ్లాలి. ఎంతో మంది ప్రయాణికులు చాలా యిబ్బందులకు గురవుతున్నారు. మీరు బెంగుళూరు వెళ్లి, లేదా డిల్లీకి వెళ్లిగాని ఆటోరిక్షా కావాలని అడిగితే తక్షణమే పోలీసు వారు ఆటోను పిలిచి, కూర్చోబెట్టి నెంబరును నోటు చేసుకొని పంపిస్తారు. ప్యాసింజర్స్‌కు యిబ్బంది కలుగకుండా చేస్తారు. కాని మన హైదరాబాదు పట్టణములో ఇంతవరకు పోలీసు "మే ఐ హెల్ప్ యు అని ఏదో బోర్డు పెట్టుకొని చేస్తూ వుండిరి. ఇపుడు అది మానేశారు. ఇపుడు ఆటో రిక్షావాళ్ల దయాదాక్షిణ్యాలమీద ప్రయాణికులు వెళ్లవలసి వస్తున్నది. ఇటువంటి పరిస్థితి నుండి ప్రజలను కాపాడాలని అంటే రవాణా శాఖ వారు ఖచ్చితమైన చర్యలు తీసుకొని, ఆటో రిక్షాలను రెగులేట్ చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. కాబట్టి ఏమిచర్యలు తీసుకొంటున్నారో తెలియజేస్తే సంతోషిస్తాము.

శ్రీ ఎన్. సత్యనారాయణ:— దీని తీవ్రతను ప్రభుత్వము గమనించింది. రైల్వే స్టేషన్స్‌లో గాని, బస్సు డిపోల దగ్గరగాని పోలీసును పెట్టి, ఎం. వి. ఐ. ఇన్‌స్పెక్టర్స్‌ను పెట్టినా కూడా ఆటోవాళ్లు అక్కడకు రాకుండా ఎక్కడో బయట తిరుగుతున్నారు. దగ్గరకు రారు. పార్కింగ్‌ను అక్కడ చేయాలనేది నిర్ధారణ చేయవలసి వుంది. మొన్ననే కమీషనర్‌గారు మొబైల్ స్క్వాడ్ పెట్టి, అందులో పోలీసులను, ఎం. వి. ఐ. ఇన్స్

re: Disappearance of two Inmates from the Government Social Welfare Girls' Hostel, Proddutur, Cuddapah District.

సెక్టర్ను పెట్టినచో వాళ్లను అదుపుచేయుటకు వీలుండునని ఒక ప్రపోజల్ సంపారు. రెండు రోజులలో దానిపై నిర్ణయం తీసుకొని, పోలీసు వారితో మాట్లాడి చేస్తున్నాము. ప్యాసింజర్ల యిబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం గట్టిగా చర్య తీసుకోడానికి ఆలోచన చేస్తున్నది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— త్వరలో చర్యలు తీసుకొంటారని ఆశిస్తున్నాను ప్యాసింజర్సుకు యిబ్బంది కలుగకుండా, తక్షణమే బేటి నుండి, రైల్వేస్టేషన్ దగ్గర, బస్సు డిపోల దగ్గర కొంత మంది పోలీసును వుంచేటట్లు చేస్తే బాగుంటుంది. మామూలు రెగులర్‌గా చర్యలు అవి మామూలుగానే వుంటాయి.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— బస్సు డిపోదగ్గర వుంచినా, స్టేషన్‌లో వుంచినా వాళ్లు అక్కడకు రారు. ఫర్లాంగు దూరములో వుంటారు. అందువల్ల దీన్ని ఆటువుల్ పెట్టడానికి ఆలోచన చేస్తున్నాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మనకు రిప్లయి తెప్పించుకోడానికి అవకాశము లేదు. గాని, నిన్న సాయంత్రం ఆర్. టి. పి. కార్మికులకు సంబంధించిన సమస్య గురించి ఈరోజు శాసన సభలో ప్రస్తావించటానికి అవకాశమిస్తానని స్పీకర్ గారు అన్నారు. దానికి సంబంధించిన మంత్రిగారు వారు. లేవనెత్తవచ్చండి. వారిని నోటు చేసుకొని లెట్ హిం టేక్ అప్రాప్రియేట్ యాక్షన్. ఇందాక ఓంకార్ గారికి అంగీకరించి నట్లే ప్రస్తావించడానికి అనుమతిస్తానని అన్నారు. సంబంధిత సబ్జెక్ట్ వచ్చినపుడు అడుగుతామని మేము గమ్మున వున్నాము. మిత్రుడు ఇందసేనా రెడ్డి గారు ఆ విషయం గురించి చెబుతారు.

చైర్మన్:— వారు చెప్పిన తరువాత, చెబుతారు

re: Disappearance of two Inmates from the Government Social Welfare Girls' Hostel, Proddutur, Cuddapah District.

శ్రీమతి ప్రతిభా భారతి :— అధ్యక్షా, ప్రొద్దటూరు షెడ్యూల్డ్ క్యాస్ట్ బాలికల హాస్టలులో వున్న కుమారి అంకమ్మ, అదే హాస్టలులో వున్న కుమారి శివమ్మ ఇద్దరు కలిసి 23-2-83న అదే వూరిలోని సినిమాకు వెళ్లారు. ఆ తరువాత ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్‌కు వచ్చి, అక్కడ రైలు ఎక్కి కడప వెళ్లారు. కుమారి అంకమ్మ కడపలో దిగి, తన ఆంటి శ్రీమతి నాగేంద్రమ్మ వద్ద వుండిపోయింది. కుమారి టి. శివమ్మ వంటరిగా కోడూరు రైల్వేస్టేషన్ సమీపములోగల బలపల్లిలోగల తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లి, కొద్ది రోజుల తరువాత కడపకు తిరిగి వచ్చింది. మొదట ఎర్రగుంట్లకు వచ్చి, అక్కడ కూలీ చేసుకొంటూ కొన్ని రోజులున్నారు బాలికలు తప్పిపోవడం గురించి 5-3-83న బాలికలలో ఒకరి తల్లి ప్రొద్దటూరు ఒకటవ టవున్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాలికల హాస్టలు మ్యాట్రన్ కూడా పోలీసులకు ఫిర్యాదు యిచ్చింది. ఈ పరిస్థితులలో కుమారి అంకమ్మ తాను ఎర్రగుంట్లలో వున్నట్లు తన తల్లి శ్రీమతి పోలమ్మ గారికి ప్రొద్దటూరుకు ఒక ఉత్తరము వ్రాసింది. శ్రీమతి పోలమ్మ అక్కడకు వెళ్లి బాలికల నిద్దరిని ప్రొద్దటూరుకు తీసుకొనివచ్చి, 15-3-83న పోలీసు స్టేషన్‌లో అప్పగించింది. ఇంతలో కుమారి

శివమ్మ తల్లిదండ్రులు ప్రొద్దుటూరు చేరారు. తగు విచారణ చేసిన తరువాత పోలీసు వారు ఆ బాలికను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థ ప్రధానోపాధ్యాయుణ్ణి అడిగినపుడు, బాలికలు సక్రమంగా తరగతులకు హాజరు కావడం లేదని, చదువులో బాగా వెనకబడి వున్నారని వెల్లడయింది. ఆ బాలికలు చదువు కొనసాగించడంవల్ల ఇష్టము లేదని డిప్యూటి డైరెక్టరు సమక్షంలో వ్యక్తం చేశారు. బాలికల తల్లిదండ్రులు వాండ్లను హాస్టలు నుండి పంపవలెనని కోరారు. తదనుసారంగా 16-3-83న బాలికలను హాస్టలు నుండి డిస్‌చార్జిచేసి, బాలికలను వాళ్ల తల్లిదండ్రులకు అప్పగించారు ఈ విషయం గురించి దర్యాప్తు చేసిన పోలీసు ఎస్. ఐ. ఎటువంటి మోసాన్ని అనుమానించడం లేదని, హాస్టలు నుండి బాలికలు తప్పిపోవడానికి ఎవరు బాధ్యులు కారని పేర్కొన్నారు. పై వివరణబట్టి, 14-3-83న "ఈనాడు" లో వచ్చిన వార్తను బట్టి, ఈ బాలికలలో ఒకరి తల్లి పోలీసుకు ఫిర్యాదు యిచ్చింది. మ్యాట్రిన్ కూడా ఈ విషయంలో ఫిర్యాదు యిచ్చినట్లు తెలుస్తున్నది. సంబంధించిన బాలికల హాస్టలు మ్యాట్రిన్ సకాలములో పోలీసులకు ఫిర్యాదు చేశారా అనే విషయంపై ప్రభుత్వం విచారణ జరిపి, హాస్టలు మ్యాట్రన్ ఈ విషయంలో ఏదయినా తప్పుచేసినట్లయితే, తగిన చర్య ప్రభుత్వము తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

కుమారి టి. వెంకటరత్నం:— ఈ సోషల్ వెల్‌ఫేర్ హాస్టలులో ఇన్‌మేట్సు ఉన్నపుడు వారి అటెండెన్స్ వార్డెన్ తీసుకుంటున్నారో లేదో తెలియదు. ఒకే టౌన్‌లో ఉన్న వారి పిల్లలను హాస్టలులో చేర్చడం తరువాత వెళ్ళి భోజనం చేసి వస్తున్నారు తప్ప హాస్టలులో వారు సరిగా ఉండడంలేదు. ఈ విషయంలో మంత్రిగారు అక్కడ వార్డెనుకు సరైన ఆదేశాలు యిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— తప్పకుండా ఆదేశాలు యిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— పోలీసులకు హాస్టలు వార్డెను ఫిర్యాదు చేసినవ్వారు. ఈ ఫిర్యాదు పేపర్లవారి దృష్టికి, అందరి దృష్టికి వచ్చిన తరువాత మంత్రిగారు చూసారా? లేక అంతకు ముందే వారు చూసారా ? ఆ అమ్మాయి తల్లి వెళ్ళి అడిగినపుడు అక్కడ ఉన్న మ్యాట్రిన్ ఆ తల్లిని ఉద్దేశించి తన కూతురు విషయం ఆమెకే అడిగినపుడు నువ్వు ఎక్కడయినా వేరేచోట వెతుక్కోపో అని రెక్లస్‌గా మాట్లాడటం జరిగింది. ఆవిషయం అక్కడ అసిస్టెంటుసోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరుకు తెలియజేసినపుడు వారు కూడా సరైన రెస్పాన్స్ యివ్వలేదు. అక్కడ పనిచేసే మ్యాట్రిన్ కనీసం యీ విషయంమీద సానుభూతి చూపలేదు. ఆ అమ్మాయి పట్ల కఠినంగా ప్రవర్తించారు. అదే రకంగా ఆ అమ్మాయి లెటరు వ్రాస్తే కూడా ఏవిూ సమాధానం లేదు. యాక్షన్ తీసుకోలేదు, ఆ లెటరులో ఆమె మధ్యాహ్నం వండిన వప్పు కూర మొదలైనవి మిగిలినవి రాత్రిపూట పిల్లలకు పెడుతున్నారని యింకా హాస్టలులో జరుగుతున్న అక్రమాలు గురించి ఆ అమ్మాయి తల్లికి వ్రాయడం జరిగింది. ఇపుడు మంత్రిగారికి కూడా ఉత్తరం వ్రాసినట్లు తెలిసింది. దీనిమీద మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటున్నారు. ఆ మ్యాట్రిన్ ఆక్కడ హాస్టలులో ఉండకుండా వెల క్రితం డిజప్పియర్ కావడం జరిగింది. ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? వస్తే మంత్రిగారు ఏమి యాక్షన్ తీసుకున్నారు ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :– ఆ హాస్టల్‌లో వస్తుయి చేస్తున్న భోజనం విషయంలో నాకు ఇన్‌ఫర్‌మేషన్ ఏమీ లేదు. ఇక ఆ బాలికల విషయం మాట్రిన్‌కు వారి తల్లి ఫిర్యాదు చేసారాలేదా అన్న విషయంలో సక్రమమైన విచారణ జరిగిన తరువాత దానిమీద సరైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :– అక్కడ హాస్టల్‌లో ఉండే పరిస్థితి బాగా లేక పోవడం చిన్న పిల్లలకు తిండి సరిగా లేక వారు కూలీ చేసుకోవడానికి వెళ్లిపోవడం జరిగింది. అక్కడ పిల్లల విషయంలో ట్రీట్‌మెంటు సరిగా ఉంటే కూలీ చేసుకోవడానికి వారు ఎందుకు వెడతారు ? అందువల్ల హాస్టల్‌లో వుడ్ కండిషన్స్ పైన పిల్లల లివింగ్ కండిషన్స్ పైన మంత్రిగారు ఒక ఉన్నతాధికారిచేత ఎంక్వయిరీ చేయించి అక్కడ సెట్‌రైట్ చేయడానికి తగు చర్య తీసుకుంటారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :– తప్పకుండా తగు చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అక్కడ హాస్టల్‌లో విద్యార్థులకు సరైన ట్రీట్‌మెంటు జరగడంలేదు. విద్యార్థులు మాట్రిన్ చెప్పిన పనులు చేయకపోతే వారిమీద దొంగ కేసులు బనాయించి పోలీసు రిపోర్టు యిస్తున్నారు. ఆ విషయం ఆ అమ్మాయి తల్లికి వ్రాసిన లెటరులో కూడా ఉంది.

చైర్‌మెన్ :– అన్ని విషయాలు మినిస్టరుగారు ఎంక్వయిరీ చేసి చెబుతానని అన్నారు కదా ?

శ్రీ ఎం. రత్నబోను (గన్నవరం) :– గతంలో యిదే హాస్టల్‌లో శివమ్మ అనే బాలిక చెప్పకుండా వెళ్లిపోయింది. అపుడు కూడా మాట్రిన్ ఏమీ చర్య తీసుకోలేదు. అక్కడ మాట్రిన్‌కు పిల్లల విషయంలో శ్రద్ధలేదు, ఆ విషయంలో కూడా మంత్రి గారు సమాధానం చెప్పాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :– సపరేట్ క్వశ్చన్ వేస్తే సమాధానం యిస్తాను.

re: Scarcity of Drinking Water in Nalgonda District.

శ్రీ వై రామకృష్ణుడు :– వల్లగొండ పట్టణానికి నీరు సరఫరా చేసే నిమిత్తం సమగ్ర నీటిసరఫరా పథకాన్ని 1981 డిసెంబరు 23 తేదిన మునిసిపల్ పరిపాలన శాఖ ఎం. ఎస్. నెం. 1362 లో మంజూరు చేసారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వను నీటిసరాఫరా కొరకు ఉపయోగిస్తారు. ముప్పవరం గ్రామం నుంచి నీటిని సరఫరా చేస్తారు. దీనికి అయ్యే అంచవా వ్యయం 287.6 లక్షలు రూపాయలు అయితే పంచాయతీ శాఖవారు తమ వాటా క్రింద 50.36 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం వాటా 45.7 లక్షలు సమానీకరణ గ్రాంటు క్రింద 35.63 లక్షలు యివ్వడం జరుగుతుంది. భారత జీవిత భీమా సంస్థలో రుణము 80 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటు 80 లక్షలు రూపాయలు మొత్తం 287.6 లక్షలు యీ పథకానికి ఖర్చు పెట్టడం జరుగుతుంది. 1982 మార్చి ఆఖరుకు యీ ప్రాజక్టు నిర్మాణం కొరకు రూ. 25 లక్షలు మొత్తాన్ని విడుదల చేయడం అయింది. గోడకుట్ట–లతాబ్‌సాద్ గుట్టలకు గ్రౌండ్ లెవల్ రిజర్వాయరు పని చేపట్టారు, గోడకుట్ట జంక్షన్

సాయింటునుంచి లతాబ్‌సాబ్ గుట్ట కపరాలగుట్టలకు గ్రావిల్ లైనింగు పని సాగుతోంది దీనికి కొండర్లు పిలుస్తున్నారు. భారత జీవిత భీమా సంస్థకు సమర్పించే నిమిత్తము 50 లక్షల రూపాయల ఋణం దరఖాస్తులు ప్రాసెస్‌లో ఉన్నాయి. ఈ పని కొరకు నల్లగొండ మునిసిపాలిటికి ఋణంగా రు. 4 లక్షలు మంజూరు చేయాలని సంకల్పం ఉంది. 1983-84 లో యీ పనికి దాదాపు రు. 50 లక్షల విడుదల చేయాలని ప్రతిపాదన అయింది. 1982-83 లో నల్లగొండ మునిసిపాలిటికి ఋణంగా రు. 4 లక్షలు మంజూరుచేయాలని సంకల్పం. ఇపుడు ఉన్న వనరులనుంచి ప్రస్తుతం 4 లక్షల గాలన్ల నీరు సరఫరా అవుతున్నది. చేతిపంపులు 4 1/2 అంగుళాల వ్యాసం కలవి 107 బోర్ బావులు, విద్యుత్ పంపులు అమర్చిన 6 అంగుళాల వ్యాసం గలవి 17 బోర్ బావులు ఇపుడు ఉపకరిస్తున్నాయి. వీటి నుండి 2.5 లక్షల నీరు వాడుకుంటున్నారు. నీటిసరఫరా లేని ప్రాంతాలకు కూడా ట్యాంకుల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నది. ఈ విధంగా యీ వేసవిలో రోజుకు 4.50 లక్షలు గాలన్ల పరిమాణం నీరు సరఫరా అవుతుంది.

శ్రీ బి. మోహన్‌రెడ్డి (నల్గొండ) :— మంత్రిగారు నల్లగొండ నీటిసరఫరా స్కీము గురించి చెప్పారు. ఆ పని ఎపుడు కంప్లీట్ చేస్తారు. ఈ స్కీము కొరకు రెండు సంవత్సరాలనుంచి 20 లక్షలు రూపాయలు కేటాయించారు. మధ్యలో మూడు మంత్రి వర్గాలు మారినా దాని కొరకు డబ్బు కేటాయింపు ఏమీ జరగలేదు. ఎల్. ఐ. సి. లోన్ను కొరకు గవర్నమెంటు ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో యీ స్కీము 30 సంవత్సరాలకు కూడా కంప్లీటు కాదు. ఒక వైపు మా నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ వ్యాధితో ప్రజలు బాధపడుతున్నారు. అందువల్ల గవర్నమెంటు నల్లగొండ పట్టణానికి యీ నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేయకూడదు.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

ముఖ్యంగా ఎల్. ఐ సి. లోను కాకుండా యీ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటు మంచి ఎంత డబ్బు కేటాయించబోతున్నారు? దీనికొరకు కనీసం 1 1/2 కోట్ల రూపాయలైన యీ బడ్జెటులో కేటాయించాలి. తరువాత డ్రాపుట్ రిలీఫ్ వర్క్స్ లో 2 లక్షలు కేటాయించడం జరిగింది. అందులోనుంచి 107 బోర్‌వెల్స్ వేసామంటున్నారు. ఇంకా 17 మైనర్ ఇరిగేషన్ స్కీములను తీసుకున్నట్లు మంత్రిగారు అన్నారు. ఇపుడు నల్లగొండలో వాటర్ పరిస్థితి ఏమిటంటే బిందెడు నీరు దొరకడం కూడా చాలా కష్టముగా ఉంది. అందువల్ల ప్రభుత్వం యీ విషయంలో నిర్లక్ష్యం చేస్తే బాగుండదు, వాగార్కువేగర్ ఎడమకాల్వ ద్వారా నల్లగొండకు నీరు తెచ్చేందుకు ఎల్. ఐ. సి. లోను దొరుకుతుంది, ప్రభుత్వం డబ్బు కేటాయింపుద్వారానో ఆ పథకాన్ని పూర్తిచేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ స్కీము సత్వరమే పూర్తిచేస్తాము. డ్రాపుట్ రిలీఫ్ క్రింద 2 లక్షలు నల్లగొండ జిల్లాకు గ్రాంటు చేసాము. అందులోనుండి నల్లగొండలో 14 బోర్ వెల్స్ కొట్టడం జరుగుతుంది.

re: Murder of Sri Balaiah, Sarpanch of Lingareddypet Village, Yellandu Taluk, Nizamabad District by Circle Inspector of Police, Yella Reddy.

re: Murder of Sri Balaiah, Sarpanch of Lingareddypet Village, Yellandu Taluk, Nizamabad District by Circle Inspector of Police, Yella Reddy.

శ్రీ డా. వై. ఎన్. రాజశేఖరరెడ్డి:— నిజామాబాదు జిల్లా లింగారెడ్డి పేటలో బాలయ్య అనే సర్పంచ్‌ను 11–3–1983 రాత్రి 11–12 మధ్య యల్లారెడ్డి స్టేషన్‌కు చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టరు వెళ్లి తప్పతాగిన పరిస్థితిలో అతని యింటి ముందు దాడి చేసి యూనిఫారంలో లేకుండా కాల్చి చంపడం జరిగింది. అతడు అంతకుముందు ఒక కేసులో ఇన్‌వాల్వు అయి యాంటిసిపేటరీ బైల్ కూడా ఆ సర్పంచ్‌కు ఉన్న పరిస్థితిలో ఆ సంఘటన జరిగింది. తరువాత ఆ బైల్ ఉన్న సంగతి ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు తెలియదని ఆయన అనడం జరిగింది. కాని రాత్రి 12 గంటల వేళకు నానా భీభత్సము చేసి ఆ సర్పంచ్‌ని కాల్చి చంపడం జరిగింది. పోలీసులు చేసిన ఈ కార్యక్రమం అంతా తప్పతాగి పడి ఉన్న సమయంలో సర్పంచ్‌ని ప్రాణాలు తీయడం జరిగింది. అక్కడ ప్రజలు అందరూ కూడా ఈ సంఘటనమీద భయభ్రాంతులు అయినారు. ఇది చాలా అన్యాయంగా ఉంది. అందువల్ల ఈ కేసులో దర్యాప్తు ఆర్. డి. ఓ. గారిని నియమించడం జరిగింది. దానివల్ల నిజాలు బయటపడవు. గవర్నమెంటు ఒక జుడిషియరీ ఎంక్వయిరీ ద్వారా దీనిని విచారణ జరిపించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ ఎన్. టి. రామారావు:— శ్రీ బి. బాలయ్య లింగారెడ్డి గ్రామ సర్పంచ్ ఆ గ్రామంలో ఉన్న హజరా బీ అనే ముస్లిం సోదరిమీద అత్యాచారం చేయబోయాడు. ఆనాడు ఆమె కేక వేయడంతో అతను తప్పించుకొనిపోయాడు. అప్పటినుంచి కూడా పోలీసులు ఆ అల్పసంఖ్యాకవర్గానికి చెందిన ముస్లిం సోదరిమీద అత్యాచారానికి పాలుపడ్డ వానిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అప్పటినుంచి ఆ గ్రామం నుంచి ఆయన పరారీ అయ్యాడు. తరువాత 2–3–1983 నుంచి 11–3–1983 తేదీ వరకూ ఆయన పరారీలో ఉన్నాడు. పోలీసులు ఎప్పటికపుడు అతడు యింటికి ఎపుడు వస్తాడో అని ఆచోకి కోసము ఎదురు చూస్తున్నపుడు ఆ రాత్రి ఆ సర్పంచ్ యింటికి వచ్చినట్లు తెలిసి స్కూటర్ మీద ఆ సర్కిలు ఇన్‌స్పెక్టర్ పోలీసులను మాత్రమే వెంటబెట్టుకొని ఆయుధాలు లేకుండా రావడం జరిగింది. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆ సర్పంచ్ తలుపు తట్టినపుడు సర్కిల్ ఇన్‌స్పెక్టరును లోపలకు పిలవడం జరిగింది. ఆ సర్కిలు ఇన్‌స్పెక్టరు లోపలకు వెళ్లిన తరువాత ఆ యింటికి లోపల గడియవేసి తాళం వేయడం జరిగింది. తరువాత బయట ఉన్న పోలీసులు ఆ వార్త తెలుసుకొని ఆ యింటివద్దకు రావడం ఆ గ్రామస్థులు అందరూ కూడా వారికి ఎదురుగా నిలబడడం జరిగిన తరువాత కొంత గోడవ జరిగిన తరువాత యథేచ్ఛగా ఆయుధాలు ప్రయోగం చేస్తారని పోలీసులు భయపడడం వలన శ్రీ బాలయ్య మరణించడం జరిగిందని [illegible]

కామారెడ్డి పోలీసు డివ్యూటీ కమిషనర్ శవపంచనామా జరపడానికి బాన్సవాడి ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి శవపరీక్షకు బాలయ్య శవాన్ని పంపాడు. ఆ శవపరీక్ష నివేదిక యింకా అందవలసి ఉంది. శవ పరీక్ష తరువాత శవాన్ని అతని బంధువులకు 13–3–1983 తేదీన అందజేయగా ఆ శవాన్ని లింగారెడ్డిలో ఖననం చేసారు అంత్యక్రియలు జరిగే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు. జరగకుండా ఉండేందుకు గాను శాంతిభద్రతలు పరిస్థితి అదుపులో ఉంచడానికి ఎల్లారెడ్డి తహశీల్దార్: లింగారెడ్డిపేట గ్రామం ఎల్లారెడ్డి పట్టణానికి దగ్గిరలో ఉన్నందున ఎల్లారెడ్డి పట్టణంలో 12–3–1983 నుంచి 22–3–1983 వరకూ 144 సెక్షను అమలులో ఉండడానికి ప్రకటించారు. హైదరాబాదులో ఉన్న పోలీసు డివ్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, విజామాబాదు అదనపు పోలీసు సూపరింటెండెంటు ఆ గ్రామాన్ని సందర్శించారు. ఇపుడు పరిస్థితి అదుపులోనే ఉంది. ప్రశాంతంగానే ఉంది. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేటు – కామారెడ్డి ఆర్. డి. ఓ. సబ్ జుడీషియల్ మేజిస్ట్రేటును ఈ సంఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరపడానికి 15–3–1983 తేదీన ఉత్తరువు చేసారు. ఆ నివేదిక అందవలసి ఉంది.

డా. వై. ఎన్. రాజశేఖరరెడ్డి:— అక్కడ సర్‌పంచ్ అంతకుముందు 10 రోజులనుంచి పరారీలో ఉన్నాడు. ఆ సమయంలో యింటికివచ్చిన మనిషిని పట్టుకోవడానికి ఆత్రుతతో మఫ్టీలో ఉన్న ఉద్యోగి డ్రెస్ లేకుండా డ్యూటీ పద్ధతిగా చేయాలనే ఆత్రుతతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆ సర్‌పంచ్ యింటికి వెళ్లాడని చీఫ్ మినిస్టరుగారు అన్నారు. కాని సర్‌పంచ్ ఇంటికి పోయినపుడు సర్‌పంచ్ తమ్ముడు ముందుపోయి తలుపు తీయడం – తరువాత సర్‌పంచ్ వచ్చి తనకు యాంటిపిపేటరి బైల్ ఉందని చెప్పడం జరిగినా ఎందుకు ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరు వెనుకకు రాలేదు. అతనితో ఎందుకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తగువుపడ్డాడు. దానివల్ల లా అండ్ ఆర్డరు ప్రాబ్లమ్ తీసుకువచ్చే దానికి ఆ సర్కిలు ఇన్‌స్పెక్టరే కారకుడు కాని గ్రామస్థులు కాదు. ఆ ఊరిలో చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు సర్‌పంచ్ తరపున మాట్లాడారు కాని వేరే విధంగా చేయలేదు. అందువల్ల యిది పూర్తిగా సర్కిలు ఇన్‌స్పెక్టరు అధికారి దుర్వినియోగం మాత్రమే కాని వేరే కాదు. ఆర్. డి. ఓ. ఎంక్వయిరీ వల్ల జరిగేట్లు కాదు. ఒక జుడీషియరీ ఎంక్వయిరీ వేసే దానికి చీఫ్ మినిస్టరుగారు ఒప్పుకుంటారా? చీఫ్ మినిస్టరు గారు చదివిన రిపోర్టు ప్రకారం ప్రయిమా ఫేసీ కెసు ఎస్టాబ్లిష్ అయివట్లు కనపడుతోంది కాబట్టి జుడిషియరీ ఎంక్వయిరీ ఆర్డరు చేస్తారా?

శ్రీ ఎమ్. టి. రామారావు:— ఇపుడు మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరుగుతోంది. ఆ ఎంక్వయిరీలో నిర్ణయాలు తెలిసిన తరువాత వాటిమీద పరిశీలన జరుగుతుందని వినయంగా మనవిచేస్తాను.

BUSINESS OF THE HOUSE.

Sri S. Jaipal Reddy:—We have a lot of unfinished business apart from the discussion on the question of reduction of retirement age. However much we may rush through we won't be able to finish it and

still have our lunch on time. Therefore we suggest we may meet at 5 o'clock. Such of those who are interested could go for lunch and come back.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— లీడర్ ఆఫ్ ది హవుస్ యిపుడు హవుస్‌లో ఉన్నారు. వారికి కూడా నేను చెప్పేది ఏమంటే సాయంత్రం కూర్చుందాము. ఏమైనా యిబ్బంది ఉంటే రేపు ఉదయం అయినా కూర్చోండి.

మిష్టర్ స్పీకర్: — రేపు ఉదయం ప్రశ్న లేదు. సాయంత్రం కూర్చుని కూర్చుంటాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— రేపు ఉదయం ప్రశ్నలు వద్దు. ఇప్పుడు రూ.లు 329 క్రింద యిస్యూలు, కాల్ ఎటెంషన్‌లు, రిపైర్‌మెంటు ఆఫ్ సివిల్ సర్వెంట్సు యిస్యూలు ఉన్నాయి. రిపైర్‌మెంటు యిస్యూ చాలా సీరియస్ అయినది. ఇపుడు సభ్యులు చాలామంది సభలో లేరు.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్‌రెడ్డి:— ఇపుడు ఎక్కువ బిజినెస్ లేదు. సాయంత్రం మరల మీటింగు అంటే మంత్రులకు యిబ్బంది అవుతుంది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:— సాయంత్రం మీటింగు ఉంటే మంత్రులు ఉండాలి కదా? వారికి వేరే పనులు ఏమి ఉంటాయి?

శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— మధ్యాహ్నమే ఎడ్జర్న్ కావాలని బిజినెస్ 2-00 P m ఎడ్వైజరీ కమిటీలో తీర్మానం చేసారు.

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి:— అట్లా అయితే రూలు 329 ఎజెండా పూర్తిగా అయిన తరువాత తీర్మానం తీసుకోవాలి.

శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— రూలు 74 క్రింద స్టేటుమెంటు చేస్తాం. క్లారిఫికేషన్లు అడుగకుండా ఉంటే బాగుంటుంది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి:— కొన్నిలు ఎబాలిషను తీర్మానం డౌట్ ఆఫ్ ఆర్డర్ తీసుకోకుండా ఉంటే బాగుండేది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— పోనీ రేపు ప్రొద్దుట కూర్చుని పూర్తి చేద్దాం. అన్నీ తెలిసిన శ్రీనివాసులు రెడ్డి గారు ఇట్లా అంటే ఎట్లా?

శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— రేపు కూర్చోడం లేదు కాని సాయంత్రం ఐదు గంటలకు సమావేశమై బిజినెస్ పూర్తి చేద్దాం.

మిష్టర్ స్పీకర్:— సభను సాయంత్రం ఐదు గంటలకు వాయిదా వేస్తున్నాము.

The House then adjourned to meet again at 5-00 P. M. evening.

Matters Under Rule 329:
re: Attack on Harijans in Mijerla Village of Wanaparthy Taluk, Mahaboobnagar District.

అసెంబ్లీ తిరిగి సాయంకాలము గం. 5.00 లకు సమావేశమైనది.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

ANNOUNCEMENT.

re: Correction with regard to voting on the Statutory Resolution—Abolition of Legislative Council.

మిస్టర్ స్పీకర్:— ఉదయము తీర్మానానికి సంబంధించి ఓటింగ్‌కై ప్రకటన చేసినపుడు సభలో పాల్గొని ఓటింగ్ చేసిన 211 మందిలో 2/3 వంతు 142 అని చదివాను కాని అది 141 గా పరిగణించాలి.

MESSAGES FROM THE COUNCIL.

Mr. Speaker:—I am to announce to the House that I received the following messages from the Chairman, Legislative Council:—

1. "In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Bill, 1983 (L.A. Bill No. 2 of 1983) as passed and agreed to by the Legislative Council on the 22nd March 1983 without any amendment and signed by me."

2. "In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 1983 (L.A. Bill No. 3 of 1983) as passed and agreed to by the Legislative Council on the 23rd March 1983 without any amendment and signed by me."

3. "In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 1983 (L.A. Bill No. 4 of 1983) as passed and agreed to by the Legislative Council on the 23rd March 1983 without any amendment and signed by me."

4. "In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of Srikrishnadevaraya University (Amendment) Bill, 1983 (L.A. Bill No. 9 of 1983) as passed and agreed to by the Legislative Council on the 23rd March 1983 without any amendment and signed by me."

MATTERS UNDER RULE 329.

re: Attack on Harijans in Mijerla village of Wanaparthy taluk, Mahaboobnagar District.

శ్రీ ఎన్. టి. రామారావు:-- అధ్యక్షా, 20-12-82 తేదీన మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి తాలూకా మీజెర్ల గ్రామములో సర్వే నెంబరు 411 గైరాములోని 34 ఎకరాల 20 సెంట్ల విస్తీర్ణం భూమిని హరిజనులకు, వెనుకపడిన కులాలవారికి యివ్వడం జరిగింది. ఈ విధంగా యిచ్చిన భూమిలో 7 ఎకరాల 70 సెంట్లు సర్వశ్రీ రాములు సన్ ఆఫ్ వీరన్న, నరసింహులు సన్ ఆఫ్ గోవన్న, సంజన్న సన్ ఆఫ్ అంగన్న, తెలగ రాములుకు యివ్వడం జరిగింది. వారు వెనుకపడిన కులాలకు చెందినవారు. మిగతా విస్తీర్ణము భూమి హరిజనులకు యివ్వడం జరిగింది. అసైన్‌మెంటు చేసిన వారికి ఈ భూమిని విభజించిన తరువాత స్వాధీనము కూడా చేశారు. వీరన్న, ఇంకా తదితరులు వనపర్తి తహశీల్దారును కలిసి తమకిచ్చిన పొలము స్వాధీనానుభవానికి హరిజనులు అడ్డు తగులుతున్నందున ఆదుకోవలసినదని ఆయనకు ఒక విజ్ఞప్తి చేశారు. 6.3.83 తేదీన రెవిన్యూ ఇన్‌స్పెక్టరు ఆ గ్రామాన్ని సందర్శించి ఆరోపణలను విచారణ జరిపారు. దరఖాస్తుదారుల స్వాధీనానుభవము మీద జోక్యము చేసుకోమని హరిజనుల నుంచి పంచనామా తీసుకొన్నారు. టి. అంజయ్య, రామచంద్రా రెడ్డి హరిజన దేవన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టరు చేసిన పంచనామా మీద సంతకాలు చేశారు. ఆగ్రామములో రాష్ట్ర కూలీ సంఘము, యువజన సంఘము వున్నాయి. ఒక దానికి ఆర్. నారాయణ రెడ్డి నాయకత్వం వహించారు. ఇంకొక దానికి టి. అంజయ్య నాయకులు. హరిజనులు అందరు కూలీ సంఘము సభ్యులు ఇతర కులం యువజనులు యువజన సంఘాన్ని బలపరుస్తూ ఉన్నారు. సర్వే నెం. 411 లో భూమిని వెనుకపడిన కులాలవారికి కేటాయించడం హరిజనులకు తీవ్ర అసంతృప్తి కల్గించినది. అందువల్ల గ్రామములో తీవ్రమైన పరిస్థితి ఏర్పడింది. 7.3.83 ఉదయం ఇరువర్గాల సభ్యులు ఒక అంగడి ముందు చేరి సమయము మాట మాట పెరిగి అది సంఘర్షణకు దారి తీసినది. ఆ సంఘర్షణలో కర్రలు, తాళ్లు ఉపయోగించారు. 8 మంది హరిజనులు, 12 మంది యితరులకు స్వల్పగాయాలు తగిలినవి. ఇరువర్గాల నుంచి ఫిర్యాదులు వచ్చిన తరువాత 17/83, 18/83 నేరాలుగా భారత శిక్షాస్మృతి 324, 334 సెక్షన్ల క్రింద కొత్తకోట పోలీసు స్టేషనులో కేసులను నమోదు చేశారు. దర్యాప్తు కొనసాగుతున్నది. గాయపడిన వారందరినీ వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్‌కి పంపించారు. గ్రామములో పివిల్ పోలీస్ కాన్‌స్టేబుల్, మరియు సాయుధ రిజర్వ్ పోలీసును వుంచారు. మొదటి అర్ధభాగము రిజర్వ్ దళాన్ని 12.3.83 నుంచి 15.3.83 వరకు ఏర్పాటు చేశారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆ గ్రామాన్ని సందర్శించారు. కొత్తకోట పోలీసు 20 మంది హరిజనుల మీద 23 మంది యితరుల మీద క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 107 సెక్షన్ క్రింద 22/83 నేరములో చర్య ప్రారంభించడం జరిగింది. గ్రామములో పరిస్థితి ప్రశాంతముగా వుంది.

re: Police Firing in Rayadurg, Anantapur District on 12th March 1983.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:- అనంతపురం జిల్లా రాయదుర్గము ప్రాంతము

ఈ సిద్దప్ప అనే వ్యక్తి యాంటీ సోషల్ ఎలిమెంటుగా తిరుగుతూ అక్కడున్న స్త్రీలపైన, ఇతర ప్రజానీకముపైన దవుర్జన్యాలు చేస్తూంటే స్థానికులు అతనిని పట్టుకొని పోలీసు స్టేషనులో అప్పగించడం జరిగింది. తరువాత అతనిని వదలి పెట్టారని, మరల స్వేచ్ఛగా తిరుగుతున్నారని, గొడవలలో పాల్గొంటు ఉన్నారని తెలిసిన ప్రజలు పోలీసు స్టేషనుకు వెళ్లి అతనిని ఎందుకు వదిలి పెట్టారు. మంచి వాడు కాదు కదా, అతనిపైన ఏమి చర్య తీసుకొన్నారు అని అడిగితే అతను హాస్పిటల్‌లో వున్నాడు అని పోలీసులు చెప్పడం జరిగింది. హాస్పిటల్‌లో విచారించారు. అక్కడ లేడని తెలిసి పెద్ద ఎత్తున ఆ గుంపు పోలీసు స్టేషనుకు వచ్చి ఆ వ్యక్తి ఏమి అయ్యాడవి అడిగితే అక్కడున్న పోలీసు కానిస్టేబుల్ వారిని తిట్టడం జరిగింది. మాట మాట పెరిగి రాళ్లు వేసుకొనడం జరిగిందని తెలుస్తున్నది. ఆ సందర్భములో జరిగిన ఫైరింగ్‌లో చలపతి అనే యువకుడు చనిపోయాడని చెబుతున్నారు. సిద్దప్ప అనే వానిని ప్రజలు పోలీసులకు పట్టి యిస్తే ఎందుకు వదలి పెట్టారు అని, హాస్పిటల్‌లో ఉన్నారని ఎందుకు చెప్పారని అడిగితే సమాధానము చెప్పకుండా వారి పైన కాల్పులు జరుపవలసిన అవసరం వుందా? సంఘ వ్యతిరేక శక్తులను, దవుర్జన్య వాదులను, ఇలాంటి తప్పుడు పనులు చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేసి కేసులు పెట్టవలసివది పోయి ప్రజలు తీసుకువచ్చి అప్పగిస్తే కూడా వది లెసి ప్రజలపైన కాల్పులు జరపడం న్యాయము కాదు. తెలుగుదేశం వారు నాయకత్వం వహించారని ఎన్. పి. ప్రకటన చేశారు. తాము పట్టుకొని అప్పగించిన వ్యక్తిని ఎందుకు పోలీసులు విడిచిపెట్టారని అక్కడి ప్రజలు అడిగారు. ప్రెస్ కాన్ఫరెన్సులో దీనికి తెలుగుదేశం వారు నాయకత్వం వహించారని ఎన్. పి. చెప్పడము విచిత్రముగా వుంది. తరువాత ఈ సంఘటన జరిగిన దరిమిలా పోలీసులు ఎచ్చులవిడిగా చుట్టు ప్రక్కల ప్రాంతా లకు వెళ్లి యిండ్లల్లో వున్న దొరికిన మగవారిని స్త్రీలను యిష్టము వచ్చినట్లు కొట్టారు వారు యిపుడు పెద్ద మహజరును సమర్పించుకున్నారు. ముఖ్యమంత్రిగారికి బహుశ: పంపించి వుంటారు. ఏ పరిస్థితులలో అతనిని స్టేషను నుండి వదలిపెట్టవలసి వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఆ జిల్లాకు సంబంధించని అధికారిని పంపించి మొత్తం విచారణ జరిపిస్తారా? కాల్పులు జరుపవలసిన పరిస్థితులు ఎందుకు వచ్చాయి ముఖ్యమంత్రిగారు చెబుతారా? తప్పు చేసినవారిని పట్టిస్తే అరెస్టు చేయకుండా వదిలిపెట్టి ఈ గందరగోళానకు కారణం అయినవారి మీద ఏ చర్య తీసుకుంటున్నారో ముఖ్యమంత్రి గారు తెలియజేస్తారా?

శ్రీ ఎస్. టి. రామారావు :—అధ్యక్షా, అతను ఒక పెద్ద రౌడీ—అప్పగించినతను వాళ్ళు కూడా ముగ్గురు దెబ్బలు తిని వచ్చారు. వారందరిని ఆసుపత్రికిపంపించారు డ్రెసింగ్ చేయడానికి. మరువాడు పుదయం హఠాత్తుగా అతను పారిపోయాడనే [illegible] వాస్తవం,' తరువాత వారు దాడి చేశారు, వీరి గొడవలు, మొత్తం మీద ఒక అలజడి బయలుదేరింది. దానిలో రాళ్లు రువ్వడం, [illegible] చెప్పడం జరిగింది. చివరకు తెలుసుకుంటే అతని వినేరస్తుడిగా

ఆసుపత్రికి పంపిస్తే, ఆసుపత్రిలో వున్నాడని, యిది అవాంచనీయంగా జరిగినటువంటి సంఘటనగా ఈ రిపోర్టు ప్రకారము తెలుస్తున్నది. దీని విషయములో దర్యాప్తు జరుగుతున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఎవరు దర్యాప్తు చేస్తున్నారు? పోలీసు డిపార్టుమెంట్ మీద ఆరోపణలు వచ్చినపుడు అక్కడ వున్నవారే విచారణ చేయడం న్యాయమా? చలపతి అనే అతను కాల్పులలో చనిపోయిన మాట వాస్తవమా? ఈ సంఘటనలో లాటీ చార్జీలో దరిమిలా పోలీసులు కొట్టడంలో కొంత మంది దెబ్బలు తిన్నట్లుగా ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చింది. వారుఆరో జాఆసువత్రిలో వున్నట్లు రికార్డు మూలకంగా వుందా? ఆ యిన్వర్మేషను ముఖ్యమంత్రిగారు తెప్పించుకున్నారా? డిపార్టుమెంటు వారు, వారు చేసిన తప్పును వారు ఒప్పుకొని ఎప్పుడు రిపోర్టు పంపించరు. ఈ దృష్ట్యా బయట నుండి ఎవరినైన యింటిలిజెన్సు అధికారిని పంపించి విచారిస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— దీనిమీద యిదివరకు రిపోర్టు వచ్చింది. రాత్రము లో ఎప్పటికప్పుడు ఏమి జరుగుతుందో యింటలిజెన్సుద్వారా తెలుస్తుంది. డీటేల్సు లేకపోయినా తరువాత రిపోర్టు పంపించడం జరుగుతుంది. నా ముందున్న రిపోర్టు ద్వారా గౌరవ సభ్యులకు ఈ వివరాలు తెలియజేస్తున్నాను.

మధ్యాహ్నం గం. 2-45 లకు టెలిఫోను ద్వారా సమాచారం అందిన మీదట పోలీసు ఎస్. పి. అదనపు పోలీసు బలాలను తీసుకొని రాయదుర్గం చేరుకున్నారు. కొంత దూరంలో చేరి రాళ్లు రువ్వుతున్న ప్రజలను తరిమి వేయడం జరిగింది. మళ్లీ ప్రజలు గుమిగూడకుండా చూడడానికి గంభా సాగినీయకుండా విరోధించడానికి అవసరమైన పోలీసు బలగాన్ని ముఖ్య కేంద్రములో చుంచలం జరిగింది. పోలీసువారి మీద, పోలీసు వాహనముల మీద దాడి జరిపినందుకుగాను భారత శిక్షాస్మృతి 149 వ సెక్షనుతోపాటు 147, 188, 307, 332, 452, 436, 421 సెక్షన్ల క్రింద నెంబరు 27/83 నేరంగా కేసు నమోదు చేశారు. మొత్తం 38 మంది నిందితులను గుర్తించడం జరిగింది. ఇంతవరకు 20 మందిని అరెస్టు చేశారు. షిద్దప్పను జుడీషియల్ కస్టడీలోకి పంపించగా 28—3—83 వరకు రిమాండు యిచ్చారు. చనిపోయిన శ్రీ చలపతి తల్లిదండ్రులకు ప్రభుత్వం 5 వేల రూపాయలు ఎక్స్‌గేషియా మంజూరు చేసింది. అవంతపురం కలక్టరు జిల్లా మేజిస్ట్రేటు ఈ సంఘటన మీద మేజిస్టీరియల్ ఎంక్వయిరీ జరుపవలసిందిగా ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజినల్ మేజిస్ట్రేటును 11 3-83 నాడు ఆదేశించారు. ఆయన వివేదిక అందవలసి వుంది.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :—వారు బాగావే చెప్పారు. ఆసుపత్రిలో లేడని ప్రజలందరు వెళ్లి చూచి వచ్చిన తరువాత పోలీసు స్టేషనుకు వెళ్లారు. ఇప్పుడేమో ముఖ్యమంత్రి గారు వారి యిన్వర్మేషను ప్రకారం ఆసుపత్రిలో వున్నాడని చెబుతున్నారు. ఈ సంఘటనపై మేజిస్ట్రియల్ ఎంక్వయిరి పైరింగు విషయంలో జరుగుతున్నది, బాగనే వుంది. కాని యితను ఆసుపత్రిలో లేకపోవడం వల్ల ప్రజలు రెచ్చిపోయిగదా పోలీసు స్టేషనుకు వెళ్లవలసివచ్చింది. అది ముఖ్యమంత్రిగారు [illegible]

రించారుకదా. ఆనుపత్రితో లేకుండా అతను ఆ కైములో ఎక్కడ వున్నాడు? ఇప్పుడు ఆనుపత్రితో వున్నట్లు రికార్డు ఎట్లా వచ్చింది? 38 మంది ప్రజలపైన కేసులు పెట్టి పీడించడం భావ్యమా? ఈ సంఘటన బ్యాక్‌గ్రౌండు ఆర్థం చేసుకోవాలి. ఒక సంఘ వ్యతిరేక శక్తిని పట్టిస్తే వదిలివేశారనే బాధతో పోయారు గాని పోలీసు స్టేషనును తగలబెట్టాలనే ఉద్దేశ్యములో జనం వెళ్లలేదు అని వారి సమాచారం ప్రకారం వా సమాచారం ప్రకారం తెలుస్తున్నది. ఆ దృక్పథముతో చూడాలి. ముఖ్యమంత్రి గారు ఆ విధంగా ఆలోచించి వారిపైన పెట్టిన కేసులను ఉపసంహరించుకుని ఆ కైములో అతను ఆనుపత్రితో లేడనే అభియోగం వుంది. అది మాకు వచ్చిన యిన్ఫర్మేషను, అందుకని సూపీరియర్ ఆఫీసరును పంపించి రికార్డును దర్యాప్తు చేయించుమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు—అధ్యక్షా, అతను రౌడీ. దుర్మార్గుడు అని డిపార్టుమెంటు రిపోర్టు ప్రకారం వచ్చింది. ఆ వివరాలు తెలిపారు. వారేమో ఆనుపత్రితో మందు వేయించుకోవడానికి కట్లు కట్టించుకోడానికి వెళ్లాలని పోలీసు రిపోర్టు వల్ల తెలుస్తున్నది. ఈ వివరాలు తప్పకుండా తెలుసుకుంటాను. ఇది అవాంచనీయమైనటువంటిది. ఈ విధంగా ప్రజలు పోలీసు స్టేషన్ మీదకు వెళ్ల కూడదు. పోలీసువారు కూడ ఒక రౌడీని పట్టిస్తే ఆ ప్రమత్తత వల్లగాని మరోవిధంగా గ ని అతనిని వదలకూడదు. అసలు ఏమి జరిగిందో వివరాలు తెలునుకుంటాను. ఫస్టు రిపోర్టు ప్రకారం వున్న యథార్థాన్ని మనవి చేశాను. శుద్ధంగా పరిశీలిస్తానని మనవి చేస్తున్నాను.

re: Murder of Sri Gopal Reddy and Sri Krishna by the Radicals on 7th March 1983 in Hanamkonda.

శ్రీ సి. జంగారెడ్డి:—అధ్యక్షా, వరంగల్ జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో హత్యలకు పేరు పిందింది. ఏ పోలీసు సూపరింటెండెంటు వచ్చినప్పటికి, మిగతా గ్రామాల్లో, గ్రామస్తులు గాని కులస్తులు గాని పూలమాలలతో స్వాగతం చెబితే మా జిల్లాలో మావారు మాత్రము శవాలతో స్వాగతం చెబుతారు. కొత్త ఎస్. పి. చార్జి తీసుకుంటే మర్డరు, డి. ఎస్. పి. చార్జి అంటే మర్డరు. అంతే హత్యలతో శవాలతో ఎస్ .పి లకు చాలెంజి అన్నమాట, మేము చంపుతాము, మీరు ఏమి చేయలేరు, యూ ప్రభుత్వం ఏమీ చేయలేదు అవే ఉద్దేశముతో స్పష్టంగా కొంత మంది రాజకీయ నాయకులు మరో కొంత మందితో కుమ్మక్కయి గత 5 సంవత్సరాల నుండి వరంగల్ జిల్లాతో రకరకాలైనటువంటి రకరకాల తీరులో హత్యలు జరుపుతున్నారు. ఎస్. పి. రాఘవ వచ్చారు. మానుకోటలో ఒక యింటిలో రాత్రి 11 గంటలకు ఒక హత్య, తెల్లవారేసరికి ఎస్. పి. అక్కడికి వెడుతాడు. ఇట్లా హత్యలు, హత్యలు జరుగుతున్నాయి. లాస్ట్ యియర్ జగన్మోహనరెడ్డిగారు, జాతీయ పతాకాన్ని రాడికల్స్ తీసి వేసి కాలబెడుతుంటే వీలు లేదంటూ సాక్ష్యం యివ్వడానికి పోతే వద్దు అని రాడికల్స్ చెబితే, మేము యిచ్చితీరుతాము, మీరు చేసింది తప్పు అని చెబితే, పాయింట్ పోలీసు స్టేషను మండి వచ్చేవరికి 6 గంటలకు నడిబజార్లో

జనం మధ్యలో చంపి వేశారు. ఇంతవరకు ఒకరు దొరకలేదు. ఇటీవల కృష్ణ విషయం. అతను ఉదయం పదిన్నర గంటలకు — పాత చౌరస్తా అంటాము, దాదాపుగా అందరు ఆఫీసులు వెడుతున్నారు — 10-20 ప్రాంతంలకు — పాస్ ఆఫీస్ దగ్గర మిగతా 10, 15 మందితో వుండి మాట్లాడుతుంటే - అక్కడ 15 వేల మంది జనం వున్నారు -- ఎక్కడి నుండియో వచ్చాడు, పైపిల్స్ 12 బోర్ పిస్టోళ్ళు, బాంబులు, కర్రలు పట్టుకొని వచ్చాడు. వారి మీద ఎటాక్ చేసే ముందు గోపాలరెడ్డిని హత్య చెయ్యడానికి ప్రయత్నం చేశారు. గోపాలరెడ్డిని కాపాడడానికి కృష్ణ అనే 25 ఏండ్ల యువకుడు అడ్డం పోతే అతనిని కాల్చారు. గోపాలరెడ్డి చనిపోయాడు, కృష్ణ చనిపోయాడు జనం చూస్తూ వుండగా— నాలుగు గజాల దూరములో ట్రాఫిక్ కానిస్టేబుల్ వుంటాడు. అతను సైకిలుమీద వచ్చి చెప్పిన తరువాత అర గంటకు పోలీసులు వచ్చారు. పదిన్నర గంటల ప్రాంతములో తుపాకులు పట్టుకొని బాజాప్తాగా వారు స్వైరవిహారం చేసుకుంటు వెళ్లిపోయారు. పోలీసు కుక్కలు గంటన్నర తరువాత వచ్చారు. అక్కడ హత్యలు జరిగిన వెంటనే వారు

దారిగుండా వెళ్లారో చుట్టుపట్టు చేసి పుంటే దొరికేవారు, కాని పోలీసులు అదేమి చేయలేదు. అక్కడ వున్నటువంటి ఎవరినో పట్టుకొని ఎఫ్ ఐ ఆర్ ముద్దా చేయడం జరిగింది. గత సంవత్సరం నా నియోజకవర్గములో ఆరు మాసాల క్రింద కోయిరాల అనే గ్రామములో రాత్రి 12 గంటలకు ఒక యింటి వారిని లేపి వారు లేవకపోతే తలుపులు పగలగొట్టి బాంబులు వేసి అందరిని చంపి వేయడం జరిగింది. ఈ విధంగా ఒక రాజకీయ సిద్ధాంతానికి సంబంధించినటువంటి రాడికల్స్, నక్సలైట్స్ హత్యలు చేస్తున్నారు. వారి రాజకీయ సిద్ధాంతం ప్రకారం తుపాకి గొట్టం ద్వారా విప్లవం ద్వారా రాజ్యాధికారం వస్తుందనుకుంటే ప్రభుత్వం మీద దాడి చేయాలి. వారి సిద్ధాంత ప్రకారం ముందు పోలీసు స్టేషనులపైన ఎటాక్ చేయాలి, ఎస్. పి. ల మీద ఎటాక్ చేయాలి, కలక్టర్ల మీద ఎటాక్ చేయాలి, కాని దానికి బదులుగా రాజకీయ హత్యలు చేస్తున్నారు. వారికి ఎవరైతే పని చేస్తారో, వారికి వ్యతిరేకంగా ఎవరైతే ఆర్గనైజ్ చేస్తారో, అలాంటి వారి మీద— గాని ఎ బి పి మీద బి జె పి మీద గాని పి పి యం మీద — రాజకీయ హత్యలు చేయడం మొదలుపెట్టారు తప్ప వారు అనుకున్న సిద్ధాంత ప్రకారం వారి ఎన్న శత్రువును చంపడం లేదు. ఎవరు వారి సిద్ధాంతాలకు వ్యతిరేకం చేస్తే వారిని చంపడం పరిపాటి అయింది. చంప బడిన వ్యక్తులు భూస్వాములు కాదు, వ్యవసాయ కార్మికులు. రెండెకరాల భూమి ఉండి కూరగాయలు పండించుకొని బ్రతికేవారిని చంపుతున్నారు. ఎవరైనా గోడలమీద రాడికల్ వాదాలు వ్రాస్తే మా గోడలమీద మీరు వ్రాయడానికి వీలు లేదు. మేము మీకు వ్యతిరేకం, మీ సిద్ధాంతాలు మాకు సచ్చవని అంటే వారిని చంపివేస్తున్నారు. ఇప్పటికి గ్రామాలలో జరుగుతున్నాయి. మినిమం వేజ్ యాక్ట్ ప్రకారంగా రైతులు అంతకన్నా ఎక్కువ ఇస్తున్నా ఏదోవిధంగా పురికొల్పి సమ్మెలు చేయిస్తున్నారు. మీరు మాకు వ్యతిరేకంగా మాట్లాడి ఎదురుతిరిగితే హనుమకొండ జంక్షను దగ్గర మీ పని పట్టిస్తామని అంటున్నారు. వాల్ పోస్టర్లు వేస్తున్నారు. అటువంటివాటి పోలీసులు

ఏమి చేస్తున్నారు, ప్రభుత్వం ఏమి చేస్తున్నది? మా వరంగల్ జిల్లాలో దాదాపు 60 మంది రాజకీయ కార్యకర్తలు గన్‌మాన్‌లను పెట్టుకొని తిరుగుతున్నారు. ఈవాడు మా వరంగల్ జిల్లా శాసనసభ్యులందరికి గన్‌మాన్‌లు ఉన్నారు — ఇద్దరు, ముగ్గురికి తప్ప. మీ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు కూడా గన్‌మాన్‌లు ఉన్నారు రాజకీయంగా వారి సిద్ధాంతాల పట్ల వారికి విశ్వాసం ఉండవచ్చును. కావాలని భీతావహం సృష్టించడ మనేది చాలా విచారకరంగా ఉంది. కాకతీయ యూనివర్శిటి అంటున్నారు. అది కాక తీయ యూనివర్శిటీ కాదు. అది నక్సలైట్సును ప్రొడ్యూస్‌చేసే యూనివర్శిటీగా తయా రైంది. వారి పార్టీలో చేరితే ఎక్కువ మార్కులు వేస్తారు. వారి పార్టీలో చేరితే ఎమ్.ఎస్‌సిలో సీట్సు ఇస్తారు. అక్కడ గత 5 సంవత్సరాలనుంచి ఆ విధంగా జరుగు తున్నది. అందుచేతనే అక్కడ పోలీసు స్టేషను కూడా పెట్టడం జరిగింది అనలు ఈ కొత్త ప్రభుత్వ విధానమేమిటి? పట్టవగలు తుపాకులతో చంపితే ఏమి చేస్తున్నారు? గ్రామాలలో చంపుతారని పట్టణాలకు వచ్చారు. గ్రామాలలోనే కాదు ఇప్పుడు పట్టణాలలో కూడా రక్షణ లేకుండా పోయింది. ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ఎన్. పీ. లు మారుతున్నారు, పోలీసు బలగం మారుతున్నది. ఆ నక్సలైట్సు ఉదయం వరంగల్‌లో తిరుగుతారు, ఎన్. పీగారి దగ్గరకు వచ్చి మాట్లాడి పోతారు బెయిలుకు 5, 10 వేలు సెక్యూరిటీ ఇస్తారు. తరువాత అండర్ గ్రౌండుకు పోతారు. వారు ఆ రు. 5, 10 వేలు కడతారు. ఈ విధంగా చేస్తే అక్కడ లా అండ్ ఆర్డరు ఉంటుందా? దానిని గురించి ముఖ్యమంత్రిగారు పరిశీలన జరపాలి. ముఖ్యమంత్రిగారు అక్కడున్న పరిస్థితిని గమనించి తగు చర్యలు తీసుకొంటారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, శ్రీ జంగారెడ్డిగారు వరంగల్‌లోని విష యాలు చెప్పారు. శ్రీ జగన్మోహన రెడ్డిగారిని సాయంత్రం 5 గంటలకు చంపారు. ఆ నిందితులను ఇంతవరకు అరెస్టు చేయలేదు. పిస్తోళ్లతో, బాంబులతో, కత్తులతో మర్డరు చేస్తే వారిని ఇంతవరకు అరెస్టు చేయలేదు. ఈ ప్రభుత్వం ఏ రకమైన యాక్షను తీసుకోవడం లేదు. రీజనల్ ఇంజనీరింగు కాలేజిలోని హాస్టల్సులో పనిచేసే వర్కర్సు నక్సలైట్సు. వారు ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు. వారిని ఎప్పాయింటు చేసింది ఎవరు? ఆ కాలేజీకి ఉన్నట్టుండి ప్రిన్సిపాల్. ఆయన కనిపించని నక్సలైట్ ఆయన నక్సలైట్సుకు ప్రోత్సాహం ఇస్తున్నాడు. కాకతీయ యూనివర్శిటిలో ఉన్నట్టు వంటి అధికారులందరూ ఆర్ ఎస్‌యు, ఆర్.ఒ ల్ కార్యకర్తలకు పెల్టరు ఇచ్చి వారిని ప్రోత్సహించి వారిద్వారా వీరి పబ్బం గడుపుకొంటున్నారు. ఈ రోజున వరంగల్‌లో ఫలానా వ్యక్తిని చంపుతామని చెప్పి చంపుతూ ఉంటే అక్కడున్నట్టు వంటి పోలీసులు కాని ప్రభుత్వం కాని ఎటువంటి చర్య తీసుకోవడం లేదని మనవిచేస్తున్నాను. వారం రోజులముందు నుంచి శ్రీ జగన్మోహన రెడ్డిగారిని చంపుతామని చెప్పి చంపినా కూడా వారి విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదు. వారిని చంపిన తరువాత శేఖర్, శ్యామ్, అయోధ్యరెడ్డిలను కూడా చంపుతామని చెబుతున్నారు. అటువంటి పరిస్థితులలో వారికి ప్రొటెక్షన్ ఇస్తారా? వారికి ప్రొటెక్షను ఇవ్వకపోతే ఇది ఒక ప్రభుత్వమా? అనలు వరంగల్‌లో ప్రభుత్వం ఉందా అని అడుగుతున్నాము. వీటిని ఎవరైతే ప్రోత్సహిస్తూ వస్తున్నారో వారి విషయంలోనైనా ఏదైన జాగ్రత్తలు తీసుకోకపోతే అక్కడ వీటిని

ఆణచలేరు. అక్కడున్నటువంటి పోలీసు అధికారులను నక్సలైట్సు ఫలానాచోట ఫలానా పని చేయబోతున్నారని ఎవరెనా ఇన్ఫర్మేషను ఇస్తే ఫలానా వ్యక్తి ఆ ఇన్ఫర్మేషను ఇచ్చారని చెబుతున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకొని రావడం జరిగింది. మొన్న 15 రోజుల క్రితం కరీంనగర్‌లో సమాచారం అందజేస్తే వారిని తీసుకొని వెళ్లి అరెస్టు చేసారు. అసలు వారి వెనకాల పోలీసులు ఉన్నారని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం కటినమైన చర్యలు తీసుకొని వీటిని అరికట్టాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, ఈ సంఘటన ఎంత దారుణంగా జరిగిందో శ్రీ జంగారెడ్డిగారు చెప్పారు. నేను కాకతీయ యూనివర్శిటి రీజనల్ ఇంజనీరింగు కాలేజి సమస్యతో ఏకీభవించడం లేదు. దానితో వాకు సంబంధం లేదు. అక్కడ చండ్ర పుల్లా రెడ్డి గ్రూపు అని, కొండపల్లి సీతారామయ్య గ్రూపు అని, రవూఫ్‌గ్రూఫ్ అని జగదీష్ గ్రూపు అని లింపియాన్ గ్రూప్ అని రకరకాల నక్సలైట్ గ్రూప్స్ ఉన్నాయి. వాటికి రెగ్యులర్ గెరిల్లా స్క్వాడ్సు అని పేర్లు ఉన్నాయి. వారు పోలీసులకు తెలుసు. ఎవరెవరి దగ్గిర ఎన్నెన్ని ఆయుధాలు ఉన్నాయో వారికి తెలుసు. వీరందరూ ఆ జిల్లాల్లో ఇదివరకు అధికార పార్టీయొక్క మాజీ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారిగారి యొక్క పోషణ క్రింద, వారి పలుకుబడి క్రింద ఉన్న భూస్వాములు. ఇతర పెద్దల రక్షణతో వారు ఉన్నారు. వారి అందరి చేతులలో హంతకులుగా, గూండాలుగా ఉపయోగ పడుతున్నారు. పోలీసులు వారికి ప్రత్యక్షంగా మద్దతు ఇస్తూ వస్తున్నారు. గత 3 సంవత్సరాలుగా న్యాయ విచారణ జరపాలని చెబితే చేయలేదు. వరంగల్ టవునులో హనుమకొండ చౌరాస్తాలో ఉదయం పూట అందరూ చూస్తూ ఉండగా బాంబులువేసి రివాల్వర్సుతో చంపితే ఇక ఎక్కడ రక్షణ ఉంది? వ్యక్తులు వేరు కావచ్చు. ఈ అసెంబ్లీలో విన్ను చావ గొడతాము ఏమి చేస్తావని ఒకరు, ఇంటిలో ఉంటే మీదికి వచ్చి చంపుతామని ఒకరు అన్న రోజులు ఉన్నాయి. శ్రీ జంగారెడ్డిగారిని చంపుతామని చెప్పిన రోజులు ఉన్నాయి. ఇంటిమీదికి పోయి దాడులు చేసిన రోజులు ఉన్నాయి. నా గురించి అయితే. ప్రత్యేకంగా చెప్పవలసిన పనే లేదు. ఈ విధంగా ఉన్నప్పుడు ఈ సాయుధ నక్సలైట్సు గురించి ఏమి చేస్తారు? హత్యలనే ప్రధానమైన వృత్తిగా పెట్టుకొని చేస్తున్నటువంటి ఈ అరాచక కార్య క్రమాలను ఏవిధంగా అరికడతారు? నరసంపేట, ములుగు ఆడవులలో సి పి. ఎమ్ కార్యకర్తలను కలదనీయడం లేదు. కొన్ని గ్రామాలలో సంపారాలు, వ్యవసాయాలు వదలుకొని బైటకు రావలసిన పరిస్థితి వచ్చింది. బైటే ఉంటున్నారు. ఈ విధంగా జరుగుతూ ఉంటే పోలీసువారు సామాన్యులను పట్టుకొని నక్సలైట్సు అని వీపులు పగులకొడుతున్నారు. కాని అసలు రక్షణ ఇస్తున్నటువంటి భూస్వాములను కాని పాత పాలక వర్గానికి సంబధించిన పలుకుబడి కలిగిన వ్యక్తులను కాని పెద్దపెద్ద వ్యాపారస్థులను కాని ముట్టుకోవడం లేదు. అందుకని ఈ మొత్తం విషయం మీద గవర్నమెంటు తన పోలసీ లోనే ఒక ముఖ్యమైన మార్పు తీసుకురావాలి. ఇక నుంచి అయినా ఈ రకమైన రాజకీయ హత్యలు లేకుండా

ఈ నక్సలైట్లు, సాయుధ దుండగులు అని వివిధ పేర్లతో తిరుగుతూ ఉండే వారి యొక్క ప్రమాదం మంచి ప్రజల రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దీనిమీద ప్రభుత్వం విస్పష్టమైన స్టేటుమెంటు చేయాలని కోరుతూ ఉన్నాను.

5-30 p. m.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :— నడి బజారులో హత్యలు జరుగుతుంటే మనం ఏమీ చేయలేకపోతున్నాము. చచ్చిపోయిన వారి ప్రాణాలు మనం ఎట్లాగూ తేలేము. కనీసం భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా చూడాలనే మా అవేదనను ప్రభుత్వానికి చెప్పడమే మా ఈ ప్రయత్నం. అసలు వీరు నక్సలైట్లా అని అనుమానం నాకు వస్తున్నది. మరి నక్సలైట్ల సిద్ధాంతాలు ఏమిటి? అయితే రెండు ఎకరాలు మూడు ఎకరాలు లేని వారిని కూడా, రోజు వారి కూలీ చేసుకునేవారిని కూడా వీరు చంపుతున్నారు. వారి సిద్ధాంతాలను నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. వారి సిద్ధాంతాలు రాద్ధాంతాలు ప్రక్కన పెట్టినప్పటికీ కూడా భూస్వామ్య శక్తులపైన మేము దాడి చేస్తున్నాము అని చెప్పడం తక్కిన చంపేదేమో రాజకీయ వ్యతిరేకత లేకపోతే వారికి పేరు ఏదైనా బాకీ ఉంటే వారిని చంపడం ఇట్లా చంపుకుంటూ పోతూ ఉంటే అటువంటి వారిని నక్సలైట్లని రేడికల్స్ అని అనుకుంటూ ఉండడం అనలు వారి సిద్ధాంతాలను మనం ఆమోదించినట్లవుతుంది, అసలు వీరికి సిద్ధాంతాలు ఉంటే అనలు వారు ఏమి చేస్తున్నారు? వారి కర్తవ్యం ఏమిటి? అనే విషయాన్ని కూడా మనం వివరంగా పరిశీలన చేయాలి. ఇంతకు ముందు వరంగల్లు జిల్లాలో శాంతిభద్రత పరిస్థితులు కాంగ్రెస్ (ఐ) హయాములో అధ్వాన్నంగా తయారయింది. సరే ఈ క్రొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత శాంతి భద్రతల విషయంలో కటినమైన విధానం అవలంభించి ఎవరు దాడిచేసినప్పటికీ కూడా వారు నక్సలైట్లు కానివ్వండి, గూండాలు కానివ్వండి, వారిని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామని ప్రకటన చేయాలి, చేసి వారి మీద చర్య తీసుకోవాలి. నేతలను ప్లేటుని లాగిపెస్తుంటే అడ్డమొచ్చేడితే వారిని చంపేశారు బజారులో తిరుగుతూ ఉంటే వారిని చంపేశారు. ఇలా ఎవరు అడ్డము వస్తే వారిని చంపేస్తున్నారు. ఇది ప్రభుత్వానికి ఒక సవాలు కదా? ఇది ఏవో ఏక్సిడెంట్ గా పోడుచుకోవడంకాదు ముందు తయారుగా వెళ్లి మారణాయుధాలలో బజారులో వెళ్లి దాడి జరిపి చంపివేస్తున్నారు. మరి జిల్లాలో ఉన్న పోలీసు యంత్రాంగం ఏమి చేస్తున్నది? పోలీసువారికి ఎవరు అడ్డము వచ్చారు? ఏ రాజకీయ నాయకుడు వచ్చి వారికి పత్రాను ఇచ్చారు. ప్రతివారికి శాంతి స్వేచ్ఛ కావాలి, ఎవరి అభిప్రాయం వారు వెల్లడించడానికి అని మేము చెబుతూ ఉన్నాము. నక్సలైట్లు వారి సిద్ధాంతాలు ప్రచారం చేసుకోవడానికి కూడా అనుమతి ఇవ్వాలని చెబుతున్నాము. వారి పైన అక్రమం జరిగితే అన్యాయం జరిగితే ఈ శాసనసభలో కూడా మేము చెప్పడం జరిగింది. కాని [illegible] కాకూడదు. ఆ విధంగా కాకుండా ప్రభుత్వం కాస్త కటినంగా ఉంది మనమే అణిచివేస్తుంది అనే భయము ఉంటే, మనం ఇలాంటి పనులు చేస్తే ప్రభుత్వం [illegible] ఉంటే వారు పంథా మార్చుకుంటారు తప్ప ఏమీ లేదు. [illegible] వాటికి చాలా దూరంగా ఉంటూ ఉంటూ ఉండి

re; Munder of Gopal Reddy and Sri Krishna by the Radicals in Harumakonda.

హయగ్రీవాచారిగారి పై దాడి చేయడం ఏమిటి, ఓంకార్‌గారి పై దాడి చేయడం ఏమిటి? ఒకదానికి ఒకటి సంబంధం లేకుండా గత ఐదు సంవత్సరాలతో వరంగల్లు లో జరిగింది. అక్కడ గత ఐదు సంవత్సరాలలో జరిగిన రాజకీయ హత్యల వివరాలు తెప్పించుకుని ఇక మీదట ఇలాంటివి జరగకుండా చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా? వారిని అరెస్టు చేసి శిక్షించాలి. పోలీసులు చాలా నిజాలెంటుగా ఉండాలి. అవసరం లేని చోట నిజాలెన్సు ఉంటుంది. అవసరం ఉన్న చోట నిజాలెంటుగా ఉండరు. నేను ఈ శాసన సభా వేదిక నుంచి ఎవరైతే ఈ సక్సలైట్లు అని పిలవబడుతున్నారో వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పరిస్థితి పునరావృతం కాకుండా ఉండాలి. మిగతా వారి కార్యక్రమాలు కొనసాగించుకోవడం కోసం వారు ఇదే పద్ధతిలో ఇదే రకంగా చేస్తే ప్రజాస్వామ్య పక్షాలయొక్క మద్దతు వారికి ఇక ఏమాత్రము ఉండదు అని అందరు ముక్త కంఠముతో తెలియజేస్తున్నాము అని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షులకు గౌరవనీయ సభ్యులకు మనవి చేస్తున్నాను. మాదాల నారాయణస్వామిగారు, ఎం. వి. కృష్ణగారు నాతో మాట్లాడ డానికి వచ్చారు. వారితో నేను చెప్పాను. చదువుకున్నవారు ఉన్నారు. సంస్కార వంతులు ఉన్నారు. కాని విధానం మాత్రం మాకు నచ్చదు. ఇటువంటి హింసా విధానాన్ని అనుసరిస్తే మేము సామాజిక భద్రత దృష్ట్యా శాంతి భద్రతలను కాపాడడం కోసం ప్రభుత్వం చేతులు ముడుచుకు కూర్చోదు. కాకపోతే మానవ హింసలు చేస్తున్నవారివిూద తిరిగి హింసా విధానమే ప్రభుత్వం అవలంభించడమా తుపాకులు ఉపయోగిస్తున్న వారి విూద తుపాకులనే ఉపయోగించి అణచివేయడమా అని అలోచిస్తున్నాను. వారికి వారే శాంతియుత మార్గంలో సంఘ సంక్షేమానికి పాటు పడ గలరని నేను ఆశిస్తూ ఎప్పటికప్పుడు ఊహించుకుంటున్నాను. వారు సంస్కారవంతులు అయిన వారు కాబట్టి, వారియొక్క యోచనను ఒక పరిపూర్ణమైన మంచువంటి సంస్కార మైనటువంటి నాగరికతా విధానానికి మార్చుకోవాలి. హింసకు స్థాన ప్రతి రూపము కాకూడదు, ఆ విధానాన్ని వారు మానివేసినప్పుడు వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది అని కూడా వారికి మనవి చేశాము. మామూలుగా కనబడినవారిని కాల్చి వేయండి అనడం తేలికే. కాని అంతవరకు రాయకుండా ఏ విధంగా పరిస్థితులు అదుపు లోనికి వస్తాయో ఇంకా మానవత్వంతో మన సామాజిక విలువలను గుర్తిస్తారని వారి దగ్గరనుంచి ఏమి వస్తుందో అని నేను ప్రతిరోజు ఎదురు చూస్తూ ఉండడం జరుగు తోంది. నేను వారికి ఉదాహరణ చెప్పాను. ఎనిమిది నెలల క్రితము, సంవత్సరం క్రితం మా పార్టీ లేదు. మా పార్టీ ప్రభుత్వం లేదు. ఈ నాడు ప్రజా బలముతో అధికారానికి వచ్చాము. అదే విధంగా వారి ఇష్టము వచ్చినట్లు వారి సిద్ధాంతాలను ప్రచారము చేసుకోండి, ప్రజలను వారి వైపుకి తిప్పుకోండి అధికారాన్ని హస్తగతం చేసుకోండి అది భాగుంటుంది తప్ప కత్తుల తోను తుపాకుల తోను విప్లవాలతోను మేము ఈ సమాజాన్ని భాగు చేస్తాము అనేది మాత్రం ప్రభుత్వ పరంగా పరిపాలన పాగు తున్నప్పుడు ఈ హింసావిధానాన్ని సమర్థించము సహించము అని కూడా వారికి విజ్ఞప్తి ముఖా మెప్పుడు జరిగింది. ఈ పాడే చూశాము. కొన్ని ఆయుధాలు [illegible] తీసుకుని [illegible] తయారు చేసుకున్నారు. ఆ [illegible]

re; Murder of Sri Gopal Reddy and Srikrishna by the Radicals in Hanumakonda.

మంచి వచ్చినవి కావు. ఇట్లా వారు ఎందుకు చేస్తున్నారో. ఒక కుర్రవాడి ఫోటో చూశాను 22 ఏళ్లవాడు. ఇప్పటికి ఆరు హత్యలు చేశాడు. ఇటువంటి దుర దృష్టకరమైన విధానాలు ఈ యువకులు అనుసరించడం అనేది నిజంగా శోచనీయమైన విషయం. వరంగల్లులో ఆ ఫోటోలు చూస్తుంటే జాలి గొలుపుతున్నది. 15 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల కుర్రవాళ్లు వారు ఎందుకు చేస్తున్నారో ఏ సిద్ధాంతం కోసం చేస్తున్నారో ఏమిటో తెలియని నిధంగా మనుష్యులను కాల్చడమో లేక పోతే పేల్చడమో చేస్తున్నారు. వాళ్లు ఈ శక్తినంతా ఏదైనా క్రమశిక్షణకో నిర్మాణాత్మక విధానాలకో వనికి వస్తే ఎంతో బాగుంటుందని అప్పుడప్పుడు నాలో ఆవేదన కుగుతూ ఉంది. ఆ విధంగానే వరంగల్లులో చూస్తే ఇది విద్యార్థులకు సంబంధించిన విషయం. ఈ రాజకీయాలు ఎంత దురదృష్టకరమైన పరిణామాలకు జారి పోయాయి అంటే ఈ నాడు ఏదో రాజకీయాలు కాస్త అడ్డము పెట్టుకుని ప్రతివర్గం వారు ఈనాడు బజారులో ఉన్నవారు కూడ ఈనాడు తెలుగుదేశం పార్టీ అని ఇంకో పార్టీ అని పేరు చెప్పుకుంటూ వారు స్వార్థ పనులు చేస్తున్నారు. రాజకీయ పార్టీలను గాని వారి పేర్లను గాని ఈ విధంగా స్వార్థానికో దౌర్జన్యానికో ఉపయోగించుకోవడం చాల శోచనీయమైన, విషయం అని కూడా గౌరవనీయ సభ్యులందరికి మనవి చేస్తున్నాను. అక్కడ రెండు గ్రూపులు ఉన్నాయి. అక్కడ అఖిల భారత విద్యార్థి పరిషత్తు, మరియు రాడికల్ విద్యార్థి సంఘమని రెండు గ్రూపులున్నాయి. ఆ రెండు గ్రూపులకు సంబంధించినది ఈ పోరాటము. అసలు హింసాత్మక విధానమనేది మనసులో వుండి, ఒక పధమైన డెస్పరేటిజం, ఆవేశంతో కూడిన సంఘర్షణకు తలపడటానికి యువత అంతా ముందుకు దూకుతూ వుంటే, పోలీసు బలగాన్ని ఎంతమందిని పెడతాము, ఎంత మందినికాలుస్తాము? ఏ విధంగా ఈ సంఘములో మార్పు వస్తుంది? లేదా దిర్దిష్టమైన, శిక్షా స్మృతిపరమైన విధానాన్ని ప్రభుత్వము అవలంబించాలా అన్నది నా ముందున్న సమస్య. దీన్ని నిశితంగా పరిశీలన చేస్తున్నాను. ఒక వేపు పోలీసు ఎంతో అరితేరిన దొంగలను, దోపిడీగాళ్లను పట్టుకొని తీసుకొని వస్తారు. మొన్న పింపోచలం కేసులో ఒకరు చౌటి ప్రసాదు గారు వున్నారు. ఆయనను పట్టుకోడానికి పోలీసులు వాళా తిప్పలుపడి, చాలా ప్రయత్నాలు చేసి పటుకొని వస్తే, బెయిల్ మీద ఆయన్ను విడిపించారు. ఆయన ఇపుడు కనిపించలేదు. ఇపుడు పోలీసులు మరల ఆయన కొరకు ఎక్కడకు వెళ్లుతారు? వీలా పట్టుకొని వస్తారనేది కూడా మనం ఆలోచన చేయవలసి వుంటుంది. అందుకుగాను ఇటువంటి చట్టాలను కూడా మనం మార్చాలి. కొన్ని కొన్ని పరిస్థితులలో బెయిల్ వుండకూడదనేది చట్టములో పొందు పరచాలి. ఎందుకంటే వెళ్లి మనం పట్టుకుంటె అందులో ఎంత కష్టముందో మనకు తెలుస్తుంది. ఎన్నో మారణ కాండలకు గురె నాడని, పవిత్రమైన దేవాలయాన్నే దోపిడిచేసాడని తెలిసి కూడా ఆయనకు బెయిల్ ఇస్తే, మరి ఆయన పారిపోయారంటే అతన్ని మళ్లా పట్టుకోవాలంటే ఎంత కష్టమో ఆలోచించండి. విందితుడని తెలిసి కూడా మనం మామూలుమీద వంటి వారిని పోషించుచున్నదాయని అప్పుడప్పుడు అనుమానాలు వస్తూ వుంటాయి. ఇటువంటప్పుడు మనము చట్టాలను మార్చుకోవలసి

re : Murder of Sri Gopal Reddy and Sri Krishna by the Radicals in Hanumakonda.

వుంటుంది. నిందితుడు ఎవరయినా, నిర్దాక్షిణ్యంగా జైల్లో పెట్టడమో లేదా ఓక్టా స్మృతినో అమలు చేసినపుడే ఇటువంటి నేరాలు తగ్గుతాయి అని మనవి చేస్తున్నాను. ఇలాంటి కేసులు యింకను ఎన్నో వున్నాయి. వాటినన్నిటిని ఒక కొలిక్కి తీసుకొని రావలసి వుంది. హింసాత్మక విధానాన్ని మన సమాజం నుండి ఆపాలి. ఇద్దరు టీ త్రాగి, టీ కొట్టు నుండి బయటకు వస్తూ వుంటే మామూలు తుపాకితో కాల్చి చంపారు. తిన్నగా వెళ్లి కాల్చేశారు ఇన్నివేల మంది చూస్తూ వుండగానే. మొన్న డిస్కస్ చేశాము. చార్మినార్ చౌరస్తాలో భార్యా భర్తలు వస్తూవుంటే, కారులో నుండి లాగి, చంపి శవాన్ని పారేసి వెళ్లిపోయారు, వేల మంది చూస్తూ వున్నారు. దీనికి తగిన విధానం ఆలోచిస్తేతప్ప, ఈ సమాజంలో మార్పు వస్తేతప్ప, ఇటువంటి అఘాయిత్యాలు తగ్గవు. అసెంబ్లీ సమావేశాలు కాగానే డిపార్టుమెంటు వారితో మాట్లాడి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఎవరయినా అరెస్ట్ అయినారా ? ఎవరు వాళ్ళు? ఎంత మంది ?

శ్రీ ఎన్. టి. రామారావు :— ముగ్గురుని అరెస్ట్‌చేశారు.

Sri M. Venkaiah Naidu :—How many are the accused in the case and how many people were arrested and what is the stage ?

శ్రీ ఎన్. టి. రామారావు :—హత్యానేరములో ముగ్గురుని అరెస్ట్ చేశారు. మిగతా వారిని పట్టడానికి కృషి జరుగుచున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ముగ్గురిని అరెస్ట్ చేశారని అన్నారు. అక్యూస్డ్ ఎంత మంది ?

శ్రీ ఎన్. టి. రామారావు :—ఎవరు చెబుతారు, భయం చెప్పేదానికి. చూచినా కూడా విందితుల పేర్లు చెప్పరు. ఆ కేసులో విందితులుగా కనబడుతున్న వారిని ముగ్గురుని పట్టుకున్నారు. మిగతవారిని ఆచూకి తెలిస్తే వెంటనే దర్యాప్తు చేస్తారు 12 మంది సుమారు వుండవచ్చు అని అనుమానించడం జరుగుచున్నది.

(బెల్)

శ్రీ ఇంద్రసేనారెడ్డి :—యూనివర్సిటీ విషయంలో ఎవరికైతే బ్యాక్—గ్రవుండ్ వుందో వారు ప్రభుత్వోద్యోగాలు చేస్తున్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఎట్లాగూ పట్టుకోలేదు. కనుక...

(బెల్)

re: Reduction of age from 40 to 36 years by the Andhra Pradesh Public Service Commission for S. C., S. T. and B. Cs. for recruitment purpose.

కనిపించిన నగ్జలైట్లు చెప్పమనండి ... (బెల్)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—వారు చెప్పిన విషయం గురించి కనీసం మంత్రి గారినైనా నోట్ చేసుకోమనండి.

మిష్టర్ స్పీకర్ :—ఎస్, సర్టెన్లీ.

శ్రీ ఎం. ఓంకార్ :— యూనివర్శిటీకి, ఇంజనీరింగ్ కాలేజీకి ముడిపెట్టడం మంచిదికాదు. దేనికి దానికి సపరేట్‌గా ఆలోచన చేస్తే బాగుంటుంది. దానికి, దీనికి ముడిపెట్టి రాజకీయాలను జొప్పించి, లెఫ్టిస్ట్స్ వ్యూస్ కలిగిన వారిని నగ్జలైట్లుగా ముద్రించడం మంచిది కాదని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఎవరు లెఫ్టిస్ట్లో, ఎవరు రైటిస్ట్లో మనకు తెలియదు. రైట్—లెఫ్ట్ అంటే అర్థముకాకుండా పోతున్నది. దేశములో అందరూ లెఫ్టులే. కాని సమాజములో రైట్ లేకుండా పోతున్నది. జవానికి ఇక్కడ చంపేసిరి. యూనివర్సిటీలో వున్న కొంతమంది వ్యక్తులు వీటిని ప్రోత్సహిస్తున్నారు. అంటే యూనివర్సిటీలో వున్నవారినందరినీ బ్రాండ్ వేసినట్లా ? లేకపోతే వీళ్లందరి విూద యాక్షన్ తీసుకొని డిస్మిస్ చేయడమా ? అట్లా చేయడానికి పవర్స్ వున్నాయా ? అసలు యూనివర్సిటీలో ఈ అరాచక శక్తులను ప్రోత్సహించే వ్యక్తులు కొందరు వున్నారని సభ్యులు చెప్పినపుడు, దానిని, పరిశీలనలోకి తీసుకొని, ఇది వాళ్లయొక్క ఉద్యోగధర్మాన్ని కాకుండా, అదనంగా ఇతర విషయాలకు యూనివర్సిటీ సెంటర్ అయిందని సభ్యులు అన్నపుడు దాన్ని విచారించడానికి ముఖ్యమంత్రిగారికున్న అభ్యంతరమేమి ? అది పరిశీలన చేస్తారా ? వాళ్లను తీసివేయాలని, చంపివేయాలని మేము అనడంలేదు. I don't see anything wrong in that. This is directly connected with that. We know how to fight with them also.

శ్రీ ఎన్. టి. రామారావు :— నేను ముందే చెప్పాను. కళాశాలలో రాడికల్ విద్యార్థి సంఘమని, అఖిలభారత విద్యార్థి పరిషత్తని రెండు గ్రూపులున్నాయి. ఆ గ్రూపుల మధ్య జరిగిన పోరాటమిది. ఈ రిపోర్టువల్ల నాకిది తెలిసింది. ముందే వారికి చెప్పడం జరిగింది. ఈ విషయంలో తగుచర్య తీసుకొంటానని మనవి చేస్తున్నాను.

re : Reduction of age from 40 to 36 years by the Andhra Pradesh Public Service Commission for S.C., S.T. and B.Cs. for recruitment purpose.

శ్రీ ఎ. జనార్దన రావు (పెద్దాపురం):—అధ్యక్షా, ఎ. పి. పబ్లిక్ సర్వీసు కమిషన్ గ్రూపు—1 మరియు గ్రూపు—2 సర్వీసుల్లో 36 సంవత్సరాలు పెట్టారు. హరిజన, గిరిజన వెనుకబడిన తరగతుల వారికి 40 సంవత్సరముల వరకు పెంచవలసిందని మేము కోరుతున్నాము. బి. పి. వారికి చాలా నష్టము వస్తున్నది. దానికి ముఖ్యమంత్రి గారు సమాధానము చెప్పవలసిందిగా కోరుతున్నాను.

re: Reduction of age from 40 to 36 years by the Andhra Pradesh Public Service Commission for S.C., S.T. and B.Cs. for recruitment purpose.

శ్రీ యన్. టి. రామారావు:— ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, సబార్డినేటు సర్వీసు నియమావళిలోని 12 (ఇ) నియమం షెడ్యూలు ప్రాంతాంలోని ఆదిమ జాతులు లేదా వెనుకబడిన తెగలు లేదా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల విషయంలో ఇతర వర్గాల వారికి నిర్ణయించిన గరిష్ట వయోపరిమితి కంటె 5 సంవత్సరాలు ఎక్కువ రాయితీని ఒకే విధంగా కల్పిస్తున్నది. ఈ విషయంలోని 2.4 మినహాయింపు నిబంధనలు వెనుకబడిన తరగతుల వారి వయస్సు 40 సంవత్సరాలకు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారి వయస్సు 45 సంవత్సరాలకు మించరాదనే షరతుకు లోబడి పైన తెలిపిన రాయితీని వర్తింప చేయాలని నిబంధిస్తున్నాయి.

అనేక కారణాల మూలంగా 1967 నుండి 1975 వరకు ప్రభుత్వ ఉద్యోగాలలో నేరు నియామకాలపై నిషేధం ఉన్నది. ఫలితంగా వారు నేరు నియామకానికి అనర్హులైనారు. ఎందుచేతనంటే వాస్తవానికి ఎప్పుడు నియామకాలు జరగాలో అప్పుడు నియామకాలు జరిగి ఉండేటట్లయితే వారికి సామాన్యంగా వయోపరిమితి ఆ అర్హత లభించి ఉండేది. అందువల్ల ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరిధి క్రింది ఉద్యోగాలలో నియామకాలు జరగవలసి ఉండి నియామకాలు జరగవలసిన కాలపరిమితి వరకు ఒకే విధంగా నేరు నియామకం తాలూకు గరిష్ట వయోపరిమితిని తాత్కాలికంగా పెంచుతూ 21.10.1970 తేదీ ప్రధాన పరిపాలన (సర్వీసులు—ఎ) శాఖ ఎం.ఎస్.నెం.527 జి.ఓ.లో ఉత్తరువు చేయడం జరిగింది. దరిమిలా కమీషనరు పరిధిలోనికి రాని ఉద్యోగాలకు 30.9.1976 కు పూర్వం నియామకం జరగవలసి ఉన్న సందర్భంలో గరిష్ట వయోపరిమితిని ఆరేండ్లు పెంచుతూ 15—6—1976 తేదీ ప్రధాన పరిపాలన (సర్వీసులు—ఎ) శాఖ ఎం.ఎస్.నెం.479 జి.ఓ.లో ఉత్తరువులు జారీ అయినాయి. కమీషను పరిధి క్రిందకు వచ్చే ఉద్యోగాలకు కమీషను పరిధి క్రిందకు రాని ఉద్యోగాలకు 31.12.1977 కు పూర్వం నియామకం జరగవలసి ఉన్నట్లయితే వాటి విషయంలో గరిష్ట వయోపరిమితిని ఆరేండ్లు పెంచుతూ 27—4—1977 తేదీ ప్రధాన పరిపాలన(సర్వీసులు—ఎ) శాఖ ఎం.ఎస్.నెం. 315 జి.ఓ.లో మళ్లీ ఉత్తరువులు జారీ అయినాయి. గరిష్ట వయోపరిమితిని ఆరేండ్లు పెంచుతూ ఆయా సమయాలలో తాత్కాలికంగా ఉత్తరువులు జారీ చేయడం జరిగింది. ఈ పెంచిన గరిష్ట వయోపరిమితి ఉత్తరువు గడువు 1.7.1982 లో ముగిసింది.

ఈ విషయాన్ని కమీషనుకు తెలియజేసినప్పుడు మొదట అంగీకరించ లేదు. నియామకపు పరీక్షలు ఏటేటా జరుపుతూ ఉండటమే ఇందుకు కారణం. అయితే ఈ విషయాన్ని మరల పరిశీలించ వలసిందని రెండవసారి కమీషను కోరడం జరిగింది. కమీషను చివరకు అంగీకరిస్తూ ఎట్టి పరిస్థితులలోను 1982 జూలై మొదటి తేదీ దాటి ఈ వయోపరిమితి రాయితీని పొడగించ కూడదని తెలియజేసింది.

కమిషను నలహాను దృష్టిలో ఉంచుకొని పై వయోపరిమితి రాయితీని ఇంకనూ పొడగించాలా వద్దా అనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి చివరకు వయో రాయితీని ఇక ఏ మాత్రం పొడిగించరాదని నిర్ణయించింది.

ఇతర వర్గాల అభ్యర్థులకు 1 వ గ్రూప్ ఉద్యోగాల విషయంలో 26 సంవత్సరాలు, 2 వ గ్రూప్ ఉద్యోగాల విషయంలో 28 సంవత్సరాలు గరిష్ట వయోపరిమితిని అనుమతిస్తున్నారు. ఆయా సర్వీసులలోని ఉద్యోగాలకు నిర్ణయించిన ఈ గరిష్ట వయోపరిమితులకు నుంచి 5 సంవత్సరాల గరిష్ట వయోపరిమితి రాయితీని షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతుల వారికి అనుమతించడం జరిగింది. సర్వీసులో ఉన్న వారికి 5 సంవత్సరాల గరిష్ట పరిమితికి లోబడి ఈ రాయితీని మరి కొంత మేరకు అనుమతించడము జరుగు తున్నది. లోగడ ప్రభుత్వం అనుమతించిన ఆరేండ్ల తాత్కాలిక గరిష్ట వయో పరిమితి రాయితీ 1.7.1982 తేదీన ముగిసింది. ఇప్పుడున్న వియమావళిలో తెలిపిన రాయితీల ప్రకారం వయోపరిమితిని నిర్ణయిస్తూ కమీషను ఖాళీలను పకటించింది.

ఇది వరకే చెప్పినట్లుగా ఏదో ఒక కారణాన్ని పురస్కరించుకొని 8 సంవత్సరాల పాటు పబ్లిక్ సర్వీసులలో నియామకాలు జరగనందున గరిష్ట వయోపరిమితి విషయంలో ఆరేండ్ల తాత్కాలిక రాయితీ అనుమతించడం జరిగింది. 1975 తరువాత కమీషను, ఇతర అన్ని నియామక అధికార వర్గాలు పబ్లికు సర్వీసులకు నియామకాలు చేస్తూన్నాయి. అందుచేత గరిష్ట వయోరాయితీని పొడిగించవలసిన సందర్భం కనిపించదు.

re: Sanction of Rs. 80 Crores of rupees for expansion of C.C.I. Unit at Yerraguntla.

శ్రీ యస్.టి. రామారావు:— అధ్యక్ష, కడప జిల్లా, ఎర్రగుంట్లలో మెస్సర్స్ భారత సిమెంటు కార్పొరేషను 1–4–1981 న స్థాపించబడింది. ఆ కార్పొ రేషనుకు సంవత్సరానికి 4.00 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి చేసే స్థోమత ఉంది. 1981, మే నెలలో కార్పొరేషను వాణిజ్య వరంగా ఉత్పత్తి ప్రారంభించింది.

కార్పొరేషను విస్తరణ కార్యక్రమం క్రింద ఏటా అదనంగా 11.2 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి చేయాలని ఆ కార్పొరేషను 12.5.1981 న ప్రాజెక్టును సంపాదించింది. రూ.100 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు పనిని చేపట్టారు. 1982–83 ఆర్థిక సంవత్సరములో ప్రధాన కార్యస్థానం లోని భారత సిమెంటు కార్పొరేషను లిమిటెడు ఈ ప్రాజెక్టు నిమిత్తం రూ 6.5 కోట్ల మొత్తం కేటాయించింది. ఈ బడ్జెటు వ్యయాన్ని ఖర్చు చేయ డానికి ఈ ప్లాంటు, స్టీలు సామగ్రిని, కొన్ని యంత్రాలను పరికరాలను సరఫర చేయుటకి ఇండెంట్లను ఆమోదించడం, ఈ సరఫరాదార్లకు అడ్వాన్సుగా రూ. 2.5 లక్షల మొత్తం [illegible] ఆమోదించింది.

re: Death of nine persons due to collapse of water tank in the Ramarayulu temple at Bedampet, Zaheerabad Taluk, Medak District.

నీటి సరఫరా, రైల్వే సైడింగు, వసతిగృహాల నిర్మాణం—మొదలగు ప్రాథమిక సదుపాయాలను వేగిరపరిచే కార్యక్రమాన్ని చేపట్టింది. విస్తరణ ప్రాజెక్టులో ప్రస్తుతం 30 మంది వ్యక్తులను ఎయమించారు. ఇతర రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టు యూనిట్లకు ఈ కార్యక్రమాన్ని తరలించడానికి భారత సిమెంటు కార్పొరేషను ప్రయత్నిస్తున్నదనే విషయం విజం కాదని భారత సిమెంటు కార్పొరేషను లిమిటెడ్ తెలియజేసింది.

re: Death of 9 persons due to collapse of water tank in the Ramarayulu temple at Bedampet, Zaheerabad taluk, Medak district.

శ్రీ ఎన్.టి. రామారావు:— అధ్యక్షా, మెదక్ జిల్లా జహీరాబాద్ తాలూకాలోని కోహీర్‌కు 15 కిలోమీటర్ల దూరంలో గల బాదార్ పేట గ్రామంలో ఉన్న రాచన్నస్వామి దేవాలయం వద్ద రెండు రోజులు జాతర సంభవించుగా 1983 మార్చి 19, 20 తేదీలలో 6000 మంది యాత్రికులు చేరారు. ఆ దేవాలయం దగ్గర ఆ యాత్రీకుల ఉపయోగార్థమై నేంపై 56 అడుగులు పొడవు, 18 అడగుల వెడల్పు, 5 అడుగుల ఎత్తుతో ఒక నీళ్ల ట్యాంకును దేవాలయం కమిటీ నిర్మించింది. ఆ ట్యాంకును మొదట 3 అడుగులు ఎత్తు వరకు కట్టి జాతరకు 4, 5 రోజుల ముందు చివర రెండు అడుగులు కట్టినారు. 23-3-1983 న సుమారు 7 గంటలకు యాత్రీకులు స్నానాలకు నీరు పట్టుకొనే రద్దీలో ఉన్నప్పుడు పంపులు బిగించ బడినటువంటి 41 అడుగుల తూర్పు వైపు గోడ పునాది మండి పడిపోయింది. ఆ గోడ పడిపోవడం వల్ల వేగంగా వచ్చే నీరు వల్ల ముగ్గురు స్త్రీలు, ఇద్దరు పురుషులు, ఒక శిశువు అక్కడికక్కడే మరణించగా మరి 19 మందికి దెబ్బలు తగిలినాయి. గాయపడిన 19 మందిలో 14 మందిని సంగారెడ్డి హాస్పిటల్‌లో చేర్చబడి తర్వాత సికింద్రాబాదులోని గాంధి ఆసుపత్రికి మార్చబడినారు. మిగిలిన ఐదు గురికి జహీరాబాదు ఆసుపత్రిలో చికిత్స చేయబడింది. వారిలో ఇద్దరు ఆసుపత్రిలో ఉండే రోగులుగా చేర్చుకోబడినారు. గాంధీ ఆసుపత్రిలో చేర్చడానికి పంపబడిన 14 మందిలో ఇద్దరు దారిలో చనిపోగా, మరొకరు ఆసుపత్రికి చేరగానే మరణించారు. ఆ విధంగా మృతుల సంఖ్య ఇద్దరు పిల్లలతో సహా 9మందికి చేరింది. దేవాదాయ శాఖ లేదా గ్రామ పంచాయితి అనుమతి లేకుండా దేవాలయ కమిటి చైర్మన్ ఈ ట్యాంకును నిర్మించారు. దేవాలయం అభివృద్ధికి మంజూరు చేసిన పణాళికలో ఈ నీటి ట్యాంకు చేర్చబడి ఉండలేదు. నిర్మాణపు సామగ్రి నమూనాలు స్వాధీనము చేసుకొని భద్ర పరచారు. దేవాలయ కమిటీ చైర్మన్ పరారీలో ఉన్నారు. మరణించిన ఏడుగురు సమీప బంధువులకు జిల్లా కలక్టరుచే రూ.500 చొప్పున ఎక్స్‌గ్రేషియో మంజూరు చేసింది. ప్రభుత్వం దానిని రూ.2,000 లకు పెచ్చించింది. గాయాలు తగిలి ఆసుపత్రిలో చేర్చబడినటువంటి ప్రతి ఒకరిని రూ.200 చొప్పున తీవ్రంగా గాయపడిన స్త్రీలకు రూ. 400 చొప్పున మంజూరు చేశారు. సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, మరియు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ ఈ సంఘ

ఒకవైపై మెజిస్టీరియల్ దర్యాప్తు నిర్వహించాలని ఉత్తర్వు చేయబడింది. 21-3-1983 న దేవాదాయ శాఖా మంత్రి ఈ గ్రామాన్ని సందర్శించివారు. అందరివి పరామర్శించినారు.

శ్రీ. ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— ఈ విచారణ సంఘాన్ని ఆర్. డి. ఓ. గారితో మిగిలిన వారితో వేశారు. బాగానే ఉంది. కాని అక్కడ ప్రతి సంవత్సరము యిదే టైములో కనీసం 20,000 మందితో జాతర జరుగుతుంది అయితే అక్కడ అధికారులకు ఈ జాతర కొరకు యేరకమైన వ్యవస్థ కూడా చేయలేదు. మామూలుగా యెక్కడ జాతర జరిగినా ఆ జాతర ప్రాముఖ్యాన్ని బట్టి తహశిల్దారు కాని ఆర్.డి.ఓ కాని, కలక్టరు కాని సూపర్‌వైజ్ చేస్తూ ఉంటారు. ఇక్కడ మాత్రం ఈ సంఘటన జరిగిన తర్వాత ఆ రోజు సాయంత్రం వరకు యే విధమైన అధికారులు అందుబాటులో లేరు. అదే కాకుండా ఈ టాంకు కట్టిన తర్వాత స్నానాలు చేసేటప్పుడు అది లీక్ అవుతుందని చెప్పినా అక్కడున్న అధికారులు యెవరు ఏమాత్రం శ్రద్ధ తీసికోలేదు. దాని యొక్క నిర్మాణం పద్ధతి ప్రకారము కట్టకుండా కనీసం అది లీక్ అవుతుందని చెప్పినా యెవరూ శ్రద్ధ తీసుకోలేదు. అది కాకుండా అక్కడకు వచ్చే వారు రోజు వారీ కూలీ చేసుకునే పేద ప్రజలు ఆ దేవుని దర్శనానికి యెక్కువగా వస్తూ ఉంటారు. వారికి అనుకూలంగా యే విధమైన అరేంజ్‌మెంట్స్ చేయలేదు. మన ముఖ్య మంత్రి గారు వారికి రూ.2,000 లు నష్టపరిహారం యిస్తామని, అదే విధంగా బాగా దెబ్బతిన్న వారికి రూ.400 లు యిస్తామని చెప్పివారు. ఇదెక్కడ సరి పోతుంది? ఈ చనిపోయిన వారి కుటుంబాల వారికి ఒక్కొక్కరికి కనీసం రూ.
6-00 P.m. 10,000 లు చొప్పున నష్టపరిహారం యివ్వాలని సూచన చేస్తున్నాను. ఆడే విధంగా దీనిలో బాధ్యులయిన వారి మీద సివియర్ యాక్షన్ తీసుకొని యింత మంది జాతర చేస్తున్నప్పుడు అక్కడ ఈ అధికారులు యెందుకు బాధ్యత తీసుకోలేదు? ఆర్.డి.ఓ. తహసిల్దారు వీరు ఎందుకు బాధ్యులు కారాదు?

విచారణ చేస్తున్నారు. కాబట్టి ఈ విచారణా సంఘాన్ని పెద్ద లెవల్‌లో వేసి, రెస్పాన్సిబుల్ పెర్సన్స్ ద్వారా విచారణ జరిపించాలి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి. ఈ టాంకు కట్టిన వారి మీద చర్య తీసుకోవాలని, పరారీలో ఉన్న వారిని అరెస్టు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం(గుంటూరు):— మిత్రులు చెప్పింది ఒకటి నిజం. ఎక్కువ సంఖ్యలో యాత్రికులు వచ్చేచోట ఆర్.డి.ఓ. కాని, తహసిల్దారు కాని ఉండాలి. వారు వెళ్లారా? లేదా? వెళ్లకపోవడానికి కారణమేమిటి? ఆర్.డి.ఓ. ను విచారణకు వేశారు. దాని వల్ల సరైన న్యాయం జరగదు. దానికి బదులుగా దేవాలయానికి సంబంధించిన డి.సి.పి.ని విచారణకు పెడితే సరైన న్యాయం జరుగుతుంది. లక్షల ఆస్తులున్న కూడా దేవాలయాలు పిడిలమై ఉన్నాయి. ఇది చాలా విచారకరమైన విషయం. రెండు రోజులలో ఎవరి పర్మిషన్‌తో ఈ

ట్యాంకు కట్టారు. కన్‌స్ట్రక్షన్ విషయంలో సరైన శ్రద్ధ తీసుకోవాలి. అటువంటిది జరుగలేదు. అందుకు ప్రత్యేకమైన వింగ్ ఉండాలి. ఈ విషయంలో ప్రత్యేకంగా ఇంజనీరింగ్ శాఖను పెట్టాలనుకుంటున్నట్లుగా శ్రద్ధ తీసుకుంటామని మంత్రిగారు అన్నారు. వెంటనే అటువంటి ఏర్పాటు చేసి కన్‌స్ట్రక్షన్ చేయిస్తే బాగుంటుంది. భద్రత ఉంటుంది. ఈ రెండు సూచనలను గమనించవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:— వివరాలు చాల మంది మిత్రులు చెప్పారు. నాకు ఒకటే ధర్మ సందేహం. పెద్ద ట్యాంకు కట్టేటప్పుడు ఇంజనీర్ పర్మిషన్ లేకుండా పబ్లిక్ స్థలాలలో కట్టడం భావ్యం అవుతుందా? దానిని గురించి వివరాలు చెప్పాలి, ప్రజలకు సదుపాయాలు చేయవలసిందే. కానీ చేసే పని ప్రాణాలు తీసేటట్లుగా ఉండకూడదు. పాత దేవాలయాలను మూసివేయండి. లేదా రెనోవేట్ చేయండి. చనిపోయిన తరువాత ఏమి లాభం ఉండదు. ఇప్పుడు ఇచ్చిన ఎక్స్‌గ్రేషియా కంటే అదనంగా ఎక్కువ ఇవ్వాలి.

శ్రీ ఎన్. టి. రామారావు:—అది వరకు అక్కడ కోనేరు గుంట ఉండేది. అది ఆరోగ్యవంతంగా లేదని నీటి తొట్టె కడితే అది వినియోగానికి రాకుండే దుర్బలమైంది. వ్యక్తి పరారీ అయినాడు. దురదృష్టవశాత్తు జరగరానిది జరిగింది పదిమందికి ఉపయోగించేది గౌరవ సభ్యులు చెప్పినట్లు ఏ కంట్రాక్టరు సూపర్ విజన్‌తోనో చేయించి ఉంటే బాగుండేది. అది ప్రణాళికలోనే లేదు. ఎందుకో ఆవేశపడి, ఆతృత పడి నిర్మించడం, వాడుకలోకి వచ్చేవరికే దురదృష్టవశాత్తు కూలిపోవటం జరిగింది. దర్యాప్తు జరుగుతోంది. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

re: Dacoities in City and Recent Attack on the House of Sri P. L. N. Sarma, near old Boinapally, Secunderabad.

శ్రీ ఎన్. టి. రామారావు:—నగరంలో అధికమవుతున్న బందిపోటు దొంగతనాల గురించి, సికింద్రాబాదులోని బోయిన పల్లిలో శ్రీ పి. యల్.ఎన్. శర్మ గారి ఇంటిపై జరిగిన దాడి గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అత్యవసర పరిస్థితి ద్రష్ట్యా, బోయినపల్లి గ్రామ పంచాయితి ప్రాంతంలో క్రొత్తగా నిర్మించబడిన సహకార గృహ నిర్మాణ సంస్థ కాలనీలో, హౌ.ఎ.ఎల్. లో డిప్యూటీ ఫైనాన్స్ కంట్రోలర్‌గా పని చేస్తున్న శ్రీ పి.ఎల్.ఎన్. శర్మగారు(గురుమూర్తి గారి కుమారుడు) క్రొత్తగా ఇల్లు కట్టుకుని భార్యతో నివసిస్తున్నారు. 21.3.83 వాడు రాత్రి 2–2½ గంటల సమయంలో ప్రధాన ద్వారం వద్ద తలుపు తట్టిన శబ్దము విని, శర్మగారు తలుపు తెరువగా అయిదుగురు నేరస్తులు లోపల దూరారు. శర్మగారి తలపై పైపుతో కొట్టారు. టెలిఫోన్ వైర్లను తెంపారు. శర్మగారి భార్య శ్రీమతి లక్ష్మి మెడ నుండి మంగళ సూత్రాన్ని లాగారు. సూత్రం పడిపోగా, ఆమె చేతి గాజులను, చెవి కమ్మలను దొంగలకు ఇచ్చివేసింది. దొంగలు గదిలో ప్రవేశించి, తాళపు రంధ్రంలో ఉన్న తాళం చెవితో స్టీలు అల్మారా

తెరచి, అందులోని లాకరు తెరవడానికి శ్రీమతి లక్ష్మి సహాయం పొందారు. మూడు గాజులు, ఒక ఉంగరము, మూడు జతల చెవి కమ్మలు తీశారు. వెళ్లే ముందు, డయనారా .టి వి. ఫిలిప్స్ ట్రాన్సిస్టర్, టేప్ రికార్డరు, వెల్కో ట్రాన్సిస్టరు తీసుకు వెళ్లారు. ప్రధాన ద్వారం బయట గొళ్లెం పెట్టారు. వారు దొంగిలించిన ఆస్తి విలువ మొత్తం 52 వేల రూపాయలు. దొంగలు వెళ్లారని నిర్ధారణ కాగానే శ్రీమతి లక్ష్మి వేరే తలుపు ద్వారా బైటకి వచ్చి ప్రక్క ఇంటిలో గల అమర్‌నాథ్ ను మేలుకొలిపింది. వారి ఇల్లు కూడా బైట గొళ్లెం పెట్టినట్లు తెలుసుకుంది. ఇరుగు పొరుగు సహాయంతో సికింద్రాబాదులోని గాంధి హాస్పిటల్ లో శర్మ గారిని చేర్చారు. ఆయన అక్కడ కోలుకుంటున్నారు. స్థానిక ప్రజల నుండి ఈ సమాచారాన్ని తెలుసుకుని ఈ నేరాన్ని బోయినపల్లి పోలీసు స్టేషనులో భారత శిక్షాస్మృతి 395 సెక్షను క్రింద 31/83 గా కేసును రిజిష్టరు చేసుకున్నారు. దర్యాప్తు మొదలు పెట్టారు. నేరస్థులను పట్టుకోవడానికి నగర ప్రత్యేక పోలీసులతో బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. దర్యాప్తు తీవ్రంగా కొనసాగుతున్నది.

వ్యవసాయ శాఖలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న సర్వేశ్వరరావు గారు చైతన్యపురిలో నివసిస్తున్నారు. 19–3–83 న 3 గంటల 45 నిముషాలకు ఆయన ఇంటిలో నలుగురు వ్యక్తులు జొరబడి డాబాపై నిద్రపోతున్న శ్రీమతి సర్వేశ్వరరావు మెడ నుండి రు. 2,500 విలువగల రెండు తులాల బంగారం గొలుసును లాక్కున్నారు. ఆమె మేల్కొని, కేకలు పెట్టి భర్తను హెచ్చరించింది. దొంగలు వానతాడుతో పారిపోయారు. మంగళ సూత్రం నేల మీద పడి ఉంది. ఆ రోజే ఈ నేరాన్ని సరూర్ నగర్ పోలీసు స్టేషనులో ఐ. పి. సి. 379 క్రింద 47/83 నేరం నెంబరుగా నమోదు చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది. జంట నగరాలలో 1982 నవంబరు నుంచి బందిపోటు దొంగతనాలు లేవు. చివరిది 13–11–82 న గోల్కొండలో వంటరిగా ఉన్న ఇంటిలో జరిగింది. సక్రమమైన రోడ్లు, వీధి దీపాలు లేక చెదురు మదురుగా ఉన్న నగర శివార్లలో గల ఇండ్లలో జరుగుతున్నాయి. పోలీసుల గస్తీ క్రమబద్ధంగా జరుగుతోంది. సీనియర్ పోలీసు అధికారులు రాత్రి పూట తిరుగుతున్నారు. తమ తమ ప్రాంతాలలో గస్తీ తిరగడానికి స్వచ్ఛంద దళాలను ఏర్పాటు చేసుకోవలసిందిగా ప్రభుత్వం ప్రజలను కోరింది. దోపిడీలను అరికట్టడానికి, నేరస్థులను పట్టుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేయబడ్డాయి.

శ్రీ ఇంద్రసేనారెడ్డి:— రాజధాని నగరంలోనే అరికట్టలేని భద్రత లేని విషయాలు జరిగితే మిగతా శ్రీకాకుళం, ఆదినాబాద్ వంటి అడవి ప్రాంతాలలోనూ, పోలీసేతర లోనూ ఎట్లా భద్రత ఉంటుందని అడుగుతున్నాను. బోయినపల్లిలో జరగక ముందే, చైతన్యపురిలో జరిగిందని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. మామూలుగా ఏదైనా ముట్టావస్తే, వాళు కాన్సెంట్రేటుగా గత 5 సంవత్సరాల

మండి నాలుగయిదు చోట్ల వరుసగా ఒక చోట కాకపోతే ఇంకో చోట చేస్తున్నారు. ఈ బందిపోటు దొంగలు వస్తారని తెలిసికూడా ఇంటలిజెన్స్ ఎందుకు ఆవడం లేదు? కారణం ఏమిటి? నాకేమనిపిస్తుందంటే తెలుగుదేశం ప్రభుత్వానికి పోలీసులు సహకరించడం లేదా అనిపిస్తుంది. చైతన్యపురిలో ఒక్క ఇంటిలోనే కాదు— నాలుగయిదు ఇండ్లలో జరిగాయి. వెంటనే రిపోర్టు చేశారు. అయినా ఇంతవరకూ దాని విషయంలో చర్య తీసుకోలేదు. ప్రత్యేకంగా ఈ బందిపోటు దొంగల కోసం ఉన్నతాధికారులను వేసి దొంగతనాలు జరగకుండా చూడాలని కోరుకుంటూ, ఊరి బయట కాలనీలలో, అంటే చైతన్యపురి, రామకృష్ణాపురం, బోయిన పల్లి మొదలైన చోట్ల అవుట్ పోస్టులను ఏర్పాటుచేసి అక్కడి ప్రజలకు ధైర్యం కలిగేటట్లు, వారు సుఖంగా నిద్రపోయేట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:— అధ్యక్షా, ఈ జంట నగరాలకు ఈ కత్తిపోట్లు, బందిపోట్లు జంట బెడదగా మొదటి నుంచి వస్తున్నాయి. పోలీసులు తెలుగుదేశం ప్రభుత్వానికి సహకరించడం లేదని అంటున్నారు. వారు ఎవరితోనైనా ఇదే సహకారాన్ని అందిస్తారు. గత 5 సంవత్సరాలుగా ఈ విషయంలో మేము అడగడం, ప్రభుత్వం చర్య తీసుకుంటామని చెప్పడం మళ్లీ మేము అడగడం వారు చర్య తీసుకుంటామని చెప్పడం మామూలయింది. సీనియర్ అధికారులు గస్తీ తిరుగుతున్నారు. బందిపోట్లు గస్తీ తిరుగుతున్నారు. జరగవలసిన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి గారికి ఈ సమయానికే ఒక ఐడియా వచ్చి ఉండాలి. గత రెండు నెలలుగా బందిపోటు దొంగతనాలు నగరంలో పెరిగిపోతున్నాయి. అసెంబ్లీలో సమాధానం చెప్పటం కోసం ఎఫెక్టివ్‌గా పెట్రోలింగ్ మొదలైనవి చేస్తున్నామని చెప్పటమా? వాటిని ఎఫెక్టివ్‌గా అణచి వేసే సాధనమే తెలీదా? తెలిసే ఊరుకుంటున్నారా? వేరీస్ ది డిఫికల్ట్? మోహనరెడ్డిని చంపారు. ఆయన సినిమాకు వెళ్లి వస్తుంటే, పాత కక్షలతో ప్లాన్ ప్రకారం జరిగిందన్నారు. అర్థం చేసుకున్నాము. కాంగ్రెస్ పాలనలో సుమారు 72 కేసులు జరిగాయి. ఇప్పుడు మళ్లీ స్కోర్ మొదలైంది. మంత్రులు, ఎం.ఎల్.ఎ.లు ఉండే రాజధానిలోనే ప్రజలకు రక్షణ లేకపోతే, ఇంకా ఎక్కడ రక్షణ ఉంటుంది? ఈ సంఘ వ్యతిరేక శక్తులు, ఈ అలజడులకు కారణమయిన వారు పోలీసులకు తెలియని వారు కానే కాదు. ఇంతకు ముందు వారికి రాజకీయ నాయకుల అండ ఉండేది. ఫలానా మంత్రిగారు చెప్పారు. ఏం చేయాలి అని అడిగే వారు. ఇప్పటి పరిస్థితి ఆ విధంగా లేదు. రాజకీయ నాయకుల బెడ్డ లేక, ముఖ్య మంత్రి గారు గట్టిగా ప్రోత్సాహం ఇస్తున్నా ఎందుకు చర్య తీసుకోవడం లేదు. ఏ డివిజనులో, ఏ పోలీసు స్టేషను పరిధిలో ఏ దొంగతనం జరిగినా అక్కడి సంబంధిత అధికారులపై చర్య తీసుకోవడమో లేదా వారికి ఇంక్రిమెంటు కట్ చేస్తామనో, శాలరీ ఆపుతామనో అంటే కొంత వరకైనా వీటిని అదుపు చేయవచ్చును. ఒక్క పోలీసు కమిషనరో, అసిస్టెంట్ కమిషనరో కంట్రోల్ చేయగలరని అనుకోవడం లేదు. కొంత బాధ్యత వారిపై వేయడం వలన కొంత వరకైనా ఈ దొంగతనాలు తగ్గు ముఖం పట్టుతాయేమోనని ఆశ. ఆ విధమైన చర్య తీసు

కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? ఆ రకంగా చేసి హైదరాబాదు నగర ప్రజలకు మనశ్శాంతి ఇచ్చి, శాంతి భద్రతల పరిస్థితి సంతృప్తికరంగా ఉంది అని వారనుకునేటట్లు చేయగలరా అని ముఖ్యమంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:— సభ్యులందరూ కూడా సంఘ క్షేమాన్ని కోరి మాచించారు. ఎవరి ఉద్యోగ ధర్మాన్ని వారు నిర్వర్తించాలి. వారి వారి ధర్మాలను నిర్వర్తించడం మీకో మాకో తిండి పెట్టడం కాదు. అటువంటి అప్రమత్తతను కలిగించాలంటే, సభ్యులు చేసిన సూచనలను గమనించాము. ఈ అసెంబ్లీ సమావేశాల తరువాత పోలీసు డిపార్టుమెంటుతో సమావేశం జరిపి, ఏ విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి? బాధ్యులెవరు? శాంతి భద్రతలను కాపాడడానికి తీసుకోవలసిన చర్యలేమిటి? అనే విషయాలపై సమగ్రమైన ఆలోచన చేస్తానని సభ్యులందరికి నేను హామి ఇస్తున్నాను.

Sri S. Jaipal Reddy:—Sir, we have also raised this question under Rule 329. That question was disallowed. Now that this question has been admitted. I am not finding fault. I am happy that we have ultimately got admitted. So let us also be allowed to put some questions.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— 329 క్రింద మేమడిగినవి డిస్‌అలవ్ చేశామన్నారు. మమ్మలివి ఇద్దరివి డిస్‌అలవ్ చేశారా? లేక మా నోటీసులను డిస్‌అలవ్ చేశారా?

శ్రీ ఎన్. వెంకటు చిన్న అప్పలనాయుడు (బొబ్బిలి)—: అధ్యక్షా, ఈ సంఘటనపై వెంకయ్యనాయుడు గారు, జైపాల్ రెడ్డిగారు, ఇంద్రాసేనా రెడ్డిగారు, ఓంకార్‌గారు అందరూ చెబుతుంటే, మానవులుగా ఈ ప్రపంచములో బ్రతకడం ఎట్లా అనే భయంకర పరిస్థితి కలుగుతోంది. కాని ఈ భయంకర విషయాలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 60 రోజులలోనే జరిగాయా అని నేను ప్రశ్నిస్తున్నాను. గత ప్రభుత్వంలోనూ ఈ ప్రతిపక్ష నాయకులున్నారు. మరి ఈ 15, 20 సంవత్సరాల నుంచి వీటిని ఎందుకు పెంచుకుంటూ పస్తున్నారు? పట్టపగలు, నడి రోడ్లలో హత్యలు జరుగుతున్నాయి. గతంలో వీటిపై తీసుకున్న చర్య లేమిటి? తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే ఇవన్నీ మొదలైనాయా?

శ్రీ ఎం. ఓంకార్:— ఏ ప్రభుత్వంలోనైనా మా పని ఇటువంటి వాటిని వ్యతిరేకించడమే. అదే కొనసాగుతుంది.

శ్రీ టి. సీతారామ్:— పాత బోయినపల్లిలో జరిగిన సంఘటనకు సంబంధించి అక్కడి ప్రజలు ఎంక్వైరీ గురించి చాలా సార్లు ఫిర్యాదులు చేశామని అంటున్నారు. ఇంతవరకూ ఎంక్వైరీ జరగనందు వలననే ఈ రకమైన సంఘటనలు జరుగుతున్నాయని వారి ఉద్దేశ్యము. దాని గురించి ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా అని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:— గౌరవ సభ్యులు చేసిన సూచనలు కాని సూచించిన విధానాలు కాని వింటున్నాను. వాటి విషయంలో పరిపూర్ణంగా నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నిస్తానని, వారు చెప్పిన సూచనలను గమనిస్తున్నానని మనవి చేస్తున్నాను

re: Closure of S.V. University, Tirupathi.

Sri Ananda Gajapathi Raju:—Sir, Dr. T. Ramachandraiah, Sr Jacob Jayaraj, Lecturers of the Department of Physical Anthropolog reported on 5th March 1983 to the Registrar, Sri Venkateswara Univer sity, Tirupati that they had been mandhandled at their residences or the previous evening. This incident had happened for the alleged awar of low marks in the internal valuation of M.Sc./M.A. Part I Examina tion, by the students of M.Sc., Final (Physical Anthropology) and ac due to non-payment of Scholarships to the Backward Class students.

2. On the basis of the report of the Lecturers to the Police, th Police arrested the students on 9th March 1983 and released them or bail on 10th March 1983.

3. Sri Venkateswara University Teachers' Association, Tirupat represented to the Vice-Chancellor of the University on 7th March 198 and 8th March 1983 against the incidents and informed him that the Exe cutive Committee of their Association received to boycot classes inde finitely unless drastic action is taken against the culprits. The Univer sity Teachers' Association at its General Body Meeting on 9th Marc 1983 resolved to boycott classes indefinitely from that day onward and also to boycott all internal valuation work with effect from June July 1983 Examinations of the University. On the 9th and 10th Marc 1983, the teachers boycotted classes in the University Colleges.

4. The Principal of the University College on the recommenda tion of the Deans' Council, suspended the students involved in th incidents and also issued Show Cause Notices to them.

5. With a view to ensure that there are no untoward incident which may disturb the peace of the Campus, the Vice-Chancellor, o the advice of the Deans' Council decided to close the University Col leges and Hostels indefinitely from 11th March 1983 onwards.

6. The Vice-Chancellor appointed Justice M. Krishna Ra (Retired) as One Man Committee for enquiry into the incidents Justice M. Krishna Rao was expected to visit the University Campu on 19th March 1983, conduct his enquiry into the incidents and subm his report to the University immediately after the enquiry is over. Th Syndicate of the University is to meet on 28th March 1983 to revie the situation and take necessary action against those involved in th incidents and to reopen the colleges.

శ్రీ ఎం. ఓంకార్ :— మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటులో అవలు సమంజస పరిష్కారం లేదు. కొత్తగా జరుగుతున్న సంఘటనలు కావు. వరుసగా 1981 నుంచి వస్తున్నవే. వారివద్ద ఉన్న సమాచారం అంతా పోలీసులవద్ద కేసుల [illegible]

తమ ద్వారా మంత్రి గారికి అందిస్తాము. ఫిజికల్ ఆంత్రపాలజీ శాఖకు అధిపతిగా ఉన్న వారు కావాలని కులతత్వం మిగిలిన అధ్యాపక బృందం మీద దాడులు చేయించడం జరుగుతున్నది. ఇంటర్నల్ మార్క్స్ ఇవ్వడంలో రూల్స్ అతిక్రమించి చేసారు. ఆయన పక్షపాత ధోరణిని దౌర్జన్య పూరితమైన వైఖరిని ఖండిస్తూ సిండికేటులో ఐటం నెం. ఎ–6 క్రింద 9–6–81 నాడు తీర్మానం చేసారు.ఆ నిర్ణయం అమలు కాలేదు. తరువాత రోజు రోజుకు దౌర్జన్యాలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయి. 8 వ తారీఖుకు ముందు. జరిగాయి. 8 వ తారీఖున వైస్ ఛాన్సెలరు గదిలోనికి వెళ్లి చెప్పులతో కొట్టడం జరిగింది వారు పేరుకు విద్యార్థులు. ప్రొఫెసర్లను లెక్చరర్లను చెప్పులు తీసుకుని వైస్ ఛాన్సెలరు గదిలోనికి వెళ్లి కొట్టిన దుండగులు విద్యార్థులా ఎట్లా అవుతారో తెలియదు. వారి వెనుక ఆంత్రపాలజీ శాఖ అధిపతి ఉన్నాడనేది బహిరంగ రహస్యం. 4 వ తారీఖున జరిగిన సంఘటనపై చర్య తీసుకోకపోడం వల్ల 8 వ తారీఖు నాడు ఇంకా విచ్చలవిడిగా కొట్టడం జరిగింది. వైస్ ఛాన్సెలరుకు అదుపులో పెట్టే ధైర్యం లేకుండా పోయింది. ఈ విధంగా ఒక ప్రక్క జరుగుతుంటే వందలాది విద్యార్థులు పట్టించుకోకుండా ఉంటున్నారు. పై పైన ఆరోచనల వల్ల ప్రయోజనం ఉండదు, సమగ్రమైన ఆలోచన జరిపించండి. విద్యార్థి ప్రతినిధులు టీచర్లకు పెమో పంపించారు. నా వద్ద ఉన్న మెమో కరపత్రం అందచేస్తున్నాను. అన్ని వైపుల నుండి చూడండి. ఈ రోజున తక్షణ చర్య తీసుకోకపోతే యూనివర్శిటీ చెప్పడానికి వీలులేని అప్రతిష్ట పాలవుతుంది. అనేక హత్యలు జరిగే ప్రమాదం ఉంది. నిజాయతీ కలిగిన వారెవ్వరూ ప్రిన్సిపాలుగా కాని ప్రొఫెసరుగా కాని అక్కడకు పోలేని పరిస్థితి. ఇదంతా నిజాయతీ కలిగిన వారి ప్రమోషనును ఆపడానికి చేస్తున్న దుర్మార్గమైన కుట్ర. దీనిని దృష్టిలో పెటుకుని అరాజకాలు ఆపాలని కోరుతున్నాను.

Sri P. Ananda Gajapathi Raju:—The observation which I would like ti make is that unrest has been a phenomenon that has come in the way of betterment of standards and looking after the future of the students. Nevertheless the One Man Commission appointed has to submit its enquiry report. As soon as it is submitted we will definitely take serious action against those against whom action has to be taken.

Sri M. Omkar:—No doubt the Enquiry Commission has been constituted, but when the delinquent officers are there how can the witnesses give evidence and how can their depositions be recorded. Does not our Hon'ble Minister understand this minimum thing. Moreover it has been the demand of the students that the delinquent officers be shifted to some other place. If no disciplinary action like suspension can be taken immediately at least you shift them to some other place to facilitate free and fair enquiry.

Sri P. Ananda Gajapathi Raju:—Unless a charge is proved or unless someone is put under a charge he cannot be charged as a delinquent officer under the eye of law.

Sri S. Jaipal Reddy:—There are mny questions which rave to be treated in isolation from one another. Firstly there is the question of student indiscipline. Whatever the provocation the beating of staff members by the students cannot be condoned. The second aspect is to know why exactly this trouble broke out. As we understand, the trouble broke out because of the internal valuation system. In the socio-economic conditions that obtain in our country, the internal valuation system can only be a hot bed of trouble. It might work in the working conditions of America but in our country it does not work. Does the Government realise this and would it review the desirability of continuing the internal valuation system. Thirdly, the Minister has said that One Man Commission has been constituted; it has been constituted by the University authorities. I don't cast any aspersions on the High Court Judge. But here the problem is everybody in the University—the Registrar, the Senior Professor, the Dean—all of them have beer implicated or involved in one controversy or another. Therefore would the Government consider the appointment of an enquiry commission for a judicial enquiry. Is it not true that the students demanded a judicial enquiry. These questions may be answered.

శ్రీ టి. మనోహర్ (సత్యవీడు) :— స్కాలర్‌షిప్స్ ఇవ్వలేదనే దానికి వివరంగా స్టేట్‌మెంట్ను యాజిటేషను తెచ్చారని మంత్రి గారు చెప్పడం జరిగింది. స్కాలర్‌షిప్స్‌కు దీనికి ఏమీ సంబంధం లేదు. అధ్యాపక బృందాన్ని విద్యార్థులు చెప్పులతో కొట్టడ మంటే చాలా బాధాకరమైన విషయం. నాలుగవ తారీఖున కొట్టినప్పుడు రిజిస్ట్రార్ దృష్టికి తెచ్చినప్పుడు, వైస్ ఛాన్సలరు దృష్టికి తెచ్చినప్పుడు ఏ విధమైన చర్య తీసుకోకపోడంవల్లనే 8 వ తారీఖు నాడు లెక్చరర్లను కొట్టడం జరిగింది. వారి వెనుక కొంతమంది అధ్యాపకుల ప్రోత్సాహం ఉంది. యూనివర్సిటీకి సంబంధించినంతవరకు ఏ అవకతవకలు జరిగినప్పటికి ఒక కమిషనును వేయడం, సిండికేటు తీర్మానం చేయడం వాటినే ఇంప్లిమెంటు చేయడం లేదు. ఈ సందర్భంలో ఇదివరలో వేసిన కమిటీలు ఫలవంతం కాని సందర్భంలో మరల కమిటీ వేయడం వల్ల ప్రయోజనం ఏమిటి ? ప్రభుత్వమే-ఒక జుడిషియల్ ఇంక్వైరీ వేయించి దాని ప్రకారం చర్య తీసుకోవాలి. యూనివర్సిటీని మూసివేస్తే విద్యార్థులు పరీక్షలకు ఎట్లా హాజరు కాగలరు ? ఎవరో కొంతమంది చేసిన పనులకు మొత్తం యూనివర్సిటీ మూసివేసి ప్రజలకు విద్యార్థులకు ఇబ్బందులు కలిగించడం సవ్యంగా లేదు. విద్యా మంత్రి గారికి సిండికేటులో మెజారిటీ ఉన్నది కాబట్టి వారు ఏ నిర్ణయం చేసినా చెల్లుతుంది. అందులో మెంబర్లు న్యాయం చేయకుండా అన్యాయం ప్రోత్సహిస్తున్నారని రిప్రెజెంటేషను ఇవ్వడం జరిగింది. ఎడ్యుకేషన్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ గారు 6-30 Pm.
వారికి వున్న పనుల వల్ల సిండికేట్ మీటింగ్‌కు అటెండ్ కాకపోవుట వల్ల వారికి వున్న మెజారిటీతో వారికి అనుకూలముగా నిర్ణయాలు చేసే అవకాశం వుంది. ఎడ్యుకేషన్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ, ప్రభుత్వం తరపున నియమించిన మన సభ్యులు లేక పోవడంవల్ల అన్యాయం జరుగుతున్నదిఅని ఆవేదన వ్యక్తము చేస్తున్నారు. ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని సిండికేట్ మీటింగు కైముకు మెంబర్లను ప్రభుత్వం తరపునుంచి ప్రయమించే ఏర్పాటు చేస్తారా ? జరిగిన సంఘటనపైన జుడిషియల్ ఎంక్వయిరీ జరి



Sri S. Jaipal Reddy:—The Hon'ble Minister was good enough to say that he would consider. He may also be aware that some incidents had taken place in other institutions only on account of the problems arising from internal valuation system. What time does the Government require to take a decision.

Sri P. Ananda Gajapathi Raju:—I request the Hon. Members to make it convenient sometime and discuss this matter with me.

Sri M. Venkaiah Naidu:—When will the University be reopened.

Sri P. Ananda Gajapathi Raju:—After conducting the enquiry necessary steps will be taken.

Sri S. Jaipal Reddy:—The answer of the Minister in regard to the reopening of P.G. Courses at Tirupathi is self-contradictory. He said on the one hand that the University Syndicate is meeting on the 28th of this month; on the other hand he also said that the University would remain closed so long as the Commission does not complete its work and submit its report. Which of the two positions is correct.

Sri P. Ananda Gajapathi Raju:—I was trying to say that the University is now closed which would be opened shortly after the enquiry is conducted.

CALLING ATTENTION MATTERS

re: Death of six persons due to Explosion of L.P.G. Gas Cylinders in Hyderabad City.

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి (రెవిన్యూ,పౌరసరఫరాల మంత్రి తరపున) :— అధ్యక్షా, ఎల్. పి జి. గ్యాస్ సిలిండర్లు పేలడం వల్ల ఈ మాసంలో హైదరాబాదు నగరంలో ఆరుగురు వ్యక్తులు మరణించడం గురించి భవిష్యత్తులో ఇట్టి అవాంతరాలను నివారించడానికి ఎల్. పి. జి. సరఫరాదార్లు భద్రతా నిబంధనలను అమలు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

1983 ఫిబ్రవరి 16 వ తేది నుండి 1983 మార్చి 12 వ తేది వరకు మూడు ప్రమాదాలు జరిగాయి. పర్యవసానంగా 6 గురు మరణించారు. వంట గ్యాసుకు విష్ణ అంటుకున్నందు వలన ఈ ప్రమాదాలు జరిగినట్లుదర్యాప్తులో తేలింది. సిలిండరు, పేలిన సంఘటన ఏదీలేదనీ, రక్షణ నిబంధనలనుపాటించక పోవడం వల్లనే మంటలలో వల్లు కాలి ప్రాణాంతకమైన ఈ దుర్ఘటనలు సంభవించినట్లు తెలియవచ్చింది.

శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీమతి మాదిరెడ్డి సులోచనాదేవి గార్ల మరణానికి కారణ భూతమైన సంఘటన గురించి పోలీసు వారు, పేలుడు వస్తువుల డిప్యూటీ కంట్రోలరు విచారణ జరిపారు. ఒక చమురు పరిశ్రమ బృందం కూడా దర్యాప్తు జరిపింది. పరికరాలు మంచిస్థితిలో వున్నట్లు కమగొన్నారు సిలిండర్ వాల్వును తెరిచి వుంచి రబ్బరు ట్యూబును సక్రమంగా హోట్ ప్లేటుకు తగిలించక పోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. ఎలక్ట్రిక్ స్విచ్ వేసినపుడు వచ్చిన నిప్పు రవ్వ మూలంగా గదిలో వ్యాపించిన గ్యాసు అంటుకోవడం వల్ల ఒక్కసారిగా మంట లేర్ప

ఉన్నాయి. పోలీసువారు, పేలుడు వస్తువుల కంట్రోలరు అందజేసిన సమాచారం ప్రకారం ఇంటి ప్రక్క వారి నుండి ఒక గ్యాస్ సిలిండరును అరువు తెచ్చుకున్నారు. దాని వాల్వును సరిగా మూయడం జరుగలేదు. 1983 మార్చి 6వ తేదిన జరిగిన ప్రమాదం గురించి పోలీసువారు విచారణ జరిపారు. పేలుడు వస్తువుల డిప్యూటీ కంట్రోలరు కూడా దర్యాప్తు జరిపారు. చీఫ్ పరిశోధన స్థానిక అధికార్ల బృందం, బొంబాయి నుండి వచ్చిన చీఫ్ పరిశోధన బృందం కూడా ఈ ప్రమాదాన్ని గురించి దర్యాప్తు జరిపారు. రబ్బరు ట్యూబు సరియైన స్థితిలో లేనికారణంగా గ్యాసు లీకేజి అయినందువలన ఈ ప్రమాదం జరిగింది. సిలిండరు, రెగ్యులేటరు—రెండు కూడా మంచి స్థితిలో వున్నట్లు కనుగొన్నారు. 6 3-1983న శ్రీమతి షరీఫాబీ, 7-3-83న శ్రీ అహమ్మద్ అబ్దుల్లాగారి భార్య శ్రీమతి నుస్రత్ బేగం, ఆ తర్వాత రిక్షాపుల్లర్ ఐ. ఎ. ఎస్. అధికారి శ్రీ మహమ్మద్ అబ్దుల్లాగార్లు మరణించారు. ప్రమాద కారణాన్ని గురించి నిపుణుల పరిశోధన బృందం నిర్ణయించిన మాదిరిగానే పోలీసువారు పేలుడు వస్తువుల కంట్రోలరు కూడా నిర్ణయించారు. 1983 మార్చి, 12వ తేదిన హైదరాబాదు దోమల్‌గూడా 1-2-215/3 నెంబరు ఇంటిలో జరిగిన మరొక ప్రమాదం గురించి పోలీసువారు విచారణ జరిపారు. పేలుడు వస్తువుల డిప్యూటీ కంట్రోలరు కూడా దర్యాప్తు జరిపారు. ఈ ప్రమాదాన్ని గురించి, స్థానిక చీఫ్ పరిశోధన బృందం, బొంబాయి ఆయిలు కంపెనీ అధికార్లతో కూడిన బృందం కూడా దర్యాప్తు జరిపాయి. తనిఖి చేసినపుడు, ఎల్. పి. గ్యాస్ ఇన్‌స్టలేషను చెడిపోకుండా సక్రమమైన స్థితిలో యధాతధంగా వున్నట్లు కనుగొన్నారు. వాల్వు నుండి గాని రెగ్యులేటరు, రబ్బరు ట్యూబుల నుండిగాని గ్యాసు లీకేజి జరగలేదు. సిలిండరు పేలలేదు. సిలిండరులో ఇంకా కొంత గ్యాసు ఉండింది. వాల్వును సరిగా మూయకుండా సిలిండరును నిర్లక్ష్యంగా ఉపయోగించినందువలన ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసు దర్యాప్తులో పేలుడు వస్తువులు కంట్రోలరు అభిప్రాయ పడ్డారు. ఈ ప్రమాదంలో శ్రీ బి. భగ్వేకర్‌గారు మరణించారు.

మూడు కేసులలో కూడా, గ్యాసు సిలిండర్లు పేలిన కారణంగా ప్రమాదాలు సంభవించలేదు.

పంపిణీ ఉద్యోగుల ద్వారా ఎల్. పి. జి. వినియోగదార్లకు రక్షణ మాచవల కార్డులను పంపిణీ చేస్తున్నామని, ఎల్ పి. జి. డీలర్లు తాము వినియోగదార్లకు పంపే ప్రతి రీఫిల్‌తో పాటుగా రక్షణకు సంబంధించిన కరపత్రాలను కూడా పంపిణీ చేయాలని అనుకుంటున్నారని ఆయిలు కంపెనీలు పేర్కొన్నాయి. లీకేజిపై సబ్బునీటి పరీక్షలు జరపడం ద్వారా వాల్వు, రెగ్యులేటరు, రబ్బరు ట్యూబు మొదలైన వాటి భద్రతను గురించి తనిఖి చేయవలసిందని ఎల్. పి. జి. డీలర్లు తమ పంపిణీ ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చినట్లు కూడా ఈ కంపెనీలు తెలియజేశాయి.

అంతేకాకుండా దూరదర్శని, ఆకాశవాణి, వార్తా పత్రికల ద్వారా ఎల్. పి. జి. భద్రతా చర్యలనుగురించి ప్రజలకుతెలియజేస్తుడం జరుగుతున్నది.

శ్రీ కె. లక్ష్మారెడ్డి (చేవెళ్ళ):—అధ్యక్షా, ఇక్కడ సుమారు లక్షా 30 వేల గ్యాస్ కనక్షన్లు వున్నవి. చదువు కున్నవారు, సీనియర్ రిపైర్డు ఐ ఎ ఎస్ అధికారి, నవలా రచయిత్రి శ్రీమతి మాదిరెడ్డి సులోచనా దేవి, వారి భర్త చని పోయారు. కేవలం వినియోగదారుల నిర్లక్ష్యమువల్ల యిది జరిగిందని ఎంక్వయిరీ చేసినవారివల్ల తెలుస్తున్నదని అన్నారు. ఇన్ని రోజులు జరగకుండా ఒక్క నెలలో ఆరుగురు చనిపోయారు. గత సంవత్సరములో 16, 20 సంఘటనలు జరిగినవి. ప్రభుత్వం, యీ గ్యాస్ కంపెనీలవారు చచ్చిపోయిన కుటుంబాలవారికి ఏదైనా యిన్స్యూరెన్సు స్కీము పెట్టి యాక్సిడెంటు జరిగితే-నష్టపరిహారం చెల్లించడానికి యోచిస్తుందా? భద్రతా చర్యలు గురించి ఏమి చేస్తున్నారంటే, టి. డి. ద్వారా న్యూస్ పేపర్సు ద్వారా భద్రతా చర్యల గురించి ప్రచారం చేస్తున్నామన్నారు. కాని యింతవరకు అది జరిగినట్లు కనబడదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—గ్యాసు సిలెండరు పగిలిపోయిన సంఘటన యీ మూడు కేసుల్లో ఏ ఒక్క చోట కూడ లేదు. వినియోగదారులు సరిగా ఆపరేటు చేయకపోవడం వల్ల గ్యాస్ లీక్ అయి నిప్పు అంటుకొని ప్రమాదాలు జరిగినట్లు యిందులో పొందుపరచబడింది. వినియోగదారులకు సరైన సలహాలు యివ్వడానికి టి. వి. ని వార్తా పత్రికలను వుపయోగించుకొని ఏ విధంగా వాటిని వుపయోగించాలో సూచనలు యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఈ ఆయిలు కంపెనీల తప్పు రుజువుఅయినప్పుడు వారి మీద చర్య తీసుకోడానికి అవకాశం వుంటుంది, లేకపోతే అటువంటి అవకాశం లేదు. సభ్యుల సూచనలను దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. లక్ష్మారెడ్డి:—ఎక్స్‌గ్రేషియా ఏదైనా యిప్పించాలి. ఈ యాక్సిడెంటు ముందు ముందు జరిగే ప్రమాదం వుంది. చదువుకున్న విద్యావంతులకే జరుగు తుంటే చదువురాని వారు వున్నారు. అటువంటి ప్రమాదాలు జరగడానికి అవకాశాలు వున్నవి. ఇన్స్యూరెన్సు స్కీమును పెడుతారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం యిచ్చేదానికి అవకాశం లేదు. స్వంత యింటిలో గ్యాస్ లీక్ అయి నిప్పు అంటుకొని ప్రమాద జరిగితే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా యివ్వడం అంటే కష్టం. ఇందులో గ్యాస్ కంపెనీల తప్పు లేదని రుజువు అయింది.

శ్రీ టి. సీతారాం:— ఎల్. పి. డీలర్సును యిది ఎట్లా జరిగిందని అడిగితే మాకు తెలియదు, కంజ్యూమర్సు అజాగ్రత్త వల్ల అవి చెబుతున్నారు. కంజ్యూ మరును అడిగితే ఇందులో మిస్టేక్ వుంది, సరైన గైడులైన్సు యివ్వడం లేదంటు న్నారు. మన ప్రభుత్వం దానికి ఒక స్టాట్యూటరీ రెగ్యులేషను పెట్టి ఎన్‌ఫోర్స్ చేయకపోతే సరైన బాధ్యులు ఎవరు అవుతారు? ఎక్స్‌గ్రేషియా యివ్వడానికి అవకాశం లేదంటున్నది ప్రభుత్వం. డీలర్సు, మృతులకు ఏదైనా కంపెన్సేషను

re: Murder of Smt. Megha Rani, wife of Sri K. Girdhar Das, Clerk, Allahabad Bank by the mother-in-law and father-in-law at Santhoshnagar Colony, Hyderabad.

యివ్వాలంటే వారి తప్ప లేదంటున్నారు. ఎవరిది కాదంటే ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతున్నది? ఓలర్స్‌పైన ఒక స్టాట్యూటరీ రెగ్యులేషను ఎన్‌ఫోర్స్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ఆయిల్ కంపెనీలవారు ఏమంటున్నారంటే వినియోగదారులకు రక్షణ సూచనలుయిస్తూ కార్డ్స్ పంచుతాము జాగ్రత్తగా వుండడానికి అని హోమీ యిస్తున్నారు. అవి ప్రైవేటు కంపెనీలు, వారు ప్రైవేటు యిండివీడ్యువల్స్. ప్రభుత్వము మధ్యలో ఏమి చేయగలుగుతుంది?

re: **The murder of Smt. Megha Rani, wife of Sri K. Girdhar Das, Clerk, Allahabad Bank on 17th February 1983 by her mother-in-law and father-in-law at Santhoshnagar Colony, Hyderabad.**

శ్రీ ఎన్. టి. రామారావు:—హైదరాబాదు, పాత సంతోష్‌నగర్ కాలనీ పి. 24 నివాసి మలక్‌పేట జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుడు శ్రీ కె. సుదర్శన్ దాస్ 17-2-1983 తేది సాయంత్రం దాదాపు 5 గంటలకు సంతోష్‌నగర్ పోలీసు స్టేషన్‌లో ఒక ఫిర్యాదు చేసారు. ఆ రోజు దాదాపు 2 గంటలకు ఇంటికి తిరిగి వచ్చినపుడు, స్నానాల గది నుండి పొగరావడం గమనించి, ఆ గది తలుపులు తెరవడానికి ప్రయత్నం చేసి విఫలమై, జహీర్ అనే బాలుని సహాయంతో సుత్తితో బలం ఉపయోగించి ఆ గది తలుపులు తెరిచానని అందులోపలి దృశ్యం చూసి ఊపిరి ఆడక బాధపడుతూ వ్యవహరిస్తూ కాలిన గాయాలతో పొగ పీల్చిన స్నానాల గదిలో పడియున్న తన కోడలు శ్రీమతి కె. మేఘరాణిని ఆయన చూచి వెంటనే ఆమెను ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. ఈ విషయంలో చట్టపరంగా అవసరమైన చర్య తీసుకోవలసిందిగా ఆయన కోరాడు. ఆసుపత్రికి తీసుకవచ్చేటప్పటికి శ్రీమతి మేఘరాణి మరణించినదని ఉస్మానియా జనరల్ ఆసుపత్రి క్యాజువాలిటీ వైద్య అధికారి కనుగొన్నందున, శ్రీ కె. సుదర్శనదాస్ రిపోర్టు అందిన మీదట సంతోష్‌నగర్ పోలీసు స్టేషనులో పి ఆర్. పి. సి.174 విభాగం క్రింద క్రైం నెం. 8/83 కేసు నమోదుచేశారు. సంతోష్‌నగర్ పోలీసు స్టేషనులోని పోలీసు ఇన్‌స్పెక్టరు వెంటనే ఆసుపత్రివి, సంఘటన జరిగిన స్థలాన్ని సందర్శించి దర్యాప్తు చేపట్టారు.

ఉస్మానియా వైద్య కళాశాల ఫారన్‌సిక్ మెడిసిన్ అసిస్టెంటు ప్రొఫసరు 19-2-1983 తేదీన శవ పరీక్ష జరిపారు. ఒళ్ళుకాలిన ఫలితంగా షాక్‌వల్ల మరణం సంభవించి నట్లు అందులో తేలింది.

దా[illegible]త్సరాల వయసుగల శ్రీమతి మేఘరాణికి హైదరాబాదు, అలహాబాదు బ్యాంకు ఆఫ్ రోడ్డు బ్రాంచిలోని గుమస్తా శ్రీ కె. గిరిధర్‌దాస్‌తో 10-4-1980 తేదిన వివాహం జరిగిందని దర్యాప్తులో తేలింది. ఆమె మిష్టికుటుంబంలో భర్తతో ఉంటున్నది. ఆ కుటుంబంలో ఆమె అత్తమామలు మరిది, ఆడబిడ్డ ఆమె భర్త చిన్నాయన కొడుకు శ్రీనివాసు అనే 10 సంవత్సరాల

re: Murder of Smt. Megha Rani, wife of Sri K. Girdhar Das, Clerk, Allahabad Bank by the mother-in-law and father-in-law at Santhoshnagar Colony, Hyderabad.

బాలుడుకూడా ఉన్నారు. శ్రీమతి మేఘరాణి, 4 నెలల ఆమెకుమారునితో-17-2-1983 తేదిన మధ్యాహ్నం దాదాపు 12—30 గంటలకు ఇంట్లో వున్నారా? మేఘరాణి మామ శ్రీ సుదర్శన్‌దాస్ మధ్యాహ్నం దాదాపు 2 గంటలకు కాలేజినుండి ఇంటికి తిరిగి వచ్చినపుడు స్నానాల గ నుండి పొగవస్తున్నట్లు లోపల కూడా గడియపెట్టి యున్నట్లు కనుగొన్నారు.

స్నానాల గదిలోపల గడియపెట్టి స్టౌలోని కిరోసిను మీదపోసుకొని అంటించుకొని శ్రీమతి మేఘరాణి ఆత్మహత్య చేసుకొన్నట్లు సాక్ష్యాన్నిబట్టి అప్పటి పరిస్థితులను బట్టి నిర్ధారించడమైనది. మేఘరాణిని ఆమె బంధువులు హత్య చేసినట్లుగా సాక్ష్యం ఏమీలేదు.

శ్రీమతి మేఘరాణి తల్లిదండ్రులు గత దీపావళి పండుగ సందర్భంగా భర్తకు ఎడ్డి మోటారు సైకిలు బహుమతి కావాలన్న కోరికను నెరవేర్చనందున వారు ఆమెను సరిగా చూడండలేదని, బిడ్డపుట్టిన తరువాత భార్యా, భర్తలకు వైవాహిక సంబంధాలు లేకుండా చేసారని, దానివల్ల విరాశా నిస్పృహలతో ఆత్మహత్యకు పూనుకొనివుండవచ్చునని దర్యాప్తువల్ల తేలింది. ఆమె భర్తను అత్త మామలను ఐపిసి 306 వ విభాగం క్రింద అనగా ఆత్మహత్యకు పురికొల్పినందుకు ప్రాసిక్యూటు చేయడం గురించి న్యాయ సలహాను కోరడమయింది. ఈ విషయం ఇంకా దర్యాప్తులో ఉంది.

شری خواجہ ابو سعید - جناب اسپیکرصاحب ، اس سلسلہ میں مجھے آپکے توسط سے یہ بات بتانا ہے کہ سنتوش نگر کی رہنے والی خاتون شریمتی میگھارانی کی جو موت جن حالات میں ہوئی ہے وہ اس سے صاف پتہ چلتا ہے جیسا کہ اب ہمارے چیف منسٹر صاحب نے کہا ہے کہ آتماہتیہ یعنی خود کشی ہوئی ہے۔ وہ خودکشی کی صورت انہیں ہے جیسے جوالات وہاں پر آتے ہیں اس سے صاف ظاہر ہوتا ہے کہ میگھارانی کو اسکے ساس اور کسی دباؤ کی وجہ سے ہوگا لیکن یہ آتماہتیا ہرگز نہیں ہے وہ قتل کی گئی ہے۔ میں یہ چاہتا ہوں کہ پولیس کی تحقیقات کیلئے کیا گیا صرف یہی کیا نہ کہ اخیر میں پولیس نے ایک رپورٹ دے دیا کہ یہ آتماہتیا ہوا ہے لیکن حالات کے لحاظ سے ایسا محسوس ہوتا ہے کہ یہ آتماہتیا نہیں ہوا ہے ۔ دراصل آپ غور فرمائیے تو یہ بات ہمارے سامنے واضح انداز میں آتی ہے کہ شمالی ہند کے اندر اس قسم کے بدترین واقعات ہورہے ہیں جہیز نہ لانے کی وجہ سے اپنے پاس کی خواتین جو ہندوستانی خواتین ہیں قتل کیا جارہا ہے۔ یہ شمالی ہند کے اندر چل رہا تھا لیکن بدبختی کی بات ہے کہ یہ جنوبی ہند میں آجتک اس قسم کا بدترین واقعہ کے اندر

اپنے آپ کو ملوث نہیں کیا - لیکن یہ میگھارانی کا واقعہ بتاتا ہے کہ جہیز کی کوئی لنعتی بات نہی انکا کوئی مطالبہ تھا جسکی وجہ سے اس کو مجبور کیا گیا اور مارنے کے لئے ساس سسرے اور دیگر لوگوں نے اسے قتل کیا - پولیس نے کیا تحقیقات کی ایسی تحقیقات تو پولیس والوں کو دینا بہت آسان ہے کہ یہ آتماھتیا کی بات ہے یہ آتماھتیا ہرگز نہیں ہے - یہ بھی سنا گیا بعض لوگوں نے دباؤ ڈالا اس مقدمہ کے اوپر یعنی پولیس کے اوپر جہاں اس وقت زیادہ حانفشانی کی کوشش مت کریں یہ کتنی شرم کی بات ہے - ان لوگوں کے لئے ایسے واقعات جو جنوبی ہند کے اندر ہونے لگے ہیں یہاں پر بھی پھیلنے لگے ہیں - جہیز نہیں لانے کی وجہ سے آپ نے دیکھا کہ جنوبی ہند میں بھی واقعات ہورہے ہیں جناب چیف منسٹرصاحب آپکے توسط سے یہ کہونگا کہ آپکی جو پولیس ہے وہ ناکارہ ہے پولیس جو کام کررہی ہے وہ صحیح تحقیقات نہیں کررہی ہے - آپکے پاس جو لنٹیلجنس ہے ناکام اِدارہ کا نام ہے آپکے پاس جو سی - آئی - ڈی ہے وہ ایک ناکام اِدارہ کا نام ہے لیکن جس واقعہ کی تحقیقات کرنا چاہتی ہے - پولیس ہو یا سی - آئی - ڈی ہو وہ برابر تحقیقات کرتی ہے - جہاں پرچپ ہونا چاہتی ہے یہ پولیس ہمیشہ چپ ہوتی ہے پولیس اس تعلق سے ایک مسائل کو حل کرنے والی نہیں ہے - آپ سمجھتے ہیں کہ پولیس کچھ کرنے والی ہے - یہ پولیس کیا کرسکتی ہے - میں گناہوں بے گناہوں سے پیسہ لے سکتی ہے - اور دوسرے لوگوں سے معمولات وصول کرسکتی ہے - لیکن تحقیقات میں قاتلوں کا پتہ نہیں چلاسکتی ایسی صورت میں جو مسائل ہیں آپ نے سنا کتنی شرم کی بات ہے کہ دن دھاڑے ہمارے پاس قتل ہورہے ہیں کتنی شرم کی بات ہے - ڈکیتیوں کے واقعات روزانہ ہورہے ہیں لیکن پولیس کچھ نہیں کرسکتی ہے جہاں پر ڈکیتی ہوئی وہاں پولیس کا گشت لگا دیا گیا کوئی بیوقوف چور بھی ہوگا جو ایک دفعہ چوری کرنے کے بعد پولیس وہاں آنے کے بعد دوبارہ حملہ کریگا - لیکن صورت اس بات کی ہے کہ آپ ایک مقام پر واقعہ ہوا سارے شہر میں حیدرآباد اور سارے ریاست پر پولیس کو متحرک کرنا چاہئے تاکہ اس قسم کے شرم ناک واقعات نہیں ہونا چاہئے - آپکے توسط سے گزارش کرونگا یہاں کہونگا کہ پولیس جو آج ایک بدترین عہدہ داروں سے حیدرآباد گھیرا ہوا ہے تبادلہ کردیئے جائیں - نئے آفیسروں کو بلایا جائے نئے آفیسروں کو لایا جائے جو صحیح شعبوں میں نظم وضبط اور اچھے انسپکشن کا

[illegible] عہدہ داروں کو نکالا جائے۔ جو فاضی عہدہ داروں میں سرفہرست ہیں
[illegible] کے ایڈریس ہیں ان لوگوں کو ہٹایا جانا چاہئے۔ میں وزیر گرامی
ہوں نہ باکارہ پولیس عہدہ داروں کو نکالا جائے اچھے پولیس عہدہ داروں کو لا
جائے۔ تاکہ [illegible] نظم و ضبط بہتر ہو۔ حیدرآباد میں امن و سکون
اور اس کا گہوارہ رہے اور یہاں کے لوگ بھی اس کی زندگی گذار سکیں۔

[illegible] ۔ پی ۔ راؤ۔ مجھے سب معلوم ہو گیا۔

శ్రీ ఎన్. టి రామారావు:—అధ్యక్షా, గౌరవసభ్యులకు [illegible] విషయం తెలిసింది, [illegible] నిబంధనలు [illegible] 4వ నెలలో కుమారుడిని [illegible] ప్రాణం తీసుకున్నదంటే జీవితంమీద ఎంత ఎసగు పుత్తపోయిందో తెలుస్తోంది. ఈ విషయంలో — ఈ క్రియం ఇన్వెస్టిగేషను ఎంక్వైరీ చేసి బాధ్యులపై [illegible] తెలుసు కొని వారిమీద తగు చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE.

1 Copy of the 1st Annual Report of the Andhra Pradesh State Non-Resident Indian Investment Corporation Limited, for the year 1981-82 together with Audit Report and the Comments of the Comptroller and Auditor-General of India.

Sri N. T Rama Rao:—I beg to lay on the Table:

a copy of the 1st Annual Report of the Andhra Pradesh State Non Resident Indian Investment Corporation Limited, for the year 1981—82 together with Audit Report and the Comments of the Comptroller and Auditor-General of India, in compliance with section 619A (2) of Companies Act, 1956.

2 Copy of the Annual Report of M/s. Praga Tools Limited for the year 1981—82.

Sri N T Rama Rao:—I beg to lay on the Table:

a copy of the Annual Report of M/s. Praga Tools Limited for the year 1981—82 together with the Audit Report and the Comments of the Comptroller and Auditor-General of India, in compliance with section 619 (1) (2) of the Companies Act, 1956.

Mr Speaker:—Papers laid.

3. Copy of the Sixth Annual Report for the year 1979—80 of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited.

Sri N Sreenivasulu Reddi:—I beg to lay on the Table:

a copy of the Sixth Annual Report for the year 1979—80 of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited together with the Audit Report thereon for the same year, i.e. 1979—80, as required under section 619—A (2) of the Companies Act, 1956.

4. Copy of the 22nd Annual Report for the year 1981—82 of Tungabhadra Steel Products Limited.

Sri N. Sreenivasul Reddy:—I beg to lay on the Table:

a copy of the 22nd Annual Report for the year 1981—82 of Tungabhadra Steel Products Limited together with the Audit Report thereon, as required under section 619 (2) of the Companies Act, 1956.

5. Copies of certain amendments issued to (1) The Municipal Corporation of Hyderabad (Conduct to of Election of Mayor and Deputy Mayor) Rules, 1968, (2) The Municipal Corporation of Visakhapatnam (Conduct of Election of Mayor and Deputy Mayor) Rules, 1981; and (3) The Municipal Corporation of Vijayawada (Conduct of Election of Mayor and Deputy Mayor) Rules, 1981 issued in G.O. Ms. No. 728, H.M.A & UD (M.A.), dated 6th September 1982.

Sri N. Sreenivasul Reddy:—On behalf of the Minster for Law and Municipalities, I beg to lay on the Table:

Copies of certain amendments issued to (1) The Municipal Corporation of Hyderabad (Conduct to of Election of Mayor and Deputy Mayor) Rules, 1968; (2) The Municipal Corporation of Visakhapatnam (Conduct of Election of Mayor and Deputy Mayor) Rules, 1981; and (3) The Municipal Corporation of Vijayawada (Conduct of Election of Mayor and Deputy Mayor) Rules, 1981 issued in G.O. Ms. No. 728, H.M.A. & U.D. (M.A.), dated 6th September 1982 and published at pages 1--2 of the Supplement to Part I Extraordinary of Andhra Pradesh Gazette No. 18, dated the 7th September 1982 as required under sub-section (3) of section 585 of the Hyderabad Municipal Corporation Act, 1955, sub-section (2) of section 11 of the Visakhapatnam Municipal Corporation Act, 1979 and sub-section (3) of section 11 of the Vijayawada Municipal Corporation Act, 1981 respectively.

Mr. Speaker:—Papers laid.

6. re: Amendment to Hyderabad Municipal Corporation (Payment of Conveyance Allowance to Councillors) Rules, 1964.

7-00 p.m. Sri N. Sreenivasul Reddy:—Sir, on behalf of the Minister for Law and Municipalities, I beg to lay on the Table, a copy of amendment to Hydereabad Municipal Corporation (Payment of Conveyance Allowance to Councillors) Rules, 1964 issued in G.O. Ms. No. 1084, H.M.A. & U.D. (M.A.), dated 24th December 1982 and published at pages 1--2 of the Andhra Pradesh Gazette, Part I Extraordinary issue No. 2, dated 3rd January 1983 as required under sub-section (3) of 585 of the Hyderabad Municipal Corporations Act, 1955.

7. re: Amendment to Municipal Corporation of Visakhapatnam (Payment of Conveyance Allowance to Councillors) Rules,

Sri N. Sreenivasul Reddy:—Sir, on behalf of the Minster for Law and Municipalities, I beg to lay on the Table, a copy of amendment to Municipal Corporation of Visakhapatnam (Payment of Conveyance Allowance to Councillors) Rules, 1979 issued in G.O. Ms. No. 1085, H.M.A. & U.D. (M.A.), dated 24th December 1982 and published at pages 1—2 of the Andhra Pradesh Gazette, Part I Extraordinary issue No. 2, dated 3rd January 1983, as required under sub-section (2) of section 11 of the Visakhapatnam Municipal Corporation Act, 1979.

8. re: Amendment to Municipal Corporation of Vijayawada (Payment of Conveyance Allowance to Councillors) Rules, 1981.

Sri N. Sreenivasul Reddy:—Sir, on behalf of the Minster for Law and Municipalities, I beg to lay on the Table, a copy of the amendment to Municipal Corporation of Vijayawada (Payment of Conveyance Allowance to Councillors) Rules, 1981 issued in G.O. Ms. No. 1086, H.M.A. & U.D (M.A.), dated 24th December 1982 and published at pages 1—2 of the Andhra Pradesh Gazette, Part I Extraordinary issue No. 2, dated 3rd January 1983, as required under sub-section (2) of section 11 of the Vijayawada Municipal Corporation Act, 1981.

9. re: Amendments to the Andhra Pradesh Excise (Arrack Retail Sales Special Conditions of Licences) Rules, 1969.

Sri T. Jeevan Reddy:—Sir, I beg to lay on the Table, a copy of the amendments to the Andhra Pradesh Excise (Arrack Retail Sales Special Conditions of Licences) Rules, 1969 issued in Memo. No. 13/3/T2/77-8, Revenue (T) Department, dated 11th April 1979 and published at pages 157 to 158 of Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette, dated 17th May 1979, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

10. re: Amendment to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970.

Sri T. Jeevan Reddy:—Sir, I beg to lay on the Table, a copy of the amendment to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970 issued in G.O. Ms. No. 1274, Revenue, dated 4th September 1982 under the Andhra Pradesh Excise Act, 1968 and published in the Rules Supplement to Part II Extraordinary of the Andhra Pradesh Gazette, dated 6th September 1982, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Mr. Speaker:—Papers laid on the Table.

Sri M. Venkaiah Naidu:—The rules or amendments should be laid before the House as soon as they are published in the Gazette. Here, the Excise Minister is placing the amendments to the Andhra Pradesh Excise (Arrack Retail Sales Special Conditions of Licences) Rules, 1969 issued in Memo. No. 1373/T2/77-8, Revenue (T) Department, dated 11th April 1979 and published at pages 157 to 158 of Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette, dated 17th May

1979, on the Table to-day. Why so much delay and what are the reasons for this? I request the Minister to pull up the concerned officer of his Department for this and see such things should not occur again.

Sri T. Jeevan Reddy:—Certainly, Sir.

SHORT DISCUSSION ON THE REDUCTION OF AGE FOR RETIREMENT OF GOVERNMENT EMPLOYEES.

Sri A. Madan Mohan:—Mr. Speaker, Sir, of course, we made our own observations while initiating the Budget. Yet, this issue assumes much importance in view of the situation that has been created in the Society. That is how, we insisted upon to allow time for special discussion on this topic. In the Business Advisory Committee, we have requested the Finance Minister to issue a White Paper on this behalf to which he has readily agreed. I have gone through the White Paper submitted by the Government. It is more descriptive of the previous decisions of the previous Government. It is more narrative about trying to explain under what circumstances and how this was introduced and relaxed and how it was referred to the Pay Revision Commissioner and how he made observations that it should be extended to 58 years. It is a long story. It only speaks of the history and evolution of this theory. However, one pertinent point which has been mentioned in this is that it works out to about Rs. 80 to 90 crores in case they have got to make payments and to settle payments to the retired employees. Our estimates works out to Rs. 140 to Rs. 150 crores. That apart, a situation which has been caused; looks more artificial than natural and warranted.

After the advent of this new Government, when the administration was running very smoothly, it was in fact a bolt from blue for many Government employees. Without being heard and without giving sufficient opportunity of being heard, this Government with a stroke of pen, has taken a decision over night, which has really caused more hard-ship and inconvenience to thousands of families. We all know that these families mostly are either low middle category or middle class category. I do not even put them into the category of upper middle class. I do undertsand that the Government has got inherent right to frame its own rules in regard to service conditions. Certainly nobody would object and nobody would question. But the way in which one feels hurt; the way, the method and manner in which thousands were hurried through and hustled through and the way they tried to really throttle the Government employees, I would question. I would reiterate that no civilized Government, worth its name, would venture to indulge to this type of luxurious exercise, which certainly caused great inconvenience and hard-ship to so many families. They literally put all these families out of gear. You have not even allowed them to plan for themselves. The retiring employees who are at the age of 55

are certainly would be planning for the next two or three years in respect of the marriage of their daughters and the education of their children and settlement and purchase of houses and so on and so forth. If, all of a sudden, you have asked them to quit, without realising as to what are the inconveniences they and their families would be put to, do you think that this is a good act of a civilized Government or a despotic act of a civilized Government? I am sorry to make this observation. I have no other alternative except to make this observation. We are under the impression that the retiring number of employees works out to 30,000 to 35,000. But you are trying to shout from the house tops that you would be able to create employment for such of those youngsters who are unemployed and frustrated. How would you provide employment to all of them? The Live Registers of Employment Exchanges show very staggering figures, and very frightful figures of 18 lakhs as unemployed. On the contrary, you are showing in the White Paper that it might at the best generate employment for 18,000 persons. Where is the justification here? You are trying to provide employment to youngsters, i.e., 18,000 persons as against 18 lakhs. I just cannot understand the rationale; I cannot appreciate the reasonability; I cannot just understand the justification in trying to do this. I would like to ask whether this Government has really applied its mind before taking the hasty decision? I do not know who are the advisers for this unfortunate decision. It is an ill-advised decision and ill-advised approach. I am very sorry to say this. Whenever we look at these families one's heart really melts. It is really an unfortunate situation. When they approached the Supreme Court and when the Supreme Court has given an alternative choice and asked—"Whether you would continue them in the employment for 2 more months?", then, atleast this Government should have given a second thought to the matter. I do not know, but the people attribute this as the single act of the Chief Minister, his brain-wave or his widest imagination, God knows. I would like to say that whatever it is, the decision is not really sound and I am sorry to observe. The Supreme Court has given another opportunity. They asked—"Whether you continue them in employment for 2 months or would you like to give them 2 months salary?" You said that you are going to pay 2 months salary. I would like to make it clear that it is not my personal property. It is neither the personal property of the Chief Minister or the present Government. Nobody is paying from their own Estates. Mr. N. T. Rama Rao is also not paying from his Estate. It is the Tax-Payers' money and it is the money of the Exchequer. Every tax-payer has got every right to question and more so, the representative of the people like us have got a right to question about the propriety of this decision. In order to satisfy ones ego, you cannot just shell down Rs. 10 crores, in lieu of two months salary. Rs. 10 crores is a big sum. If you are embarking upon building of lakhs of houses to weaker sections and if you are sincere, we could have constructed buildings to one lakh people, by giving Rs. 1,000 to each house as your contribution. Now, sheer payment of Rs. 10 crores just to satisfy one's ego does not justify the act of any

good Government. On the other day, the Hon'ble Finance Minister assured to our colleagues that he will get some more necessary information in regard to this and furnish to the Members. The further information is not available and the Department could not give it. On that day, in the Business Advisory Committee, he told—"We are not trying to hustle it through and we will not try to be hasty about it and after all we can take it on the last day of the Session. By that time, we will gather information from various districts, right from taluk level to State level, we can look into the matter and see what best could be done." Unfortunately, those figures are not available. That means, this does not satisfy the opposition; and you cannot hustle through like this.....

(Bell)

What I am impressing upon this August House and the present Government is to please look into the whole thing again and see what best could be done in this matter. The Government employees are the integral part of our Society and we cannot afford to hurt their feelings. Any Government worth its heart, will look its employees as its own children. It is very unfortunate that you have created a sense of fear, a sense of insecurity in their minds and it is not going to do any good to your own party. I am not saying with any prejudice. I hope the Government would try to find out a way once again and not hurt the feelings of the emplovees and see what best could be done in order to see that their hurt feelings are taken care of.

(శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :—ఈ రోజు శాసన సభ సమావేశాలు ఆఖరు అవుతున్నాయి అనుకుంటాను. మన యూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిటైర్‌మెంటు వయస్సు 58 నుంచి 55 కు తగ్గించినందువల్ల అనేకమంది నిరుద్యోగులయిన యువకులకు దాదాపు 30,000 మందికి ఉపాధన కలిగే పదుపాయం కలిగినది. మన ప్రతిపక్ష నాయకులు మదనమోహన్‌గారు అన్నట్లు దీనిని 55 సంవత్సరములకు తగ్గించినందు వల్ల ఉద్యోగస్తులకు చాలా అన్యాయం జరిగిందని చాలా ఆవేదన వ్యక్తపరిచినారు. మర్రి యిన్ని వేల మంది, లక్షల మంది నిరుద్యోగులయిన యువకులు పట్టభద్రులయి, పోస్ట్ గ్రేడ్యుయేషన్ అయి బజారుల వెంట పడి లేదా హైదరాబాదుకు వచ్చి యూ ప్రయివేటు కర్మాగారములలో రూ. 100 కు కూడా పని చేస్తున్నారనేది పిగ్గుచేటు. గత 35 సంవత్సరములలో మనము సాధించింది యిదే అభివృద్ధి అని మనవిచేస్తున్నాను. నిరుద్యోగులయిన యువకులు పడే బాధలు నేను కూడా నిరుద్యోగిగా ఉన్నాను. కాబట్టి చెబుతున్నాను. నేను యూ ఎం. ఎల్. ఎ. కాకముందు నా అనుభవాన్ని బట్టి యెంతమందో నిరుద్యోగులయిన యువకులు యూ హైదరాబాదుకు వచ్చి వారా కష్టాలు పడి యింటరూ్యలకు డబ్బులు ఖర్చు పెట్టి యిబ్బంది పడుతున్న వారి విషయంలో జాలి చూపించరెందుకు? కేవలం 55 సంవత్సరములకే రిటైర్ అవుతున్నందుకు వారి బాధ చూస్తే వారు విచారం కలుగుతోంది. చెన్నారెడ్డిగారి హయాంలో రిటైర్‌మెంట్ 58 సంవత్సరములకు పెట్టడం జరిగింది. అది

యెప్పుడూ ఉన్న సదుపాయం కాదు. మరి అటువంటిది యీ 3 సంవత్సరముల సర్వీసు తగ్గినంత మాత్రాన వారు సంపాదించిన దానిలో యే మాత్రం తగ్గుతుందనేది యేమాత్రం విచారించ తగినది కాదు. ఇక తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి ఎచ్చి 2 నెలలే అయింది. వారు వచ్చి రాగానే ఇండస్ట్రియలైజేషన్ చేయడానికి ఆస్కారం లేదు. ఫండ్సు లేని పొజిషన్‌లో ఒక పథకాన్ని రూపొందించుకోడానికి కొంత సైము పడుతుంది. ప్రభుత్వానికి యీ ఇండస్ట్రీస్ డెవలప్ చేయడానికి కూడా అవకాశం ఉండాలి. ఈ పరిస్థితిలో నిరుద్యోగ రక్కసికి బలి అవుతున్న యీ నిరుద్యోగులను కాపాడడానికి యెన్నో పథకాలను చేపట్టవలసిన అవసరం ఉంది. ఈ కౌన్సిల్‌ను రద్దు చేయడం ద్వారా యీ మినిస్టర్స్ ఖర్చును తగ్గించడం ద్వారా, యెన్నో పాడుపు కార్యక్రమాల ద్వారా వృధా వ్యయాన్ని తగ్గించడం ద్వారా అమాయకులయిన యీ గ్రామ ప్రజానీకం మీద భారం పడకుండా తెలుగుదేశం ప్రభుత్వం చేసింది, ఇది చాలా గర్వించదగినది. ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని ప్రజల మన్ననలను చూరగొంటారని విశ్వసిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

Sri A. Madan Mohan:—On a point of personal explanation, Sir. They said that I have been not taken care of the feelings of the youngsters who are unemployed. While I do sympathise with the unqualified and untimely retirement of the Government employees, I have been one with the youngsters who are unemployed, suffering and frustrated. I do not know that the Member has come for the first time and speaking on the floor. In my own Constituency, I got arranged employment for more than 3,000 youngsters. If you want, you can go and they will bear the testimony to that.

Mr. Deputy Speaker:—It is alright. Mr. Omkar to speak.

శ్రీ ఎం. ఓంకార్:—అధ్యక్షా, యీ నిషయం వివరంగా అనేక సందర్భాలలో చెబుతూ వచ్చినాము. ప్రభుత్వం తీసుకున్నటువంటి యీ చర్య తొందరపాటు చర్య. సరియైన చర్యకాదు. క్రొత్త సదుపాయం కల్పించకపోతే కల్పించక పోయినారు. ఉన్న సదుపాయాన్ని ఊడబెరకడం మంచిది కాదని చెబుతూ వచ్చినాము. అనేక ఉదాహరణలు కూడా యిచ్చినాము. క్లాస్‌పోర్ ఎంప్లాయీస్‌కు రిటైర్‌మెంటు 60 సంవత్సరములు ఉంది. అట్లాగే ఐ. ఎ. ఎస్, ఐ. పి. ఎస్. కేడర్ వారికి 58 సంవత్సరములు ఉంది. ఆదేరకంగా సెంట్రల్ గివర్నమెంటు ఉద్యోగస్తులకు 50 సంవత్సరాలుంది. హైకోర్టు జడ్జెస్‌కు 62 సంవత్సరాలు, సుప్రీంకోర్టు జడ్జీలకు 65 సంవత్సరాలు రిటైర్‌మెంట్ ఏజు వుంది. ఈ రకంగా వున్నపుడు, కేవలము స్టేట్ ఎంప్లాయీస్ ఎస్. జి. ఒ.కు 55 సంవత్సరాలు పెట్టడం భావ్యము కాదని చెప్పాను. అట్లాగే అనేక మందికి ఉద్యోగాలు కల్పించాలనే సమస్యతో దీనిని ముడిపెట్టడం ఇది బోడ నెత్తికి మోకాలికి ముడి పెట్టడం వంటిది. మీరు నిరుద్యోగ సమస్యను పరిష్కరించేది లేదు. దీనివల్ల సాధించేది లేదు. పైగా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒక క్లిష్ట స్థితిలో వున్నపుడు, కాస్త దూరదృష్టి లేకుండా అనవసరంగా మీరు 182—200 కోట్ల రూపాయలు అదనపు

భారాన్ని నెత్తిన వేసుకొన్నారు. ఇది మంచిది కాదు. కనీసము అంచెలవారిగా కాకుండా ఆకస్మికంగా చేయడంవల్ల, అనేక చిక్కులకు, గందరగోళానికి దారితీసింది. ఇప్పటికైనా మా పార్టీ నుండి మీరు మీ చర్యను పునఃసంహరించుకోవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను. 58 సంవత్సరాలను అలాగే వుంచవలెనని కోరుతున్నాను దీన్ని మీరు అంగీకరించ వచ్చు. అంగీకరించక పోవచ్చు. ఎందుకనగా మెజారిటి మీ చేతిలో వుంది. రెండవది,రిటైర్ అయిన ఉద్యోగుల కష్టసుఖాలను మీ దృష్టికి తెస్తున్నాను. ఎల్. ఐ. జి., ఎం. ఐ. జి. ఇండ్లు వాళ్లకు అద్దెకు ఇస్తున్నారు. వాటిని మీరు హైర్ బేసిస్ మీద యివ్వాలని మేము అన్నపుడు, ఇదివరకు ఆలోచన చేస్తామని అన్నారు. ఇంతవరకు పోయిన ప్రభుత్వాలు ఏమీ చేయలేదు. ఏ నిర్ణయం తీసుకోలేదు. ఇది ఇలా వుండగా, రిటైర్ అయిన మరుక్షణము నుండి రెంట్‌ను పెంచారు. అది భావ్యము కాదు. అమ్మతారా అమ్మండి, లేకపోతే రెంట్ పెంచుకుంటూ ఈ విధంగా పోయినట్లయితే, అది ప్రభుత్వేతు వ్యక్తుల మీద పెంచినట్లపుతుంది. ఫిబ్రవరి 28న గాని, లేకపోతే మార్చి 31న గాని ఈ రెండింటి మధ్య రిటైర్ అయిన వారికి రెండు నెలల జీతము అదనంగా యివ్వడాన్ని అంగీకరించారు. ఫిబ్రవరికి మార్చికి రెండింటికి మధ్య ఒక నెల తేడా వుంది. అంటే మార్చి 31వ తేదినాడు రిటైరయిన వారు కూడా ఆకస్మికంగా రిటైర్ అయినట్లే లెక్క. అటువంటి వారికి, ఎపుడయితే మీరు ఫిబ్రవరి 28న రిటైరయిన వారికి రెండు నెలల జీతము ఇస్తున్నారో, కనీసం మార్చి 31వ తేదిన రిటైర్ అవుతున్న వారికి ఒక నెల జీతమయినా అదనంగా యివ్వవలసిన అవసరముంది. ఈ సందర్భములో మొత్తం అడ్మినిస్ట్రేషన్ మీద దీని ప్రభావము జాగ్రత్తగా గమనించాలని మనవి చేస్తున్నాను. ఏమిటంటే ఇటీవల మీరు కొంత మంది అసమర్థులు, అంచగొండుల మీద చర్య తీసుకొంటున్నారు. దాన్ని మేము హర్షిస్తున్నాము. పాత ప్రభుత్వమే వారిమీద వివిధరకాల నేరాంపై చార్జిషిట్ తయారు చేశారు. ఎ సి బి ని కూడా పిలిపించారు. మీరు తీసుకున్న కొన్ని చర్యలు బాగానే వున్నాయి. కాని ఇదే సమయంలో యింకొక విషయం చెప్పవలసి వుంది. ఈ రోజు ఎక్కడకు పోయినా ఒక ముట్టా వని చేస్తున్నది. "ఇదిగో నీవు కూడా డిసిప్లినరి ఆక్షన్‌కు గురికాబోతున్నావు, రేపో మాపో డిస్మిస్ కాబోతున్నావు, రేపు సస్పెండ్ కాబోతున్నావు, అరెస్ట్ చేయబోతున్నారు" అని ఇలాంటి వదంతులు విపరీతంగా పాగిస్తు వున్నారు. ఇది ఇలా వుండగా కొంత మంది ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లు తెల్లవారకముందే ముఖ్యమంత్రి గారి యింటి ముందు ద్వారపాలకులవలె వుండి, ముఖ్యమంత్రి బయటకు రాగానే, సాష్టాంగ నమస్కారములుచేసి, ఇదిగో ఈ ఐ. ఎ. ఎస్. ఆఫీసరు ఈ తప్పులు చేస్తున్నారు, ఐ. పి. ఎస్. ఆఫీసర్లు ఈ తప్పులు చేస్తున్నారు అని గుసగుసలు మొదలు పెడుతున్నారు. దీనితో వాతావరణము చెడిపోతున్నది. ఎవరయినా నిజాయితీగా వున్నవారు, ధైర్యంగా వుండి, మీ ప్రభుత్వము యిచ్చిన అర్డర్లను చిత్త శుద్ధితో అమలు జరపడానికి ముందుకు వస్తూ వుంటే, వాళ్లమీద అనేక రకాల దుష్ప్రచారాలు చేయడంవల్ల, వారికుటుంబ జీవితాల్లో, వ్యక్తిగత జీవితాల్లో చిచ్చు పెట్టే విధంగా చెత్తరకపు వ్రాతలు వ్రాసుకుంటూ, డాక్యుమెంట్స్ కరపత్రాలు, సర్కులర్స్ జోపాటంగా పంచుతూ, ముఖ్యమంత్రి గారి దగ్గర గుసగుసలు మొదలు పెడుతూ వుంటే, నిజాయితీ పరులైన ఆఫీసర్లు ఏమిపని చేస్తారు? అంటే మంత్రి గారు

